లయములకు కావలసిన భూములు, ఒసగ బడెను. ఇంక ననేక సుందరమైన భవనములు గోపురములు, మంటపములు, ప్రాకారములు, వస్తు వాహనములు. ఇవియవి యనేల నేటి నాగరికతకు మీరిన చిహ్నములన్నియు నిర్మింపబడెను. చెరువులు, బావులు త్రవ్వించి అన్నసత్రము లేర్పరిచి, కరవుల నుండ జనులను కాపాడుచువచ్చిరి. కొన్ని కరవు కాలములలో ధరిని యేర్పాటులు కావించుచు వచ్చిరి. రాజభాండారము లెక్కకు తరుగు లేకుండ, నన్ని వృత్తులమీదను, వస్తువుల అమ్మకము మీదను సుంకములు వసూలు చేయుచుండిరి. పిమ్మటను రాజ్యములైనను దండయాత్రలు చేయుచుండుకు ఆరాజ్యాధి పతి వీరబాహునితో సఖ్యపడి కులోత్తుంగ చక్రవర్తి తన కుమార్తె సూర్యవల్లని అతని కుమారుడు వీరపెరుమాళ్ళకిచ్చి వివాహమొన ర్చెను. ఈకీర్తిగా నీచాళుక్యరాజులు ప్రతిష్ఠా వంతులై యుండిరి. ఆకాలమునందే మనదేశ ముసర్వోత్కృష్టము చేయబడెను. భాషయు, మత ములను వృద్ధిపొందెను. శ్రీరంగములోను, చిదంబరములోను, త్రిభువనమునందును, మధుర లోను, కంచిలోను, బృహదీశ్వర తిరువారూరు, ద్వారసముద్రము లందును కులోత్తుంగుని కాలమునుండి యున్న కళాపూర్ణ మహాదా లందును నిర్మించిన యనేక శిల్ప నిర్మా ణములు నేటికిని చూపరులను మిరుమిట్లు గొల్పుచున్నవి.

వేంగీదేశరాజ్యమంతయు, రాష్ట్రములు గాను, నాడులు, విషయములుగాను, విభజింప బడి యుండెను. దక్షిణదేశమున నింకను కుర్రి ములు, కొట్టములు, మండలములుగానుండెను.

రాజ్యపాలనలో ప్రతిగ్రామమునకు ఒక మహాసభ యుండెను. గ్రామ వ్యవహారము లన్నియు నీసభయే నిర్వహించుచుండెను. దాని కధ్యక్షుండొక డుండెను. ఈ గ్రామ సభకు 40 సం॥ల వయస్సుగల పెద్దలు సభ్యులుగా ప్రజలచే నెన్నుకొనబడుచుండిరి. ప్రతిసంవత్సరము వీరు మారుచువచ్చిరి. మరల పూర్వపువారు తిరిగి యెన్నుకొనబడరాదను నియమము గదా, వారి బంధువులుగాని చేరరాదు 1, 2 ఏండ్లక తర్వాత మరల సభ్యులుగా రావచ్చును. ఇట్టి సంగతులు గ్రామస్వాతంత్ర్య హితాసన సామంతచోళరాజ్యములో నుండి నాటి శాసనములు నిరూపించుచున్నవి. ఆ రాజ్యము కొంతకాలము వేంగిలో మొదలుమున్నది. వేలకొలది శిలాశాసన ములలో రాజుల కాలమున నాటి గ్రామవ్యవస్థ నేడు వేంగి నగరము మాత్రము అనేక యుద్ధములలో భగ్నపరుపబడిన కారణమున రాజధాని రాజమహేంద్రవరమునకు మార్చబడెను. ఈనాడు ఇది యున్నాయ్యమునకు సాక్ష్యముగానున్నది. ఆ నగరము విజయనగరరాజ్యకాలమునకు పెదవేగి యను కుగ్రామముగనే యుండెను.[1] తర్వాత క్రమ ముగా నగరము క్షీణించి నేటికి ఆ ప్రదేశము గ్రామముగుటలో నాశ్చర్యము లేదు. ఈ ప్రదే శమునంతయు త్రవ్వి పరిశోధించినచో నింకను ఎన్నియో యమూల్యవిశేషములను మనము తెలుసు కొనగలమో, వేంగిరాజ్యవైభవచరిత్రకవి యెట్టి యలంకారములు కాగలవో, కాలమే నిర్ణయించును. ఈపనికి పురాతత్వశాఖవారేమి నేటి జిల్లాధికారులగు శ్రీ చల్లపల్లి రాజా మన్నగువారేమి, తదితర చరిత్రాభిమాను లగు ధనవంతులేమి, విద్యావంతులేమి, పూను

1 మనుచరిత్ర పీఠికయందు - కృష్ణరాయ విజయములలో వేంగిమండల ముదాహరింపబడినది.

కొనుట ధర్మమని వేరుగ వ్రాయనక్కరలేదు. శాసనములలో కొన్నిచోట్ల పెదవేంగి దేశమని వ్రాయబడుటవల్ల, పెదవేగియందె పూర్వ నగరమున్నట్లు తోచుచున్నది. ఈ వేంగీ రాజ్యమునగల రాష్ట్రములు, విషయముల పట్టిక యొకటి దిగువ చూపబడుచున్నది. దీనినిబట్టి యీ రాజ్యవిశాలము తేటపడును. ఇందింకను గొన్ని నాడులు, లేక విషయములు కనబడక పోవచ్చును. శాసనములలో కనపడినంతవరకు మాత్రమే యిచట వ్రాయబడినది.

పట్టిక

రాష్ట్రములు, నాడులు లేక విషయములు లేక సీమలు:— దేవరాష్ట్రము, వేంగీరాష్ట్రము, కర్మ్మ లేక కమ్మరాష్ట్రము, ప్లాకిరాష్ట్రము, యలమంచి కళింగము లేక మధ్యమకళింగము. కుడూరవార, గుద్దవాడి, గుద్రవార, నేత్రపాటి, ప్లాకి, చెన్నూరుపల్లి, గుండేరువాటి, కన్నేరవాటి, వెలనాడు లేక వరనాడు, భోగపురము, సింకనతవాడి, ప్లోన్నాడు, ప్రోలునాడు, వేంగినాడు, అత్తిలినాడు, పాకునార లేక పాగునవార, కండేరువాడి, కోనూరునాడు, ఉత్తరఖాండేరువాడి, పెన్నాతవాడి, కమ్మనాడు, గుడ్లకండేరునాడు, బోరుపునాడు, ఏత్తపినాడు, రెండేరులనడిమి, దాతుపల్ల, కోనకండ్రవాడి, శకటమంత్రినాడు, తాండిపత్తి విషయము మొదలైనవి.



వేగిపురోత్సవ హర్షచంద్రికలు

శ్రీ బలుసు రామకృష్ణారావు, ముండూరు.

శా. శ్రీ తో, చెన్నలరారి హస్తితురగ శ్రీనాథభూనాథ ఖ
ద్యోతప్రాభవులెల్ల తెల్గుపుడమిన్ వ్యూహప్రబంధ ప్రభా
పాలితంబుగ భూతలకాలమున నత్యంతంబుగ పెంపారి, వి
ఖ్యాతిన్ జెంది మఱుంగు కేగితివి; ఫీ కర్ణా వేగిరాజ్యేందిరా. 1

కం. పల్లవ చాళుక్యాములు
బల్లిదులై యేలి తొల్లి ప్రతిభానిధులై
చెల్లిరి నీయందు తెలుగు
తల్లికి తలమానికముగ దనరితి కాదే? 2

కం. అరయగా ద్రిలింగరక్షిత
ధరణీభాగంబు తెలుగు తల్లి యనంగా
పరిపాలించెన్ గద మును
వీరాధికవీరు డాంధ్ర విష్ణువు ప్రీతిన్. 3

ఉ. అట్టి ధరాతలంబునకు నన్నిట మిన్నగనై భవంబునన్
దొట్టి తెలుంగుపల్కులకు దోరపుగల్మి దనర్చి పెంపుమై
బెట్టిన పేరుగా వెలసి, వేగియనన్ మహనీయరాజ్య సు
ట్టిటనరాని మార్గముల నెంతయు నొప్పితి వెట్టి పుణ్యమో? 4

మ.వి. పరవీరజ్వాలనుల్ భవత్పతులు భాస్వత్తేజులేలంగ వి
స్తరమై తెంచు తలంచి యొంటొరుల చేతస్సిద్ధిగా నొప్పి, రూ
పతి యాదాస్యవిమోచనావసరము, భావించి యుల్లాసన్
స్ఫురణం బైతివి యుత్సవాదుల సంపూజ్యస్థితిం జెందుచున్. 5

సీ. ఏనాడు వైభవం బూని యుత్సవముల
సంప్రీతి నొందితో శాంతి నిల్పి
ఏనాడు రమ్యహర్మ్యాననంబున సొంపు
పెంపార బెడగితో ప్రేమ నిల్పి
ఏనాడు మహనీయులేల ధర్మాలంకృ
తవగుచు గులికితో దాంతి నిల్పి
ఏనాడు చాతుర్య మానసంబున దోప
చిఱునవ్వు నవ్వితో చేగిరించి

తే. ఎపుడు "వేగీపురంబు"గా నెంతయున్ బ్ర
భావమున నాంధ్రలోకాన బ్రబలినావొ!
కాలగతినొంది నమసి యుక్కాలమందు
స్మరణకీగతివచ్చితే సాగి 'వేగి!' 6

మ.వి. తొలినిన్ బాలనచేసినట్టి నృపసంస్తోమంబులేమార్గ్గ సా
ర్చ్యులలిన్ బొల్చెడి యుత్సవంబులదెసన్ సొంపారపాల్గొన్న నీ
వలతిన్ జూడకదుఃఖమున్ విడిచి రాజ్యాధిక్యతన్ గాంచు నీ
పలుకుల్పన్ దలపోయు యుత్సవము లారూఢిన్ విలోకించుమా. 7

సీ. ఎనలేని సైన్యముల్ సునభుజాబల శౌర్య
విభవు [illegible] విభులతోడ
మహిమంబు మెఱయ మహాసియుక్షండిత
గాయక [illegible] తతితోడ.
పరభయంకరమహా [illegible] బలదుర్గ
ప్రాసాదభ [illegible] వైభవముతోడ
రమణీయవనహార్మ్య విమలమండ్కృతి
మణికాంతులలరారు మహిమతోడ

తే. నాడుసొంపారగులికిన జాడనేఁడు
దోచనా! వేగి! మున్గా చుచుంటి
విటులలోకంబుపూజించు పెచ్చుపెక్కి
యాంధ్రసామ్రాజ్యసంస్థాప నాత్మదెలుప.

సీ. ఒకవైపుమహానీయ బలజ్వాలతి నేల
నొకవైపు ప్రసంస్థాప మొందినావు
ఒకవంక రాజన్య లకళంకులగుచున్న
నొకవంక వైభవం బాప్పినావు
ఒకచక్కినాంధ్రంబు ప్రకటంబుగ సమయం
బరిసి యుంకొకచక్కి బెట్టినావు
ఒకతతిరాజేంద్రులోడగా నొకతతి
గూలి పాత్రి తమోలిగొన్న

తే. విమలకీర్తివి పరికింప వేఁగినేఁడు
ప్రేమతో జమిందారులర్చించి యాంధ్ర
లోకమున నినుజాట సుశ్లోకయుతులు
ఎందరో మహనీయులు బంధుకోటి
గ్రామసోదరంబుఁ వచ్చి కఠినమైన
వికృతమై చెలంగెడి నీదు విగ్రహంబు
గాంచి ఖిన్నులై నినుగావ నెంచియిపుడు
ఘనతరోత్సవానంద విఖ్యాతి పూర్వ
దలచిరింక వర్ధిల్లు ముజ్వలముగాఁగ. 9

ఉ. నాయకులెందరో నిను ఘనంబుగ సర్చన జేసి ప్రోల్లసిల్
వేయువెలుంగు వేల్పునకు వేగి సమర్పలియన్నమాట సు
స్థాయిగి నాంధ్రిలోకమున జాటదలంచిరి నీ కృతజ్ఞతా
ప్యాయత బాపుకాల మొలరారయసానా! భవిష్యదాంకముల్. 10

ఉ. కావున పూర్వవైభవము గాంచిల మహాత్తరవిక్రమోజ్జ్వల
శ్రీ వెలయ కృషి తెలుగునీతి కృతార్థత జెంది యాంధ్రలో
కావ వైభవముల్ గాని వికాసవిభూతి నమంతమూలము నీ
భాషిసంహోన్నతిగా నెడిఁ ... పునంపు వేరికో! 11



శబ్దశాసనుండు

శ్రీ దివాకర్ల వేంకటావధాని, M. A. (Hons)

వేదనిగూఢతత్త్వము భువిం బచరించిన పంచమాగమం
బాదిమభాషలో రచితమౌట నెఱింగి విచారమూని తా
నే దెవరెట్టులాడిన గ్రహించెడి యాంధ్రుల నుద్ధరింప నా
శ్రీనయ వేదముం దెలుఁగు చేసితి కావె కవీంద్రకుంజరా!

వ్యాకృతి, రూపసంపద, పదాదికవిస్తృతి, ఛందమేమియున్
లేక యసంస్కృతం బను ననిశ్చితరూపము నౌ తెనుంగుకున్
శ్రీకవితమ్మునం బ్రకటచిహ్నిత [illegible]మైన ర
మ్యాకృతి గూర్చి శిరశ్శిలా [illegible]గట్టితి రత్నసౌధమున్.

గాఢతమిస్రలో వెలుఁగు కల్పనచేయుట దుర్గమాట వీ
పృథుతర ప్రదేశమున బాల్యపు రాజసమ్ము చూపుటల్
భాషావికారమధ్యమున బంధురరూపము నచ్చుకొట్టుటల్
ప్రౌఢతమీఱఁ గెవ్వరు భారతమాంధ్రమునన్ సృజించుటల్.

సురశిల్పబ్రచిరత్నరత్నములు మాం లోకజ్వలితాంధ్రభా
స్వరవాక్త్రక్షకపుంఖముల్, ప్రతిహారచ్ఛటపుసూత్రాన సుం
దరతరాకృతిగుచ్చి భారతకథానవ్యస్రజంబు భూ
తరుణీకంఠమలంకరించితివి వింతల్ తెల్పి ధన్యేంద్రుఁడా.

వివిధామ్నాయపురాణశాస్త్రగతసంవిత్స్ఫూర్తి పౌనిపు స
త్కవితాసక్తుఁడవౌట వేదములఁ బాటి తాత్పర్యుఁడై
యవనీపాలకగోపతిసము చాళుక్యక్షోణి ఘూర్ణి వి
కవలంబాయెడి మంచు మాంధ్రజనభాగ్యంబ ఫలించెంగదా.

రసమమృతంబుగాఁగ, మధురంబులు వాక్యసుధాళివాక్యమ్ము లా
విసరము గాఁగ ధారాప్రతతి ద్విపసముచ్చయమ్ము రహించఁగా
నసదృశభావముల్ ప్రసరిదాంతరవేగలుగాఁగ భారతో
ల్లసిత మహాసుధాపగ వెలార్చితి వాంధ్రవసుంధరాస్థలిన్.

ఒకచింతామణి నీవు వ్రాసితివొ లేదోయంచు విద్వాంసులౌ
రక వాదంబులపైని వాదములొనర్పం జొతెయుగా నాంధ్రమం
దకలంకంబుగ నీవువ్రాసినకృతిన్ సార్థద్విపర్వంబునన్
బ్రకటత్వంబువహింపనే శతసహస్రప్రాజ్య చింతామణుల్.

సురనదినాభగీరథుఁడు సోమకళాధరుతోడుపాటు చే
ధరణికిఁ దెచ్చె రాముచరితంబు రచించెను నాకుఁజూఁడు వి
స్తృతతర వేదశబ్దములసాయముచే మఱినీవో శూన్యతా
పరివృతమూర్తివై నలువభంగిసృజించితి వాక్ప్రపంచమున్.

ఆంధ్రభూభృజ్జైత్రయాత్రాప్రధానాంగ
భద్రదంతావళప్రభులనడలు
గోదావరీమహాకూలంకషోచ్ఛలత్
కల్లోలఘట్టనోద్గతరవములు
త్రైలింగభూతలోద్యానవాటీలతా
ప్రసవనిర్గతమరుత్పరిమళములు
విద్విషత్కంధరావిచ్ఛేదన ప్రవీ
ణాంధ్రసైనిక కృపాణాంచలములు
నొక్కటొక్కటిగా నిల్చియుండు నెదుట
గరువతనమును మాధుర్యగౌరవమ్ము
హృదయహారిత్వము జ్వల్యమీవు కావ్య
గర్భమునయందుఁగూర్చు కాలమందు.

మతిమంతుల్ కవిపండితుల్ సుకవితామాధుర్యముం గ్రోలఁగా
నితరుల్ వీనులవిందులక్షరములం దేహాదురమ్యత్వమున్
స్తుతియింపన్ రచియింతు భారతమునంచుం దాల్తుఁజేకొన్న యా
ప్రతినదీర్చితివక్షరాల పెచిరార్థశ్రీల సద్ధ్వనిధీ.

పాత్రలచిత్తవృత్తులస్వభావ మెఱింగి, రసాకరమ్ముగా
యాత్రముఁగొల్పు సంఘటన లద్భుతరీతిసృజించి దృశ్యముల్
నేత్రపురఃప్రదేశమున నిల్పుచు వ్యర్థపదాలువాడకే
చిత్రముగాఁగథారచనసేయుట నీదగుసొమ్ము సత్కవీ!

శ్రవణానందకరధ్వనిప్రచితముల్ సంస్కారసంపూర్ణముల్
నవనీతాభములైనశబ్దముల విన్యాసముల్చేనొప్ప నీ
కవనంబాతొలిపల్కు ఋక్కులవలెం గ్రమ్ముంగా మ్రోయునా
నవగాథల్త్రయులైన నీనుడులయందాశ్చర్యమే తద్ధ్వనుల్.

యౌవనమందు మత్తగజయానము కన్నులకబ్బినంత సం
భావనచేయుచుందురు కవివర్యులు నీమహనీయశిక్షణ
శ్రీవిభవంబుచే సుకవిశేఖర! పుట్టియు బుట్టకుండనే
యావిలసద్గతిక్రమములబ్బిన యాంధ్రకవిత్వకన్యకున్.

కష్టము కావ్యసృష్టి, మఱి గాసటబీసటమైన భాష ను
త్కృష్టము రూపొసంగుచుఁ గ్రొత్తగ వచించుట యంతకంటెనుం
గష్టము దానిసుందరముగా వెలయించుట దుష్కరంబు సూ
స్రష్టవు శబ్దశాసితవు సత్కవిరాజవు నీకుఁదక్కఁగన్.

ఆదరమొప్ప నీరచనమంతపదింబదిగాఁ బఠించి త
త్స్వాదుకవిత్వమాధురులెదం గదియించిన తిక్కయజ్వ వి
ద్యాదయితుండటంచు మహితాత్ముఁడటంచు నినున్నుతింపఁగా
మోదలగా గ్రహింపరు ప్రబుద్ధులె వేఱు నీకుఁబొచ్చెమే.

ఎట్టికవుల్ శ్రమంపడి యహీనముఁ బ్రభఁ జెల్లనైతకున్
బిట్టుగ కావ్యసౌధము పునాదులు తీర్చితి సుస్థిరంబుగాఁ
గట్టిరి వానిపైఁ సొగసుఁగట్టడముల్ కవిరాజులంత నీ
పెట్టినభిక్షకాదె సుకవిప్రకరప్రణుతైకవైభవా!



వేంగీదేశసామంతులగు తెలుఁగుచోడరాజులు

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చౌదరి.

వేంగీదేశమున కమ్మనాడు, పాకనాడులలో పాలించిన తెలుఁగు చోడరాజులకు మొదటి వాసస్థానము కడపజిల్లాలోని పొత్తపి. ఇచటనే వీరు పాలించుచు వృద్ధిజెందిరి, వీరు కరికాలుని వంశీకులమని చెప్పుకొనిరి. కరికాలుఁడు కనిగిరికి దక్షిణముగా నున్న యనేకారణ్యములను గొట్టించి పొత్తపినాడు, పులుగులనాడుల యందనేక గ్రామములనునిర్మించెనని యితని తర్వాత యచట నచట నాయకస్థలములో కొన్ని పల్లెలును, అడవి మనుష్యులు నుండెడివారనియు స్థానికచరిత్రలు తెలుపుచున్నవి.[1] ఈతడు తన వంశీకులను పొత్తపిలోనిల్పినట్లు కనబడుచున్నది. తెలుఁగుచోడులకు మూలపురుషుఁడు కరికాలుఁడేనని వారనేక శాసనములందు చెప్పుకొన్నను, పేరునకే యది చెప్పుకొనిరని పూర్వ చరిత్రకారులు భ్రమపడిరి గాని యిప్పుడా సంశయములేదు. కరికాలుని తర్వాత నుండిన వారిపేళ్లనేకము లిపుడు శాసనములందు దొరకుచున్నవి. కరికాలుని తర్వాత నావంశములో "పాండవ కరికాలుఁడు – దాశవర్మ – వీరలవంశమున నందివర్మ – సింహవిష్ణు – సుందరవర్మ – సుందరనందివర్మ – ధనంజయవర్మ – మహేంద్ర విక్రమ లేక నవరామ – ఎరియమ – విజయకామ వీరార్జున – అగ్రగణిపిడుగు – కొక్కిలి – మహేంద్ర వర్మ – మొళంచోళ – నృపకామ – దివాకర – శ్రీకాంతచోళ (లేక చోళధీర) – చోళభూపాలు దేవ – విక్రమాదిత్యచోడ – శక్తికుమార(కి) మాదిత్య – సత్యాదిత్య – చోళికముత్తరాజ – వీర ప్రతాపచోళ – కీర్తికాంతచోళ – బల్లయచోళ ఉగ్రమాహిత్య – జటచోడ – జటచోడభీమ – తెలుగుబిజన – ఎరికల్ముత్తరాజ పుణ్యకుమార – ధనంజయరాజు లేక మకరరాజు మున్నగువారు పదియవ శతాబ్దము వరకు పాలించినట్లు కనబడుచున్నది.[2] వీరందరికి సరియైన వంశావళి గాని, వరుసక్రమముగా నెవరెవరెచట నెచట పాలించినది తెలియగల సమగ్రశాసనములు లేవు గాని కొన్ని గుర్తులు కానవచ్చుచున్నవి. ఈవంశీకులందరును "మనుగాంతక, పొత్తపిచోడ, చరణసరోరుహ, విహితవిలోచన, కారితకావేరీతీర, కరికాలకుల రత్నప్రదీపాహిత కుమారాంకుశ, శ్రీమన్మహామండలేశ్వర, ఒరయూరుపురవరాధీశ్వరా" దిబిరుదులు వహించుచువచ్చిరి. కరికాలుఁడుగాని, తత్పూర్వీకులుగాని మధురను జయించుటచే మధురాంతక బిరుదమువచ్చియుండును. కావేరీతీరమున నొరయూరునకే కరికాలుఁడు పాలించెను. అందుచే నా బిరుదము ధరించిరి. త్రిలోచనపల్లవుని జయించి నందులకా బిరుదము వచ్చెను.

పైన నుడివినవారిలో నందివర్మ యందరికన్నను, పూర్వీకుడుగనున్నాడు. నందివర్మ సింహవిష్ణు, మహేంద్రవిక్రమవర్మ మున్నగు పేర్లు కాంచీపురమున పాలించిన పల్లవరాజుల పేర్లవలె నుండుటవల్లను, కరికాలుని తర్వాత వారిరాజ్యమును కంచిప్రాంతమున పల్లవరా

1 Kaifhits of Pottapi, Duvvur, Chittivel etc in Local Records.

2 Ep. Ind XI & V p. 123, N: 5, 6 & 7/C. p of 1936 and A. R. for the year ending with march 1938 p. p 80 & 79 and nos'. 310 & 330 of 35-36

జుల చేతిలోనికి వచ్చినట్లు కన [illegible] టువన్నను, [illegible] తెలుగు [illegible] డు [illegible] మొదటివాడు పల్లవ రాజులకు సామంతుడైయుండ, [illegible] చరిత్రకారులు [illegible] హించుచున్నారు.[1]

నందివర్మకు సింహవిష్ణు, సు [illegible] వర్మ, [illegible] వం జయు [illegible] ను ముగ్గురు పుత్రులనియు, [illegible] ప్రతాపచోళ మహారాజ [illegible] మహేంద్ర విక్రమవర్మ జనించి, పాండ్య చోళ కేరళరాజ్యముల [illegible]. మ [illegible] నవరామాది [illegible] వనిగు [illegible] గణముగిత [illegible] వర్మ [illegible] కుమార [illegible] [illegible] పుణ్యకుమార [illegible] [illegible] తెలుగు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాజ్యము [illegible] యురు [illegible] ము [illegible] ములు [illegible] లోని [illegible] నములు [illegible]

[illegible] ని శాసనమొకటి కలదు.[6] విక్రమాదిత్య [illegible] రాజు, విక్రమాదిత్య [illegible] పుణ్యకుమార, ఉత్తమాదిత్య జటా చోళ నృపాలుర శాసనములు [illegible] లించినవి.[7] ఉత్తమాదిత్య [illegible] [illegible] కలవు.[7/1] పుణ్య కుమార [illegible] హించి [illegible] ము పాలించుచు [illegible] [illegible] మునునది [illegible] పురము [illegible] గ్రామము లోని [illegible] సముల [illegible] [illegible] దేవశర్మకు దానమిచ్చెను.[8] ఈతని [illegible] యకు వసంత పో [illegible] మహాదేవి [illegible] గ్రామములో [illegible] భూమిని [illegible] [illegible] పాతమున [illegible] పాయ ము [illegible] ఈ కథ చే [illegible] మాంగు కడప [illegible] గాలి [illegible] చరిత్ర [illegible] మహారాజ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

1 Ep Ind XI p 341.
2 Ibid
3 శ్రీ [illegible] శాసనములో [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ [illegible]
4 A R of 1905 09 part II & J. A. H. R. S. vol VII
5 Ibid
6 C. p. no 5 A R 1936
7 A R for 1938 (march)
7/1 Ibid p 79 & 80.
8 Ep Ind XI.
9 No 384 of 1904 & Magazine-Madras Christian College Jany 1929

డుదేవాటని పాలించినట్లందు గలదు.[1] మరి కొన్ని కూడ కలవు. కండకోట రాజధానిగా చోళిక ముత్తరాజు, ధనుంజయ మొదలగు చోళ రాజులు గాంగరాజులకు, పల్లవరాజులకు సామంతులుగా క్రీ.శ. 750 ప్రాంతమున బాలించియుండురని రైసుదొర వ్రాయుచున్నారు.[2] పైనసుడివిన వారిలో నందివర్మ దాదాపు క్రీ. శ. 550–575 మధ్యను, సింహవిష్ణు 575–600 మధ్యను, మహేంద్రవిక్రమచోళుడు 600 625 మధ్యను, పుణ్యకుమారచోళుడు 625–675 మధ్యను, పాలించినట్లు కొందరు చరిత్ర కారులూహించిరి, గాని యివి యింకను నిశ్చయము గాలేదు.[3] వీరాస్యుడే ధనంజయుడేమో నింకను తేలలేదు.

పుణ్యకుమారునితర్వాత విక్రమాదిత్యుడును, తర్వాత నాతని కుమారుడగు శక్తి కుమార విక్రమాదిత్యుడును, తర్వాత సత్యాదిత్యుడును పాలించినట్లు కనబడుచున్నది. సత్యాదిత్యుడు రేనాడు 7000 గ్రామములు (లేక జనములు) సిద్ధి వెయ్యి గ్రామములు (లేక జనములు) ను పాలించినట్లు చెప్పకొనెను.[4] సత్యాదిత్యుడు చిరుంబూరు గ్రామమున నైదు మర్తుల భూమిని దేవశర్మయను బ్రాహ్మణుని కొసంగి శాసనము వ్రాయించెను.[5] విక్రమాదిత్యునిభార్య మొళంచోళమహాదేవి శాసన మొకటికూడ గలదు.[6] ఈమె యాతని తల్లి గాని ముత్తవతల్లిగాని కావచ్చును. ఎరికచోళ రాజు ముత్తరాజుల పేర్లను వ్రాసిన శాసన మొకటి నల్లచెరువుల పల్లెలోనున్నది.[7] సత్యాదిత్యుని తర్వాత నతడే పాలించియుండునని చరిత్రకారులూహించిరి.

ఈ తెలుగుచోళులు స్వతంత్రముగా కొంత వరకును, కొంతవరకు కితరరాజులకు ఆకాలము నందే లోబడియును, రేనాడు, సిద్ధి, పొత్తపి లేక పాకనాడులు పాలించుచుండెను. వేంగి దేశమునందలి కమ్మనాటిని కూడా ప్రాచ్య చాళుక్య చక్రవర్తులకు లోబడి పాలించుచుండిరని యనుటకు కొన్ని గుర్తులు దొరకుచున్నవి. బాపట్ల కయిఫీయతులో క్రీ. శ. 515–575 సం॥ల మధ్య కమ్మనాటిలో వీరకదంబచోళ, శ్రీకంఠచోళ (శ్రీకాంత చోళనామయుండును.) నోళభూపాలదేవులు పాలించిరనియు, ఆయువాలపల్లియను గ్రామమును శ్రీకంఠచోళుడిచ్చెను. శ్రీనారాయణస్వామికిచ్చెననియు వ్రాయబడినది.[8] శ్రీకాంతి చోళుని శాసన మొకటి [illegible] లో దొరకినది.[9] [illegible] గ్రామము [illegible] శ్రీపతేశ్వరునకు కొసంగి శాసనము [illegible].[10] [illegible] చేసిన గన్పించుచున్నది. గాని యది [illegible] 12 వ

1 No 466 of 1906.
2 Ep carnatic. vol VIII Intr. p. 7
3 J A. H. R. S. vol VII.
4 Ep Ind XI.
5 J. A. H. R. S. vol VII p. 221.
6 No. 400 of 1904.
7 J. A. H. R. S. vol VII & no 495 of 1906.
8 Kaifhit of Bapatla in Local Records.
9 A. R. of 1908-09 part II &
10 C. p. no 5 of A. R. ending with March 36.

శతాబ్దము వాఁడుగ నున్నాఁడు.[1] శక 915 సం॥ నాటికి కమ్మనాటిలో స్వతంత్రముగ ఇతఁడు మల్లి దేవుని పాలనము గన్పడుచున్నది.[2] ఇతని శాసనము బాపట్లలోనే యున్నది. పైననుదివిన ఆరిపీళ్లలో కొన్ని బిరుదనామములే యుండుట వల్ల వారిని గుర్తింప లేకున్నాము. శ్రీకాంత చోళుని శాసనమొకటి ఇటీవల లభించినది గదా. ఇది మండర గ్రామమును ప్రేతేశ్వర దేవుని పూజాపురస్కారములకై శ్రీ ... గురువున కొసఁగుట వ్రాయించినది.[3] దీని లోను, పుణ్యకుమారుని శాసనములోను పైనుదహరించిన వీరి పూర్వుల బిరుదులు చాలకనున్, పైనుదహరించినట్లు వ్రాయబడినవి. గాని యుందలి బిరుదు నామములవల్ల వారి పేర్లను, చరిత్రను తెలుసుకొనుట సాధ్య పడుతున్నది.

దాదాపు క్రీ.శ. 850 ప్రాంతమున ఒక్క యుచోడుఁడను నతఁడు గూడ పాలించినట్లు శాసనముగా దొరకిన యాతని శాసనమును బట్టి తెలియుచున్నది.[4] ఇతఁడు మండరపాక, ఇనుంచోలు గ్రామములందలి సీమయును ప్రేతేశ్వరుని కొసంగెను. శా.శ. 878 ప్రాంతమున మిక్కిలి ప్రఖ్యాతి నొందిన తెలుఁగు బిజ్జన పాలనము కనబడుచున్నది. ఈయన పరాక్రమమును గురించియే వీరి వంశీకులందరును తమ తమ శాసనములందు జెప్పుకొనిరి. తిక్కన సోమయాజిగూడ తన నిర్వచనోత్తర రామాయణమున నీతనిని గురించి హెచ్చుగా వర్ణించియున్నాఁడు శా. శ. 878 లో కడప జిల్లా కోమంగురులో గొన్నికోట భూములను గట్టియు బోయనికి దానమిచ్చి శాసనము వ్రాయించిన బిజ్జన యితఁడనియే నాయభిప్రాయము.[5] ఈశాసనమందీతని బిరుదావళు లేమియు లేకున్నను, అది యీతని పరిపాలనా కాలమునకు సరిపడుచున్నది. ఈ రేనాటి రాజ్యమా కాలములో వైదుంబి, నోలంబి, కాంచీపురచోడ, పశ్చిమచాళుక్య, రాష్ట్రకూట రాజులందరికి రణరంగముగ గన్పడుచున్నది. ఈ తెలుగు బిజ్జననుగురించియు నాతని మనుమనిగురించియు ఓపిలిసిద్ధిచోడుని శాసనమున నిట్లు చెప్పఁబడినది.[6] మల్లిదేవుని గురించి

చ. బిరుదనఁదన్నయా తెలుఁగు
బిజ్జన మన్మఁడు మల్లిదేవుఁడ
చ్చెరువగు మన్మ... సాత్త్వికయు
చ్చ... యమీనుగ వ్రాలి పాకనా
టిసదరయొక్క... పేఁబజని
నేలు... బల్లవు దండు ... త
త్క... కుంభ... క్షీకల
తాతతి బు... పుత్రికను.
అని వ్రాయుచు, బిజ్జననుగురించి,

క. దండిజగదొబ్బ గండఁడు
గండరగండఁడు వీర-ఖని బిజ్జనయు
ద్దండుఁడు దాఁబడు మువ్వుర
గండండను దారనిలపె గటకములోనన్.
అని వ్రాసియున్నాఁడు. తిక్కనసోమయాజి వర్ణన మిట్లున్నది:—

1 The Cholas vol I p, 354.
2 S. I. I. vol vi no 139 (A. R. no 178 of 1897)
3 C. p. no 5/A. R. for 35-36.
4 C. p. no 6/A. R for 35-36.
5 No 241 of 38
6 S. I. I. vol vi no 628.

"చ. [illegible] ముం[illegible]
[illegible]
[illegible] నాతనిఁగలయ
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]."

10 వ శతాబ్ది [illegible] నాలవ [illegible] యాతని జంపిన [illegible] మన్నది.[1] [illegible] రాజ్యముపై [illegible] వచ్చి యాతని [illegible] [illegible] సంహరించి [illegible] బడుచున్నది. [illegible] లో [illegible] తో [illegible] ఆనామము [illegible] లేదు. [illegible] [illegible] [illegible] [illegible] ఉద్య [illegible] విజయ [illegible][4] చెననియు [illegible] ఉదయగిరియగు [illegible]! [illegible] పల్లవుల [illegible] తెలియుట లేదు. [illegible] మనము [illegible] పాకనాడు పాలించు [illegible]

వులపాలను [illegible] నిచ్చెనని పైనచెప్పఁబడినది. ఈ [illegible] సమన్వయము [illegible] లేదు. గాని తగిన నిదర్శనము లింకను గాన రావు. శ. శ. 864 స॥ [illegible] అనంతపూరు జిల్లాలో నొలంబపల్లవుల పాలన గలదు. దీనిని [illegible]."

ఆపల్లవులలో [illegible] రాజుల [illegible] ముండియుండును.[3]

శా. శ. 893 [illegible] రాజ్యము [illegible] [illegible] వేంగీ [illegible] ఈతని [illegible] చిరకాలము నిలిచి [illegible]. శా. శ. 901 [illegible] లో [illegible] తర్వాత [illegible] పాలనకు [illegible] ఇతని రేనాటి రాజ్యము 7000 గాక, పాకనాడు 21 వేలు, [illegible]నాడు, వెలనాడు ప్రాంతములన్నియు [illegible] చున్నది. ఈతడు [illegible] చక్రవర్తులలోని బాదపునకిచ్చి వివాహ మొనర్చుటచే దగ్గరి బంధువయ్యెను. బాదపుని ప్రత్యర్థియగు దానార్ణవుని, అతని సహాయముగా వచ్చిన నృపకామునిని రణరంగమున జంపి, మహాశూరావాతారుఁడై వేంగీదేశమంతటిని శా. శ. 909 వరకు అవిచ్ఛిన్నముగా పాలించి కాంచీపురమును [illegible] దిగ్విజయ స్తంభ శాస

1 J A H R. S. vol VI.
2 S I. I vol VI no 561
3 S. I. I. vol VI no 561 for Nolamba Pallavas ruling in S. S. 864.
4 A. R. for 1935-36 p. 55 & 57.

నమును లిఖించినట్లు తెలియుచున్నది.[1] ఇప్పటి త్రిశిరాపల్లి మండగు జటచోడభీమునిగూర్చి కొణిదెన రాజధానిగా పాలించిన పృథ్వీనాం తెలుగు చోడులు తమ మూలపురుషుని జెప్పకపోవుటను బట్టి, వారి వంశ కుల నియు, నీతసివంశము వారిలోనే అంతరించన్య ననియు చెప్పవచ్చుగాని ఎటపోకని మనము రాలని చెప్పుకొన్న త్రియాదేవి యొక్కగా యొక్కటి గానవచ్చుచున్నది.[2] ఈమె త్రిభువన మల్లదేవ చోడుని తల్లి కొండిదేవికిని, యీ మెకను చాళుక్య విజయాదిత్యదేవునకు మేనమామగా చెప్పుచున్నారు. ఈమె రామయోధుని కన్య. ఈ సీముడవ జట చోడుని పుత్రసంతానమున మాత్రము కొణిదెన చోడులు దిగువ నగరే గన్పడు చున్నారు.

ఈ జటచోడభీముడు బహుపరాక్రమ సంపన్ను లోకశిక్షత నిరుపము వహించి, తనతాటి రాజ్యమును విస్తరించి. అతడు మండలమును జయించి, యచటి వైదుంబ రాజగు రెండవ సద్రయ్యను జయించి లోబరచుకొని, కాంచీపురమున రాజసింహే శ్వరాలయమున శా. శ. 904 లో దిగ్విజయ శాసనము లిఖించెను. అంకితనికి "అపసరా ధరణ, సమస్తైక వీర, రణరంగ రాక్షస అసహాయ విక్రమ, సగీర్వాయ బృహస్పతి, సౌజన్యధవళ, ఆకార భగీరథ, రాజమకర ధ్వజ, విక్రాంతి చక్రాయుధ, క్షత్రియకుల నిస్తారక, గండలాసాహస, కలికాలచోళ, అరిరాజ భయంకర, త్యాగమహార్ణవ, సరి లోకరుద్ర," మున్నగు బిరుదావళి వ్రాయం చెను. ఇతని చరిత్ర మయును లేనియు లేవుగాని యితడు మిక్కుటముగా నన్నప్పుడే రాష్ట్రకూటరాజు కృష్ణదేవుని సైన్యము తన రాజ్యమునకు దండెత్తిరాగా, దానిని పాతమార్చెను. కలింగదేశ భాగము కొంత వాడి యీతనికి లోబడియుండెను. ఇతడున్న క్షేత్రములు దేవాలయములు, వనములు నిర్మించెనని యు, దాక్షారామ భీమేశ్వరున కనక స్వర్ణరత్నాభరణాదులు. వీనా వాక్యప్రభువులు పదునాల్గింటియు గాని శాస నము వ్రాయబడియున్నది. కళింగదేశ రాజు లగు కామార్ణవ, విజయాదిత్య రాజు లను కూడ యితడు దిగ్విజయమున కంపెను. కామార్ణవుని పుత్రియగు అంకిదేవి గానా ప్రభుని తల్లియనుటచే, పూర్వచాళుక్య రాజులు కళింగరాజులకు దగ్గరి బంధువులై యుండి, వారు జటచోడుని పక్షము వహించి, యుద్ధము చేసి వచ్చినను తిరిగి జయించి. ఈతడు చివరకు కాంచీపుర చోళరాజగు రాజరాజు, చాళుక్యశక్తివర్మతో జరిగిన ఘోర యుద్ధములో మరణించినట్లు కనబడు చున్నది.[3]

శ.క 945 సంవత్సరమునకు కమ్మనాటిలో తెలుగు బిజన మనుమడగు పినమల్లిదేవుని పాలనవచ్చెనని లోగడ వ్రాసితిని. శక 981 సం॥నాటికి పొత్తపిలో విక్రమాంకుశ శ్రీ చోడ మహారాజు పాలనమును, రెండవ పాడిలో విస్సన చోడమహారాజు పాలనమును గానవచ్చు చున్నది.[4] వీరి శాసనము లాయాచోట్ల

1 J. A. H. R. S. vol X pp. 16-60.
2 S. I. I. vol VI no 634 (A. R. no 188 of 1897)
3 204 & 237 of 1931,
4 392 of 20 & L. R. vol 22.

లభించినవి. శ.క 951 [illegible] నా [illegible] చోడుని శాసనమొ [illegible] లోగనబడుచున్నది.[1] ఇది యమ్మలకు [illegible] వాడి యనను [illegible] పండెను.

[illegible] 98 — 1161 [illegible] పాలించిన కాంచీపుర చోళ [illegible] వో త్రె చోళులకు [illegible] మున్నది. [illegible] జనాడి యను 7 వేలదేశము [illegible] పాలించుచుండి [illegible] ముతను. ఇది [illegible] గుచుండెను. శ.క 970 [illegible] రాజధిరా [illegible] మంతి [illegible] అప్పి [illegible] యు, శ.క. 971 [illegible] రాజు 31 వ పాలన సంలో రాజరా [illegible] ధిరాజును ఇచట పాలించుచు [illegible].[2] [illegible] శ. 1012-44 మధ్య [illegible] రాజేంద్ర 1 వాలలో [illegible] 4 వ పాలన సం [illegible] రాజును [illegible] గలదు.[3] [illegible] రాజు (985–1016) పాలన [illegible] లో [illegible] కంచి శాసనమున్నది.[4] [illegible] భీముడు [illegible] రణర [illegible] నని లోగడ తెలిపితిమి. ఈపై [illegible] చోళుడు తమకు లోబడియుండిన కారణముననే కాంచీ [illegible] లు [illegible] పాలించి [illegible] [illegible] [illegible] ఈతని [illegible] రాజరాజు I పాలనములో [illegible] [illegible] శ.క 1001 [illegible] లో [illegible] చున్నది. [illegible] లోనిది లోకలు [illegible] లో [illegible] న్నది.[7] [illegible] 1001 సం [illegible] లభించినవి. [illegible] శ 1047 సం [illegible] లభించినవి. [illegible] విక్రమ చోళ సామంతుడుగా [illegible] 6వ సం॥న [illegible] మహారాజునకు [illegible] హారమునిచ్చి శాసనము [illegible].[8] కులో త్తుంగ చక్రవర్తి I రాజ్యమునకు వచ్చిన పిమ్మట

1 592 of 1920.
2 279 of 1895 & 295 of 1922.
3 The cholas I. p 325
4 79 of 1921.
5 14 of 1890 & S I. I vol III no 52.
6 49 of 1918.
7 L. R. vol 22.

[illegible] లించుకుండిన కామచోడని కుమారుఁడును [illegible] రదేవుఁడు [illegible] పలసము కమ్మ నాటి [illegible] 103[illegible] పాలించుచుండినట్లు గాన వచ్చుచున్నది.[4] [illegible] పట్టము [illegible] [illegible] [illegible] ఇచ్చియుండెను.[6] [illegible] నాకొలమునం [illegible]

1 [illegible] of 190[illegible]
2 [illegible]62 of 1905
3 [illegible]lochana Pallava-K[illegible]rikala by Dr N V R.
4 S I I. vol vi no 1328
5 102 of 19[illegible]2
6 S. I. I. vol vi no 155.

లారాదిత్యుడు పాలించుచుండెనని లోకడ తెలిసితిమి. ఇతడు వే [illegible] 3 వ [illegible] సం॥ శక 1044 [illegible] లో జేతరసపానము [illegible] ఉండెను.[1] ఈతడు గూడ [illegible] నాటిలో గొంతభాగము పాలించుచుండెను. ఈతడు శక 1044 లో [illegible] భూదానము గావించియున్నాడు.[2] ఇతనికి "రాజరాజ పృథ్వీ" యను [illegible] కుమారుడు [illegible] లో [illegible] యించిన శాసనము [illegible] తెలియుచున్నది.[3] విక్రమచోడుని యనంతరము వేంగీదేశమునకు [illegible] శ. 1135 లో [illegible] యయ్యెను. ఈ కాలములో తెలుగు చోడ [illegible] లో [illegible] వన మల్లదేవ [illegible] పాలించుచు [illegible] త్రిభువనమల్లదే [illegible] "పెనువరా [illegible] మూలభృత్య" [illegible] ములు గలవు.[4] [illegible] పొన్నమదేవి, [illegible], కామదేవి యను [illegible] అంక [illegible] మున వని యనుమానము [illegible] మున్నది. [illegible] వాయము. [illegible] వేయిటికథ [illegible] సన్నిదోడుని కుమార [illegible] వమునకు క్రిందిపద్యము తెలుపుచున్నది.

"చ. అ[illegible]
[illegible] యం
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]."

ఇ[illegible] రాయ [illegible] సను, [illegible] నిపాలనము పాక [illegible] బడలేదు. [illegible] యచోడు [illegible] గాని [illegible] గాని, వారిభార్యలు కామదేవి, పొన్నమదేవి యనువారు శ. క. 1076, 1057 లలో దీ[illegible]నములు గావించియున్నారు.[6] [illegible] య [illegible] నమొకటి శ. 1054 నాటి [illegible] గలదు.[7] [illegible] య [illegible] లు [illegible] కామదేవి, కామ [illegible] భార్య [illegible] దేవి [illegible] ములు [illegible] య [illegible] ములు గాన [illegible] లేదు. [illegible] జని [illegible] మొక శాసనము [illegible] న్నది. దానిబట్టి [illegible] మున [illegible] య [illegible] వా [illegible] మూడు [illegible] మొదటివాడు. ఇతడు కన్నరదేవుని సోదరుడనియు, కామదేవుని పుత్రుడ

1 583 of 1907
2 Ibid.
3 Nellore Inscriptions G. 86
4 S I I. vol vi No. 163
5 Ibid Nos 87 & 170
6 Ibid
7 Ibid No 166

డనియు దెలియును. ఇఁక బల్లయచోడుఁడు గొంకచోడుని మనుమఁడు, కామచోడుని పుత్త్రుఁడునై యుండెను.[1] ఈచర్చ యెట్లున్నను, రాచకీయముగానీ చోడబల్లియొక్క గాని, బల్లయచోడునియొక్కగాని ప్రావీణ్యమేమియు కన్పడుటలేదు. చోడబల్లికి శ్రీసతియందు జనించిన యొకటి నన్నిచోడుఁడు కుమారసంభవకావ్యమును తెనిగించి, తన గురువగు మల్లికార్జునునికి యంకితమిచ్చి, తన తల్లిదండ్రులకు కీర్తిగల్గించెను. రెండవ కామచోడుని పుత్త్రుఁడగు త్రిభువనమల్లదేవ చోడుఁడీయన సమకాలికుఁడుగా నుండి మిక్కిలి ప్రసిద్ధి వహించెను. అతనికాలములోని శాసనములు మనకు హెచ్చుగా గన్పడుచున్నవి. ఇంతేగాక, నాతఁడు మైసూరులోని హేమవతీ ప్రాంతములకు నైతము దేశరక్షణకై వెడలి, హేమవతిలో కులోత్తుంగుని ...డవ పాలనసంవత్సరమున తిరుమంగేశ్వరునకొక దానమిచ్చి శాసనము వ్రాయించి యుండెను.[2] ఇంకనాతని శాసన మొకటి కమ్మనాటిలోనేగాక నెల్లూరు జిల్లానలపగ్లలో గూడ గలదు.[3] ఈయనకు గూడ యిద్దఱు రాణులు గన్పడుచున్నారు.[4] మాచలదేవి, కామిదేవియనువారు. మాచమాంబివలన నాతనికి కన్నరదేవచోడుఁడు నన్నిచోడుఁడు, ii, చోడదేవుఁడనువారు జనించిరి.[5] ఈయనవద్ద అశ్వత్థ విద్దనప్రెగడ కొమ్మమల్లయ, కవనియు అన్నయ మున్నగు మంత్రులుండిరి.[6] ఈయన రెండవ కామదేవచోడునకు శ్రీయాదేవివలనగల్గినవాఁడు.[7] ఈతఁడు శ. క. 1064 లో కొట్యదొనగ్రామమును శ్రీశంకరాలయమునకును, శ.క. 1069 లో బల్లేశ్వరునకు గుండియపూడి గ్రామమును, కులోత్తుంగ విజయరాజ్య 15 వ సంగన కొట్యదొన భీమేశ్వరునికి వెలనాటకులోత్తుంగ గొంకరాజుతో గలిసి వృత్తిపన్నులును ధారవోసి యుండెను.[8] ఈతని భార్యలలో కామిదేవి కొట్యదొనలో అఖండ దీపదాన మొనరించెను.[9] ఈయనకు డెంకణాదిత్యుఁడను బిరుదము గూడ నీయబడెను.[10] ఈయన తండ్రియగు కామచోడునికి జగదొబ్బగండఁడను బిరుదున్నట్లీతఁడు తన శాసనమున వ్రాసెను.[11] ఈకామచోడుఁడు విక్రమచోళచక్రవర్తి కడను రెండవ కులోత్తుంగ చక్రవర్తి వద్దను కమ్మనాటి పాలకుఁడై యుండెను. త్రిభువనమల్లదేవ చోడరాజు అనంతరము కమ్మనాటి నాతని పుత్త్రులను రెండవ నన్నిచోడుఁడు, కన్నరదేవుడను వారు గన్నయ కొడుకుగుండయ నల్లసిద్ధికలను మంత్రులనుంచుకొని పాలించుచు

1 Ibid No 166 & 174
2 No 117 of 1899
3 S. I. I. vol vi No 630 & N. I- B. 142
4 Ibid No 647 & 651.
5 Ibid No 651.
6 Ibid No 132 & 128
7 Ibid No 610
8 Ibid No 635
9 Ibid No 647
10 Ibid No 651.
11 179 of 1899 & S. I. I. vol vi No 624

వచ్చినట్లు వారి శాసనములు తెలుపుచున్నవి.[1] ఇందలి నన్నిచోడుడు అగ్రసుతుడై యుండి శక 1073 & 1081 సంIIలలో తన తల్లిదండ్రులకు ధర్మార్థముగా కొన్ని భూముల నచట కేశవస్వామి కొసంగెను.[2] ఇక పొత్తపి, పాకనాడుల బాలించినవారి విషయ మరయుదము.

విమలాదిత్యుని పాలన తర్వాత పొత్తపి రాజ్యమును బేతరాజు వంశీకుల పాలనలోనికే వచ్చినట్లు కనబడుచున్నది.[3] బేతరాజునకు భీమరాజు, యర్రసిద్ధి, నల్లసిద్ధి యను మువ్వురు కుమాళ్ళు. వీరి కాలములో పొత్తపినాడే గాక మహారాజవాడి పాలనము కూడ వారిక్రిందకు వచ్చెను. దానిని కూడ వీరు కులోత్తుంగ చక్రవర్తి వంశీకుల పక్షముననే సామంతులుగా పాలించుచుండిరి. భీమరాజు పాలన మాత్రము ముఖ్యము కనుబడుటలేదు. యర్రసిద్ధి తన రాజధానిని నెల్లూరునకు మార్చినట్లు కనబడుచున్నది. ఈతనికి రాజరాజపట్టి యను బిరుదము గలదు. ఈతడు రాజరాజు ii కాలములోను మూడవ కులోత్తుంగుని కాలములోను సామంతుడుగా నెల్లూరున బాలించెను. ఈతని ప్రధానియగు తిక్కనాయకుడు కంచిలో నొకశాసనము వ్రాయించెను.[4] ఈయనకు శ్రీదేవియను భార్య గలదు. నారపసాహిణిభీమి నాయకుడు అలతూరివద్దను, గొల్లపూడి బ్రహ్మినాయుడు కావూరులోను యీతనివద్ద రాజ్యప్రతిపాలకులుగా నుండిరి.[5] ఈతని కావమబిడి సిద్ధరస చోడుడు కూడ నొకడు గలడు. ఇతడు గూడూరు తాలూకాలో వ్యవహరించుచున్నట్లు గన్పడును. ఈతనికి భుజబల వీర, సాహసోత్తుంగ, కీర్తినారాయణ, అయ్యనసింగు బిరుదములు కూడ గలవు.

ఈతనికి నల్లసిద్ధి ii, బేతరాజు, తమ్ముసిద్ధి యను కుమాళ్ళుండిరి. ఈతడు కాంచీపురమును జయించి తొండమండలము బాలించినట్లు అచట శాసనములు తెలుపుచున్నవి.[6] యర్రసిద్ధి సోదరుడగు నల్లసిద్ధి నెల్లూరు రాజధానిగా మహారాజనాడిని పాలించెను. కాంచీపుర ప్రాంతమునకు కులోత్తుంగుడు iii వెడలినపుడచట నీతడు జయించెనట. ఈయనభార్య కమలాదేవి. ఈయనకు రాజమల్లదేవ, భుజబల వీర బిరుదములు గలవు. ఇతడు యర్రసిద్ధి యనుమతిపై నాగవుదోలను పురము గట్టించెను. ఈతని భార్య యచట నొక చెరువు త్రవ్వించెను. ఈతడు కాంచీపుర రాజ్యము నుండి కప్పము గైకొనుచున్నట్లు చెప్పుకొని యున్నాడు. చే[illegible]లో వ్రాయించిన ఈయన శాసనమొకటి శా. శ. 1114 సంII నాటిది కనబడుచున్నది.[7] ఈ కాలముననే శక 1114 లో రాజగండగోపాలుడు తిరపున శ్రీ రంగనాథుడొకడు నెల్లూరు స్వామికి దానమిచ్చెను.[8] యర్రసిద్ధి తర్వాత నెల్లూరు

1 175 of 1899 & శాసనపద్య మంజరి నెం. 43.
2 S. I. I. vol No 645 & 646.
3 No 583 of 1907.
4 No 363 of 1919. ఇది రాజరాజ iii పాలన ౮వ సంII నాటిది.
5 Nellore Inscriptions R/37 & S/58.
6 621 of 1909 & 363 of 1919.
7 No 483 of 1906
8 Ibid No 150.

ప్రాంతమును కులోత్తుంగ చక్రవర్తి iii కి సామంతుడుగా రెండవ నల్లసిద్ధి తరపున మన్మసిద్ధి i పాలించెను. శా. శ. 1109 మొదలు 1135 వరకు నీతని పాలన గనబడుచున్నది. ఈతని భార్య నూంకమ చాల భక్తురాలుగా నుండెను.[1] ఈశాసనములు చెంగల్పట్టు, కాళహస్తి, కడప జిల్లాలలోనున్నవి. ఈతనికి తమ్ముడగు తమ్ముసిద్ధి గూడ రాజ్యపాలనలో దోడుగా నుండి యువరాజుగానున్నట్లు కనబడును. నెల్లూరులోని విష్ణ్వాలయమునకు శా.శ. 1111సంIIలో నితడు కోవూరను గ్రామమొసంగెను. ఇట్లే గూడూరుతాలూకాలోని గుణపాడు నందలి తిరునంగాడు దేవరకు వేలూరను గ్రామమిచ్చెను.[2] ఈతని శాసనములు కడపజిల్లా నందలూరులో గూడ నుండెను. అందుచే నచటి వరకు నల్లసిద్ధి పాలనమున్నదనవచ్చును.[3]

ఈయన పాలన పిమ్మట శా.శ. 1127 సంII నుండి తమ్ముసిద్ధి పాలన గనబడుచున్నది. ఇతడు గూడ కులోత్తుంగుని సామంతుడే. క్రీ. శ. 1207లో ఇతడు తన తల్లియగు శ్రీదేవిపేరిట శ్రీపురాగ్రహారమును, పల్లికొండదేవునకు తామరచెరువను గ్రామమునిచ్చి యశస్వియయ్యెను.[4] కైవందూరు గ్రామము వర్తకులు కొని, దేవుని కొసంగగా పన్నులు మినహాయించెను.[5] వేంగీదేశ వ్యవహారములు యీకాలములో చాల మార్పులకులోనయ్యెను. ఒకప్రక్క కాకతీయ రాజుల ప్రతిభ హెచ్చి గణపతిదేవ చక్రవర్తి వేంగీరాజ్య మంతటిని హరించుటకై విపుల ప్రయత్నములు గావించుచుండెను. క్రమముగా నాతడు కమ్మనాడు, వెలనాడు ప్రాంతములు ఆక్రమించి యచటి కమ్మనాటిచోడులను, వెలనాటిచోడులనువశపరచుకొని తన సామంతులుగా జేసుకొనెను. ఇంతవరకును కులోత్తుంగచక్రవర్తి i వంశీకులకు నమ్మకమైన సామంతులుగానున్న నెల్లూరు, పొత్తపి చోళరాజులకీ కాలమున క్లిష్టపరిస్థితి వచ్చెను. మొట్టమొదట వీరు కాకతీయులతో పోరుచు వారిలో గలిసిన వెలనాటి చోడులతో గూడ పోరాటములు గావించుచున్నట్లు కనబడుచున్నది.

నల్లసిద్ధి ii కుమారుడగు తిరుకాళతిదేవుడను తిక్కరాజు i రాజ్యమునకు వచ్చునప్పటికిట్టిస్థితులలో నుండెను. ఈతడు 18 సంIIల ప్రాయమునందే వెలనాటి పృథ్వీశ్వరచోడుని తోడ్దలపడి యుద్ధమాడి యాతనిని సంహరించెనట. కర్నాటసోమేశ్వరుడును పాండ్యరాజులు నుగలిసి కాంచీపుర ప్రాంతమును ఆక్రమించుటకై దండెత్తివచ్చినపు డీతడు వారలను పారద్రోలి "చోళస్థాపనాచార్య" బిరుదమును గూడ వహించెను. ఇతడు మూడవ కులోత్తుంగునికిని, మూడవ రాజరాజునకును సామంతుడుగా నుండి రాజ్యరక్షణకై మిక్కిలిపాటు పడెను. ఈతిక్కరాజు సామర్థ్యమును గురించి తిక్కన సోమయాజి తన నిర్వచనోత్తరరామాయణమున నిట్లు వ్రాసియున్నాడు.

"సీ. లకుమయగురుముఖారికి నెత్తివచ్చిన
గొనడెయాహవమున-ఘోటకముల
దర్పదుర్జయులగు దాయాదనృపతుల

1 No 601 of 1907
2 Nellore Inscriptions S/34.
3 S. I. I. vol v No 494 & N. I. N/72.
4 No 1200 of 1930.
5 No 578 of 1907.

ననిలోన బఱపడే-యాగ్రహమున
శంభురాజాదిప్ర- శస్తారిమండలిఁ
కముజేర్చి యేలడే- కంచిపురము,
జేదిమండలముగా- సిగఁజేసి కాళవ,
పతినియ్య కొలుపఁడే, పలచమునకు
శ్రీ రాయగండ గోపాలున రాతిభయక
రాయపెండార బిరుదాభి-రాముసుభయ
రాయగండాంకు ఖండియ-రాయుదిక్క,
ధరణివిభుఁ జోలరాజుల కరిదిగాదె?"

ఈ మహారాజునకు కవిసార్వభౌమ బిరుదము గలదు. ఈయనవద్ద పెద్దయామాత్యుఁడను ఆస్థానకవి యుండెను. సిద్ధనామాత్యుఁడను సేనాధిపతి యుండెను. గంగయసాహిణి యను సేనాధిపతి యీతనివద్ద నుండి పిమ్మట కాకతి గణపతిదేవ చక్రవర్తి కడకేగెను. ఈతిక్కరాజు కాంచీపురమున రాజరాజపాలన 21 వ సం॥లో నచటి దేవునకొక గ్రామమును దాన మొనరించెను.[1]

గణపతిదేవుఁడు క్రమముగా నీరాజ్యముపై దండెత్తి కులోత్తుంగ చక్రవర్తి iii ని పట్టుకొని నట్లు యీమధ్య శాసనమొకటి దొరకినది.[2] అందుచేత నీతని చివరకాలములో రాజ్యము కాకతీయ రాజ్యమునకు లోబడినట్లు కన్పడుచున్నది. కాంచీపురి వరకు గణపతిదేవుని రాజ్యము నెలకొల్పఁబడెను. ఈ తిరుకాళదేవునివద్ద అల్లుతిరుకాలదేవుడు, అతని తమ్ముఁడగు విజయాదిత్యుఁడు, ప్రోలిరెడ్డి, మున్నగు ప్రసిద్ధ సేనానులు గూడ నుండిరి.[3] వీరందరాయా కాలములలో జరిగిన యనేక యుద్ధములందు పాల్గొనుచు, చోళసామ్రాజ్యమునే నిలబెట్టుటకు ప్రయత్నించిరి, గాని యిదివరకే బలహీనమైపోయిన యీ రాజ్యమును నిల్పజాలకపోయిరి. కంచి, కాళహస్తి ప్రాంతములలో మూడవ కులోత్తుంగునికిని, మూడవ రాజరాజునకును సామంతులుగానీ నెల్లూరు చోడరాజులతో సంబంధములుగల్గిన తిరుకాలత్తిదేవ, శశికుల చలుక్కివీరనృసింహ యాదవరాజును, సింగపిళ్ళయూర్ వరపు వీర రాక్షస యాదవరాజును పాలించుచున్నట్లు వారి శాసనము లనేకము తెలుపుచున్నవి.[4] వీరికాలపు శాసనములు కంచి, కాళహస్తి, తక్కోలము, రామగిరి, తిరుచ్చానూరు, తిరువోరియూరు, సెంజి మున్నగు చోట్ల గలవు. అచట వీరును వీరి బంధువులు ననేక పన్నులను దేవుళ్ళకు దానముగా నొసంగిరి. దీపదానములును, భూదానములును గావించిరి.

ఈ తిక్కరాజు చివరకు కాంచీపురమున పాండ్యులు గావించిన దండయాత్రలో క్రీ. శ. 1249 ప్రాంతమున జనిపోయినట్లు చరిత్రజ్ఞు లభిప్రాయపడిరి. ఈవంశీకులలో చాల మందికి గండగోపాలబిరుదము గలదు. ఈతని యల్లుడు గూడ దీనిని ధరించెను. ఈ తిక్కరాజు వైష్ణవభక్తుఁడుగా గన్పడుచున్నాఁడు.

కమ్మనాటిలోను, పాకనాటిలోను కొన్ని

1 No 621 of 1909.
2 J. A. H. C. vol 1. No 1.
3 Nellore Inscriptions. G/77, R/20 & N/16.
4 S. I. I. vol IV nos. 645 & 851.
S. I. I. vol V no. 1379
" vol VIII nos. 371, 480, 85.
No. 165 of 1930, 122 of 1922 & 94 of 1905 & 87 of 22 no. 607 of 1909.

గ్రామముల పాలనమును సాగించుచు, ముఖ్యముగా చాళుక్య చోడ చక్రవర్తుల సేనానాయకులుఁగా వ్యవహరించిన మరికొందరు చోడ రాజులు గూడ మనకు శాసనములందు గానవచ్చుచున్నారు. ఇట్టివారిలో శా. శ. 1058 ప్రాంతమున పోతనచోడరాజును,[1] శా. శ. 1078 ప్రాంతమున నాతని కుమారుఁడగు జిక్కదేవచోడుఁడును,[2] కమ్మనాటి యందున్నట్లు కన్పడుచున్నది. కొచ్చెర్లకోట ప్రాంతమున శా. శ 1089 దాపున పంటదేవచోళరాజు,[3] కనిగిరి తాలూకా గూడూరు ప్రాంతమున శా. శ. 1159 దాపున చోడదేవ, చోడ, చిక్కచోడులు యొక్కయు,[4] శా. శ. 1164 లోబయ్యచోడునిపాలనమును,[5] శా. శ 1176 దాపున హరిదేవచోడుని యొక్కయు, అధికారములు గానగుచున్నవి.[6] ఈ చివరివారు కాకతీయ సామంతులు గావచ్చును. ఇంకను పరాయపల్లి ప్రాంతమున శక 1101 దాపున మల్లవిష్ణువర్ధనుఁడను తెలుఁగుచోడుని యధికారము గన్పడుచున్నది.[7] శక 1117లో విప్పర్లలోకీర్తిరాజు, మల్లిదేవచోడరాజు, పాలన గన్పడుచున్నది.[8]

కులోత్తుంగుని చివరి కాలములో కమ్మనాడు గణపతిదేవునకు లోబడినను, నెల్లూరు, కంచి ప్రదేశములలోని సామంతులు కొందరింకను అతని పాలనమును గుర్తింపక కులోత్తుంగుని యొక్కయు నాతని తర్వాత పాలనకు వచ్చిన మూడవ రాజరాజు యొక్కయు, పాలనమే గుర్తించుచు శాసనములు లిఖింపఁ దొడఁగిరి. ఇట్టివారి నణఁచుటకై గణపతిదేవుఁడు యీ తెలుఁగు చోడరాజులలో నిదివరకు పాలనలో లేని మరి రెండు కుటుంబముల వారిని పైకిదీసెను. కందుకూరి ప్రాంతమున నుండిన మల్లదేవుఁ డొకఁడు. ఈతని వంశక్రమ మిట్లున్నది.[9] చోడబల్లికి శ్రీసతియందు జనించిన కవినన్నచోడునికి సూరరాజును, ఆతనికిఅనుజ ఘటంకార బిరుదాంకితుఁడగు రాజరాజు, ఆతనికి చోడమహాదేవివలన గల్గిన మల్లిదేవుఁడు ఆతనికి మహాదేవివలన జనించిన రెండవ నన్నచోడుఁడు, ఆతనికి మల్లిదేవుడు బుట్టెను. ఈతడుగాక మఱియొకఁడు ఓపిలిసిద్ధి చోడరాజు ii. ఈతనికి "బంకణాదిత్య, జగదొబ్బ, గండ కీర్తినారాయణాది బిరుదములు గలవు. ఇవి యన్నియు నాతని పూర్వీకులు ధరించినవే. ఈతని వంశక్రమ మిట్లున్నది.[10] రెండవ కరికాలుని వంశమున చోడబిజ్జనయు, నాతని మనుమఁడుగా మల్లిదేవుఁడును, ఆతనికి సిద్ధిదేవ మల్లిదేవులును, అందుసిద్ధికి సోమేశ్వర, మల్లి

1 N. I. Kn/11.
2 S. I. I. vol No. 153.
3 Nellore Inscription D/38.
4 Ibid Kn/22.
5 No 607 of 1909.
6 Ibid D/28.
7 Andhra Bharati vol 3 No. 12.
8 S. I. I. vol vi No. 587.
9 Nellore Inscriptions. D/24.
10 S. I. I. vol vi No. 206.
11 Ibid No. 628.

దేవులును, సిద్ధితిమ్ముడగు మల్లిదేవునికి ఓపిలి సిద్ధి,మల్లిదేవులను వారును అంవలి మల్లిదేవునకు గౌరి శ్రీ మహాదేవియందు ఓపిలిసిద్ధి ii యుజనించిరి. ఈతఁడు శక 1148 నుండి పాలించుచుండెను. వీరి సాహాయ్యముతో కమ్మనాటిని గణపతిదేవ చక్రవర్తి పరిపాలింప దొడఁగెను. శక 1189 ప్రాంతమున త్రిపురాంతకములో నొక సిద్ధయదేవచోడు పాలనగాన వచ్చును.[1] ఇతఁడు దామలదేవి, పెర్మాండిదేవచోడరాజుల పుత్రుడు.[2]

ఇఁక నెల్లూరు తిక్కరాజు పాలనలోనే గణపతిదేవునికి లోబడుటవల్ల, నాతని తర్వాత రాజ్యమునకు వచ్చిన యతని కుమారుఁడగు మన్మసిద్ధి ii గూడ గణపతిదేవునికి సామంతుఁడుగానే పాలించెను. ఈ మన్మసిద్ధియే తిక్కనసోమయాజిచే నిర్వచనోత్తర రామాయణమును రచింపఁజేసి దానికి కృతి భర్తయయ్యెను ఇతఁడు నెల్లూరు రాజధానిగా పాకనాటిని పాలించెను. ఈతన్నిపై అక్కన, బయ్యనలను దాయాదులు దండెత్తి రాజ్యమును హరించుటకు ప్రయత్నింపగా తిక్కన సోమయాజిని పంపి గణపతిదేవ చక్రవర్తి సహాయము బొంది వారల నణచినట్లు సిద్ధేశ్వరచరిత్ర వలన దెలియుచున్నది. దీనిని గణపతిదేవుని శాసనమొకటి ధ్రువపరచుచున్నది.[3] శా.శ. 1164 సంIIలో నిందలి బయ్యచోడుడు త్రిపురాంతక ప్రాంతమును పాలించుచున్నట్లు కనబడుచున్నది. క్రీ. శ. 1249 ప్రాంతమున నీదేశమునకు కొప్పెరుజింగఁడను పల్లవరాజును, 1250లో పాండ్యదేశ రాజను దండెత్తి వచ్చి కొంత దేశమాక్రమింపఁగా వారలను చక్రవర్తి సహాయముతో నీతఁడు వారలను వెనుకకుమరల్చెను. ఇతఁడు శా.శ. 1179 సంIIలో కోడూరు గ్రామమును తన తండ్రి పుణ్యాముననై బ్రాహ్మణులకు ధారవోసెను. దీనిని వెలమవారాక్రమింపఁగా మరల దానిని బ్రాహ్మణుల కొసంగినట్లు చేసెను.[4] ఈయన శౌర్యమును గురించి తిక్కన సోమయాజి యిట్లు వర్ణించుచున్నాఁడు.

"మ. ద్రవిడోర్వీపతి గర్వముందు నిమి శౌ
ర్యం బొప్పఁ గర్నాటక
ర్యవిఘాతంబునొనర్చి వైరి మనుజేం
ద్రశ్రేణికిం గొంగనా
నవనిం బేర్కొనియున్నయట్టి విజయ
ఖ్యాధీశ్వరుంగాసిగా
నెవిచెంజోళయ మన్మసిద్ధ యని బ్రా
యేటం బ్రగాఢోద్ధతిన్."

ఈయనకును కనిగిరిసీమలో ఆవలపాడున కధికారిగా నుండిన యాదవరాజగు కాటమరాజునకును పశుల మేపు బీళ్ల విషయమై తగాదాగల్గినపు డీతనివద్ద సేనానిగా నుండిన ఖడ్గ తిక్కన యను బ్రాహ్మణసేనాని చాలపరాక్రమమునుజూపి వీరస్వర్గ మందెను. ఈతఁడు గూడ నందు మరణించెనేమో తెలియదు. ఇతనివద్ద అల్లాడినాథుడను ముక్కంటికాడు పల్లవుఁడు శా. శ. 1180 ప్రాంతమున నొక

1,2 No. 175 of 1905.
3 J. A. H. C. vol I part I.
4 580 of 1907.

యధికారిగా నుండెను.[1] ఈ మన్మసిద్ధి తరువాత నతని కుమారుఁడగు ఇమ్మడి తిక్కరాజు నెల్లూరు పాలకుఁడయ్యెను. ఇది శా.శ. 1181 ప్రాంతమైయుండును. ఈసంవత్సరమే యీయన వద్ద నొక సామంతుఁడుగా నుండిన మధుసూదనదేవుఁడను ముక్కంటిపల్లవుఁ డీతని విజయమునకై యొక యగ్రహార మొసంగెను.[2] ఈ యిమ్మడితిక్కరాజు రుద్రమదేవి చక్రవర్తినికిసామంతుఁడుగా గన్పడుచున్నాఁడు. ఈయన కాలములో శా శ. 1201 సం॥మున వర్తకులు కొందరు కృష్ణాపట్టణమున మన్మసిద్ధేశ్వరాలయమునకు కొన్ని సుంకములు సమర్పించి శాసనము నెలకొల్పియున్నారు.[3] గాని శక 1189 సం॥లో దర్శితాలూకా యీదురల్లిపాడు పాంతములందు సింగయ దేవగడిదేవుని పాలనము గన్పడుచున్నది.[4] ఈతని తర్వాత నెల్లూరునుండి కంచి వరకు గల ప్రాంతమంతయు మనుమగండ గోపాలచోడరాజు శ. శ. 1279 నుండి పాలింపఁజొచ్చినట్లు కనబడుచున్నది. ఈయన రుద్రమదేవి చక్రవర్తికిని, తర్వాత వచ్చిన వీరప్రతాపరుద్రదేవ చక్రవర్తికిని సామంతుఁడుగా నున్నట్లు కనబడుచున్నది. ఇతడు తన శాసనమునందు "ప్రతాపరుద్రభూప ప్రసాదార్జిత నైభవు డ" నని లిఖించియున్నాఁడు.

మనుమగండగోపాలుఁడు కొంతకాలము రుద్రమదేవిచక్రవర్తినికి లోబడక యెదిర్చి చివరకు వీరప్రతాపరుద్రచక్రవర్తిచే జయింపఁబడి యప్పటినుండియు నాతని సామంతుడయ్యెనట. ఈయన వైష్ణవ భక్తాగ్రేసరుడగుటవల్ల నెల్లూరినందలి శ్రీరంగనాయకస్వామి కనేక దానములిచ్చి శాసనములు వ్రాయించెను. త్రిభువనచక్రవర్తి విజయగండగోపాలుఁడను నీతఁడు కంచిలోను చెంగల్పట్టు ఉత్తరార్కాటు జిల్లాలలోను పాలించెను.

అచట శకవర్షము 1172 నుండియు పాలించెను. ఈతని పాలనమచట 26 సంవత్సరముల వరకు నున్నట్లు అచటి శాసనములు తెలుపుచున్నవి. శా. శ. 1218 సం॥ న మనుమగండగోపాలుఁడు ప్రాటూరులో 80 పుట్లభూమిని శంకరాలయమున కొసంగి శాసనము వ్రాయించెను.[5]

పాకనాటిలో శా.శ. 1212 ప్రాంతమున చోడమల్లిదేవుఁడను నాతని పాలనము దర్శితాలూకాయందు గానవచ్చుచున్నది. ఇతఁడు వీరప్రతాప రుద్రదేవుని సామంతులలో నొకఁడు. ఈతఁడు భీమవరములో గోపాలనాధస్వామిని ప్రతాపరుద్రుని పుణ్యమునకై ప్రతిష్ఠించియున్నాఁడు.[6] శా. శ. 1219 ప్రాంతమునాటికి కమ్మనాటియందుగూడ యీ వీరప్రతాపరుద్రుని సామంతుఁడైన మనుమగండ గోపాలరాజు పాలన గన్పడుచున్నది. ఈతఁడు కొట్యదోనలోని చెన్నకేశవస్వామికి కొంత భూమిని దానమిచ్చెను. ఇతఁడు మనుమసిద్ధి చోడుని జ్యేష్ఠకుమారుఁడని, తన తండ్రి యైదుగురుకుమాళ్ళలో మధ్యవాఁడని

1 Nellore Inscription K/61.
2 Ibid K/62.
3 Ibid G/45.
4 Ibid D/24.
5 S. I. I. vol vi No. 650.
6 Nellore Inscription D/6.

యుండు లిఖించెను.[1] ఈతనికాలములో కాంచీపురముపైకి పాండ్యరాజులు దండెత్తిరి. అప్పుడచట కూడ నీతఁడు పాలించుచుండెను. పాండ్యులచే నితఁడు ఓడింపఁబడి, మరల ప్రతాపరుద్రచక్రవర్తి రేచెర్ల దాచానాయనింగారిని, ముప్పిడి నాయనింగారిని సైన్యముతో బంపఁగా, మరల నెదుర్కొని పారఁద్రోలెను. పిమ్మట నీతఁడే యచట పాలించుచు వచ్చెను. ఈతనకు "మహామండలేశ్వర, భుజబలవీర, నిత్యసత్యప్రదాత, సేవణ కటక వేణుక ఖళన, దావపావకోపమాన, గుణ్జి కాంభోనిదున, ద్రవిళ బలవార్ధి పరిశోషణ బడబానల, రాయగండగోపాల, విహితాహితమాన భంగ, రాజవేశ్యాభుజంగాది" బిరుదులు గలవు.[2] ఈతఁడు పాలించు కాంచీపురముపైకి యీసారి కేరళ రాజగు రవివర్మ దండెత్తి వచ్చెను. ఆయుద్ధములో నితఁడు చనిపోయినట్లు కన్పడుచున్నది. అంతట నచట మానవీరుఁడను యోధుని పాలనకు నియమించి ముప్పిడి నాయఁడు వీరప్రతాప రుద్ర చక్రవర్తి కడకేగెను. కామయ భుప్పనింగారు శక 1244 ప్రాంతమున కందుకూరిని పాలించుచు వీరప్రతాపచక్రవర్తి సామంతుఁడుగా నుండెను. ఇతఁడు కమ్మనాటి నంతటిని పాలించెను. వేంగి దేశమున సామంతులుగా నిట్లు తెలుఁగు చోడులు వ్యవహరించు కాలమునందే[3] యీ వంశీకులలోని కోడూరు చోడరాజులు కొందరు పశ్చిమచాళుక్య చక్రవర్తుల సామంతులుగా తెలంగాణములో పాలించుచుండిన నిదర్శనములు లభించుచున్నవి. ఇట్టివారిలో శంకర చోడుఁడు, త్రైలోక్యమల్లుని సామంతుడుగా గంగాపురప్రాంతము పాలించెను. మాడిసిరను గ్రామప్రాంతమున చాళుక్య విక్రమ 8 సం॥లో (క్రీ. శ. 1083) రాజాదిత్య రసచోడుఁడు త్రిభువనమల్లుని సామంతుఁడుగా నుండెను.[4] ఇట్లే నిడుగనీచోడుఁడు, మల్లరసచోడుడు, కందూరిరుద్రయన చోడుఁడు, ఉదయనచోడుఁడు, భీమచోడుఁడు మున్నగువారుండిరి.[5] వీరిలో మొదటి యిర్వురును త్రైలోక్యమల్ల త్రిభువన మల్లసామంతులుగా జప్పఁబడినారు. రుద్రయనచోడుడు శా.శ. 1047 ప్రాంతముననుు, ఉదయన, భీమచోడులు శ.శ. 1084 ప్రాంతముననుు, ఉండిరి. ఉదయచోడుని జయించి యాతని కుమార్తె పద్మావతిని కాకతిప్రతాపరుద్రదేవ చక్రవర్తి పెండ్లాడెను. ఈశాఖవారికి "కోడూర్పురవరేశ్వర, కలంకి పురవరేశ్వర, కాంచీపుర త్రిపుర మాహేశ్వరాది అనేక బిరుదులు గలవు. వీరికి కల్కోడి, కల్పొన్నలు చిహ్నములుగా నుండెను. త్రిభువనమల్లుని సామంతులలో మల్లవరచోడుఁడు మిక్కిలి ప్రసిద్ధిగానుండెను.[6] ఈ తెలుఁగుచోడులు సామంతులుగా ననేక చోట్లకుబోయి వసించుట నేర్చుకొనిరి. చక్రకూటమండలమున ధారావర్షునివద్ద చంద్రాదిత్య చోడరాజొక సామంతుఁడుగానుండి వరసూరపట్టణమున నొక తటాకమును

1, 2 } S. I. I. vol IV No. 661.

3 Nellore Inscriptions K/40

4, 5 } తెలంగాణా శాసనములు పుటలు 111,122 & 127 హనుమకొండశాసనము.

6 ఈతనికి "అనేకసమరసంఘట్టనోపలబ్ధవిజయలక్ష్మీసమాలింగిత విశాలవక్షస్థలం" బిరుదు గలదు.

ద్రవ్యించి, శివాలయము నిర్మించి, వడ్డనాడు లోని యొక గ్రామ మొసంగి పేరొందెను.[1] నీతిశాస్త్రముక్తావళి, సుమతిశతకములు రచించినబడినయను భద్రభూపాలుడొకడుగలడు.

ఇతడు పశ్చిమచాళుక్య చక్రవర్తియగు భువనైకమల్లునికి సామంతుడు గానుండి విద్యద్గోష్ఠీవిహారుడుగా పేరుగాంచెను. కోడూరు శాఖకు జెందినవారిలో ఏరువచోడు లొక శాఖవారు. ఈకోడూరు శాఖీయులందరును దానవర్మ సంతతివారు. క్రీ.శ. 1121 సం॥ప్రాంతమున పశ్చిమచాళుక్య చక్రవర్తియగు త్రిభువన మల్లదేవునికి వంశమునందలి ఎరువతొండరాజు ఎరువప్రాంతము బాలించు సామంతుడుగా నుండి అతడు వేంగీదేశమును సంపాదించుటకైవచ్చినవుడు పాల్గొనినట్లు కన్పడుచున్నది. శా. శ. 1043 సం॥లో నీతని భార్యమైలమ ద్రాక్షారామ భీమేశ్వరుని కఖండ దీపదానమొనరించినది.[2] కాకతి రుద్రమదేవి చక్రవర్తిని కాలములో ఎరువ తొండయరాజు ii, ఎరువ మల్లిదేవ చోడులను వారు ప్రత్యర్థులుగా నుండగా, వారి నామె సేనాధిపతులగు అంబదేవుడు, గోనగన్నారెడ్డి యనువారు జయించినట్లు తెలియుచున్నది. క్రీ. శ. 1200 ప్రాంతమున నీ వంశములో భీమరాజను నతడు ప్రసిద్ధి వహించెను. ఈతనికి "చౌహత్త నారాయణ" బిరుదము గలదట. ఇది యెవరి వల్ల నీయబడెనో తెలియదు. పశ్చిమచాళుక్య చక్రవర్తియే యొసంగెనేమో? భీమనృపాలునకు దామనృపాలుడును అతనికి లక్ష్మీదేవి యను భార్య వలన సోమభూపతియు, నాతనికి సూరాంబ యందు గంగాధరుడను నామాంతరమును, అరిగండరగండ, రాయవేశ్యాభుజంగాది బిరుదులు గల అనదేవచోడు డును, అతనికి ఇరుగాంబిక యను భార్యవలన కామభూపతి యనబడు భక్తీశ్వరచోళుడును, అతనికి అన్నదేవచోడుడును బుట్టినట్లు అన్నదేవ చోడుని తామ్రశాసనము దెలుపుచున్నది.[3] ఇందలి ఏరువభీముని పరాక్రమమును గురించి యొకశాసనమున నిట్లు చెప్పబడినది. ఇతడు డొక్కనాడు వాసరనాడు, చక్రగొట్టము, మన్నెము, వడ్లక్కెలి, వేంగి, కళింగాది మండలములు జయించెనట.[4]

"ఉ. ఏఱువభీమ నీపగతు
 లెక్కనికొండలు చంచలాత్ములై
 దూఱనియట్టి ఘోరవన
 దుర్గములన్ వనితావియోగులై
 పాఱని త్రోవలుందినని
 పంగ్లను నాకట గూరలుప్పగా
 నేఱని కట్టులుంగలవె
 యీలవణాంబుధివేష్టితావనిన్."

ఈ రాజ్యమును కాకతీయ గణపతిదేవ చక్రవర్తి జయించి తనరాజ్యములో కలుపుకొని యుండెను. ఈ యెఱువవారు, కాకతీయ వీర ప్రతాపరుద్రుని రాజ్యము క్రీ.శ. 1323 ప్రాంతమున దురుష్కులచే భగ్నపరుపబడిన పిమ్మట నేర్పడిన రెడ్డిరాజ్య సామంతులుగా నున్నట్లు కనబడుచున్నది. భక్తీశ్వరచోళుడు క్రీ. శ. 1360 ప్రాంతములో నుండెను. ఇతడు వెలమ

1 ఆంధ్రుల చరిత్ర V 2 S. I. I. vol IV No. 1216. 3 J. A. H. R. S. vol I

4 తాళ్ళపొద్దుటూరు శాసనమున నీపద్యముగలదు. "ఉ" : పన్ని తురంగమంబునను బక్కెర వెట్టినవార్తవారికే విన్నభయంబునంగలంగి వీసర నాడును జక్రగొట్టమున్ మన్నియవడ్లకెలియును (లద్యవ) వేంగి కళింగలాదిగా నిన్నియునొక్కవాండ నేలిన భీమనృపాలుధాటికిలన్." శాసన పద్యమంజరి, I

వీరుడగు అనపోతానాయుని నాశ్రయించి యాతని సాయముతోను, వేదగిరి i సాయముతోను అనపోతారెడ్డి మీఁదికిని, కొప్పుల వంశీకుల మీఁదికిని, పోయి గుల్బర్గు పాలకుడగు ఫిరోజిషా గూడా సాయపడగా జివరకు 1366 సం॥ ప్రాంతమున కామపురియందొక రాజ్యమును నెలకొల్పుకొనెను. ఈతఁడు మిక్కిలి శూరాగ్రేసరుఁడనియు, బొగ్గర మున్నగు యవనరాజులను గులపుండివద్ద యువరాజుగా నున్నపుడే జయించెననియు, పాంచధార్లవద్ద గజపతిని, భరణిపాడువద్ద సింగభూపతిని, పెదకొండవద్ద దిబర్ ఖానును, నూరివరంవద్ద వీరానపోతారెడ్డిని ఓడించెననియు, తురుష్క సాయమున కర్నాటకరాజును గూడ ఓడించెననియు, అత్తిలివద్ద జరగిన యుద్ధములో శత్రువుల నెదిర్చి చివరకు కాటయవేముని సైన్యము శరణు జొచ్చగా పదివేల సైన్యమును రక్షించెననియు, ఉండిరాజుల సాయముతో కాకరపర్తివద్ద జరగినయుద్ధములో కన్నడ సైన్యమును హతమార్చెననియు, కాటయవేమారెడ్డి కుటుంబమును కాపాడెననియు, అనదేవచోడుని శాసనము తెలుపుచున్నది. ఈతని కుమారుఁడగు భీమచోడునకు అనవేమారెడ్డి కుమార్తెనిచ్చి వివాహము గావింపబడెను. ఈతఁడు శైవభక్తుఁడగుటచే నిత్యమూరుమార్లు ధ్యానించువాఁడు. ఇతఁడు పర్వతస్వామికి, త్రిపురాంతకస్వామికి చెరువాడు, అతుకూరు, అముదాలపల్లి యను గ్రామము లొసంగెను. ఈయనభార్య అన్నమాంబ. భీమరాజె గాక యీతనికి అనదేవచోడుఁడను మఱియొక కుమారుఁ డుండెను. ఈతఁడే తర్వాత రాజయ్యెను. ఈతని కాలములో గూడ రాజ్యము రెడ్లవశమయ్యెను. ఇది సోదరుఁడగు భీమచోడునితం త్రమువల్లనై యుండునని చరిత్రకారులూహించిరి. ఈతఁడు ఉండిరాజగు శ్రీచక్రవర్తి కుమార్తె ఇరుగాంబికను వివాహమాడి, ఉండిరాజులసాయముతో మరల నితఁడతి ప్రయత్నముతో భక్తీశ్వరుని వలెనే ఫిరోజిషా సాయముతోను వేదగిరి సాయముతోను తిరిగి తన రాజ్యమును నెలకొల్పెను. తర్వాత గూడ యుద్ధములు తగ్గలేదు. కాటయవేముని సైన్యమును కర్నాటక సైన్యమును తారసిల్లినను, వెలమ సైన్యమును, ఫిరోజిషా సైన్యమును యెదుర్పుటచే నీయన రాజ్యమును హరింపఁ జాలరైరి.

కాలవశమున క్రీ.శ. 1417 సం లో మరియొక యుద్ధము జరిగి, అందు విజయనగర దేవరాయలు, అల్లాడరెడ్డులు యెదుర్కొనఁగా ఆకాలమున ఫిరోజిషా సైన్యములు లేనందున ఓటమి సంభవించెను. అప్పుడీ అనదేవచోడుఁడు అల్లాడరెడ్డి పక్షమున బోరాడుచుండిన అరియేటి లింగనయను వానితో నెదిర్చి వీరస్వర్గమలంకరించినట్లు శ్రీనాథకవి రచిత భీమేశ్వర పురాణమునుబట్టి యూహింపఁబడుచున్నది. ఈతని కుమారుఁడు వీరభద్ర రాజేమయ్యెనో తెలియదు. ఈతని శా. శ. 1310, 1335 శాసనములు వరుసగా త్రిపురాంతకమునను, పాలకొల్లులోను గనబడుచున్నవి. ఈ యెదువంశములో సింగరాజునకును, లక్ష్మీదేవికిని బుట్టిన కేశవరాజొకఁడు గానవచ్చుచున్నాఁడు. ఇతనికి చిలుమూరు గ్రామములో వృత్తియున్నట్లు కనబడుచున్నది. అందలి భూమిని కొంత అమరావతిలోని అమరేశ్వరునికి దానమిచ్చి శాసనము లిఖించెను.[1] ఈ తెలుగుఁచోడ

1 S. I. I. vol vi No. 344.

రాజులకు క్రమముగా రెడ్డిప్రభుత్వమున ఆదరణతగ్గెను. వారికి పాలనాధికారములు లేకుండ బోయెను. అందుచే క్రీ. శ. 1430 ప్రాంతమునుండి వీరి ప్రసిద్ధత హెచ్చుగా గానవచ్చుట లేదు. కాని యీరాజ్యము తగ్గిన పిమ్మట ఒంగోలుతాలూకాలో శ. క. 1350 ప్రాంతమున గొందరు తెలుఁగుచోడరాజుల పాలన గానవచ్చుచున్నది. ఆలమందల తిరుమలరాజు పౌత్రుఁడును, అన పోతయ చోడరాజ పుత్రుడునగు గంగయచోడరాజు యొక్కయు, ఆలమందల నూంకయ దేవరాజుకొడుకు వీర అవుకు భూదేవచోడరాజుయొక్కయు శాసనములు (కనుపర్తి నాగులపాడులు) ఒంగోలుతాలూకాలో గన్పడుచున్నవి.[1] వీరచట పాలించుచువచ్చిరి. వీరికి తెలుఁగు చోడుల బిరుదులు లేకుండా "త్రిభువనాభి రుద్రుల వెన్ను సంబెట" బిరుదములుగలవు. వీరు విజయనగరసామ్రాజ్య సామంతులుగా బాలించిరేమో యని తలంతును.

"ఈతెలుగుచోడరాజులు ధరించుచుండిన ఒరయూరి పురవరాధీశ్వర" యనుబిరుదమును ధరించినట్టియు, నీచోడరాజుల సంతతివారే యని యూహించుటకు వీలుగానున్నట్టియు మరికొందరి పాలనమచట నిచట గనబడుచున్నది. ఇట్టి వారిలో శా. శ. 1207 ప్రాంతమునుండిన గొల్లపూడి కామానాయడు చిరమనగ్రామమునందును, శా. శ. 1212 ప్రాంతమున బద్యమద్రరాజుకొడుకు బయరాజుపాలనము రాజవోలు నందును, శా.శ. 1186 ప్రాంతములో కావలిలో మన్మసిద్ధి తమ్ముఁడగు కడనల్లితంగదేవరాజు పాలనమును, వేంగిదేశ సరిహద్దులలోనే గన్పడుచున్నవి.[2] ఇంకను ఇతర చోళ్లనుండిన యీ వంశీకులను గురించి యీ వ్యాసమున విస్తరించుటలేదు.

విజయనగర సామ్రాజ్య విజృంభణకాలములో నీ తెలుగు చోడవంశములనుండి మట్లవారు, కొండ్రాజువారు, కట్టావారు మిక్కిలి ప్రసిద్ధిజెందిన పాలకులుగానున్నట్లు ఆకాలపు చరిత్రజదివినవారికి తెలియగలదు. ఇంకను గొందరు గలరు. ఈతెలుగుచోడులు వారు వారు నివసించిన ప్రదేశములనుబట్టి అచటి గ్రామనామములనింటిపేర్లుగాధరించి యుండిరి. వీరు మొట్టమొదట చాళుక్య, హైహయవంశములవారితోనే బంధుత్వములను గావించి యుండిరి. క్రమముగా వీరు దుర్జయాన్వయులతోను, రెడ్లతోను, దక్షిణదేశపు పిళ్లయారులు లేక యాదవరాజులతోను బంధుత్వములు గావించుచు, సంతతను కలిసిపోయినట్లు కనబడుచున్నది. చాళుక్యులు, చోడులు సంబంధములు హెచ్చుగా నొనరించినపిమ్మట నీశాఖీయులు చాళుక్యులనియు, చోడులనియు బిలువబడుచు దుదకు ఇతరులతో గలసి యదృశ్యులైపోయిరని చెప్పవచ్చును. ఈచాళుక్యచోడరాజులలో చాలమంది జల్లిపల్లి వీరక్షేత్రమున శార్వరి సం॥(క్రీ.శ.1361) వెలమవీరులతో బోరుసల్పి మరణించినట్లు గన్పడుచున్నది.[3] నాటినుండి బహిరంగముగానుండుటకు జంకి రెడ్లలోను కమ్మవారిలోను, యితరులలోను గలిసిపోయి చాళుక్య,

1 Nellore Inscriptions. B/85 & 56.
2 Ibid A/25, 55 K/1 & 13
3 తెలుగోటివారి వంశావళి (Madras University)

చోడనామముల వాడుక తగ్గించినట్లు కనబడుచున్నది. దూరప్రాంతములవారు మాత్రము మామూలుగా జెప్పుకొనుచుండిరి. విజయనగరరాజ్యమున నుండిన వారిట్టి వారే. చాళుక్యుల నుండియు, చోడులనుండియు నేర్పడిన యనేక గృహనామములు గలవారి పేర్లు వెలుగోటివారి వంశచరిత్ర వివరించుచున్నది. అవి యిట్లున్నవి:– "సంబెటలేక సమ్మెట, మచ్చ, కొండ, చోడ, నందివాడ, తిరుమలరాజు, ఉదయగిరి, జూటూరు, సాళువ, మాదిరాజు, పాకము, పాకెము, గోవర్ధన, అప్పచి, పెండువ, బోలెపల్లి, కొమ్మలదేవు" మున్నగునవి. ఇంతేగాక శాసనములందును యితర గ్రంథములు అరవీటి వంశచరిత్ర, శివయోగ సారములలోను ఈ క్రిందిపేర్లు గలవు.

"తోలేటి, నిడదవోలు, అరవీటి, కోనేటి, నంద్యాల, అడపా, ఎలమంచి, గొల్లవాడ, పెమ్మసాటి, సిద్ధిరాజు, మంగలంపాటి, మూదిగొండ, భీమరాజు, గురురాజు, బాలక, సాళువ" మున్నగునవి. ఇందు హెచ్చుగా చాళుక్యులవిగాయున్నవి. లోకలు రికార్డులలో యీ చోడవంశములు కొన్ని యీ క్రింది రీతిని గనుబడుచున్నవి. "పొత్తూరి, కొండూరి, రాచిరాజు, మంచిరాజు, గొట్టి కంటి, వంగలి, మాద్రాజు, కాలువపోడి గురురాజు" మున్నగునవి. ఇతరకారణముల వల్లను, నివాసములనుబట్టియు వీరికి జనగా చోడరాజుల సంతతికిని, చాళుక్యులకును యీ క్రిందిపేర్లుగూడ కాలక్రమమున వచ్చినట్లు కనబడుచున్నది.

"సూర్యదేవర, వల్లూరు, నెల్లూరు, కోడూరు, మోపూరు, మాలెంపాటు, కొణిదెన, కంచెర్ల, పొందూరు, నక్కొండ, కందూరు, ఇమ్మడి" మున్నగునవి.

కమ్మవారిలో గల చోడ, సమ్మెట, కోనేరు మచ్చ, ఆలమండల, సరువ, కొండ, ఎలమంచి, పెలంపాటి, ఇమ్మడి, సూర్యదేవర, కొణిదెన, కోడూరు, కంచెర్ల, కట్టా, మున్నగు గృహనామములు తీచోడ–చాళుక్యవంశములు ప్రాబల్యవిహీనముగా వారిలో కలిసిపోయినవో స్పష్టపరచుచున్నవి. కమ్మవారి చరిత్రకారుడు. రెడ్లలో నెందరు కలసిరో చెప్పజాలము. వేంగిదేశమునందే యీ తెలుగు చోడులు మొదటి నుండి వృద్ధిజెంది, యనేక చోట్ల పాలనా భారము వహించి, సేనానాయకులుగా మెలంగుచు, ఆయా కాలపు చక్రవర్తులకు విధేయులై మెలంగుచు, విశ్వాసపాత్రులై యున్నట్లు వీరలచరిత్రము రుజువు పరచుచున్నది. ఇంతేగాక వీరు శైవ, వైష్ణవ మత వ్యాప్తులకై హెచ్చుగా పాటుపడుటయేగాక, సంస్కృతాంధ్ర భాషలను వృద్ధిచేసినట్లు గన్పడుచున్నది. వీరిశాసనములు పెక్కింట సంస్కృతశ్లోకములు, తెలుగు పద్యములును గానబడుచున్నవి. తిక్కనసోమయాజి వంటి కవీశ్వరులను బోషించుటవల్లనే వీరికి తెలుగుభాషపైగల యభిమానము దెలియగలదు. వీరు ఆంధ్రదేశస్థులమనియు, ఆంధ్రులమనియు దలంచి ఆంధ్రభాష నుద్ధరించుటకై పూనుకొన్నట్లు కనబడును. ఆంధ్రులలోనే వీరు చివరవరకు లీనమైపోయిరి. మచ్చునకు వీరి శాసనములలోని కొన్ని పద్యము లుదాహరింతును. శక. 1017 నాటి త్రిభువనమల్ల చోడుని శాసనమందలి పద్యము. (శాసన పద్యమంజరి 1)

"చ. త్రిభువనగీతకీర్తి నరదేవ
శిఖామణి గామధారుణీ
ప్రభుతనయుండు మండలిక
భర్గుఁడు భార్గవదాబ్జ షట్పదుం
డభినవరాముఁడర్యమ కులాగ్రణి
గుండియపృఁడి భక్తితోఁ
ద్రిభువనమల్లదేవఁడు ప్రతీతిగ
కంభునకిచ్చెఁ బేర్మితోన్."

శ.క. 1146 నాటి ఓపిలిసిద్ధిశాసనములోని. (S. I. I. Vol VI No. 628 & శాసన పద్యమంజరి I.)

"చ. అతనికిబుట్టె రొప్ప మధురాంతక
పౌత్రవి చోడసిద్ధిభూ
పతియును మల్లిదేవుఁడును
బాహుపరాక్రమవిక్రమక్రమున్
నతనరనాధ బాలకదరాస్థిర
పాదసరోజవైభవా
వితత సముద్రకాంచిపరివేష్టిత
భూపరి రక్షణక్రమముల్."

"చ. భూపదిలీపుఁడై పరఁగు
పౌత్రపిసిద్ధని తమ్ము మల్లభూ
శ్రీపతికిన్ సమస్తజగతీపతికి
న్నుతు లుద్భవించిరా
శాపరిపూర్ణకీర్తులు భుజా
బలవంతులునైన తొంటియ
రొయ్యపిలిసిద్ధియున్ కుల
సముద్ధరణుండగు మల్లిదేవుఁడున్."

నన్నిచోడుని మంత్రియగు అన్నమంత్రి శాసనమునందలిది. (శాసనపద్యమంజరి I)

"చ. గడుసరిలోభి యర్థమది
కన్నపుఁగానికిబందికానికిన్
బుడమికి నన్యకాంతలకు
భూపతికింజను మంత్రియన్ననిన్
బడసినయర్థమిష్టులకు
బంధుజనాళికి దీనకోటికిన్
గుడులకు వారిసత్రములకుం
జను శుద్ధచరిత్రపాత్రమై."

మచ్చునకై కొన్ని సంస్కృత శ్లోకములు శక 1219 నాటి మన్మగండ గోపాలుని శాసనము లోనివి.

శ్లో॥ శ్రీమత్కాకుస్థ లాంఛనోవి జయతిదేవః పురాణోహరి
స్తస్మాత్తేసురసౌరుహోదరజ నిర్విశ్వంవిధాతాసృజత్
తస్మిన్నాన్వర్యకుధాంశు వంశజనకా భూపాళదా
... ...
తకృపాణఖండిత రిపుక్ష్మాపాల దోర్మస్తకః ॥—

శ్లో॥ నల్లె సిద్ధిక్షమానాథాత్తేషామ్మధ్యమ జన్మనః
వంశమండన మాణిక్యం ప్రసూతం సుతపంచకం॥ ౨

శ్లో॥ రూపదానగుణాద్యైన కార్త్యైక శాలినా
న్యక్రితం సురభూజానాంపాండవానాంచపంచకం॥ 3

శ్లో॥ తత్రాగ్రజన్మనో మన్మగండ గోపాల భూపతిః।
ప్రతాపరుద్రభూపస్య ప్రసాదార్జిత వైభవః ॥ ౪
(S. I, I. vol iv No 661.)

ఆకాలపు వచనశైలి గూడ కొన్నిచోట్ల పద్యశైలిని మిత్తిమీరుచున్నది. కొన్నిచోట్ల పద్యముల నడకనే వచనములు వ్రాయించిరి. గ్రంథవిస్తరభీతిచేత వాని నన్నిటి నుదాహరింప మానితిని. మరియొక శ్లోకము త్రిభువన మల్లదేవచోడుని ప్రెగడ అన్నయ ప్రెగడ భార శాసనములోనిది.

శ్లో॥ శాకాబ్దేశశి శైల దిక్పరిమితేసౌమ్యాయనే సుస్థిరం
దీపం స్వస్యకులస్య దీపక ఇతి ప్రఖ్యాపినాతః శతే
ద్రాక్షారామ నివాసినే భగవతే భీమేశ్వరాయోజ్వలం
ప్రాదాన్నిత్యమఖణ్డతప్రథమినకోత్తీర్ణగోండు ధ్రువం।

ఇది ద్రాక్షారామ భీమేశ్వరాలయము నందలిది, శా. శ. 1071 నాటిది.

(S. I. I. vol iv No 1057

ఈ తెలుఁగుచోడుల పాలనలో రాజకీయా ధికారము వహించిన వారిలో "రాచనాయకు లులేక రాచకొడుకులు" (Royal officers) నూంక నాయకులు, మండడ్లు, దేసట్లు, అధ్య, క్షులు, ప్రెగడలులేక మంత్రులు, గ్రామశాస నులు, మండలేశ్వరులు, దండనాయకులు మున్నగువారుండి పరిపాలనా కార్యములు నిర్వహించుచుండిరి. ఒక్కొక్క గ్రామము ఒకే యూనిటుగా నున్నట్లు కనబడును. అవ సరమైనపుడెల్లను, గ్రామమందలి భూములను విడదీసి దేవాలయములకు, బ్రాహ్మణులకు దానములీయ బడుచుండెను. బ్రాహ్మణుల కిచ్చిన భూదానములు చాల తక్కువగానే యుండెను. ఇవి సామాన్యముగా చక్రవర్తు లును వారిముఖ్యోద్యోగులును మాత్రమే యిచ్చుచున్నట్లు కనబడును.

శ్రీ

మట్లవారివిూది చాటువులు

శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారు.

(5-4-1950 ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక నుండి)

మట్లవారి సంస్థానము తెలుగునాటి సంస్థానములలో పేరెన్నిక గన్నది. మండలేశ్వరులై మహాసైన్యముతో విజయనగర ప్రభువులకు సంగ్రామరంగములయందు బాసటయై నిలుచుటచేతనేకాక, కృతులు చెప్పి చెప్పించుకొనుటచేతనేకాక మట్లవారు విజయనగరరాజకుటుంబముతో వివాహాది సంబంధబాంధవ్యములు కలిగియుండుటచే గూడ మట్లవారి సంస్థానమునకు తెలుగునాటిసంస్థానములలో నొక ప్రత్యేకగౌరవము, నొక ప్రత్యేక స్థానము కలదు. కకుత్స్థవిజయ మనెడి ప్రబంధమును రచించిన మట్ల అనంతభూపాలునకు బిన తండ్రి మట్ల వరదరాజు శ్రీకృష్ణదేవరాయలకు అల్లుడు. రాయలవారి కుటుంబముతో సంబంధము చేసిన యీ సంస్థానపరిపాలకుల చరిత్రము ప్రచురితము కావలసి యున్నది.

మట్లవారు సూర్యవంశపురాజులు. దేవచోడవంశస్థులు. పొత్తపిచోళులకంటెను, ఒరయూరి చోళులకంటెను గూడ భిన్నులు. కాశ్యపగోత్రోద్భవులు. వంగలివా రని వీరికి బూర్వనామము. వంగలి కోనమరాజు వీరికి మూలపురుషు డయినట్లు తెలియుచున్నది. వంగలి కోనమరాజుగారు తమ స్వస్థలము కడపమండలము రాయచోటి తాలూకాలోని 'మట్లి' యను గ్రామమునకు వచ్చి యందు స్థిరనివాసము కల్పించుకొనిరి. నాటినుండి వంగలివా రను పూర్వనామము పోయి వీరి నివాసస్థల మగు మట్లిగ్రామముపేర వీరు 'మట్లవా' రయిరి. వీరి వంశీయులు నేటి కడప మండలములోని పూర్వభాగమునకు అణకువయగు బద్వేలు (పెద్దప్రోలు), సిద్ధవటము, కడప, పుల్లంపేట (పుల్లమ్మపేట) లేక రాజంపేట (రాజమపేట) తాలూకాలను తమ యేలుబడి క్రిందికి దెచ్చుకొని, రాజంపేటకు సమీపమున నుండు అనంతరాజుపేటను రాజధానిగా జేసికొని, విజయనగరపాలకులకు సామంతులై సీమాపరిపాలనము గావించిరి. వీరికి లోకువగా నుండిన మండలభాగము వీరి పేర "మట్లవారిసీమ" యయినది.

కడపమండలమునకు మండలకరగ్రాహులుగా నుండిన జె. డి. బి. గ్రిబిలు ఐ. సి. యస్. దొరగారు ఉపలబ్దము లయిన శాసనములను, కవిలెలను నాధారముగా జేసికొని పరిశోధనలు సలిపి యొకవిధముగా కడపమండల చరిత్రమును రచించిరి. తరువాత సి. యఫ్. బ్రాకన్ బరీదొరగారు మండలజనాభా నివేదికలో నొక యధ్యాయముగా కడపమండల చరిత్రమును రచించిరి. పయి యిరువుర పరిశోధనా ఫలితములగు నాచరిత్రల బరిశీలించి వాఙ్మయ జనవాక్యాదీతర ప్రమాణ కలాపములతో శ్రీ కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారు కడపమండల చరిత్రమును రచించిరి. అందు మట్లవారినిగూర్చి వారు కొంత పరిశోధించి కొన్ని యమూల్య విషయములను వెల్లడించిరి. కాని సాధనసంపత్తి సంపూర్ణముగా వారికి లభింపకపోవుటచే వారి చరిత్రము అసమగ్రముగా నున్నది. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములో మెకంజీ దొరగారు

సేకరించిన స్థానికచరిత్ర సంపుటములలో నిరు వదిరెండవ సంపుటమునందు "మట్లవారిని" గూర్చి యొక పెద్ద కైఫీయతు కలదు. మఱియు నందు మట్లవారిపై నాడు వారి సంస్థానమునం దుండిన భట్రాజులు రచియించిన చాటువు లనేకము పేర్కొనబడినవి. చాటూదాహరణ పూర్వకముగా, శాసనాద్యాధారములతో నా కైఫీయతు మట్లవారినిగూర్చి ప్రామాణికము గా దెలుపుచున్నది. ఆ కైఫీయతులోని కొన్ని ము ఖ్యభాగములు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభా కరశాస్త్రిగారి పర్యవేక్షణమున సేకరింపబడి 1945 వ సంవత్సరములో ఆంధ్రపత్రిక ఆది వారపు సంచికలయందు బ్రకటింపబడినవి. మట్లవారిమీది చాటుపద్యముల మూడింటిని వారే తొలుత చాటుపద్యమణిమంజరి ప్రథమ భాగమునందు బ్రకటించిరి. స్థానికచరిత్రల సంపుటములో నుదాహృతములయిన చాటువు లను, మఱియు బ్రాచ్యలిఖితపుస్తక భాండా గారములోని బ్రాతప్రతులలో వానిని, మట్ల వారిపై భట్రాజులు చెప్పిన చాటువులను మఱి కొన్నిటిని వంశానుక్రమమునగూర్చి సందర్భ విశేషపురస్సరముగా నిందు బ్రకటించుచు న్నాడను. మట్లవారిమీది చాటువు లివి య నేకచారిత్రాంశముల వెల్లడించునవిగానై, హృద యంగమములై యున్నవి. మట్లవారి చరిత్ర మును రచించుటలో నివి యత్యంతోపకార ములగు ననుటలో సందేహములేదు. మఱియు తిరుమలతిరుపతి దేవస్థానమువారు ప్రకటించిన శాసనసంపుట నివేదికలవలనగూడ తిరుమల యందును, నింక నితరస్థలములను నీ మట్లవారు గావించిన దానాదికములు, వారి సాహస పరాక్రమాదులు మనకు దెలియుచున్నవి. మట్ల అనంతభూపాలుడు రచించిన కకుత్స్థ

రచించిన యభిషిక్తరాఘవ మనెడి ప్రబంధము నందును మట్లవారిచరిత్రము తెలియగలదు. అభిషిక్త రాఘవమునుబట్టి రచియింపబడిన వీరి వంశావళి యొకటి మెకంజీ లోకలు రికార్డు (15-6-22) లో నున్నది.

మట్లకుమార అనంతరాజుమీద భట్రా జులు రచించిన ఈ సీసమాలిక మట్లవారు చేసిన సాహసకార్యములను వంశానుక్రమ మున పేర్కొనుచున్నది.

శ్రీమించు రవికుల సింహాసనాధీశ
    దీవాళికవిపద్మదీప్తమిత్ర
మిత్రవిశ్వజనస్తోత్రసంతతదాన
    దానవహరణ సత్యప్రభావ
భావజరిపుసార్థ పటుశౌర్యసంపన్న
    పన్నగేశ మృగాంక భవ్యకీర్తి
కీర్తితమాధవశ్రీరాగ్ధిసౌందర్య
    ధైర్యదీప్తత శతధరనృపేంద్ర
యుంద్రనందన విరోధీంద్రవిక్షతమాన
    మానవాధీశకుమారనంత!
రాజవిద్యాభోజ రమ్యభోగ బిడౌజ
    యవధారు! విన్నపం బలఘుచరిత
మీ మట్లవంశంబు మేదిని వెలయంగ
    యెల్లమరాజయ్య యెలమి మెఱసి
పలువైరితతులను భండనంబున గెల్చి
    సిద్ధవటంబు ప్రసిద్ధి కెక్క-
బలిమి లగ్గలు గొని పరరాజభూములు
    వారి చరిత్రలు వర్ణింపగా ఫణి
పతికి వాక్పతికి దత్పతికి వశమె
    తాతతండ్రుల కీర్తి ధరణిపై వెలసెను
నిపుడు దేవరచర్యలెంతు వినుము
    కలితగండరబాల కావేరివల్లభ
కటకపురీచూరకారబిరుద
రిపుగసింహ కాశ్యపగోత్రపావన

ఇక్ష్వాకు రాజులక్రింద వేంగిరాజ్యము

(క్రీ. పూ. 400 300 సం॥ల మధ్య)

కొత్త భావయ్య చౌదరి.

నయసేనాచార్యుడు వ్రాసిన ధర్మామృత మను కన్నడ భాషా గ్రంథములోని కథలను బట్టి వేంగీదేశ చరిత్ర క్రీస్తుపూర్వము నాల్గవ శతాబ్దముల వరకు గ్రహింపవచ్చును.

వాసుపూజ్య తీర్థంకరుని కాలమున అంగ దేశమును చంపాపురము రాజధానిగా ఇక్ష్వాకు వంశీకుడగు యశోధర మహారాజు పాలించుచుండెను. ఈతడు దక్షిణదిక్కునకు దిగ్విజయ యాత్ర వెడలి చోళ, పాండ్య, చేర, దేశములవరకు జయించెను. వేంగీ దేశమును కూడ జయించి, యచట ప్రతీపాలపురమును రాజధాని చేర్పరచెను. అచటనే తాను నివసించి పాలించెను. [illegible]. ఈతడు వార్ధక్యమున రాజ్యమును కుమారునికి ఒప్పగించి తపమునకేగదలంచగా, అది విని కుమారుడు కూడ తపమున కేగగోరి, రాజ్యపదవి నంగీకరింపడయ్యె.

చిట్ట చివరకు ఆతని మనుమడైన శిశుపాలుడగు ప్రియబలుడు స్వీకరించెను. యశోధరుడు అంతట జటాశిఖరమను పర్వతముపై తప మొనరింప బోయెను.

ప్రియబలుడు హఠాత్తుగా పాముకాటుచే చనిపోయెను. ఆతని మంత్రియగు ఇంద్రప్రభు డారాజున కుత్తరక్రియలు రహస్యముగా జరిపించి, మెల్లగా శ్రీధరాచార్యుడను రాజు అన్నవస్త్రకుగోయి వేంగీదేశము నొకసారి దర్శించి పొమ్మని ప్రజలత్యంత కుతూహలముతో వేడుచున్నారని చెప్పి, ఒప్పించి తోడితెచ్చెను. శ్రీధరాచార్యుడు వేంగీ దేశమునకు రాగానే తమ్ముడు చనిపోవుటయు, వేంగీ రాజ్యము దిక్కులేనిదగుటయు తెలుసుకొనెను. ప్రజలకోరికపై నాతడు సంసారమును, రాజ్యభారమును వహింపక తప్పదయ్యెను. కొంత కాలమిట్లు జరుగగా, నాతనికొక కుమారుడు కలిగెను. ఆతనికి రెండవ యశోధరుడని పేరు పెట్టిరి. ఆతడు పెరిగి వాడగు వరకు నుండి, ఆతనికి పట్టముగట్టి శ్రీధరాచార్యుడు మరల తప మొనరింప బోయెను. ఆతడు తప మొనరించిన చోటు శ్రీపర్వతమాయెను. అచట దాపుననే గల మర్రిచెట్టుక్రింద సిద్ధిపొందగా నది సిద్ధవట మనబడెనట.

ఈ శ్రీధరుని పేరిట కట్టబడినదే గాబోలు శ్రీధరఘట్టమను గ్రామ మొకటి కృష్ణాజిల్లాలో నున్నది.

రెండవ యశోధరుడు పాలించిన కొంత కాలమున నావంశములో ధనదుడను రాజు జనించెను. భట్టిప్రోలు స్తూపములోని శాసనములందు చెప్పబడిన కుబేరక రాజీతడే కావచ్చును. ఈతని పేరిటనే గాబోలు వెలనాటిచోడ రాజుల రాజధానియగు ధనదుపురము (నేట చందవోలు) నిర్మింప బడి

యుండును. ఈ ఘనదుడు జైనమతస్థుడే కాని ఇతడు బౌద్ధమతస్థుడగు సంఘశ్రీ కుమార్తె కమలశ్రీనిజూచి మోహించివివాహమాడెనట. సంఘశ్రీ తానుగూడ జైనమతము గైకొనెదనని యొప్పుకొని, చివరకు మాటదప్పి తిరస్కరించెనట. ఆతని కన్నులందుచే దేవతలచే పెరికివేయబడగా, ఆతడు క్రమముగా జనిపోయెనట. ధనద మహారాజునకు ఇంద్రగుప్తుడనే కుమారుడు జనించెను. ధనదుని తర్వాత ఇంద్రగుప్తుడే వేంగిరాజ్యమును పాలించెను.

వేంగిరాజ్యము పాలించిన యీ యిక్ష్వాకు వంశీకులేకాలమువారో, వారు నిర్మించుకొనిన రాజధాని యేదియో విచారించ దగియున్నది. వీరి రాజధాని గుంటూరుజిల్లాలోని భట్టిప్రోలని కొందరనుచున్నారు. అచటనే కుబేరకరాజు శాసనము దొరకుటవల్ల నట్లనుచున్నారు. అచటి బౌద్ధస్తూప సంఘములో కుబేరకు డొకసభ్యుడుగా నుండెను. వేంగీరాజ్యమునకు ప్రాచీనకాలమునుండి రాజధాని ఏలూరువద్దగల పెదవేగి ప్రాంతమేగాని యన్యము కాదు. అందుచే నింత చాల దూరములో రాజధానిని పెట్టుట నమ్ముటకు వీలులేనిదిగా నున్నది. ఇదిగాక శకకర్తయైనవిక్రమార్కుని మంత్రియగు భట్టి పేరున నిర్మింపబడిన భట్టిప్రోలునకు పూర్వము ప్రతీపాలపురమను పేరున్నట్లు అచటిశాసనముల వల్ల తెలియుటలేదు-ఏలూరువద్దగల పెదపాడు అను గ్రామమువద్ద మొదట నీరాజధాని పెట్టబడెనేమోయని నాయూహ. వేంగీరాజధానినీ యిక్ష్వాకులు మొదట జయించినపుడు, ఆ ప్రాంతము దగ్గరనే మరల రాజధాని నుంచిరేమోయని తోచుచున్నది. కాని మొత్తముమీద వీరు ఆంధ్రదేశమంతటిని పాలించి యుండరు.

బౌద్ధ జైన మతములు రెండును ప్రబలముగా నున్నపుడే యీ వంశీకుల పాలన జరిగెనని చెప్పబడినందునను, ఆంధ్రరాజుల పాలనకు పూర్వమే యిది జరిగినట్లు కనబడుచున్నందునను, యీ వంశీకుల పాలనము బహుశా క్రీస్తుపూర్వము 4 వ శతాబ్దినుండి 3 వ శతాబ్ది చివరివరకు జరిగియుండవచ్చునని తోచుచున్నది. కుబేరకరాజు అశోకచక్రవర్తి కాలమువాడై యుండును. ఈ విషయము లింకను పరిశోధనీయములే గాని, కేవలము కథా మాత్రముగా త్రోసివేయ జాలము.

వేఁగి క్షేత్రము.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఏరాజు పంచెనో యిచట సౌర్వ్యపు పాయసమ్ములు నాగుల చవితినాళ్ళ
ఏయొజ్జ సంజిలో నీయెడ పల్లెగాజరమణులు కాళ్ళఁ బారాణు లిడిరో,
చిత్రరథస్వామి శ్రీరథోత్సవములోఁ దెలుగు పిల్లలు కత్తి త్రిప్పిరెపుడో
ఏరెండు జాములే యినుని వేసిమి వచ్చి కలసి పోయెనో త్రిలింగ ప్రభువుల,

నాఁగిచ్ఛ్రేయసంబులై యలరుతోంటి
వేంగిరాజుల పాద పవిత్రచిహ్న
గర్భిత మ్మైన యీ భూమిఖండమందు
ప్రసవులు జార్చిరి జీవచ్ఛవాంధ్రజనులు.

ఇట వేఁగిసీమ పాదచిహ్నములు లేవే! లేవుపో! భావనా
స్ఫుటమూర్తిత్వమ్మునన్ బాంధవు నెదో పూర్వాహ్ణదుష్కాలపుం
ఘుటికల్ గర్భమునం దిముడ్చుకొనియుం గాఁగోలు నీపల్లెచో
నటు లోకామృతదివ్యగర్భ మనుకో యాభోగ మేలాటిదో.

నీయాత్ముల ప్రభావ మహనీయత వేఁగిపురానికీ మహా!
ఈ మనోధర్మమూలమ్ములు మహాత్ములు వారలు బ్రహ్మకోశగో
పాయితులైన యాంధ్రపల్లవస్పృహాలు రహంకృతి వ్యాఘ్రముగర్జగా
నీ యరిలోకభీకర మహోన్నత శౌర్యసాకృతిం గనెన్.

ఈ నాపదార్పితక్షోణి నేరాజు ధర్మాసనంబుండి సన్మత్యర్థమనెనో
ఈనాదృగావృతం బైన భూములలోన నేశౌర్యధనులు శిక్షింపఁబడిరో
ఈ నాశరీరమం దివతళించిన గాలి యెంత పౌరాతన్య మేచుకొనెనో
ఈ నాతనూపూర్ణ మైన యాకాశమ్ము నే క్రతుధ్వనులు శబ్దించినదియొ

అస్మదజ్ఞాతపూర్వదివ్యత్వ మొప్ప
నీవునీతావనీఖండ మిచట నిలచి
యస్వాతంత్ర్యత దొరలు నాయాంధ్రశక్తి
నన్నుఁ గంపింపఁ జేయుచున్నది భృశమ్ము.

వేఁగిరాజ్యపు [illegible] కవ్వించు నేరుపులు తెలిసి
[illegible] శిక్షలకు డాసి
[illegible] పరిలించు [illegible]
[illegible] చక్రవాణ మెటేఁగి

[illegible] యుంగు
[illegible]
[illegible] గరించి
[illegible] యుకు [illegible].

శిలవోలెఁ [illegible]
ఖల [illegible]
ధల యోజించుచు [illegible] శ్రీయశ [illegible] సంభముఁ
[illegible] చిల్పుంటిని [illegible].

పదివ్యపూరు [illegible] చిరో! [illegible]
ఈ [illegible] గీతిసముదయంబు
[illegible] ప్రాఁగో [illegible] చిన్ని
ఈ పథా [illegible] ప్రశంసలు పొనర్తు)

[illegible] చరితలె
[illegible]
[illegible]
[illegible] !

[illegible] సముద్రగుప్తు డడలె
[illegible] సేవలు [illegible]
[illegible] పచ్చి సిలుకడ వడె
[illegible] లూర

[illegible] యగి
[illegible] రాజ్యేందిర [illegible]
[illegible]
[illegible] మయ్యె నేను.

ఈ పొదలం జరించుచు నహీనమహామహిమానుభావమా
నేపురవీథులందొ చరియించుచు నుంటి నటంచు భారతం
త్ర్యాపతితుండ నయ్యును పురా మహాదాంధ్రమునన్ స్వతంత్రుడా
నేపురుషుండనో యనుచు నీ భ్రమ సత్యముగా దలంచుదున్.

ఏ పల్లవనృపాలు డెత్తినబావుటా చాళుక్యనృపులరాజ్యంబునందు
ఏ దేశికవిత పాలించెకవిరాజు నన్నయ్య వ్యాకరణంబునందు
ఏయులి జెక్కునేర్పులు మహాశిల్పి గోదావరీనదీఘోషయందు
ఏతొంటి తెలుగుల యెక్కువాచారమ్ము పల్లవనృపుల ప్రాభవమ్మునందు

సమసిపోయెనో—యున్మత్తసామజంబు
కొలను జొరబడి తమ్మితూడులను పెరికి
నైచు కొని యొప్పుగాని తత్పద్మగర్భ
కేసరవిమిశ్రమధురసాగ్రియత గలదె?

ఇమ్ముగ నా కళింగము వెంగిచివరకుం గల యాంధ్రపూర్వరా
జ్యమ్ముల పేరు చెప్పిన హృదంతరమేమొ చలించి పోవు నా
ర్తి మ్సగు చిత్తవృత్తులు పరాభవనిప్లయ మేని నెన్నిజ
న్మములు గాగ నీనువుసన్ ప్రవహించునో గాంధరక్తముల్.

ఇది వినిపింతు నంచు మది నెంచెద మిత్రులకీవిగ శిష్టగా
స్తికము లోచనాంతపటుధారసుతాబాష్పకణమ్ము స్పందనా
స్పదహృదయమ్ము నానశిజాలకి చేసెను నన్ను నింతగా
నెవ పదిలించుకొన్న దినయొక్కడి పూర్వపుసన్నివాసనో!

(సంపాదకుని పంగసముగో) ("జయంతి" పత్రిక నుండి)

—— ——

వేంగి చాళుక్యులు-కొన్ని గద్యమయాంధ్రశాసనములు.

శ్రీ మండలపర్తి ఉపేంద్రశర్మ ఎం. ఎ.

ప్రధానాధ్యాపకులు ప్రాచ్యభాషాశాఖ, హిందూకళాశాల, గుంటూరు.

ఆంధ్రదేశమును పాలించిన ప్రభువంశములలో చాళుక్యులు మిగుల ప్రసిద్ధులు. *చరిత్రకారులు వీరిని పూర్వ చాళుక్యులనియు పశ్చిమ చాళుక్యులనియు విభజించిరి. వేంగి, రాజమహేంద్రవరములు ముఖ్యపట్టణములుగ పాలించినవారు వేంగీ, లేక పూర్వచాళుక్యులును, కుంతలదేశమును కల్యాణి రాజధానిగా పాలించినవారు పశ్చిమ చాళుక్యులును నైరి.

చాళుక్యులను, గూర్చిన ప్రశంస బిల్హణుడను (1) విద్వత్కవి తన విక్రమాంక చరిత్రయందు గావించెను.

ఒకప్పుడు బ్రహ్మ కొలువుదీర్చియుండగా అచటకు ఇంద్రుడు దేవతలతో కూడ వచ్చి ఇట్లనెను:- "దేవా! కలియుగ మహాత్మ్యమున కాబోలు ధర్మము తగ్గిపోవుచున్నది. మనుష్యులు యజ్ఞ యాగాదులను చేయుటలేదు. కనుక వారందరను ధర్మప్రధానులనుగా చేయగల ప్రభువును సృజింపుడు." వాసవ ప్రార్థనము నంగీకరించి దేవేంద్రుని పంపివేసెను.

చతుర్ముఖుడు, ఆదర్శ ప్రభువును, అవతరింపజేయుటకు, అర్ఘ్యమిచ్చుటకై జలమును పైకెత్తగా నందుండి తేజోమూర్తి యొకడుద్భవించెను. వానినిగాంచి బ్రహ్మ వీరోత్తమా! నీవు ధర్మము తప్పక ప్రజల పాలింపుచు భూలోకమునకు పొమ్మనెను. చుళుకమునందు జనించినవాడు గాన నాతడు చాళుక్యుడయ్యెను. ఆతనివంశమే చాళుక్యవంశము. ఈయన రాజధాని అయోధ్య. హారీత మానవ్యులను విఖ్యాత పరాక్రమశాలురీ వంశమున బుట్టిరి. తరువాత ఈ వంశీయులలో కొందరు దక్షిణాపథమునకు వచ్చి స్వతంత్ర రాజ్యములను స్థాపించిరి. వీరు చంద్రవంశపు క్షత్రియులనియు హారీత పుత్రులనియు, మానవ్య సగోత్రులనియు, వ్యవహరింపబడిరి. కార్తికేయుని కృపకు వీరు పాత్రులు. వరాహముతో నొప్పునది వారి ధ్వజము.

చాళుక్య వంశమునకు ఖ్యాతి దెచ్చిన మొదటి రాజు జయసింహ వల్లభుడు. ఇతని తండ్రి విజయాదిత్యుడు అపరిమిత బలముతో విజయ యాత్రలు గావించి దక్షిణాపథమున పరమ ప్రసిద్ధిని గాంచెను.

(2) కొరుమిల్లి శాసనమున నీతని ప్రస్తావన గలదు. విజయాదిత్యుడు, త్రిలోచనపల్లవుని రాజ్యము నపహరింపగలంచి, యుద్ధముచేసి,

* రాజమహేంద్రవరమున గల ఆంధ్రేతిహాస పరిశోధక మండలివారి పత్రికయందు ముద్రితమైన నా ఆంగ్ల వ్యాసమునకు భావానువాదము.

(1) Early History of the Dekkan by Dr. D. G. Bhandarkar

(2) ఆంధ్రకవుల చరిత్ర- వీరేశలింగము పంతులు

నెలలతరబడి పోరి, ఆ యుద్ధమున నిహతుడాయెను. త్రిలోచన పల్లవుడు నాటి పల్లవ రాజుల సాయమునంది యుండెను. విజయాదిత్యుని భార్య ఆ సమయమున గర్భవతి. చాళుక్య సైనికులు రాజు మడిసినంతనే తమ త్రోవను తాము పోయిరి. రాణి దిక్కుమాలి యుండెను. త్రిలోచనునికి భయపడి ఎవ్వరును రాజమహిషికి ఆశ్రయ మీయకుండిరి. రాజ పురోహితుడు, రాణి చెలికత్తెలు, రాగకాశితగా రాణి పత్నిని రక్షించి, అగ్రహారము నామమును వెలసి నిరంకోని విగిరము మంగి మహారణ్యమున కేగి. అక్కడినుండి కొన్ని మాసములకు "ముదివేము" అను అగ్రహారమునకు రాణితోకూడ చేరిరి. అగ్రహారికుని పేరు విష్ణువర్ధన భట్టారకుడు. రాజ పురోహితుడు, విష్ణువర్ధన భట్టారకునితో చాళుక్యవంశమునకు కలిగిన విపత్తును వివరించెను. విష్ణుభట్టారకుడు పుత్రికాభావముతో రాణిని మన్ననము నుండెను. ఒక శుభముహూర్తమున నామె యొక్క కుమారుని గనెను.

విష్ణువర్ధన భట్టారకుడు, రాణి కుమారునకు విద్యాబుద్ధులను గరిపెను. వేదశాస్త్రములను, ధనుర్విద్యాకౌశలమును నాతడు క్రమముగ పారంగతుడై, తన శత్రువగు పల్లవరాజు నోడించి తన రాజ్యమును తిరిగి సంపాదించుకొనెను. పల్లవరాజు తన పరాక్రమమునకు మెచ్చి తన కుమార్తెనిచ్చి వివాహము చేసెను. విష్ణువర్ధనుడు, అగ్రహారాధిపతివలన తన తల్లివలన సమస్త వృత్తాంతమును వినెను. అప్పటినుండియు చాళుక్యులు విష్ణువర్ధన భట్టారకునిచే అభ్యుదయ పరంపరల నందిన వారు గనుక ఆతని పేరును, బిరుదు నామముగా వంశ పరంపరగా ధరించిరని ప్రసిద్ధి. విష్ణువర్ధన మహారాజు కదంబులను, గాంగులను జయించి తన రాజ్యమును విస్తరమొనర్చెను. అతని కుమారుడే జయసింహుడు. సార్థకనాముడు. విజయసింహుడు అయిదవ శతాబ్దమువాడని చారిత్రకులందురు. తరువాత కీర్తిప్రతాపములతో విలసిల్లిన వేంగీ చాళుక్యులనేకులు ప్రభువులు చిరకాలము పాలించి, ధర్మసంస్థాపనము గావించిరి.

ఈ వంశపువారి చారిత్ర ఆరాజుల దాన శాసనములవలన సువిదితము. ఈ శాసనములాంధ్ర భాషకు అత్యంతోపకారములు. ఇందు గద్యమయములను కొన్నిటిని పరిశీలించి నాటి భాష యొక్క స్థితిని, నిరూపింప యత్నింతము.

నన్నయభట్టునకు పూర్వముండిన శాసనముల నాధారముగ గొనియు, పూర్వచాళుక్యులను గురించి వ్రాయబడిన రాజుల శాసనముల మూలమునను, ఆంధ్రభాష స్వరూపము గనవచ్చును.

(3) కుబ్జ విష్ణువర్ధనుడు- కీర్తివర్మ ద్వితీయ పుత్రుడు. అన్నయగు పులకేశి దక్షిణకోసల

(3) Raja Raja Narendra Samchika published by A. H. R. Soceity Rajahmundry.

మును జయించి కళింగ, వేంగి దేశములపై దండెత్తివచ్చి మొట్టమొదట పిష్టపురమును ముట్టడించి సహజదుస్సాధ్యమైన ఆదుర్గమును లాఘవముతో స్వాధీన మొనర్చుకొనుటకు కారకుడై, తరువాత తాను క్రొత్తగ వశము చేసికొనిన ఆంధ్రదేశము పూర్వభాగమునకు ప్రతినిధియై అచిరకాలమున ప్రథమ పూర్వచాళుక్య ప్రభువయ్యెను. ఇతడు పొట్టివాడగుటచే కుబ్జ విష్ణువర్ధనుడనిరని కొందరందురు. ఇతడు ~~ఆరవ~~ శతాబ్ది మొదటిభాగమున నుండెను. విశాఖపట్టణము జిల్లా సర్వసిద్ధి తాలూకా [illegible]కొండ గ్రామమున తన రాజ్యకాలము పదునెనిమిదవ సంవత్సరమున వేయబడిన శాసనమునుబట్టి ఇతని రాజ్యము [illegible] వరకు వ్యాపించి యుండును. ఇతని రాజధాని పిష్టపురము- ఇతని కుమారుడు జయసింహుడు కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలోని [illegible] పల్లు గ్రామము బ్రాహ్మణులకు [illegible] దానశాసనమునిచ్చెను. ఇతని రాజ్యము నెల్లూరువరకు విస్తరించి యుండెను. [illegible] రాజధానిని పిష్టపురమునుండి వేంగి[illegible] వారు. 25 [illegible] లీ దేశమును పాలించిరి- అమ్మరాజ విష్ణువర్ధనుని కాలమున వేంగినుండి రాజధాని రాజమహేంద్రపురమునకు మారెను. రాజమహేంద్ర [illegible] అమ్మరాజునకు గలదు. ఆతని [illegible] రాజమహేంద్రపురము వెలసెనందురు. భారత కృతిపతి రాజరాజ విష్ణువర్ధనునివరకు పూర్వచాళుక్యులను పేరనే వారు విఖ్యాతి నందిరి. తరువాత చోళచాళుక్యులను నామమున చోళులతో సంబంధ బాంధవ్యములు కలిగి కొంతకాలము ఉభయరాజ్యముల నడపి చిట్టచివరకు ఆంధ్రదేశమును వదలి వెళ్ళిపోయిరి. చోళులుగనే పిమ్మట పరిగణనల నందిరి.

పూర్వచాళుక్యులు తెనుగు ప్రాచీనులైన రాజుల పద్ధతి ననుసరించి తెనుగున దానశాసనములు వెలయించిరి. ఆంధ్రము రాజభాషయై రాణించినది. ఇంచుమించుగ ఆ కాలము [illegible] చోళుల శాసనములు తెనుగున కానవచ్చుచున్నవి. నేటికి లభ్యమయిన శాసనములలో ప్రథమ, ఆంధ్ర శాసనమును నాటి భాషాస్వరూపమును గోచరింపచేయుటకు దాహరించుచున్నాను.*

*i (1) స్వస్తి [*] శ్రీ [illegible] ల్లా న [illegible]
ii (2) [illegible]
iii (3) [illegible] [*] [illegible] [స]
iv (4) [illegible] [ర] [illegible] [*]
v (5) [illegible] [ii*]

(1) శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఈ శాసనమును సంపాదించి వివరణముతో గిడుగు రామమూర్తి పంతులుగారి సప్తతి తమ మహోత్సవ సంచికలో ప్రకటించియుండిరి. ఈ పొట్లదుర్తి, మాళెపాడు శాసనమును శర్మగారిదగ్గరనున్న శాసన ప్రతులనుబట్టి వ్రాయబడినది

ఇక చాళుక్య శాసనములలోనిది, జయసింహవల్లభుని విప్పఱ్ఱ శాసనము మొదటి ప్రక్క—

1 "స్వస్తిశ్రీ మత్ సకల లోకాశ్రయ జయసింఘ

2 వల్లభ మహారాజు లాకున్ ప్రవర్ధమానవిజయ రా

3 జ్య సంవత్సరంబుళ్ ఏణ్బండ్గు అన్నేట్టి అమ్మర్ఱ పూర్ణ

4 మనాన్ఱంప్ఱ విండి రాజుల మున్నె కలిముడిరాజుల్

5 ప్ఱవిండి సముద్రరాజ నాళ్ గాణ్డ్రే కల్చిఱి

6 అన్వయ నాంగ దిమూలికి విప్పఱ్ఱ ఉత్త రింబుల—

7 బున చెఱువు క్ణుస్తాణ కోటక నేల గాదె పూర్వాపట్టి అ

8 పనాయ సేను [ ] తూర్పున ప కోటి త్తాం (ము) తోంటలు బాయున కు నా

9 రంబు నిచ్చిర సాక్షులు వారంబు స్తావి ( ) కీశ్వరంబున కొళ

10 లంబుగ నిచ్చి కుడుచువారు యిఱ్కాను ఏ వెలుగువా

11 రు విప్పఱ్ఱ గాణం బ( ) ట్టు (సం) గాణంబు చువుటవారు గాంబు

....

ఈ క్రింది నాలుగు పంక్తులు రెండవ ప్రక్క-బడి యున్నవి.

1......[వు] చ్చినవారు బారాణసి వేవ్రు

2......వీడి స [ము] ద్రంబుమలా

3......డిసెన వదికి

4......రమశ్చ...

(తరువాత కొన్ని పంక్తులు సంస్కృతము. అనంతర మాంధ్రమున నున్నవి)

(5) ఇందుగల విశేషములు- ఱ అను నక్షరమునకు బదులుగా ట అను నక్షర విశేషము గన్పట్టుచున్నది. ఉదా॥ తాఱుతోంట అను నాసికాక్షరములు తత్తద్వర్గీయ రాక్షరములకు ముందు, అను నాసిక్యమును బోధించుటకై పూర్ణానుస్వారమునకు బదులుగ వాడబడుచుండెడివి. ఉదా॥ నేట్ల శాసనములలో నర్ధానుస్వారము లేదు. ఇప్పు డర్ధానుస్వారమున్న స్థలములలో పూర్ణానుస్వారము పయోగింపబడెడిది. విశేషించి ఆకాలమున నర్ధానుస్వారముండిన నుచ్చరింపవలసిన స్థలములగూడ, ఖండబిందువను నొక చిహ్నము లేక ప్రత్యామ్నాయముగ లిపిలో పూర్ణమే వాడబడెడిది. ఉదా॥ తోంట.

ద్విత్వాక్షరములలోని క్రిందిదగు రేఫము శకటరేఫముగ గూడ నున్నది. ఉదా॥ వాఱ్ఱు శకట రేఫముల క్రింద ఇతరాక్షరములు కూడ ద్విత్వములుగా గన్పట్టుచున్నవి. ఉదా॥ విప్పఱ్ఱు.

బహువచన ప్రత్యయములుగ 'ళ్' 'ల్' వాడబడుచుండెడివి. ఉదా॥ సంవత్సరంబుళ్'

కొన్ని విసంధి ప్రయోగములున్నవి. కాని మొత్తము మీద సంధి నియమములు పాటింపబడిన వనవచ్చును. పూర్ణబిందువు తరువాత

(5) Bharata Kavita Vimarsanam by Prof. Korada Ramakrishnayya.

నుండు హల్లులు ద్విత్వయుక్తములుగ వ్రాయ బడుచుండెను. పూర్ణానుస్వారము ఉచ్చ రింపబడక, అర్థానుస్వారముగ నుచ్చరింప బడవలసినపుడు అట్టిద్విత్వము లేదు. వలపలి గిలికలున్నప్పుడును అక్షరములకు ద్విత్వము ఉండెడిది. ఉదా॥ తూప్పుణ

ఇప్పటినకారస్థానమున 'ణ' కారముండెడిది. పది శబ్దము బొది అను రూపముతో ప్రత్యక్ష మయ్యెడిది. ఉదా॥ ఎంబంబొది. క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దమునాటికి పద్యమయ శాసనము లేర్పడినవి. ఆకాలము నాటివచన శాసనములోని కొంత భాగమును ఉదహ రించుచున్నాను. పద్యములలో నెక్కుడుగా తరువోజులు, అక్కరలు మొదలగునవి దేశీయ చ్ఛందస్సుతో నొప్పెడివి. వచనము కొంత మార్పుపొందినది.

"[వి] జయాదిత్య పాదప[ద్మ] భ్రమ రాయమాన శ్రీ మత్కడియరాజు గుణగణా భరణుండ్[డ]న వాని యూశ్వేనుననుం గాద్ది కెయుంబును గొల వొంష్టి కిళాపిశార దుండు"................ల్లిన....... (1928 సం॥ భారతి) తత్సమములు బహు శములుగానున్న వనుటకు ధర్మవరపు శాస నము గుణగ విజయాదిత్యునికాలమునాటిది చక్కని ఉదాహరణము. మొదటనేని సమా పక క్రియలు తరువాత తరువాతవచ్చి అన్వయ సౌలభ్య మొదగూర్చుట గమనింపదగినది.

భాష కాలక్రమమున మారుచుండుట భాషా స్వభావమునకు దగినదియే గదా. నన్నయకు పూర్వముండిన తత్సమ భాషాశాఖాహుళ్యమే నన్నయ రచనల యందును పొడగట్టును నన్నయ పూర్వముండిన శాసనభాషల లక్ష ణము నిక్కదర్శనముగ మాత్రము చూపుట యైనది. ప్రాఙ్నన్నయ యుగమునకు చెందిన శాసనము లనేకములు ఆన్ధ్ర శాఖా సివేదికల యందు (వచనములు) గనవచ్చును.

ఇక నన్నయ వచన రచనలుకూడ నుచ్చ నకనగాపి వానిని గూర్చి కొలదిగ చెప్పుట కటి అప్రస్తుతమే యయ్యు, వానిని శాసనుని 'వేంగి చాళుక్యుల ఆంధ్ర భాషా సేవ' అను శీర్షికక్రింద స్మరించదగును. నిరవద్య మానిక్యకవి కూడ ఆతడే [illegible]. (6) [illegible] నారాజు నన్ను వర్ణించుటయేన "ఉభయ మధుర రసభావ గాంభీర్య వ్యాఖ్యానవచన రచనా విశారదుడై న" వచనశాస్త్రాలులున్నట్లు వెల్లడించియున్నాడు. గీపలన నన్నయకు పూర్వము సామాన్యమైన వచన రచనలుగాక శిష్ట వివాదస్థితియే ఆంధ్రమున [illegible] యుండి [illegible] ము. నీతి ప్రారంభము నాగను శాసనునకు పూర్వము నూరు, నూట ఏభై సంవత్సరముల నాడనున్నను తెలియు చున్నది. ఆది కవి కూడ, తన చంపూకావ్య మునందు సగమునకు తక్కువగాని భాగమును వచనమునందే వ్రాసియుండెను. ఆ మహాకవి

---

(6) Journal of Andhra History and Culture- Prof. G. J. Somayajy's Article on Nannaya and Pre- Nannaya Age.

వేంగిదేశపు ప్రాచీన చరిత్రము.

Sri N. Ch. Krishnamacharyulu, M. A.

I బృహత్పలాయనులు (క్రీ. శ. 225–250)

బృహత్పలాయనుల చరిత్ర కొండమూడి తామ్రశాసనమువలన తెలియుచున్నది.[1] ఈ శాసనము ప్రాకృతభాషలోనున్నది. లిపి ప్రాచీనలిపి. పల్లవరాజు శివస్కంధవర్మ శాసన లిపిని పోలుచున్నది. కాంచీ, నేలిన శివస్కంధ మహారాజు కాలముననే బృహత్పలాయన రాజు జయవర్మ పరిపాలించియుండును. బృహత్పలాయనులుకృష్ణానదికి ఉత్తరమున సముద్ర తీరమునను, పల్లవులు దక్షిణముననను, ఇక్ష్వాకులు పశ్చిమముననను పరిపాలించి యుందురు.[2] కొండమూడి తామ్ర శాసనములో నున్న కూడూరు మచిలీపట్టణ సమీపమున నున్న కూడూరు. జయవర్మ శివభక్తుడు. శాతవాహనరాజ్యము అస్తమించినప్పుడు ఈ బృహత్పలాయనులు 'మహారాజ' నామమును ధరించి స్వతంత్రులైరి. జయవర్మ తరువాత రాజులు చరిత్రలో కన్పించుటలేదు. శాలంకాయనులు బృహత్పలాయనులను జయించి యుందురు. విజయదేవవర్మ, శాలంకాయన రాజు క్రీ. శ. 275 ప్రాంతమున పరిపాలించినాడు. ఇతని అశ్వమేధమునకు పూర్వము బృహత్పలాయనులనుజయించినట్లు ఊహింపవచ్చును.[3]

II శాలంకాయనులు

వేంగీదేశమునుపరిపాలించిన ఈప్రాచీనరాజ వంశము వేదమహర్షియైన శాలంకాయనగోత్రమును ధరించిరి. టోలిమీ సాలకినాయి అను జాతిని కృష్ణానదీ ప్రాంతమున నుదహరించినారు. పల్లవ, బృహత్పలాయన, శాలంకాయనరాజుల నామముల సామ్యము, వారు ధరించిన పితృభక్తయను విశేషణము స్వీకరించిన నందికేతనమును బట్టి వారందరు ఒకజాతికి చెందినవారను ఊహ జనించుచున్నది.

తామ్ర శాసనముల వలన శాలంకాయన రాజుల చరిత్ర తెలియుచున్నది.[4] అలహాబాదులో క్రీ.శ. 340 ని సముద్రగుప్త చక్రవర్తి ప్రతిష్టించిన జయ స్థంభము, దక్షిణాపథ చారిత్రకకుల నిర్ణయమునకు ధ్వజస్థంభము. సముద్రగుప్తునికి హస్తివర్మ సమకాలికుడని ఈ విజయ స్థంభము వలన తెలియుచున్నది. చరిత్రలో

1 E. I Vol VI, p 315
2 K. R. Subrahmanyam's History of Andhra.
3 Ibid.
4 i ఏలూరు తామ్రశాసనము E I vol IX p 56
ii ప్రాకృత దానశాసనము I.A. vol v p 175. vol IX
iii పెదవేగి తామ్రశాసనము భారతి ఆగష్టు 1924
iv కొల్లేరు తామ్ర " I A vol V p 175
v కాంతేరు తామ్రశాసనము vol ii. M. E. R. 1925 p 73
vi " " I. M. E. R 1945 p 73
vii M. R. College Magazine oct. 1922

ప్రాకృతశాసనములు ప్రాచీనములు. సంస్కృత శాసనములు అర్వాచీనములు. ఏలూరు ప్రాకృత తామ్ర శాసనములోని విజయనందివర్మ, ఇక్ష్వాక శాసనములోని అతని కుమారుడు విజయబుద్ధవర్మ, అలహాబాదు హస్తివర్మకు (క్రీ. శ. 340) ప్రాచీనులు అని చెప్పవచ్చును. పెదవేగి తామ్రశాసనములోని దాతకు హస్తివర్మ ప్రపితామహుడు. ఏలూరు ప్రాకృత తామ్రశాసనములో విజయదేవవర్మ మహారాజు అశ్వమేధము చేసినట్లుగలదు. కావున శాలంకాయన రాజ్యమును విజయదేవవర్మ స్థాపించియుండును. పెద వేగి శాసనములో హస్తివర్మ మొదలు నాలుగు పురుషాంతరముల వరకు రాజులు కన్పించుచున్నారు.

హస్తివర్మ

నందివర్మ

|

చంద్రవర్మ

|

నందివర్మ —దాత

ప్రాకృత శాసనములో అశ్వమేధయాగము చేసినట్లు చెప్పిన విజయదేవవర్మ విజయనందివర్మకు ప్రాచీనుడు అని ఊహింపవచ్చును.

ఈ శాసనములోని హస్తివర్మయే సముద్రగుప్తుని సమకాలీనుడనుటకు శిలాక్షర స్వరూపములు గూడ సాక్ష్యమిచ్చుచున్నవి. కొల్లేరు శాసనములో చంద్రవర్మ జ్యేష్ఠ కుమారుడు విజయనందివర్మ యని గలదు. కొల్లేరు శాసనములోని నందివర్మ పెదవేగి శాసనములోని రాజులు ఒకరే యని నామ సాదృశ్యమును బట్టియే గాక శాసనాక్షర సామ్యమును బట్టియు, తండ్రి పేరును బట్టియు గూడ సిద్ధించుచున్నది. కంతేరు I తామ్ర శాసనములో విజయస్కంధవర్మను పేర్కొనుచున్నది. పెద వేగి తామ్రశాసనములో విజయస్కందవర్మ కన్పించుటలేదు. విజయస్కంధవర్మ కంతేరు తామ్రశాసనలిపి, చంద్రవర్మ కుమారుడైన నందివర్మ శాసనాక్షరములను పోలుచున్నది. కావున నందివర్మ తరువాత విజయస్కంధవర్మ అవ్యవహితభావిలో పరిపాలించియుండును.

విజయదేవవర్మ మహారాజు (ఏలూరు తా. శా.)

|

విజయనందివర్మ 1

|

కుమారుడు

యువరాజ విజయబుద్ధవర్మ (ప్రాకృత తా. శా)

|

హస్తివర్మమహారాజు (అలహాబాదు శాసనము) క్రీ॥శ 340

కుమారుడు

నందివర్మ మహారాజు ii కాంతేరు తా. శా.

|

కుమారుడు

చంద్రవర్మ మహా

|

జ్యేష్ఠకుమారుడు

విజయనందివర్మ మహారాజు iii (పెదవేగి-కొల్లేరుతా.శా.)

|

విజయస్కంద వర్మ మహారాజు (కాంతేరు తా. శా.)

శాలంకాయనరాజుల కాలమును నిర్ణయించుటకు సముద్రగుప్తుడు హస్తివర్మ సమకాలీనుడని చెప్పు అలహాబాదు జయస్తంభమే ముఖ్యాధారము. విజయదేవవర్మ వేంగీపురాధీశ్వరుడనని చెప్పుకొన్నాడు. అతడు అశ్వమేధ యాగమును సల్పినాడు. హస్తివర్మ మహారాజునకు విజయనందివర్మకు మధ్య రెండు పురుషాంతరములు గలవు. పురుషాంతరమునకు 25 సం॥లు గా॥నగణించిన విజయనందివర్మ కాలమును దిఙ్మాత్రమున నిర్ణయింపవచ్చును. హస్తవర్మ

మహారాజు చాల కాలము రాజ్యము చేసినట్లు అతని విజయ ప్రశస్తినిబట్టి ఊహింపవచ్చును.

క్రీ. 280 ప్రాంతమున విజయనందివర్మ వేంగీ సింహాసనము నధిష్ఠించియుండును. అశ్వమేధ యాగమును చేసిన విజయదేవవర్మమహారాజు విజయనందివర్మకు ప్రాచీనుడు బృహత్పలాయనరాజు జయవర్మ కూడూర ప్రాంతమున పరిపాలించుచున్నప్పుడు వేగీలో విజయదేవవర్మమహారాజు రాజ్యము సల్పి అశ్వమేధయాగమును చేయుట అసంభవమని శ్రీ సుబ్రహ్మణ్యముగారి అభిప్రాయము. పైగా ఇక్ష్వాకులరాజు వీరపురుషదత్తుని రాజ్యము జగ్గయ్యపేటవరకు విస్తరించిన కాలములో గూడ అశ్వమేధయాగమును చేయుట పొసగదు. కావున విజయదేవవర్మ క్రీ. శ. మూడవ శతాబ్ద్యంతమున అశ్వమేధ యాగముసల్పి వేగిని పరిపాలించియుండును.[1]

కాని, హస్తివర్మ చాలకాలము పరిపాలించినాడు. బుద్ధవర్మ తరువాత అధ్యతనభావిలో హస్తివర్మ సింహాసన మధిష్ఠించినట్లు చెప్పుటకు వీలు లేదు.

శాలివాహనరాజ్యము అస్తమింపగా, వేగిలో శాలంకాయనరాజు విజయదేవవర్మ మహారాజు, స్వతంత్రుడై అశ్వమేధయాగమును సల్పియుండును. కొండూరు ప్రాంతమున బృహత్పలాయనరాజు జయవర్మ స్వాతంత్ర్యమును వహించియుండును. అట్లే కృష్ణానదికి తూర్పున ఇక్ష్వాకులు, దక్షిణమున పల్లవులు స్వతంత్ర రాజ్యములను స్థాపించియుందురు. వీరందరు ఇంచుమించుగా సమకాలికులు అని చెప్పవచ్చును.

హస్తివర్మతరువాత యాతనిపుత్రపౌత్రులు వరకు రాజులు గలరు. అనగా, విజయనందివర్మమహారాజు iii (310 + 75) = 115 A.D ప్రాంతమువరకు రాజ్యము సల్పియుండును. అతనితరువాత విజయస్కంధవర్మ రాజ్యమున కువచ్చెను. అతనికాలమున పల్లవులు దక్షిణమునుండి వేగిని ముట్టడించినారు. చిట్టచివరకు ఆరాజ్యము విష్ణుకుండినరాజుల వశమయ్యెను.

వేగిదేశమునకు పాలకుడుగా చరిత్రలో ఉదయించిన మొట్టమొదటిరాజు విజయనందివర్మమహారాజు. ప్రాచీనకాలమున వేగిపట్టణము నేటి ఏలూరునగరమునకు 6 మైళ్ళ దూరములో నుండెను. ప్రప్రథమమున శాలంకాయనులనుండి అర్వాచీనకాలమున చాళుక్యుల వరకు వేంగిదేశమునకు వేగి రాజధాని. ఒకనాడు, వేగిదేశము ఆంధ్రదేశము పర్యాయపదములుగా వ్యవహారములో నున్నవనిన వేగిరాజ్యప్రాభవము సువ్యక్తమగుచున్నది. నేడు ప్రాచీనాంధ్ర రాజధాని అదృశ్యమైనది. ఆ శిథిలావశిష్టములో పెదవేగి చినవేగి అను చిన్న పల్లెటూరులు మాత్రము నిలిచి యున్నవి.

విజయనందివర్మ iii, సూర్యభక్తుడు. విష్ణుపూజ తత్పరుడు. పెదవేగి సమీపమున నున్న జీర్ణసూర్యాలయము విజయనందివర్మ కాలము నాటిదైయుండును. అతని పెదవేగి శాసనములో విష్ణ్వాలయమునకు దానము చేసినాడు.

విజయస్కంధవర్మ మహారాజు తరువాత వేంగిరాష్ట్రచరిత్ర అంధకార బంధురముగా నున్నది. పల్లవరాజు సింహవర్మ మాంగడూరు శాసనము వేంగోరాష్ట్రమున ఒక ఊరును దానము పేర్కొనుచున్నది. పల్లవులు వేంగిని

1 K. R. Subramanam' Histry of Andhra

స్కంధవర్మ కాలమున జయించినారో, లేక విష్ణుకుండినులు పల్లవులను జయించి వేంగిని పరిపాలించినారో నిష్కర్షగా చెప్పుటకు వీలు లేదు. విష్ణుకుండినులు, విజయస్కంధవర్మ తరువాత వేంగిదేశమును పరిపాలించినారు వారి రాజధాని వేంగికి సమీపముననున్నది.ఇది నేటిలెందులూరు-దెందులూరు అను గ్రామము.

గోదావరికి ఉత్తరమున కళింగరాజులు, పల్లవులు కృష్ణానదికి దక్షిణమున, పశ్చిమమున కదంబ-వాకటకులు, పరిపాలించు చుండ కృష్ణా గోదావరి ముఖద్వారములమధ్య శాలంకాయనులను'మహారాజు'లు పరిపాలించిరి. వారి కాలమున సంస్కృతము వృద్ధిజెందినది. బౌద్ధమతము క్షీణదశలో నున్నది. 'పూర్వమీమాంస' పైగౌరవము హెచ్చినది. యజ్ఞయాగాదులు సంఘజీవితములో ప్రవేశించినవి ఉత్తరదేశమున స్వర్ణయుగముగా గుప్తరాజుల రాజ్యము ప్రశస్తివడసినది. దక్షిణభారత ద్వీపకల్పమున గూడ ఆమహోదయములోని సువర్ణ రేఖలు ప్రతిబింబించినవి. అర్వాచీనచరిత్రలో వేగీవిషయమునకు చాళుక్యుల కాలములో ప్రాముఖ్యత వచ్చినది. 'వేగి', 'ఆంధ్ర' పదములు పర్యాయపదములుగా వాడుకలో నున్నవి. కాని, నేటి జీర్ణశిథిలావశిష్టములు లోతున పాతుకొనిపోయిన ప్రాచీన చారిత్రి, భావికాలమున పురాతత్వజ్ఞుని అన్వేషణకు చరిత్ర పరిశోధకుని జిజ్ఞాసకు తీరని ఆశలు కల్పించుచున్నవి.

III విష్ణుకుండినులు

విష్ణుకుండిన వంశము వేంగిని సంపాదించినారు. వీరి రాజధాని లెందులూరు. నేటి దెందులూరుకు లెందులూరు ప్రాచీననామము వేగికి ఉత్తరమున 5 మైళ్ళదూరములోనున్నది శాలంకాయనుల తరువాత వేంగిని పరిపాలించిన రాజులు విష్ణుకుండిన వంశమువారు. వీరు వేంగిని పల్లవులనుండి సంపాదించిరో లేక శాలంకాయనులనుండి జయించిరో చెప్పుట కష్టము. విష్ణుకుండిన శాసనములు తెలుగు మండలములలో దొరికినవి. శ్రీశైలాధీశులు వీరి కులదైవము. గుప్త సామ్రాజ్యముతో సన్నిహిత సంబంధ సంపర్కములు గల వాకాటక రాజులువిష్ణుకుండిన రాజుల మిత్రులు, బంధువులు కావున కృష్ణాతీరము వరకు గుప్త సామ్రాజ్యప్రభావము సోకినది.

శాతవాహన సామ్రాజ్యావసానకాలమున, మధ్య పరగణాలలో స్వతంత్రులైన రాజవంశమువారు వాకాటకులు. ఇక్ష్వాకు రాజ్యము అస్తమించినప్పుడు వీరు దక్షిణమునకు విస్తరిల్లిరి. తూర్పు కనుమలకు పశ్చిమమున ఆంధ్రదేశములో వాకాటకులకు కదంబ రాజులకు సంఘర్షణ సంభవించినది. విష్ణు కుండినులు వాకాటకులకు మిత్రులై రాజ్యము చేసినారు.

ఐపూరు తామ్రశాసనము ii విష్ణుకుండిన రాజుల శాసనములలో మిక్కిలి ప్రాచీనము. అందు వారు త్రికూటము, మలయమునకు సన్నిహితులని గలదు. వారి రాజధాని అమరపురము. ఇదియే, తాగర, మహేంద్రగిరి (గంజాము మండలము) మధ్య పరగణాలలోని అమరావతి, యని కొందరి అభిప్రాయము. మాధవవర్మ (ఐపూరు తామ్రశాసనము ii) శ్రీశైలాధీశుని భక్తుడు. శ్రీశైలము కర్నూలు మండలములో నున్నది. వీరికి మధ్య పరగణాలతో గల సంబంధము చరిత్రముగ స్థిరపడుట లేదు. విష్ణుకుండినుల రాజలాంఛనము సింహము. కావున త్రికూటకము, మహేంద్రగిరి

గూడ శ్రీపర్వతప్రాంత గిరులకే నామములని ఊహింపవచ్చును. మాధవవర్మ ఐపూరు శాసనము i లో (తెనాలి తాలూకాలో దొరికినది) అతని రాజధాని త్రివరనగరముగా పేర్కొనినాడు. తూర్పు గోదావరి మండలములో నొక గ్రామమును దానము చేసినాడు. కావున విష్ణుకుండినులు శ్రీశైల ప్రాంతములను ఇక్ష్వాకుల తరువాత పరిపాలించినారని చెప్పవచ్చును. వాకాటకులతో సఖ్య సంబంధముల చేత చివరకు వేంగి మండలమును గూడ జయించి కృష్ణానదికి ఉత్తరభాగమును పరిపాలించినారు.

విష్ణుకుండిన రాజవంశ చరిత్ర వారి తామ్రశిలా శాసనములనుబట్టి స్వయం వ్యక్తమగుచున్నది.[1] జనాశ్రయ అను ఛందోగ్రంథము జనాశ్రయుని పేర్కొనుచున్నది. జనాశ్రయ అనునది మాధవవర్మకు నామాంతరము[2] శాసనాక్షరములను బట్టి, కాలానుక్రమముగ ఐపూరు ii, ఐపూరు i, రామతీర్థము, చిక్కుళ్ళ, పులిబూరు గోదావరీ శాసనములను పేర్కొనవచ్చును. ఐపూరు తామ్రశాసనమును బట్టి

మాధవవర్మ— అశ్వమేధము సల్పెను.
| సామంతులకు అధినేత.
కుమారుడు
దేవవర్మ
|
మాధవవర్మ-శ్రీ శైలేశభక్తుడు. అమరపురము రాజధాని.
ఐపూరు i తామ్రశాసనములో,
గోవిందవర్మ i — శ్రీ శైలేశభక్తుడు.
|
కుమారుడు
మాధవవర్మ — రాజధాని త్రివరనగరము.
1000 అగ్నిష్టోమములను సల్పెను.
తూర్పు గోదావరి మండలములో దానములు చేసెను.

ఐపూరు i లోని 3 వ రాజు మాధవవర్మ, ఐపూరు i లోని మాధవవర్మ ఒకరు కారని వారి పితృనామములనుబట్టి ఊహింపవచ్చును. ఐపూరు 4 లోని మొదటిరాజు మాధవవర్మ, ఐపూరు i లోని 2 వ రాజు మాధవవర్మ ఒకరుకారని శాసనాక్షరజ్ఞుల అభిప్రాయము.[3]

౧ ఐపూరు తామ్రశాసనము- ii E. I vol XVII p 337 M. E. R. 1920 p 98
౨ " " - i E I vol XVII p 334 M. E. R 1920 p 98
3 రామతీర్థము " (విజయనగరము తాలూకా) M. E R. 1909 p 110
E. I vol XII, p 134 M. E. R. 1913-14 p 102
౪ చిక్కుళ్ళ " (తునితాలూకా) E I. vol, IV p 193, M. E R 1920 P 98
౫ గోదావరిజిల్లా పులిబూరు } M E. R. 1914 p 162 E I Vol. XVIII
౬ M. E. R. 1925-6 p 3 శిలాశాసనము వేల్పూరు- 12 miles west of Amaravati మాధవవర్మ - విష్ణుకుండినరాజు.
నీతిద్విషష్టిక by వేటూరి ప్రభాకరశాస్త్రి, & మానవల్లి రామకృష్ణకవి Vide వారి ఉపోద్ఘాతము p XIII, (Madras 1928)
See 1, & 2.

రామతీర్థము తా. శా.
|
మాధవవర్మ-శ్రీ శైలేశ భక్తుడు. అశ్వమేధి.
|
కుమారుడు
విక్రమేంద్రవర్మ- రెండువంశ ములకు అలంకారము
|
కుమారుడు
ఇంద్రవర్మ-తూర్పు దేశమున విజయము సాధించినాడు.

చిక్కుళ్ళ తా. శా.
|
మాధవవర్మ- వాకాటక కన్య కను వివాహమాడెను. అశ్వ మేధయాగము చేసినాడు
|
కుమారుడు
విక్రమేంద్రవర్మ
|
కుమారుడు
ఇంద్రభట్టారకుడు. తూర్పు దేశమును జయించెను.
|
జ్యేష్ఠకుమారుడు
|
విక్రమేంద్రవర్మ

గోదావరి తా. శా.
|
విక్రమేంద్రవర్మ
|
కుమారుడు
గోవిందవర్మ
|
కుమారుడు
మాధవవర్మ- తూర్పు దేశమును జయించెను.

పూర్వోదాహృతమైన తామ్రశాసనములను బట్టి వక్ష్యమాణ విష్ణుకుండిన వంశవృక్షము సిద్ధించుచున్నది

మాధవవర్మ ౧
|
దేవవర్మ
|
మాధవవర్మ ౨
|
గోవిందవర్మ
|
మాధవవర్మ 3- వేంగిని జయించెను.
|
విక్రమేంద్రవర్మ- ౧
|
ఇంద్రభట్టారకుడు
|
విక్రమేంద్రవర్మ ౨
|

గోవిందవర్మ
|
మాధవవర్మ 3 లేక జనాశ్రయ
|
కుమారుడు
మాధవవర్మ ౪-రాజధాని త్రివరనగరము.
1000 అగ్నిష్టోమములను సల్పెను
తూర్పుగోదావరి మండలములో దానము చేసెను

చారిత్రకసమీక్ష

రామతీర్థ తామ్రశాసనములోని మాధవ వర్మయు చిక్కుళ్ల, ఈపూరు i తామ్రశాస నములలోనిమాధవవర్మయు ఒక్కరే. ఇతడు వాకటక రాజకన్యకను వివాహమాడి వేంగీ రాజ్యము జయించినాడు. ఐపూరు తామ్ర శాసనము ఇతని 37 వ రాజ్యసంవత్సరమును పేర్కొనుచున్నది. రామతీర్థము తామ్రశాస నము ఇంద్రభట్టారకుని 27 వ రాజ్యశాస

తమును సూచించుచున్నది. గోదావరి తామ్రశాసనము మాధవవర్మ 48 వ రాజ్యసంవత్సరములో నున్నది. వేంగీరాజ్యమును 340 క్రీ. శ. సంవత్సరమున హస్తివర్మ పరిపాలించినాడు. అతని తరువాత 4 పురుషాంతరములవరకు అతనివంశీయులు పరిపాలించినారు. కావున క్రీ. శ. 5 వ శతాబ్దిమధ్యమున మహేంద్రవర్మ, iii వేగీరాజ్యమును జయించియుండును. మహేంద్రవర్మకు ప్రాచీనులు నాలుగు పురుషాంతరముల రాజులు గలరు. కావున విష్ణుకుండిన వంశమును క్రీ. శ. 4 వ శతాబ్దిమధ్యభాగమున మహేంద్రవర్మ ౧, స్థాపించియుండును. అనగా అతడు అశ్వమేధయాగమును సముద్రగుప్తుని దక్షిణదండయాత్రకు అద్యతనభావిలో చేసియుండును. దక్షిణభారత ద్వీపకల్పమున ప్రాచీనరాజ్యములు సముద్రగుప్త చక్రవర్తి దండయాత్రవలన అవ్యవస్థితములై అరాజకమునకు లోనయినవి. అప్పుడు పశ్చిమమున మహేంద్రవర్మ స్వతంత్రరాజ్యమును స్థాపించి అశ్వమేధయాగమును చేసియుండును. అది విష్ణుకుండిన రాజ్యారంభము. మాధవవర్మ ౧, అశ్వమేదాధి యజ్ఞములను, సల్పినాడు. అనేక సామంతులకు ప్రభువు. అతనికుమారుడు దేవవర్మ. దేవవర్మ కుమారుడు మాధవవర్మ ii, అతని రాజధానియైన అమరపురమునుండి ఐపూరు ii తామ్రశాసనమును (తెనాలితాలూకా) దానముచేసెను. అతడు త్రికూట మలయములను పరిపాలించినాడు. 4) 7 సంవత్సరములు రాజ్యముచేసినాడు.

వాకటకులు, శతవాహన సామ్రాజ్యావసానకాలమున క్రీ. శ. మూడవ శతాబ్ది మధ్యభాగమునుండి 4 వ శతాబ్ద్యంతమున మగధ ప్రాంతమునుండి కృష్ణాతీరమువరకు విస్తరించినారు. పృథ్వీసేనమహారాజు వనవాసిని పాలించు కదంబులరాజ్యములోనున్న కుంతలదేశమును జయించెను. (క్రీ. శ. 350 A.D) సముద్రగుప్తుని దండయాత్రతరువాత గుప్తరాజుల బంధువులైన వాకటకులు దక్షిణమునకు విస్తరిల్లుట సహజము. అతని కుమారుడు, చంద్రగుప్తచక్రవర్తి ii యొక్క అల్లుడు. (395 AD) రుద్రసేనుడు ii. పృథ్వీసేనుని కాలమున విష్ణుకుండినులకు ప్రోత్సాహ సహాయములు లభింపజేసెను.

మాధవవర్మ iii కాలమున విష్ణుకుండిన రాజ్యము పరాకాష్ఠ చెందినది. కుడవాడనుండి, గుద్దవాదివిషయములో నున్న గ్రామమును దానముచేసెను. (ప్రస్తుతము తూర్పుగోదావరిమండలము). దీనినిబట్టి అతడు తూర్పుతీరమువరకు రాజ్యమును విస్తరించినట్లు తోచుచున్నది. అతనిరాజధాని త్రివరనగరము. శ్రీశైలేశ్వరుని భక్తుడు. చిక్కుళ్ళశాసనము, అతడు వాకటక కన్యను వివాహమాడినట్లును, అనేక సామంతరాజులకు ప్రభువనియు పేర్కొనుచున్నది. అతడు 1000 అగ్నిష్టోమములను చేసెను. విక్రమేంద్రుడు మాధవవర్మ కుమారుడు. వేంగీదేశమునకు ఏకైకాధిపతి, వాకాటక, విష్ణుకుండిన వంశద్వయమునకు అలంకారము. విక్రమేంద్రుని కుమారుడు, ఇంద్రభట్టారకుడు రామతీర్థ తామ్రశాసనదాత.

ఇంద్రభట్టారకుని కాలములో కళింగరాజులకు విష్ణుకుండిన రాజులకు యుద్ధము అరంభించినది. కాని ఇంద్రభట్టారకుని చీపురుపల్లి శాసనమునుబట్టి(విశాఖపట్నంజిల్లా) విష్ణుకుండినులేవిజయమును సాధించిరని సిద్ధించుచున్నది.

ఇంద్రభట్టారకునికి అతని శత్రువులకు జరిగిన యుద్ధమును కళింగసామంతుడైన పృథ్వీమూలుని గోదావరీ తామ్రశాసనము విపులముగా వర్ణించుచున్నది. కళింగరాజు ఇంద్రుడను ఒక శత్రురాజకూటమును సాధించి విష్ణుకుండినరాజగు ఇంద్రభట్టారకుని ఎదిరించెను. ఈ శత్రుకూటములో వాకాటకరాజగు హరిసేనుడు గూడ కలిసినాడని డూబ్రియిలుగారి అభిప్రాయము గాని, ఇంద్రభట్టారకుడే విజయము గాంచినట్లు, చీపురుపల్లి రామతీర్థ తామ్రశాసనములనుబట్టి గ్రహింపవచ్చును. అందు ఇంద్రభట్టారకుడు తూర్పుదేశమును జయించినట్లు ప్రశస్తిగలదు.

ప్రవరసేన ii మునిమనుమడు హరిసేనుని అజంతాశాసనములో అతడు కుంతల, కళింగ, కోసల, ఆంధ్రరాజ్యములనుజయించినట్లుగలదు. విక్రమేంద్రునకు ఇంద్రభట్టారకునకు అతడు సమకాలీనుడు కావచ్చును. దీనినిబట్టి దక్షిణమున వాకాటకులునాటికిగూడ చక్రవర్తిత్వము నెరపుచు ఉన్నట్లు ఈ శాసనములవలన స్పష్టము వ్యక్తమగుచున్నది. వాకాటకులు, దక్షిణముననున్న పల్లవులకునుఉత్తరముననున్న కళింగరాజులకుమధ్య విష్ణుకుండినరాజ్యమును పశ్చిమోత్తరములనున్న తమరాజ్యమునకు అంగరక్షగా నేర్పరిచుకొనిరి.

రెండవ ప్రవరసేనుని కుమారుడు నరేంద్రసేనునకు కదంబరాజకన్యక యగు అజితభట్టారికకు జరిగిన వివాహసంబంధమున కదంబులును వాకాటకులును మిత్రులైరి.[4] హరిసేనుని అజంతా శాసనమునుబట్టి అతడు కళింగరాజుతో చేరి ఇంద్రభట్టారకుని నెదుర్కొనెనని నిష్కర్షగా చెప్పలేము. గుప్తరాజులు ఆంధ్రులను జయించినట్లు శాసనములుగలవు.[5] కాని అచిరకాలములో కళింగము, ఆంధ్రరాజ్యము, స్వతంత్రములైనవి.

ఇంద్రభట్టారకుని కుమారుడు విక్రమేంద్రుడు రేగొన్నామగ్రామమును కృష్ణాతీరమున శివునకు దానముచేసెను. జనాశ్రయుడుగా పేర్కొందిన మాధవవర్మ గోదావరిని దాటి తూర్పుదేశమును జయించి గుద్దవాడ విషయములో దానము చేసినాడు. అనగా కళింగరాజు సన్నాహములను ఎదుర్కొనినాడు. విష్ణుకుండినరాజ్యము కాలాంతరమున చాళుక్య సామ్రాజ్యములో కలిసిపోయినది. కాని వేంగిదేశక్షేత్ర శాలంకాయన, విష్ణుకుండిన, చాళుక్యరాజవంశములకాలములో అవిచ్ఛిన్నముగ వ్యాపించినది.

4 E I. Vol IX p 268
5 Gupta Ins. p 228, E. I. Vol XIV p 110. Also, I. A. Vol XLVI p 125.

వేంగీరాజ్య వైభవము

కొత్త భావయ్యచౌదరి

నేడు పశ్చిమ గోదావరిజిల్లా ముఖ్యపట్టణ మగు యేలూరునకు (పూర్వమిది కొలను పురము) దాదాపు 8 మైళ్లదూరముననున్న పెదవేగి, చినవేగియను కుగ్రామములు గల స్థలమే క్రీస్తుశకారంభకాలము దాదాపున నుండి మహోన్నతపదవి నలంకరించి, శిలాభోగము, స్థలాభోగమనురీతిని, రాజధానీనగరముగా విలసిల్లి, వేంగీరాష్ట్రమునకును, తర్వాత వృద్ధిగాంచిన వేంగీదేశమునకును ముఖ్యపట్టణములలో నొకటై యలరారుచుండెను.

కాలవశమున నేటికది నామమాత్రావశిష్టమైనను, 10, 12 శతాబ్దములేకరీతిని మహావైభవముతో నొప్పుచుండినట్లు నిదర్శనములు కనబడుచున్నవి. ఇది యాంధ్రదేశమంతటికి ముఖ్యనగరముగా కొంతకాలముండెనని చెప్పవచ్చును. ఈ వేంగీదేశమునకు, నగరమునకు వేంగియని నామకరణమెట్లువచ్చినదో పరిశీలించవలసియున్నది. వేంగియన పులియని యొక యర్థమును, వేడియని మరొకయర్థమును చెప్పవచ్చును. పూర్వకాలమున మన దేశమున నడవిప్రాంతములలో చిఱుతపులులు హెచ్చుగా నుండుటచే నాప్రాంతమును వేంగినాడని పిలుచుచు వచ్చిరేమోయనితలంచుట లెస్సగా నున్నది. వేడిమి హెచ్చుగాగల ప్రాంతమగుటచే నట్లు పిలువబడెనని యూహించుట కవకాశమున్నను, అదియంత సమంజసముగ గన్పడదు.

పౌరాణిక నిదర్శనములుగాక, మనకు స్పష్టముగా రుజువగు విషయములనుబట్టి, ఆంధ్రరాజ్యము క్రీస్తుపూర్వము చాల శతాబ్దముల నుండి యున్నట్లు కనబడుచున్నది. ఆంధ్రరాజ్యములోనిదే వేంగీరాష్ట్రమని వేరుగ చెప్పనక్కరలేదు. ఐతరేయ బ్రాహ్మణమునందు మొదటగా ఆంధ్రుల ప్రశంస కనబడుచున్నది. తర్వాత వాత్స్యాయన కామసూత్రములందును, మహాభారతమునందునుగూడ ఆంధ్రుల ప్రశంసయున్నది. బౌద్ధగ్రంథములు పెక్కింట అంధపురము, ఆంధ్రనగరము, అంధకదేశమను పేళ్ళు కనబడుచున్నవి. అశోకచక్రవర్తి భారతదేశమును క్రీస్తుపూర్వము 269–236 సం॥ల మధ్య పాలించుచు, తానాంధ్రదేశమును జయించినట్లు శాసనములలో వ్రాసుకొనియున్నాడు. వరాహమిహిరుడను ఖగోళ, జ్యోతిషశాస్త్రజ్ఞుడు క్రీస్తుశకారంభములోనుండి తన బృహత్సంహితయను గ్రంథములో నాంధ్రదేశమును పేర్కొనియున్నాడు. ఈయన యాకాలము వాడనుటకు కాళిదాస రచితమగు జ్యోతిర్విదాభరణము సాక్ష్యమిచ్చుచున్నది. వీరిర్వురును విక్రమార్కాస్థాన విద్వాంసులైనట్లందు వ్రాయబడినది.

మెగస్తనీసను విదేశీయుడు మనదేశమునకు వచ్చునాటికి (ఇది క్రీ. పూ. 300.) ఆంధ్రదేశమున 30 పట్టణములు, చుట్టును ప్రహరీ గోడలతో, నున్నవి కలవనియు, నాంధ్రులకు లక్ష సైన్యమును, 2 వేల యొంటెలును, వెయ్యి యేనుగులు నున్నట్లును, చంద్రగుప్తమౌర్యునికితర్వాత నిదియే పెద్దదేశమనియు వ్రాసెను.

ఆంధ్రదేశ మప్పటికే రాష్ట్రములుగా విభజించి యున్నట్లు మనకు దొరకిన దృష్టాంతములను బట్టి చెప్పవచ్చును. కళింగములోగూడ రాష్ట్రవిభజన మప్పటికి జరిగేయుండ వచ్చును. ఈ విభజన మశోకచక్రవర్తి కాలములోగాని తత్పూర్వమేగాని జరిగి యుండును. మెగస్తనీసు వర్ణించిన ఆంధ్రరాజ్య రాజధాని వేంగీనగరమే కావచ్చునేమో! కళింగములో యలమంచి–పిఠాపురప్రాంతము దేవరాష్ట్రమని పేరొందెను. ప్లాకిరాష్ట్రమొకటిగూడ కళింగములోనిదే. ఆంధ్రదేశములో వేంగీరాష్ట్రము, శాతహానిరాష్ట్రము, శాతవాహనహారరాష్ట్రము, కర్మరాష్ట్రము లున్నట్లు ప్రాచీనశాసనములు తెలుపుచున్నవి. ఇవి యన్నియు క్రీస్తుమొదటి శతాబ్దినుండి ౫ వ శతాబ్దివరకునున్న శాసనములై యున్నవి.

గా క్రీ.శ.330–375 మధ్యకాలము దాదాపు పాలించుచుండిన సముద్రగుప్తుని అలహాబాదు శాసనములో వేంగీరాష్ట్రమును హస్తివర్మ యను నతఁడు పాలించుచున్నట్లు వ్రాయఁబడినది. ఈ హస్తివర్మ సముద్రగుప్తునికి సామంతుడుగా నందు పాలించుచుండెను. వేంగీరాష్ట్రమును మొదటగా పేర్కొన్నది ఈ శాసనమే. ఇంతకుపూర్వపు శాసనములం దెచ్చటగాని, వేంగీరాష్ట్ర ప్రశంస కానరాదుగాని ఆంధ్రదేశప్రశంస మాత్రమున్నది. అయినను, హస్తివర్మ దాదాపు క్రీ. శ. 325–350 మధ్యవాడని గుర్తించుటవల్లను, తత్పూర్వము దాదాపు క్రీ.శ. 270 ప్రాపున పాలించిన ఇక్ష్వాకు వంశీకుఁడగు వీరపురుషదత్తుని కాలపు బేతవోలు శాసనములో కమ్మకరాటము (కర్మకరాష్ట్రము) ను చెప్పియుండుట వల్లను, ఆకాలముననే ఆంధ్రదేశమున రాష్ట్రవిభజనయున్నట్లు స్పష్టపడుచున్నది. దాదాపు క్రీ. పూ. 169 — 155 మధ్య పాలకుఁడును కళింగాధిపతియునగు ఖారవేలుఁడు తనకు పశ్చిమమున పాలించు శాతకర్ణిని జయించితినని హస్తిగుంపశాసనమున జెప్పియున్నాఁడు. శాతకర్ణికి దక్షిణపథపతియను బిరుదమున్నట్లు శాసనములందు గలదు. శాతకర్ణు లాంధ్రమును పాలించలేదనియు, దక్షిణపథమనునది మహారాష్ట్రప్రాంతముననే వర్తించుననియు నిటీవల యొకవాదము బయలుదేఱినది గాని శాతకర్ణుల నాణెములు, శాసనములుగూడ యాంధ్రదేశమధ్యముననే దొరకి, యావాదమునణచివేసినవి.[1] కాబట్టి శాతవాహన రాజ్య పాలనకాలములో ననగా దాదాపు 230 B.C మొదలు క్రీ.శ. 230 మధ్యగూడ ఆంధ్రదేశము వారికిలోబడియున్నట్లే యగుచున్నది. క్రీ. శ. 2 వ శతాబ్దిలో రోముదేశముతో యీదేశము వ్యాపారము సల్పుచుండెను.[2] శాతవాహనహారరాజ్యమున నొక పాలకుఁడుగా శివస్కందనాగవర్మ యున్నట్లును, అది వనవాసిప్రాంతమనియు నాధారములుగలవు.[3] సముద్రగుప్తుని కాలములో వేంగిరాష్ట్రమున్నట్లే, కర్మరాష్ట్రముగూడ నుండెననుటకు ఆధారములున్నవి. ఇతని కాలమున కంచియందు పల్లవరాజగు విష్ణుగోపుని పాలనముండెను. ఈ వంశములోని రెండవకుమార విష్ణుకాలములో కంచినుండి వ్రాయఁబడిన యొక శాసనములో

1 J. A. H. C III-1, I-2. 3, II-3 & Vol I-1.

2 Bulletin, Archaeological Dept

3 EP. Ind XIV. p. 153 & J. A. H. C. III- 1-p 9.

కర్మాంకలేక కర్మ రాష్ట్రమునందలి భూదాన విషయము వ్రాయఁబడెను.[1] వేంగిరాష్ట్ర మెట్లునానాటికి వర్ధిల్లుచు, వేంగిదేశమయ్యెనో దాని వైభవాతిశయముల నీవ్యాసములో క్లుప్తముగ వివరించెదను.

మనకు దొరకుచున్న శాసనాధారములను బట్టి, వేంగిరాష్ట్రములో ముందు వ్రాసినరీతిని హస్తివర్మకు పూర్వము విజయదేవవర్మయను నతఁడు పాలించుచున్నట్లు తెలియుచున్నది.[2] డాక్టరు మా. రామారావుగారు చెప్పిన రీతి నతఁడు బహుశః హస్తివర్మ తండ్రియైనను కావచ్చును.[3] ఈ వంశము వారందరును శాలంకాయన గోత్రికులమని శాసనములందు వ్రాసుకొనియున్నారు. వీరికాలముకు అయిదు తామ్రశాసనము లిప్పటికి లభ్యమైనవి. ఇవి యన్నియు వేంగిరాజధాని నగరమునుండియే వ్రాయింపఁబడినవి. వీరికి పూర్వము వేంగిలో బృహత్పలాయనులనురాజులు పాలించిరనియు, అందు జయవర్మయను పాలకు డొకఁ డనియు నాతడు వ్రాయించిన కొండముది శాసనమును బట్టి చరిత్రజ్ఞులు విశ్వసించుచున్నారు. దీనికి కారణము శాలంకాయనరాజుల వలెనే వీరును కుడూరహార విషయములోని భూములను దాన మొసంగుటను బట్టి, వేంగి పాలకులని స్పష్ట మాటయే యనవచ్చును. ఈ కుడూరహార విషయము వేంగి రాష్ట్రములోనిదని చాలశాసనములందుగలదు.[4] శాలంకాయన వంశములో మొదటివాడగు విజయదేవవర్మ వేంగీపురము నుండి యొక తామ్రశాసనమును లిఖించెను.[5] ఇతఁడు పరమమహేశ్వరుఁడై, అశ్వమేధయాగము గావించి, మహారాజ బిరుదము ధరించినవాఁడు- చిత్రరథస్వామి భక్తుఁడగు గణశర్మ యను బ్రాహ్మణునకు 20 నివర్తనముల భూమిని దానమిచ్చి శాసనము వ్రాసెను. ఇతఁడు దాదాపు క్రీ.శ 320-325 మధ్య పాలించియుండవచ్చును. ఈయన కాలముననే వేంగినగరము గొప్పదైయుండి అశ్వమేధాదియాగము లొనర్చుటకు వీలుగలదై మహావైభవములో నున్నట్లు మనము భావింపవచ్చును. ఈ రాజ్యమున దేశాధిపతులు, అయుక్తకులు, వల్లభులు, రాజపురుషులు, నియోగులు, నియుక్తలు, విషయపతులు మున్నగు అధికారులు పాలనభారము వహించుచుండిరి. ఈతని తరువాత దాదాపు క్రీ.శ. 325–350 మధ్య హస్తివర్మ పాలించుచు సముద్రగుప్తునికి లోబడియున్నట్లు కన్పడును. హస్తివర్మ గూడ మహారాజ బిరుదమునే ధరించినట్లు నందివర్మ పెదవేగి శాసనమున జెప్పబడినది.[6] హస్తివర్మ చాల యుద్ధములలో జయించినట్లందు వ్రాయబడినది. బహుశః సముద్రగుప్తుని పక్షమున గొన్ని యుద్ధములలో నితఁడు పాల్గొని జయముల బొందియుండవచ్చును. ఈ కాలము వరకు ప్రాకృత, సంస్కృత భాషలు మనదేశమున వృద్ధిగానుండెను. ఈతని తర్వాత వేంగిదేశమున ధర్మమును చక్కగా నిల్పిన నందివర్మయు, తర్వాత నందివర్మ కుమారుడగు

1 EP. Ind VIII- p 233-36 & J A. H. C. I-2.
2 EP. Ind IX. p.p. 56-59
3 J. A. H. C III- 2 & 3
4 J. A. H. C. I-2 p. 59 Ind Ant V J. A. H. R. S. V
5 J. A. H. R. S. I. p. 92 & J. A. H. C. I-2 p. 59.
6 Ind Ant V p. 175- & J. A. H. C. I-2.

చండవర్మయు పాలించిరి. వీరు క్రీ.శ. 350–400 మధ్య పాలించియుందురు. చండవర్మ యనేక సామంతులను లోబరచుకొనెనట. వీరితరరాజులతో జేరుటకు ప్రయత్నించుటచేత తిరిగి లోబరచుకొనె ననవచ్చును. ఈతనికి దేవ బ్రాహ్మణ భక్తాగ్రేసరుఁడుగా బ్రసిద్ధిగన్న నందివర్మ జనించెను. ఈనందివర్మ 157 మంది బ్రాహ్మణులకు విడెనూరు పల్లికాయను గ్రామమును విష్ణుగృహస్వామికి నాల్గు గ్రామములలో భూములను ఒసంగి పేరొందెను.[1] కురువాడయను గ్రామములో గూడ నితడు స్వామిచంద్రి యను బ్రాహ్మణునకు గొంత భూమినిచ్చెను.[2] ఈయన శాసనములన్నియు వేంగిపురము నుండి వ్రాయింపబడినవే. శివస్కందవర్మ యను ఈవంశజుని శాసన మొకటి వేంగీపురమునుండి వ్రాయబడినది కనబడుచున్నది.[3] ఈవిజయస్కంధవర్మ రెండవ నందివర్మ సోదరుఁడని చరిత్రజ్ఞులూహించుచున్నారు. ఈయన యొక గ్రామమును శివామ్నుడను బ్రాహ్మణున కొసంగెను. ఈయన క్రీ.శ. 425–450 మధ్య పాలించియుండును.[4]

ఈ శాలంకాయనుల శాసనములన్నింటను పాలన సంవత్సర సంఖ్యలు, చాంద్ర మాసములు, తిథులు మాత్రమే వ్రాయబడినవి. గాని యే శకసంవత్సరములు గాని తెలుగు సంవత్సరముల పేళ్ళు గాని వ్రాయఁబడలేదు. వీరికి పూర్వము పాలించిన బృహత్పాలాయన రాజులుగాని ఇక్ష్వాకురాజులు గాని, ఆంధ్ర శాతవాహనరాజులు గాని, యే శకమును గుర్తింపకయే యీ విధముననే శాసనములు లిఖించిరి. అందుచే వీరి కాలములలో ఆంధ్రదేశమందు శకములు గుర్తించు ఆచారము లేనట్లు కనబడుచున్నది. శాలివాహన శకమని నేడు పిలువఁబడుచున్న శకము గూడ పూర్వమీ శాతవాహన రాజులు స్థాపించలేదనియు, వారి శాసనములలో గూడ దాని ప్రశంసగాని, ఆ శక సంఖ్యలుగాని లేవనియు, నందుచేనది వారిచే స్థాపింపఁబడలేదనియు, దానిని మొదట యుత్తరమున పాలించిన శకరాజులు స్థాపించిరనియు, క్రమముగా వారిని జయించి ప్రతిభకు వచ్చుటవల్ల నదిక్రమముగా శాతవాహన లేక శాలివాహన శకముగా భావింపబడినట్లు కనపడుచున్నది. దీనిని, కాకానిలో గల యొక శాసనమందలి "శ్రీ శకరాజాభిషేక సంవత్సరంబులు" అని వ్రాసిన వ్రాత 13వ శతాబ్దమునాటిదైనను, ధృవపరచుచునే యున్నది. అందుచే సరియైన కాలనిర్ణయము గాకున్నను, మొత్తముమీద నీ వంశీకుల రాజ్యపాలనము దాదాపు క్రీ.శ. 450 వరకు జరిగియుండునని భావింపవచ్చును. వేంగీనగరము వీరి కాలములోనే ప్రసిద్ధి గలదిగా నుండెను. పిమ్మట వేంగి రాష్ట్రమున విష్ణుకుండినులను రాజుల పాలనము గానవచ్చును. వీరికి శాలంకాయనులకు గల సంబంధము తెలియుటలేదు. మనకు తెలిసినంతలో మొదట నీ వంశమునందు విక్రమాశ్రయుఁడను పేరు గల గోవిందవర్మ యనేక యుద్ధములలో జయమొంది పాలించినట్లు కన్పడుచున్నది.[5] ఈయన తండ్రియగు విక్రమేం

1 J. A. H. R. S. V p. 175 & J. A. H. C. I-2.
2 Ibid.
3 S. I, I. Vol IV no 700.
4 ఈవరుసక్రమమును గురించి పెక్కు భేదాభిప్రాయములు గలవు గాని నాకు తోచినరీతిని వ్రాసితిని. Vide J. A. H R. S. Vol. X.
5 C. P. no 7 of M. E. R. 1914.

ద్రుఁడు గూడ వేంగిని పాలించియుండవచ్చును. గోవిందవర్మ తర్వాత పాలనకు వచ్చిన మాధవవర్మ మిక్కిలి ప్రసిద్ధుడు. ఈయన మిక్కిలి బలపరాక్రమవంతుడై రాజ్యమును విస్తరించి 11 అశ్వమేధయాగములను గావించి, ఇంక నితరములైన అగ్నిష్టోమాదులు వెయ్యింటి నొనర్చి, మిక్కిలి యశస్వియయ్యెను.[1] ఈతండు పాలించు వేంగిరాష్ట్రము వెయ్యిగ్రామములు కలదని చెప్పబడెను. మాధవవర్మ 33 వ పాలనవత్సరమున కమ్మరాష్ట్రము లోని వేల్పూరిలో నొక శిలాశాసనము లిఖింపబడెను.[2] అందుచేనప్పటికా రాష్ట్రమున గూడ నీయన కాధిపత్యమున్నట్లు చెప్పవచ్చును. ఈ వంశీకులు పర్వతేశ్వరుని భక్తులమని చెప్పుకొనుట వల్లను, విష్ణుకుండినులను పదము వినుకొండ నుండి యుత్పత్తియైనట్లు కన్పడుచున్నందునను, వీరు మొదట శ్రీశైలప్రాంతీయులని కొందరు చరిత్రజ్ఞులూహించినది సమంజసముగనే యున్నది. మాధవవర్మ తన నగరమును రాజధాని త్రివరనగరమని, పేర్కొనియున్నాడు.[3] ఇది యింకను గుర్తింపఁబడలేదు. ఈయన గుద్దవాడి (గుడివాడ తాలూకా) విషయము లోని దళవాయ తీరము ప్రక్కనున్న పులింబూరు, విలెంబలి గ్రామములను శివశర్మ, అగ్నిశర్మయను బ్రాహ్మణుల కొసంగి శాసనములు వ్రాయించెను.[4] ఈయనకు మంచన్నభట్టారకుడను తనయుడొకడుండెడి రాజశాసనము నమలు పరచుచుండెను. గాని యీతఁడు రాజు కాలేదు. ఇతడు ముందుగా చనిపోయియుండును. ఇతఁడుగాక మాధవవర్మకు దేవవర్మ, విక్రమేంద్రవర్మ యను తనయులుగూడ కలరు వీరి విశేషములు మనకు తెలియవుగాని విక్రమేంద్రవర్మ వాకాటక, విష్ణుకుండిన వంశములు రెంటికి నలంకారు డని చిక్కుళ్ళశాసనమున వ్రాయబడినది.[5] అందుచే నితఁడు వాకాటకరాజపుత్రికకు జనించినవాఁడని భావింపవచ్చును. ఈ వంశీకుల శాసనము లైదుమాత్రమే యిప్పటికి లభించినవి. వీనినిబట్టి చూడఁగా, విక్రమేంద్రుని కుమారుడగు ఇంద్రవర్మయు, దేవవర్మ కుమారుఁడగు మాధవవర్మ II యు తర్వాతపాలకులు.

ఇంద్రవర్మ వేలకొలఁది యుద్ధములలో జయించెననియు, నాల్గు దంతములుగల గజసైన్యముల నోడించెననియు, బరమ మాహేశ్వరుఁడనియు చెప్పుకొనెను.[6] కళింగదేశము యేనుగులకు ప్రసిద్ధిగలదై యుండుటవల్లను, యీతని రాజ్యమునకు సరిహద్దులోని దగుటను, యీతఁడు జయించిన గజసైన్యములు కళింగరాజు వేమోనని తోచుచున్నది. ఇతడు తనపై యధిపతియగు నెవరినో యనుసరించి తఱచు యుద్ధములు గావించియుండవచ్చును. ఈతఁడు తన 27 వ పాలన సం॥లో ప్లాకిరాష్ట్రమునందలి పెరువాటక గ్రామమును అగ్నిశర్మయను బ్రాహ్మణుని కొసంగెను. ఇదియే రామతీర్థశాసనమని పేరొందినది.[7]

1 Ibid & E P Ind XVII p p. 334-37
2 Ibid.
3 Ep Ind XVII p. p. 334-37
4 I bid & C. P. no 7 of M. E. R. 1914.
5 EP Ind IV p p. 193-98 & J. A. H. C. I 2-
6 EP Ind XII p p. 133-36
7 Ibid

రెండవ మాధవవర్మ త్రికూటమలయాధిపతిగా పేరొంది శ్రీ పర్వతేశ్వరుని భక్తుడై తన 7 వ పాలన సం॥ లో అగ్నిశర్మ, ఇంద్రశర్మలకు ఒక గ్రామమును దానమిచ్చెను.[1] వీరి తర్వాత పాలించిన ఇంద్రవర్మ జ్యేష్ఠ పుత్రుడు మూడవ విక్రమేంద్రుడు దెందులూరు (దెందులూరు) నుండి తన 10 వ పాలన సం॥ లో కృష్ణవేణియొడ్డునగల రేగువర్రును గ్రామమును సోమగిరీశ్వర నాధదేవళమునకు కొసంగెను.[2] ఈవిధమున నీవంశీకులు దేవ, బ్రాహ్మణ భక్తులుగా ప్రసిద్ధికెంది, వేంగిరాష్ట్రమును పాలించుచు వచ్చిరి. దాదాపు క్రీ. శ. 615 సం॥వరకు ఈపాలన జరిగెను. వీరికాలములో కుడవాడ, అమరపురము, పురనిసంఘుమును, దెందులూరు రాజనివాసములుగా తాత్కాలికముగ నుండెడివి. దాదాపు క్రీ. శ. 485–510 మధ్య పాలించిన పల్లవరాజగు సింహవర్మశాసనమొకటి అతని 8 వ పాలన సం॥ నాటిదై, వేంగిరాష్ట్రములోని యొక గ్రామమును దానమిచ్చినట్లు కనబడుచున్నది.[3] నీవంశీకుల రాజ్యము పల్లవులకు సంపూర్ణముగా హస్తగతమయ్యెనో, లేక వారి సామంతులుగానే యీవిష్ణుకుండినులుండిరో చెప్పుటకు శక్యముగుటలేదు. మొదటి మాధవవర్మతర్వాత పాలించినరాజులలో ఇంద్రవర్మను మినహాయించినచో బలహీనులుగా గన్పడుచున్నారు. రెండవ మాధవవర్మయూ, మూడవ విక్రమేంద్రుడును ఒరారాష్ట్రమంతటినిగూడ పాలించినట్లు కనుబడుటలేదు. ఈ వేంగీరాష్ట్రము బలహీనముగుటయు, దక్షిణమునుండి వచ్చిన పల్లవరాజులకు లోబడుటయు, దెలుసుకొనిన యుత్తర, పశ్చిమరాజులందరును దీనిని జయించుటకై ప్రయత్నించినట్లు కనబడుచున్నది. ఒకప్రక్కను కళింగరాజులు, మరియొక ప్రక్కగా రాష్ట్రకూటరాజులు, ఇంకొకప్రక్కగా పశ్చిమ చాళుక్యరాజులుదీనిని కబళించుటకై దాదాపు 615 ప్రాంతమువరకు ప్రయత్నించుచున్నట్లు కన్పడుచున్నది.

తుదకు జయలక్ష్మి రెండవ పులకేశియను పశ్చిమ చాళుక్యరాజును వరించినట్లు తెలియుచున్నది. ఈతడు వేంగిదేశమంతటిని, అనగా నప్పటికి దానిలోనున్న వేంగిరాష్ట్రము, కర్మరాష్ట్రము, మొదలైనవాని నన్నిటిని జయించి, కళింగములోని దేవరాష్ట్రముగూడ స్వాధీనపరచుకొని, తనతమ్ముడగు కుబ్జవిష్ణువర్ధనుని కొసంగెను.[4] అప్పటినుండియు వేంగిరాష్ట్రము వేంగీదేశముగా ప్రసిద్ధికెక్కెను. విష్ణువర్ధనుని వంశమువారే తర్వాత వరుసగా పాలకులై 13 వ శతాబ్దము వరకును పాలించిరి. తుట్ట తుదకీ వేంగిరాజ్యమును కాకతీయ రుద్రదేవుడు, గణపతిదేవ చక్రవర్తులు జయించి తీసుకొనువరకు నావంశీకులే యవక్రవిక్రమోపేతులై, ధర్మపరిపాలకులై పాలించుచు వచ్చిరి.[5] కాని రాజధాని తఱచుగా మారుచున్నట్లు కన్పడును.

1 E P Ind XVII p. 337-39 & J. A H C I- 2.
2 E P Ind IV p. 193-98 & J. A. H. C. I-2.
3 Ind Ant V p. 154-57 & J. A. H & C· I-2
4 Ind Ant XX p. 15-18.
5 J, A- H. C. I-1.

కుబ్జవిష్ణువర్ధనుని సింహాసన మెక్కించి తన దిగ్విజయ సూచికముగ రెండవ పులికేశి అశ్వమేధయాగ మొనర్చెను.[1] ఈ కుబ్జ విష్ణువర్ధనుడు 18 సం॥ లు పాలించెను.

ఒక శతాబ్దిన్నరకాలములోనే వేంగీరాజ్యము నాల్గవ విష్ణువర్ధనుని పాలన నాటికి 12 వేల గ్రామములు గలదయ్యెను.[2] బహుశః వేంగిరాష్ట్రము ఆరువేలును, కమ్మరాష్ట్రము ఆరువేలును కావచ్చును. లేదా కొంత భాగమును, కళింగభాగమును కలిపి కావచ్చును. విష్ణువర్ధనుని తర్వాత జయసింహుడు i, ఇంద్ర భట్టారకవర్మ, విష్ణువర్ధన ii మంగిరాజు, జయసింహ ii, కొక్కిలివర్మ ii, విష్ణువర్ధన iii, విజయాదిత్యుడు i, అనువారు వరుసగా 33,1/52, 9, 13, 13,1/2, 37, 18 సం॥లు వేంగిని పాలించియుండిరి. వీరందరును బ్రాహ్మణాగ్రహారములనేక మొసంగి పేరుజెందిరి. ఇందు మూడవ విష్ణువర్ధనుఁడు జైనులనుగూడ నాదరించి వారి విజయవాడ వసతికి ముసని కొండయను గ్రామమును శక 684 సం॥లో బహూకరించెను. ఇంతేగాక సితఁడు సువర్ణ తులాభారమును దూగి పంచెనట.[3] విజయాదిత్యుడుగూడ తండ్రివలెనే సువర్ణతులాపురుష దానము చేసి యశస్వియయ్యెను.[4] శాలివాహన శకమును మొదటగా పేర్కొన్న గౌరవము తూర్పుచాళుక్యరాజులలో మూడవ విష్ణువర్ధనునిదని చెప్పవచ్చును. తక్కిన వారందరు వారివారి పాలన సం॥ల సంఖ్యలే శాసములందు చెప్పుచుండిరి. నాల్గవ విష్ణువర్ధనమహారాజు దాదాపు క్రీ. శ. 808 వరకు 36 సం॥ లు పాలించెను. ఈయన త్రిపురాధీశ్వరుఁడగు హైహయరాజకుమారిని పరిణయమయ్యెను. ఈయన కాలమునాటికే వేంగీ రాజ్యము విస్తరిల్లి 12 వేల గ్రామములుగల దయ్యెను.[5] ఈయనతర్వాత వచ్చిన పాలకుఁడు మిక్కిలి ప్రసిద్ధిజెందిన రెండవ విజయాదిత్యుడు. ఈయనకాలములో వేంగీరాజ్యముపై కన్నుగట్టిన రాష్ట్రకూట వల్లభరాజులకును, గాంగరాజులకు నితనికి ప్రబల వైరము హెచ్చయ్యెను. దీనికితోడు సోదరుఁడగు భీమచళుక్కి శత్రుకోటిలో జేరిపోయెను. అందుచే 12 సం॥ లతఁడీ శత్రురాజలతో 108 యుద్ధములు గావించి, వారి సంపదిని జయించి హత మార్చి వారిపేరట 108 దేవాలయములను గట్టించి, యనేక భూదానములను బ్రాహ్మణాగ్రణుల కొసంగి, 40 సం॥లు విచ్ఛిన్నముగా వేంగీరాజ్యమునేలి యత్యంత కీర్తిశాలియైనట్లు వారి వంశీకుల శాసనములనేకములు తెలుపుచున్నవి.[6] ఈయనకు సమకాలిక రాష్ట్రకూటరాజు 3 వ గోవిందరాజై యుండెను. ఈ వైరములన్నియు తగునని కాబోలీయనకుమారుడగు నైదవ విష్ణువర్ధనునికి రాష్ట్రకూటకన్య సుశీల మహాదేవిని వివాహ మొనర్చిరి. ఈ యైదవ విష్ణు

1 EP Carnatica X & J. A. H R. S. VIII p. 12.
2 J. A H. R. S V p. 101-106; Bharati I 90
3 C. P. no 9 of M E. R. 1916-17 & C. P. no 19 of 1934-35
4 Ind Ant IX p. 185.
5 J. A. H. R. S. V p. 1ol
6 C. P. 3 of M.E.R. 1908-9 & J.A.H.R.S. V.

వర్ధనుఁడు చిరకాలము జీవించకయే 11½ సం॥లు రాజ్యమేలి చనిపోయెను. ఈతఁడు గజాశ్వ యుద్ధములందు మేటియని శాసనములందు చెప్పబడెను. ఆతఁడా యుద్ధముఁలందే మరణించియుండుట తథ్యము.

పిమ్మట మూఁడవ విజయాదిత్యుఁడను గుణగాంకుఁడు వేంగీరాజ్యమున కభిషిక్తుఁడయ్యెను. ఈయన కాలములో రాష్ట్రకూట రాజులతో వైరము వృద్ధిఁజెందెను. వారు వేంగీనగరమును గాని, రాజ్యమునుగాని యేమిచేసిరో గాని దాని కాయన బదులుగా వారి పట్టణములపై దండెత్తి అచలపురము, కిరణపురము, నెల్లూరులను దహించి వచ్చెను.[1] రెండవ కృష్ణరాజుతోను, సోలంబమంగి రాజుతోను, వైదుంబ రాజగు గాంగసంకిలునితోను, దాహలీపుర రాజులతోను, పాండ్య, పల్లవ రాజులతోను, వేంగిలోని కొండరాజులతోను, తమ్ముఁడగు భీమచలుక్కితోను, యుద్ధములు సల్పి వారి నందరి నీతఁడు జయించెనఁట. అంతట త్రిపురమర్త్యమహేశాది బిరుదములను ధరించెను. ఈయన వద్ద పాండురంగుఁ డను ప్రసిద్ధ సేనాని యుండి, యీయనకు రణరంగములందు విజయములను చేకూర్చుచుండెను. సింహాసన మెక్కువేళ నీమహారాజు తన పూర్వులవలెనే సువర్ణతులాభారముఁదూగి పంచిపెట్టెను. ఈయన 44 సం॥లు పాలించి చనిపోయెను. ఈయన కాలములో రాష్ట్రకూటరాజులు యుద్ధములు సల్పనారంభించినపుడీయన కుమారుఁడొకఁడెదిర్చి, నిడదనోలు, పెరువంగూరు రణములం పోరి, వైరి సేనాను లిర్వురను హతమార్చి, తానును మరణింపగాఁ నతని పేరిట నీతఁడు 2 గ్రామములను ధారవోసెను. ఈయన త్రికళింగమును గూడ పాలించెను. క్రీ.శ. 892 సం|రం॥లో నాయన పాలన ముగిసెను.

తరువాత వేంగీరాజ్యమును చాళుక్యభీమI విజయాదిత్య IV, అమ్మరాజు I, విజయాదిత్య V, తాళపరాజు, విక్రమాదిత్యుఁడు, భీమరాజు, యుద్ధమల్లుఁడు, విష్ణువర్ధన VI, అమ్మరాజు II, అనువారు వరుసగా 30, 1/2, 7 1/24, 1/12, 11/12, 7/12, 7, 12, 25 సం|లు పాలించిరి. వీరందరును బ్రాహ్మణుల కగ్రహారము లిచ్చుచు పేరొందిరి. ఇందలి మొదటి అమ్మరాజు శూరశిఖామణులగు సేనానులకు గూడ నగ్రహారము లిచ్చియశస్వియయ్యెను.[2] విరోధవర్గము నుండి వచ్చిన రాష్ట్రకూటసేనాని ఇండపరాజునకు గూడ నితఁడొక గ్రామము నిచ్చి పేరొందెను.[3] తాళపరాజు పల్లవ కలివర్మకిల్లి యొసంగెను.[4] నాల్గవ విజయాదిత్యుని కాలములో గూడ రాష్ట్రకూటరాజగు ఇంద్రవర్మ iiiతో యుద్ధములు జరుగుచుండెను. ఇందలి యొక యుద్ధములో నితఁడు విరజాపురమున మరణించెనఁట.[5] ఈరాజకుటుంబములో నప్పుడప్పుడు రాజ్యాధిపత్యము కొరకై యంతఃకల్లోలములు చెలరేగుచుండెను. అవి పరరాజులకు మిక్కిలి సంతోషదాయకముగ నుండెను. అయినను, వీరలను వైరినృపాలు రెవ్వరును

1 No 839 of M.E.R. 1922
2 S.I I P. 36 & Ep Ind V
3 C.P. 3 of M E.R. 1923
4 C.P. 5 of M.E R. 1908–9
5 శక్తివర్మ శాసనము. (పెన్నేరు)

జయించలేకుండిరి. తాడపరాజును జంపి రెండవ విక్రమాదిత్యుండును, అతనిని వెడలగొట్టి భీమ రాజును, ఆతనిని జంపి యుద్ధమల్లుండును, రాజ్యమునకు వచ్చినట్లు వీరల శాసనములు తెలుపు చున్నవి.[1]

అమ్మరాజు ii క్రీ. శ. 945 సం॥లో రాజ్యమునకు వచ్చెను, తమ్ముండగు దానార్ణవునికి నీతనికి మనస్పర్థలు హెచ్చుగుటవల్ల, 958 లో గాని పట్టాభిషేకము చేసుకొనజాలక పోయెను. వీరిద్దరు తుదకు ఒకరికుమాళ్ళొకరు చంపుకొనిరి గాని యింతలో 970 సం॥ నందు అమ్మరాజు చనిపోవుటచే దానార్ణవుడు రాజయ్యెను.[2] ఈ అమ్మరాజు ii కవిగాయకకల్పతరువని పేరుబొందెను. జైనమతస్థుల నితండాదరించెను. పట్టవర్ధన వంశ సంజాతయగు చామెకాంబ గాన నృత్యకళా వినోదములకు సంతసిల్లి యామెను దగ్గరకుజేసి, యామె కోరికపై జైనదేవళము కొరకు అర్హనందియను గురువునకు కలుచంబర్రియను గ్రామమును దానమిచ్చెను.[3] ఈకాలములోనే రాష్ట్రకూటవంశజులగు సేనానులు కొందరీయన క్రిందికివచ్చి పనిచేయుచున్నట్లు కనబడుచున్నది. ఎరియరాష్ట్రకూటుని కుమారుండగు గుండనయు, మాదియ దేశరట్టడియు నిట్టివారు.[4] ఈయనకాలములోగూడ యెలమంచి కళింగ మీరాజ్యములోనే యుండెను. ఈకాలమునకు మన దేశమున కాలాముఖ శైవమతము విరివిగా వ్యాపించియున్నట్లు కనబడును. ఈ మతస్థులు సింహాపరిషత్తులను పేర మతవిషయక సంస్థలను నెలకొల్పుకొనుచుండిరి. అమరావతి, బెజవాడ మున్నగుచోట్ల నట్టి పరిషత్తులుండెడివి. ప్రభూతరాశి, విద్యేశ్వరుడు మున్నగు శైవగురువు లాకాలములో మనదేశమున నున్నట్లు కనబడుచున్నది. ఇందలి విద్యేశ్వరుండను శైవగురువు ఆధ్వర్యమున బెజవాడలోని శివాలయము పరిపాలన నడుపబడుచుండెను. దీనికి రెండవ అమ్మరాజు కాలమున నొక దానమిచ్చి శాసనము వ్రాయించెను. ఈ అమ్మరాజు దానశాసనములు మనకు హెచ్చుగా గన్పడుచున్నవి. వానిని బరిశీలించగా, నితండు జైనశైవమతములను రెంటిని సమానముగా ఆదరించినట్లు తోచుచున్నది. అర్హనందికేగాక నితడు కటకరాజు కోరికపై యాపనీయ సంఘమునకు దానమును, జయసేనుడను జైనగురువునకొక దానము నిచ్చినట్లు శాసనములు తెలుపుచున్నవి.

ఈ తూర్పు చాళుక్యవంశమునకు వచ్చిన తర్వాత వేంగిరాజధాని మారుచున్నట్లు కన్పడుచున్నది. అసనపురము, గండేరు, పిష్టపురము, యలమంచిలి, సిద్ధి, బెజవాడ, నగరములు రాజనివాసములుగా నుండినట్లు శాసనములు తెలుపుచున్నవి. పిమ్మట రాజమహేంద్రవరము రాజధానియయ్యెను. మొదటి అమ్మరాజే దానిని రాజధానిగా నొనర్చినట్లొకయభిప్రాయము గలదు. గాని నిశ్చయముగా జెప్పలేము.

ఈ రెండవ అమ్మరాజు రాజ్యకాలమైన పిమ్మట లోగడ నుడివిన రీతిని దానార్ణవుడు సింహాసనమెక్కి 3 సం॥లు పాలించెనేమో,

1 Ep Ind XXIII & Bharati Vol. XV.
2 J.A.H.R.S. XI.
3 Ep Ind VII & J.A.H.C. I.4
4 I.A. VII p.p. 15-19 & C.P. No. 1 of M.E.R. 1917

ఇంతలోనే తాను రాజు కావలెనని 7వ విజయాదిత్యుడను పేరుగల దాదపరాజు ప్రయత్నించి, తన బావమఱదియగు తెలుగు చోడ వంశీకుడగు జటచోడభీమునితోను, రాష్ట్రకూటకర్ణరాజుతోను మంతనముల గావించి వారల సాయముతో యుద్ధమొనరించి దానార్ణవుని జంపి తాను సింహాసన మెక్కెను.

ఈతని పక్షమున నిలిచి భటచోడరాజు 25 సం॥లు వేంగిని పాలించినట్లు కనబడుచున్నది.[1] ఈ బాదపునికి సాయపడిన గండనారాయణుడను సేనాని కత్తవారుంబాక గ్రామమును దానమిచ్చెను.

దానార్ణవుని కుమారుడగు శక్తివర్మ కాంచీపుర చోళరాజగు రాజరాజు నాశ్రయించి మరల యుద్ధమొనరించి, క్రీ. శ. 999 సం॥లో జటచోడ నృపాలుని జంపి, రాజ్యమాక్రమించుకొనెను.[2] ఈతనికి చాళుక్యచంద్రుడను బిరుదు గలదు. ఈయన కాలములో వేంగిదేశమునకును సయాము, అరకాను దేశములకును గొప్ప వ్యాపారముండెను. ఈయన బంగారు నాణెము లాదేశములలో లభించెను.[3]

శక్తివర్మ వేంగిరాజ్యమును 1011 వరకును పాలించి చనిపోగా, నాతని కుమారుడగు విమలాదిత్యుడు రాజయ్యెను.[4] పూర్వ స్నేహమునుబట్టి యితడు కాంచీపుర చోడరాజగు రాజరాజు కుమార్తెయైన కుందవి నితడు పరిణయమై తన స్నేహమును, రాజ్యరక్షణమును, వృద్ధిజేసికొనెను. ఈతడు 7 సం॥లు పాలించెను. ఇతడు కూడ జైన గురువుల నాదరించెను. త్రికాలయోగి సిద్ధాంతదేవు డీయన గురువు. ఈయన తర్వాత రాజరాజు వేంగీ రాజ్యాధిపతి యయ్యెను. సోదరుడగు విజయాదిత్యుని యభ్యంతరము వల్ల నారాజరాజు వెంటనే రాజ్యాధిపత్యము గైకొనజాలక చివరకు 1022 లో పట్టాభిషేక మొనర్చుకొనెను.[5] ఈతడే వేంగీ రాజధాని నగరమును వేంగి నుండి తొలగించి రాజమహేంద్రపురికి మార్చినట్లు కనబడుచున్నది. ఐననూ యీ వంశీకులు తర్వాత గూడ తమ దేశము, రాజ్యము, వేంగీయనియే శాసనములందు చెప్పుకొనుచుండిరి. విజయాదిత్యుడు 1031 లో కళింగ భాగమున తాను పట్టాభిషేక మొనర్చుకొని, యచట పాలించినట్లు కన్పడును గాని వేంగిదేశము వశపడలేదు.[6] అందుచే నతడు రాజరాజు మరణానంతరము వరకు వేచియున్నట్లు కన్పడును. రాజరాజు విద్వజ్జనులను చక్కగా నాదరించుచు నన్నయ భట్టారకునిచే శ్రీ మహాభారతమును తెలుగున వ్రాయింప నారంభించెను. అప్పటికింకను తెలుగు, అరవము మున్నగు దేశభాషలలో భారతము లేకుండెను. ఇతడనేక బ్రాహ్మణాగ్రహారముల నిచ్చి పండితుల పోషించెను. దేశభాష నకాలమునుండి యభివృద్ధిని చూపెను. సంస్కృతము గూడ మిక్కిలి యున్నత స్థాయికి వచ్చెను. ఇతడవిచ్ఛిన్నముగా 40 సం॥లు పాలించిన తర్వాత భారతము పూర్తికాకుండనే చనిపోయెను. తర్వాత విజ

1 J.A.H.R.S. Vol X p. 23.
2 Telugu Academy 11.p. 399.
3 The Cholas 1&II
4 Ep Ind VI. pp 347-61.
5 Ep Ind IV. p. 300-9.
6 J.A.H.R.S. II. p.p. 277-88 & J.A.H. & C. 1-4

యాదిత్యుడు తన కుమారుని శక్తివర్మ ii ను 1061లో వేంగీ రాజ్యమునకు అభిషిక్తుని జేసెను. గాని యతడు ఒక సం॥ లోనే చనిపోగా, తానే 1062లో పాలన గైకొనెను.[1] అప్పటి నుండియు 15 సం॥ లాతడు పాలించెను. ఇంతలోనే రాజరాజ నరేంద్రుని కుమారుడగు కులోత్తుంగుడు, తన మామగారి కాంచీపుర చోడ రాజ్యమునుఆక్రమించుకొనుటకై వెడలి, యచట నదివరకే యాతని తమ్ముడగు వీర రాజేంద్రుడు డాక్రమించుకొనుటచేత చేయునది లేక, 7 సం॥లు వృధాగా దిరుగుచు, నింతలో పశ్చిమ చాళుక్య చక్రవర్తి యగు విక్రమాదిత్యుడు వేంగీదేశమును హరింపగా, చోళరాజగు వీర రాజేంద్రుని యొక్కయు, విక్రమాదిత్యుని ప్రత్యర్థి సోదరుడగు సోమేశ్వరుని యొక్కయు, సాయములో నాతని వెడలగొట్టి పినతండ్రినే యచట పాలింపనిచ్చితుదకాతడు చనిపోయిన పిమ్మట 1076లో వేంగీ రాజ్యము గైకొన్నట్లు కన్పడుచున్నది.[2]

కులోత్తుంగ చక్రవర్తి రాజ్యాధిపతి యైనంతనే వేంగీరాజ్యమునకు తన కుమారులను రాజ ప్రతినిధులుగా బంపుచు, తాను దక్షిణ దేశమును సేతువు వరకునుపాలింపజొచ్చెను. వేంగీ దేశమున తన ప్రతినిధిగా పినతండ్రి విజయాదిత్యుని1063–76,మధ్యనుపిమ్మట,రాజరాజును క్రీ.శ.1076–78 మధ్యను,వీరచోడుని 1077–84 మధ్యను, రాజరాజ చోడగంగును 1084–89 మధ్యను, మరలవీరచోడుని 1089–93 మధ్యను విక్రమచోడుని 1093–1118 మధ్యను పంపి రాజకార్యభారమంతయు వెలనాటి గొంకరాజు, రాజేంద్ర చోడరాజులవశమునసుంచెను.[3] మొదట గొంకరాజు వెలనాటి రాజ్యములో మొదట 1300 గ్రామములుమాత్రమేపాలించుచుండెను. 3/1. ఈ కాలములో నీకులోత్తుంగ రాజేంద్రచోడుని పాలనాటికి 16 వేల గ్రామములు వీరు పాలించుచున్నట్లు శాసనమందు చెప్పుకొనిరి. ఈ రీతిగా వెలనాటివారి పాలన పెరిగెను. వీరచోడుని కాలమునందు వెలనాటి విదురరాజు ii మంత్రిగానుండి పశ్చిమచాళుక్య ఆరవవిక్రమాదిత్యుడు పాండ్యరాజులతో కలసి వేంగీ దేశమాక్రమింప వచ్చినపుడు వారలను జయించి నందులకు అతనికివేంగిలోని అర్ధభాగమునొసంగెనట. కులోత్తుంగుని పాలనలో మనదేశము నందు గద్యాణములు, మాడలు, కాసులు మొదలగు బంగారు నాణెములు చెలామణిలో నుండెను.

కులోత్తుంగుడు 52 సం॥లు పాలించి చనిపోయిన తర్వాత విక్రమచోడుడు చక్రవర్తి యయ్యెను. ఈతడు క్రీ. శ. 1118 సం॥లో పట్టాభిషిక్తుడయ్యెను.[4] ఈతడు తన దేశమున వైష్ణవ మతమును విస్తరిల్ల జేసెను. శ్రీరంగములోను,చిదంబరము నందును, నీయన యనేక దేవాలయ ప్రాకారాదులను నిర్మించెను.[5] ఈయన కాలములోగూడ పశ్చిమ చాళుక్యరాజు వేంగిని స్వాధీన పరచుకొని, కొంత కాలము అనగా 1118–1126 సం॥ల మధ్య తన దండనాయకుడగు అనంతపాలుని బంపి పాలింపజొచ్చినంతలో మరల నీతడు యుద్ధ మొనరించి యీ దేశమును తిరిగి జయించి తీసుకొనెను. ఆ కాల

---

1 **J.A.H.R.S IX p. 24-30; 3/1 M.E.R. 277 of 1905.**

2, 3, 4, 5. The Cholas II

ములో 14 వేల గ్రామములలో అనంతపాలుడు తాత్కాలికముగా రాజ్యాధిపత్యము గైకొన్నట్లు శాసనములు నుడువుచున్నవి[1]

ఈ విక్రమచోడుని తర్వాత 1133 నుండియు నీతని కుమారుడగు రెండవ కులోత్తుంగుని పాలనము కన్పడుచున్నది. ఈయన కాలమున వెలనాటి రెండవ గొంకరాజు రాజ ప్రతినిధియై పాలించెను. గొంకరాజు తన రాజధానిని ధనదుపురము (సనదుప్రోలు లేక చందోలు) నందుంచి వేంగి, కమ్మ రాష్ట్రముల యొక్క పాలనమంతయు నతడే చూచుచుండెను. ఈయన 6300 గ్రామములే పాలించుచున్నట్లొక శాసనమున గలదు. రెండవ కులోత్తుంగచక్రవర్తి పాలనము క్రీ. శ. 1150లో ముగియుటవల్ల, రెండవ రాజరాజు పాలన వచ్చెను. వెలనాటి రెండవ చోడ రాజీయనకు ప్రతినిధియై వేంగీ రాజ్యమును పాలించుచు వచ్చెను, ఈ కాలములో కమ్మ రాష్ట్ర, వేంగిరాష్ట్రములలోని సామంతులందరును వెలనాటి రాజులకు సామంతులుగా మెలంగుచు, చక్రవర్తికి నామమాత్ర సామంతులు గానుండిరి. అందుచే వెలనాటి రాజులే దాదాపు స్వాతంత్ర్య ప్రభువులైరి. వీరి కాలములో మతము, దేవాలయములు, భాష మిక్కిలి అభివృద్ధి నొందెను. అనేక పద్యశాసనము లీకాలములోనే వ్రాయబడెను. వేంగీ వెయ్యిగ్రామములు మాత్రము ప్రత్యేకవంశమువారి పాలనలో నుంచబడెను. ఈ వంశమునకు మూలపురుషుడగు మల్లభూపాలుడు శక 1070 ప్రాంతీయుడు, ఇతడు గూడ చాళుక్య వంశీకుడే. ఇతడు వేంగి లోనుండెను. పెదవేంగిలో బయ్యపరాజను నతడుండెను.[2] మల్లనృపాలునితర్వాతనాతని కుమారుడగు గొంకనృపాలుడును పిమ్మట నాగొంకనృపతిపుత్రుడగు మహాదేవరాజును వేంగీపాలకులుగా ప్రసిద్ధిజెందిరి. మల్లరాజు, మన్నూటిపెర్మాడినాయకునికుమార్తెను పరిణయమయ్యెను.[3] ఈతడు చాళుక్యరాజుల పక్షమున పాలించుచుండిన వెలనాటి రెండవ గొంకనృపాలునికి సామంతుడు. ఈతని శాసన మొకటి శక 1071 నాటిది ద్రాక్షారామ భీమేశ్వరాలయమునందున్నది.[4] గొంకరాజు శా.శ. 1118 ప్రాంతమున పాలించుచున్నట్లు ఆయనభార్య నల్లమ వ్రాయించిన శాసనమును బట్టి తెలియుచున్నది.[5] శా. శ. 1152 నాటి కీయన కుమారుడగు మహాదేవరాజు పాలన కనబడుచున్నది.[6] ఇతడు గూడ వేంగీపాలకుడుగా నుండెను. ఈయనసోదరుడగుఅయ్యాప దేవరాజుశాసన మొకటి శా.శ. 1159 నాటిది బెజవాడమల్లేశ్వరాలయమునందున్నది [7]మహాదేవరాజు శక 1152 సం॥లో నొక శాసనము చటనే వ్రాయించెను.[8] ఈ వంశము వారందఱు వేంగివిషయపాలకులుగా క్రీ.శ.1237సం॥ వరకునున్నట్లుపైవిషయములు తెలుపుచున్నవి

ఇక రెండవ రాజరాజు చక్రవర్తి విషయమునకు వత్తము.

1 Cholas,
2 S.I.I. Vol IV. No. 1218&771.
3 Ibid No. 1076.
4 Ibid No. 1116.
5 Ibid No. 1218
6 Ibid No. 735 & 736.
7 Ibid Vol. VI No. 96.
8 Ibid Vol IV No. 736.

క్రీ. శ. 1178 సం॥వరకు యీాయన పాలనము వేంగి దేశములో పేరునకైనను కనబడుచున్నది. తర్వాత వచ్చిన రాజాధిరాజు పాలనమంతకు ముందు 8 సం॥ల నుండియున్నను, ఆతనికి దక్షిణదేశమునగల యుద్ధపు పనుల వల్ల వేంగికి రాజాలడయ్యెను. 1179 వరకు నితఁడు పాలించినపిమ్మట మూడవ కులోత్తుంగుఁడు రాజయ్యెను. ఈయన ఆంధ్రదేశ సంచార మొనరించి, తనరాజ్యమును నిలుపుకొన్నట్లు కన్పడుచున్నది. నెల్లూరులో మనుమసిద్ధి చోడరాజు స్వతంత్రుడగుటకు ప్రయత్నింపగా నితఁడు మరల లోబరుచుకొనెను. గాని యింతలో కాకతిగణపతి దేవ చక్రవర్తి యీతనిని కంచిలో నుండగా బంధించి, జయించి ఆంధ్రదేశమును హరించెను.* ఇతడు 40 సం॥లు పాలించి 1217 లో 1218 సం॥లో చనిపోగా మూడవరాజరాజు పాలనచేసెను. కీరింగీని దక్షిణదేశము నందు ప్రసిద్ధ హెచ్చిపోయెను. వేంగిదేశము వీరిచేతుల నుండి జారిపోయెను. దీనికితోడు అచట కూడ సామంతు లనేకులు తిరుగఁబడిపోయిరి. ఈ రాజరాజు కాలములో సుందరపాండ్యుడు చోళదేశముపై దండెత్తెను. ఈయన ప్పుపు రాణినిగూడ బంధించి బ్రకీరా నొసగెను. తర్వాత హోయసలరాజు సాయముతో నెల్లూనాతని జయింప గల్గెను. ఈకాలమునందే క్రీ. శ. 1210 నాటికి కాకతీయరాజగు గణపతిదేవుడు తన బంధుత్వములనేకాక తన రాజ్యమును నల్దెసలకు విస్తరింపజేసి కమ్మనాడు, వెలనాడు, వేంగినాడు, మున్నగు ప్రాంతములన్నిటిని తనరాజ్యములో కలుపుకొనెను. 1249 నాటికి చెంగల్పట్టు, కడప, కాంచీ పురప్రాంతములను కూడ గణపతిదేవ చక్రవర్తి జయించినట్లు కన్పడుచున్నది ఈయన రాజధాని యోరుగల్లు నందుండెను. క్రీ. శ. 120 తర్వాత వెలనాటి పృథ్వీశ్వర రాజీయన సామంతులలోని తిక్కనృపాలునిచే జంపబడెను వేంగిపాలకులను క్రమముగా 1237 తర్వాత నీతఁడు తొలగించినట్లు కనబడును. వేంగిదేశము తన కట్టుదిట్టములను గోల్పోయి, దేశరక్షణభారము ప్రతినిధులపై నుంచుటయు, చక్రవర్తిత్వము వహించిన ప్రభువులు దూరమునను న్న చోళరాజ్య నివాసులై పోవుటయు, కారణములుగా చాళుక్య చోడులనుండి జారిపోయి, కాకతీయరాజులు నానిక బలము ప్రేమము, బంధుత్వములో సంపాదించుకొనిన కొలది, వారి హస్తగతమయ్యెను. కమ్మనాడు, వేంగినాడులలో ననేక సామంతులు కాకతీయరాజబంధువులైరి. ఏమను, ఈ చాళుక్యచోళరాజులనేకులాంధ్రదేశమునందే నివాసులై యాంధ్రులుగనేయుండిరి. వీరిలో చాలమంది సామంతులుగానుండి యనేక మండలములు పాలించిరి. వీరిపాలనమందు జనులకనేక సౌకర్యములు గల్గజేయుచుండిరి. ముఖ్యముగా వేదవేదాంగాది సమస్త శాస్త్రపారంగతులగు బ్రాహ్మణులనేకులు రాజ్యమున నుండిరి. ఇట్టివారికి లెక్కలేకుండ అగ్రహారము లుదారదానములీయబడు చుండెను. దేవాలయములు వేలకొలది వృద్ధి చేయబడెను కళలారాధింపబడెను. దేవాలయములందఖండదీపాదులు ప్రజలుత్సాహముతో నెలకొల్పుచుండిరి. ఎన్నియో దేవా

* మరల నితడు 1208 ప్రాంతమున వేంగిని జయించినట్లు కనబడుచున్నది గాని ఈయన తర్వాతకాలములో గణపతిదేవుడు మరల్చుకొనెను. (See Cholas II & J A H C Vol I p 58)

లయములకు కావలసిన భూములు, ఒసఁగ బడెను. ఇంక ననేక సుందరమైన భవనములు గోపురములు, మంటపములు, ప్రాకారములు, వస్త్ర వాహనములు, ఇవియవి యననేల నేటి నాగరికతకు మీఱిన చిహ్నములన్నియు నిర్మింపఁబడెను. చెరువులు, బావులు త్రవ్వించి అన్నసత్రము లేర్పరచి, కరవులు రాకుండ జనులను కాపాడుచువచ్చిరి. కొన్ని కరువు కాలములలో దగిన యేర్పాటులు కావించుచు వచ్చిరి. రాజబాండారము లెప్పుడు తరుగు లేకుండ, నన్ని వృత్తులమీదను, వస్తువుల అమ్మకము మీదను సుంకములు వసూలు చేయుచుండిరి. సిలోను రాజ్యముపై గూడ దండయాత్రలు చేయుచు దుఁకు ఆరాజ్యాధిపతి వీరబాహునితో సఖ్యపడి కులోత్తుంగ చక్రవర్తి తన కుమార్తె సూర్యవల్లని అతని కుమారుడు వీరపెరుమాళ్ళకిచ్చి వివాహ మొన ర్చెను. ఈరీతిగా నీచాళుక్యరాజులు ప్రతిభావంతులై యుండిరి. ఆకాలమునందే మనదేశ ముసర్వోత్కృష్ట చేయఁబడెను. భావము, మత ములును వృద్ధినొందెను. శ్రీరంగము లోను, చిదంబరము లోను, త్రిభువనమునను, మధుర లోను, కంచిలోను, ఏంకనుతిరువాన్మ్యూరు, ద్వారసముద్రము లందును కులోత్తుంగుని కాలమునుండి యున్న కపటి మహారాజు లందరును నిర్మించిన యనేక సుందర నిర్మాణములు నేటికిని చూపరులకు మిరుమిట్లు గొల్పుచున్నవి.

వేంగీ దేశరాజ్యమంతయు, రాష్ట్రములు గాను, నాడులు, విషయములుగాను, విభజింపఁబడి యుండెను. దక్షిణదేశమున నింకను కుర్రములు, కొట్టములు, మండలములుగానుండెను.

రాజ్యపాలనలో ప్రతిగ్రామమునకు ఒక మహాసభ యుండెను. గ్రామ వ్యవహారము లన్నియు నీసభయే నిర్వహించుచుండెను. దాని కధ్యక్షుఁడొక డుండెను. ఈ గ్రామ సభలకు 40 సం॥ల వయస్సుగల పెద్దలు సభ్యులుగా ప్రజలచే నెన్నుకొనబడుచుండిరి. ప్రతి 5 సం॥లకు వీరు మారుచువచ్చిరి. మరల పూర్వపువారు తిరిగి యెన్నుకొనబడకూడదు సరిగదా, వారి బంధువులుగూడ ఉండరాదు. 1, 2 ఎన్నికలతర్వాత మరల సభ్యులుగా రావచ్చును. ఈవిధముగు గ్రామస్వతంత్ర పరిపాలన చాళుక్యచోళరాజ్యములో నుండి వారికి శాశ్వత కీర్తిని చేకూర్చి, యారాజ్యము అంతరించినను, చిరస్థాయిగా చరిత్రలలో మెరయుచున్నది. వేలకొలది శిలాశాసనములో రాజులకాలమునాటివి గలవు. వేంగినగరము మాత్రము అనేక యుద్ధములలో భగ్నపరుపఁబడిన కారణముననే రాజధాని రాజమహేంద్రపురికి మార్చబడె ననుటలో యధార్థమునకు దూరముగాదు. అయినను విజయనగరరాజ్యకాలమువరకు వేంగి యొక మండలముగనే యుండెను.[1] తర్వాత క్రమముగా నగరము క్షీణించి నేటికా ప్రదేశము గ్రామముగుటలో నాశ్చర్యములేదు. ఈ ప్రదేశమును త్రవ్వి పరిశోధించినచో నింకను ఎట్టియమూల్యవిశేషము లను మనము తెలుసుకొనగలమో, వేంగీరాజ్య వైభవచరిత్రకవి యెట్టి యలంకారములు కాగలవో కాలమే నిర్ణయించును. ఈపనికి పురాతత్త్వశాఖవారేమి నేటి స్థలాధికారులగు శ్రీ చల్లపల్లి రాజా మన్నగువారేమి, తదితర ఇతిహాసాభిమానులగు ధనవంతులేమి, విద్యావంతులేమి, పూను

1 మనుచరిత్ర జూడుడు-కృష్ణరాయ విజయములలో వేంగిమండల ముదాహరింపఁబడినది.

కొనుట ధర్మమని వేరుగ వ్రాయనక్కరలేదు. శాసనములలో కొన్నిచోట్ల పెదవేంగి దేశమని వ్రాయబడుటవల్ల, పెదవేగియందె పూర్వ నగరమున్నట్లు తోచుచున్నది. ఈ వేంగి రాజ్యమునగల రాష్ట్రములు, విషయములపట్టిక యొకటి దిగువ చూపబడుచున్నది. దీనినిబట్టి యీ రాజ్యవిశాలము తేటపడును. ఇందింకను గొన్ని నాడులు, లేక విషయములు కనబడక పోవచ్చును. శాసనములలో కనపడినంతవరకు మాత్రమే యిచట వ్రాయబడినది.

పట్టిక

రాష్ట్రములు, నాడులు లేక విషయములు లేక సీమలు:- దేవరాష్ట్రము, వేంగిరాష్ట్రము, కర్మ లేక కమ్మరాష్ట్రము, ప్లాకిరాష్ట్రము, యలమంచి కళింగము లేక మధ్యమకళింగము. కుదూరవార, గుద్దవాడి, గుద్రవార, నేత్రపాటి, ప్లాకి, చెన్నూరుపల్లి, గుండేరువాటి, కన్నెరవాటి, వెలనాడు లేక వరనాడు, భోగపురము, తోంకనతవాడి, ప్లోన్నాడు, ప్రోలునాడు, వేంగినాడు, అత్తిలినాడు, పాకునార లేక పాగునవార, కండేరువాడి, కోనూరునాడు, ఉత్తరఖండేరువాడి, పెన్నాతవాడి, కమ్మనాడు, గుడ్లకండేరునాడు, బోరుపునాడు, పొత్తపినాడు, రెండేరులనడిమి, దాతుపుల, కోనకండ్రవాడి, శకటమంతనినాడు, తాండిపత్త్రి విషయము మొదలైనవి.



వేగీపురోత్సవ హర్షచంద్రికలు

శ్రీ బలుసు రామకృష్ణారావు, ముఁడూరు.

శా. శ్రీలో, చెన్నలరారి హస్తితురగ శ్రీనాథభూనాథ ఖ
ద్యోతప్రాభవ వేళ తెల్గుపుడమిన్ వ్యూహప్రబంధ ప్రభా
పాలితంబుగ భూతలకాలమున నత్యంతంబు పెంపారి, వి
ఖ్యాతిన్ జెంది మఱుంగుకేగితివి; వీకన్ వేగిరాజ్యేందిరా. 1

కం. పల్లవ చాళుక్యులు
బల్లిదులై యేలి తొల్లి ప్రతిభానిధులై
చెల్లిరి నీయందు తెలుఁగు
తల్లికి తలమానికముగ దనరితి కాదే ? 2

కం. అరయన్ త్రిలింగరక్షిత
ధరణీభాగంబు తెలుఁగు తల్లి యనంగా
పరిపాలించెన్ గద మును
వీరాధికవీరుఁ డాంధ్ర విష్ణువు ప్రీతిన్. 3

ఉ. అట్టి ధరాతలంబునకు నన్నిట మిన్నగ వైభవంబునన్
దొట్టి తెలుంగుపల్కులకు దోరపుగల్మి దనర్చి పెంపుమై
బెట్టిన పేరుగా వెలసి, వేగియనన్ మహనీయరాజ్య ని
ట్టిట్టనరాని దుర్గముల నెంతయునొప్పితి వెట్టిపుణ్యమో ? 4

మ.వి. పరవీరజ్వలనుల్ భవత్పతులు భాస్వత్తేజులేలంగ వి
స్తరమై తెంచు తలంచి యొండొగుల చే తన్సిఁగ్గానోడి, రూ
పతి యాదాస్యవిమోచనావసరమున్ భావించియుట్లల్లనన్
స్ఫురణం బైతివి యుత్సవాదుల సంపూజ్యస్థితిన్ జెందుచున్. 5

సీ. ఏనాఁడు వైభవం బూనియుత్సవముల
సంప్రీతినొందితో శాంతినిల్పి
ఏనాడు రమ్యహార్మ్యాననంబున సొంపు
పెంపారబెఱిగితో ప్రేమనిల్పి
ఏనాడు మహనీయు లేల ధర్మాలంకృ
తవగుచుగులికితో దాంతినిల్పి
ఏనాడు చాతుర్య మాననంబునదోప
చిఱునవ్వునవ్వితో చేరినిలచి

తే. ఎపుడు "వేగీపురంబు"గా నెంతయున్ బ్ర
భావమున నాంధ్రలోకాన ప్రబలినావో!
కాలగతినొంది నమసి యిక్కాలమందు
స్మరణకీగతివచ్చితే సాగి'వేగి! 6

మ.వి. తొలినీ బాలనచేసినట్టి నృపసంస్తోమంబులేమార్లు గూ
ర్చ్బలలీ బొల్చెడి యుత్సవంబులదెసన్ సాంపారపాల్గొన్న నీ
వలతిజ్ జూడక దుఃఖమున్ విడిచి రాజ్యాధికృతన్ గాంచు వీ
రులుసల్పనెదలపోయు యుత్సవము లారాధిక్ విలోకించుమా. 7

సీ. ఎనలేని సైన్యముల్ ఘనభుజ బల శౌర్య
విభవుతా రాజన్య విభులతోడ
మహిమంబు మెఱసెడి మహాసియపండిత
గాయక వైతాళిక తతితోడ
పరభయంకరమహోజ్జ్వల బలదుర్గము
ప్రాసాదభద్ర వైభవముతోడ
రమణీయవనహర్మ్య విమలమండిప్మిత
మణికాంతులలరారు మహిమతోడ

తే. నాడుసొంపారగులికిన జాణనీవు
దోచనా! వేగి! మెల్లగా చుచుంటి
విటుబలోకంబుపూజింప పెచ్చుపెఱిగి
యాంధ్రసామ్రాజ్యసంస్థాప నాత్మదెలుప.

సీ. ఒకవైపుమహాసీయు జ్జ్వలకీర్తి నేల
నొకవైపు సంతోష మొందినావు
ఒకవంకరాజన్యు లకళంకులగుచున్న
నొకవంక వైభవం బాప్పినావు
ఒకచక్కి నాంధ్రంబు ప్రకటమగు సమయం
బరసి యింకొకచక్కి బెఱిగినావు
ఒకతటిరాజేంద్రులోడగా నొకతటి
గూలి పాతివ్రతమాలిగొన్న

తే. విమలకీర్తి వి పరికింప వేగినేడు
ప్రేమతో జమిందారులర్చించి యాంధ్ర
లోకముననినుజాట సుశ్లోకయుతులు
ఎందరోమహనీయులు బంధుకోటి
గామహోదరంబునవచ్చి కఠినమైన
వికృతమై చెలంగెడి నీదు విగ్రహంబు
గాంచిఖిన్నులైనినుగావ నెంచియిపుడు
ఘనతరోత్సవానంద విఖ్యాతిపూర్వ
దలచిరింక వర్ధిల్లు ముజ్జ్వలముగాగ. 9

ఉ. నాయకులెందరోనిను ఘనంబుగనర్చనజేసి తొల్లినిన్
వేయివెలుంగు వేల్పునకు వేగి సమంబనియన్నమాట సు
స్థాయిగ నాంధ్రలోకమున జాటదలంచిరి నీ కృతజ్ఞతా
ప్యాయతజూపుకాల మిటులారయనానో! భవిష్యదాంకముల్. 10

ఉ. కావున పూర్వవైభవము గ్రాల మహత్తరవిక్రమోజ్జ్వల
శ్రీవయాకృతిన్ వెలుగురీతి కృతార్థతజెంది యాంధ్రలో
కావళి మోదమున్ గొని వికాసవిభూతినవంతమాచు నీ
ధావిశుభోన్నతిన్ గనెడిపద్ధతిమై జరిగింపు వేగిరో! 11



శబ్దశాసనుఁడు

శ్రీ దివాకర్ల వేంకటావధాని, M. A. (Hons)

వేదనిగూఢతత్త్వము భువిం బ్రచరించిన పంచమాగమం
బాదిమభాషలోఁ రచితమౌట దపస్ధవిచారమూఢులై
యేదెవ రెట్టులాడిన గ్రహించెడి యాంధ్రులనుద్ధరింప నా
శ్రీదయ వేదముం దెలుఁగు చేసితి కాదె కవీంద్రకుంజరా !

వ్యాకృతి, రూపసంపద, పదాదికవిస్తృతి, ఛందమేమియుఁ గా
లేక యసంస్కృతంబును ననిశ్చితరూపమునౌ తెనుంగుకున్
శ్రీకవితమ్ము గుంజుపదచిహ్నిత మస్థగభీరమైన ర
మ్యాకృతి గూర్చి కర్కశశిలావళిఁ గట్టితి రత్నసౌధముఁ గా.

గాఢతమిస్రలో వెలుఁగు కల్పనచేయుట దుర్గమౌట వీ
వ్యూఢతరప్రదేశమునఁ బొల్పగు రాజపథమ్ము చూపుటల్
భాషవికారమధ్యమున బంధురరూపము నచ్చుకొట్టుటల్
ప్రౌఢతమీఱు నీవపుడు భారతమాంధ్రమునన్ సృజించుటల్.

సురశిశ్శబ్దచిరత్నరత్నములు మాంజులోజ్జ్వలోచ్ఛాంధ్ర భా
స్వరవాక్సూక్తికపుంజముల్, శ్రుతిహారచ్ఛందంపుసూత్రాన సుం
దరమౌరీతిని గుచ్చి భారతకథానవ్యస్రజంబుగా భూ
తరుణీకంఠమలంకరించితివి వింతల్ తత్ప్రథల్ నేఁటికిన్.

వివిధామ్నాయ పురాణశాస్త్రగతసంవిన్మూర్తివౌ నీవు స
త్కవితాసక్తుఁడవౌట వేదమతరమ్యాబద్ధతాత్పర్యుఁడై
యవనీపాలశిరోవతంసము చళుక్యక్షోణినాథుండు నీ
కవలంబంబడియుంట యాంధ్రజనభాగ్యంబై ఫలించెంగదా.

రసమమృతంబుగాఁగ, మధురంబులు వాక్యపదాళులూర్మి కా
విసరముగాఁగ ధాప్రతతి ద్వీపసముచ్చయమై రహింపఁగా
నసదృశభావముల్ ప్రసరదాంతరవేళలుగాఁగ భారతో
ల్లసిత మహాసుధాపగ వెలార్చితి వాంధ్రవసుంధరాస్థలిన్.

ఒకచింతామణి నీవు వ్రాసితివొ లేదాయంచు విద్వాంసు లూ
రక వాదంబులపైని వాదములొనర్పం జితయా నాంధ్రమం
దకలంకంబుగ నీవు వ్రాసినకృతిన్ సార్థద్విపర్వంబునన్
బ్రకటత్వంబువహింపవే శతసహస్రప్రాజ్య చింతామణుల్.

సురనదినాభగీరథుఁడు సోమకళాధరుతోడుపాటుచే
ధరణికిఁదెచ్చెరాముచరితంబు రచించెనునాకుజుండు వి
స్తరతర వేదశబ్దములసాయముచే మఱినీవొ శూన్యతా
పరివృతమూర్తివై నలువభంగిసృజించితి వాక్ప్రపంచమున్.

ఆంధ్రభూభృజ్జైత్రయాత్రా ప్రధానాంగ
భద్రదంతావళప్రభులనడలు
గోదావరీమహాకూలంకషోచ్ఛలత్
కల్లోలఘట్టనోద్గతరవములు
త్రైలింగభూతలోద్యానవాటీలతా
ప్రసవనిర్గతమరుత్పరిమళములు
విద్విషత్కంధరావిచ్ఛేదన ప్రవీ
ణాంధ్రసైనిక కృపాణాంచలములు
నొక్కటొక్కటిగా నిల్చియుండునెదుట
గరువతనమును మాధుర్యగౌరవమ్ము
హృదయహారిత్వమౌజ్జ్వల్యమీవు కావ్య
గర్భమునయందుఁగూర్చెడు కాలమందు.

మతిమంతుల్ కవిపండితుల్ సుకవితామాధుర్యముంగ్రోలఁగా
నితరుల్ వీనులవిందులక్షరములం దేపారురమ్యత్వమున్
స్తుతియింపన్ రచియింతు భారతమునంచుందొల్తఁ జేకొన్న యా
ప్రతినుదీర్చితివక్షరాల రుచిరార్థశ్రీల సద్ధీనిధీ.

పాత్రలచిత్తవృత్తులస్వభావమెఱింగి, రసాకరమ్మునై
యాత్రిముఁగొల్పుసంఘటన లద్భుతరీతిసృజించిదృశ్యముల్
నేత్రపురఃప్రదేశముననిల్పుచు వ్యర్థపదాలువాడకే
చిత్రముగాఁగథారచనసేయుట నీదగుసొమ్ము సత్కవీ!

శ్రవణానందకరధ్వనిప్రచితముల్ సంస్కారసంపూర్ణముల్
నవనీతాభములైనశబ్దముల విన్యాసము మ్రచేనొప్పు నీ
కవనంబాతొలిపల్కుబుక్కలవలెంగ్రమమ్ముగా మ్రోయునా
నవగాథత్రయులైన నీనుడులయందాశ్చర్యమే తద్ధ్వనుల్.

యౌవనమందు మత్తగజయానము కన్నెలకబ్బునంచు సం
భావనచేయుచుందురు కవివర్యులు నీమహనీయశిక్షణ
శ్రీవిభవంబుచే సుకవిశేఖర! పుట్టియు బుట్టకుండనే
యావిలసద్గతిక్రమములబ్బిన వాంధ్రకవిత్వకన్యకున్.

కష్టముకావ్యసృష్టి, మఱిగాసటబీసటయైనభాష కు
త్కృష్టమురూపొసంగుచుఁ గృతిన్రచియించుట యంతకంటెనుం
గష్టము దానిసుందరముగా వెలయించుట దుష్కరంబెయౌ
స్రష్టవుశబ్దశాసితవు సత్కవిరాజవు నీకుఁదక్కఁగన్.

ఆదరమొప్ప నీరచనమంతపదింబదిగాఁబఠించి త
త్స్వాదుకవిత్వమాధురులెదం గదియించినతిక్కయజ్వ వి
ద్యాదయితుండవంచు మహితాత్ముఁడవంచు నినున్నుతింపఁగా
మూదలగా గ్రహింపరు ప్రబుద్ధులెందఱునీకుఁబోచ్చెమే.

ఎట్టటులోశ్రమంపడి యహీనమతిప్రభఁ దెల్గునైతకున్
బట్టగుకావ్యసౌధము పునాదులుతీర్చితి సుస్థిరంబుగాఁ
గట్టిరివానిపై సొగసుఁగట్టడముల్ కవిరాజులంత నీ
పెట్టినభిక్షకాదె సుకవిప్రకరప్రణుతోక్తివైభవా!



వేంగిదేశసామంతులగు తెలుఁగుచోడరాజులు

శ్రీ కొత్త భావయ్య చౌదరి.

వేంగిదేశమున కమ్మనాడు, పాకనాడులలో పాలించిన తెలుఁగు చోడరాజులకు మొదటి వాసస్థానము కడపజిల్లాలోని పొత్తపి. ఇచటనే వీరు పాలించుచు వృద్ధిజెందిరి. వీరు కరికాలుని వంశీకులమని చెప్పుకొనిరి. కరికాలుఁడు కనిగిరికి దక్షిణముగా నున్న యనేకారణ్యములను గొట్టించి పొత్తపినాడు, పులుగులనాడుల యందనేక గ్రామములనునిర్మించెననియుతత్పూర్వమచట నచట నాయుడపులలో కొన్ని పల్లెలును, అడవి మనుష్యులు నుండెడివారనియు స్థానికచరిత్రలు తెలుపుచున్నవి.[1] ఈతడు తన వంశీకులను పొత్తపిలోనిల్పినట్లు కనబడుచున్నది. తెలుఁగుచోడులకు మూలపురుషుఁడు కరికాలుఁడేనని వారనేక శాసనములందు చెప్పుకొన్నను, పేరునకే యది చెప్పుకొనిరని పూర్వచరిత్రకారులు భ్రమపడిరి గాని యిప్పుడా సంశయములేదు. కరికాలుని తర్వాత నుండిన వారిపేర్లనేకము లిపుడు శాసనములందు దొరకుచున్నవి. కరికాలుని తర్వాత నావంశములో "రెండవ కరికాలుఁడు - దాశవర్మ - వీరలవంశమున నందివర్మ - సింహవిష్ణు - సుందరవర్మ - సుందరనందివర్మ - ధనంజయవర్మ - మహేంద్ర విక్రమ లేక నవరామ - ఎరియమ - విజయకామ వీరార్జున - అగ్గణిపిడుగు - కొక్కిరి - మహేంద్రవర్మ - మొళంచోళ - నృపకామ - దివాకర - శ్రీకారితచోళ (లేక చోళధీర) - చోళభూపాలుదేవ - విక్రమాదిత్యచోడ - శక్తికుమారవిక్రమాదిత్య - సత్యాదిత్య - చోళికముత్తరాజ - సీర ప్రతాపచోళ - క్రిమికాంతచోళ - బల్లయచోళ ఉత్తమాదిత్య - జటచోడ - జటచోడభీమ - తెలుగుబిజ్జన - ఎరికల్ ముత్తరాజ పుణ్యకుమార - దుజయరాజు లేక దుగరాజు మున్నగువారు పదియవ శతాబ్దము వరకు పాలించినట్లు కనబడుచున్నది.[2] వీరందరికి సరియైన వంశావళి గాని, వరుసక్రమముగా నెవరెవరెచట నెచట పాలించినది తెలియగల సమగ్రశాసనములు లేవు గాని కొన్ని గుర్తులు కానవచ్చుచున్నవి. ఈవంశీకులందరును "మధురాంతక, పొత్తపిచోడ, చరణసరోరుహ, విహితవిలోచన, కారితకావేరీతీర, కరికాల కుల రత్న ప్రదీపాహిత కుమారాంకుశ, శ్రీమన్మహామండలేశ్వర, ఒరయూరుపురవరాధీశ్వరా" దిబిరుదులు వహించుచువచ్చిరి. కరికాలుఁడుగాని, తత్పూర్వీకులుగాని మధురను జయించుటచే మధురాంతక బిరుదమువచ్చియుండును. కావేరీతీరమున నొరయూరుననే కరికాలుడుపాలించెను. అందుచేనా బిరుదము ధరించిరి. త్రిలోచనపల్లవుని జయించి నందులకా బిరుదము వచ్చెను.

పైన నుడివినవారిలో నందివర్మ యందరికన్నను, పూర్వీకుడుగనున్నాడు. నందివర్మ సింహవిష్ణు, మహేంద్రవిక్రమవర్మ మున్నగు పేళ్ళు కాంచీపురమున పాలించిన పల్లవరాజుల పేర్లవలె నుండుటవల్లను, కరికాలుని తర్వాత వారిరాజ్యమును కంచిప్రాంతమున పల్లవరా

1 Kaifhits of Pottapi, Duvvur, Chittivel etc in Local Records.

2 Ep. Ind XI & V p. 123, N: 5, 6 & 7/C. p of 1936 and A. R. for the year ending with march 1938 p. p. 80 & 79 and nos/. 310 & 330 of 35-36

జుల చేతిలోనికి వచ్చినట్లు కనబడుటవల్లను, యీ తెలుఁగుచోడులలో మొదటివారు పల్లవ రాజులకు సామంతులైపోయి, పాలించినట్లు చరిత్రకారు లూహించుచున్నారు.[1]

నందివర్మకు సింహవిష్ణు, సుందరవర్మ, ధనంజయవర్మ లను ముగ్గురు పుత్రులనియు, నందలి ధనంజయవర్మకు హరిప్రతాపచోళ మహారాజ బిరుదము గల్గిన మహేంద్రవిక్రమవర్మ జనించి, పాండ్య, చోళ, కేరళరాజ్యముల కధిపతియై, మదితశిలాక్షర నవరామాది బిరుదములందెననియు, నాతనికి గుణముదిత పోర్ముఖవర్మ యను పుణ్యకుమారుఁడను కుమారుండెనియు, నాపోర్ముఖవర్మకు పురుషశార్దూల, మారచరిత్ర, మదనవిలాసాది బిరుదములున్నట్లును, అతని (పుణ్యకుమారుని) మాలెపాటి శాసనమున జెప్పబడినది.[2] పైన నుడివిన రాజులందరి విషయములన్నియు[3] రుజువగుటకు కావలసిన సామగ్రియంతయు మనకు లభింపకున్నను విశ్వసింపకతప్పదు. ధనంజయవర్మ శాసనమొకటి కడపజిల్లా కలమళ్ళ గ్రామములో దొరకినది.[4]ధనంజయఎరిగచోళుఁడను నతడు మైసూరు రాజ్యములోని అల్వాడియను 600 గ్రామముల కధిపతిగా నున్నట్లు మద్రగిరితాలూకాలోని కొన్ని శాసనములందు గలదు.[5] శ్రీకాంత చోడుని శాసన మొకటి కలదు.[6] ఎరికల్ముత్తురాజు, ఎరికల్ముత్తురాజు పుణ్యకుమార, ఉత్తమాదిత్య జటచోళ నృపాలుర శాసనములు గూడ యిటీవల లభించినవి.[7] ఉత్తమాదిత్య ధనంజయరాజుల శాసనములు కొన్నింటగలవు.[7/1] పుణ్యకుమారుడు హిరణ్యరాష్ట్రమును పాలించుచు తన పాలన సం॥ 5 న సుప్రయోగమనునది దక్షిణపుటోర్వు నందలి తన రాష్ట్రములో బరపురు గ్రామములోని ౫0 నివర్తనముల భూమిని ... రాజు ... చిరువనహాల దేవశర్మకు దానమిచ్చెను.[8] ఈతని రాణియగు వసంతపోరి చోళమహాదేవి విరిపర్తి యను గ్రామములో గొంతభూమిని వశిత్రీశ్వరాలయమున కొసంగెను.[9] ఈ గ్రామము కంచుకూరు ప్రాంతమున నున్న పురవపల్లి కావచ్చునని యభిప్రాయమున్నది. అందుచే పుణ్యకుమారుఁడు కడపనెల్లూరు జిల్లాలలో బాలించుచున్నట్లు చరిత్రజ్ఞులు విశ్వసించిరి. ఈయనకు చోళమహారాజ పృథ్వీవల్లభ బిరుదము గలదు. ఇతని కుమారుడే విక్రమాదిత్యచోళుఁడని కొందరు తలంచిరి. అతఁడు గూడ చోళ మహారాజాధిరాజ బిరుదము ధరించుటచే నీవంశీయులు క్రమముగా స్వతంత్రులైనట్లు తోచును. చోళమహారాజు శాసనమొకటి ప్రొద్దుటూరులో గలదు. ...

1 E p Ind XI p. 341.
2 Ibid.
3 శ్రీకాంతచోళుని శాసనములో నాతని పూర్వీకుల క్రింది బిరుదములు చెప్పబడెను. సుందరనంద, నవరామ, ఎరియమ్మ, విజయకామ, వీరార్జున, అగ్రజపిడుగు, కోకిలి, మహేంద్రవర్మ, ఎంచోళ, నృపకామ, దివాకర శ్రీకాంతచోళ (చోళ ధీరుడు)
4 A R. of 1908-09 part II & J. A. H. R. S. vol VII·
5- Ibid.
6 C. p. no 5 A. R. 1936
7 A. R. for 1938 (march)
7/1 Ibid p. 79 & 80.
8 Ep. Ind XI.
9 No 384 of 1904 & Magazine-Madras Christian College Jany 1929.

డుదేవాటని పాలించినట్లందు గలదు.[1] మరి కొన్ని గూడ కలవు. కండకోట రాజధానిగా చోళిక ముత్తరాజు, ధనుంజయ మొళ చోళ రాజులు గాంగరాజులకు, పల్లవరాజులకు సామంతులుగా క్రీ.శ. 750 ప్రాంతమున బాలించి యుందురని రైసుదొర వ్రాయుచున్నాడు.[2] పైనుడివిన వారిలో నందివర్మ దాదాపు క్రీ. శ. 550-575 మధ్యను, సింహవిష్ణు 575-600 మధ్యను, మహేంద్రవిక్రమచోళుడు 600 625 మధ్యను, పుణ్యకుమారచోళుడు 625-675 మధ్యను, పాలించినట్లు కొందరు చరిత్రకారులూహించిరి, గాని యివి యింకను నిశ్చయము గాలేదు.[3] వీరాసుడే ధనంజయుడేమో నింకను తేలలేదు.

పుణ్యకుమారునితర్వాత విక్రమాదిత్యుఁడును, తర్వాత నాతని కుమారుఁడగు శక్తికుమార విక్రమాదిత్యుఁడును, తర్వాత సత్యాదిత్యుఁడును పాలించినట్లు కనబడుచున్నది. సత్యాదిత్యుఁడు రేనాడు 7000 గ్రామములు (లేక జనములు) సిద్ధి వెయ్యిగ్రామములు (లేక జనములు) ను పాలించినట్లు చెప్పుకొనెను.[4] సత్యాదిత్యుఁడు చిరుంబూరుగ్రామమున నైదు మర్తుల భూమిని దేవశర్మయను బ్రాహ్మణుని కొసంగి శాసనము వ్రాయించెను.[5] విక్రమాదిత్యునిభార్య మొళంచోళమహాదేవి శాసన మొకటిగూడ గలదు.[6] ఈమె యీతని తల్లిగాని ముత్తవతల్లిగాని కావచ్చును. ఎళంచోళ రాజు ముత్తరాజుల పేర్లను వ్రాసిన శాసన మొకటి నల్లచెరువుల పల్లెలోనున్నది.[7] సత్యాదిత్యుని తర్వాత నతఁడే పాలించియుండునని చరిత్రకారులూహించిరి.

ఈ తెలుఁగుచోడులు స్వతంత్రముగా కొంత వరకును, కొంతవర కితరరాజులకు ఆకాలము నందే లోఁబడియును, రేనాడు, సిద్ధి, పొత్తపి లేక పాకనాడులు పాలించుచుండియేగాక వేంగి దేశములోని కమ్మనాటిని గూడా తూర్పు చాళుక్య చక్రవర్తులకు లోఁబడి పాలించుచుండిరేమో యనుటకుగూడ కొన్ని గుర్తులు దొరుకుచున్నవి. బాపట్ల కయిఫీయతులో క్రీ. శ. 515-775 సంll ల మధ్య కమ్మనాటిలో వీరప్రతాపచోళ, క్రిమికాంతచోళ (శ్రీకాంత చోళమైయుండును.) చోళభూపాలదేవులు పాలించిరనియు, ఆముదాలపల్లియను గ్రామమును వీరప్రతాపచోడుఁడచటి శ్రీ భావనారాయణస్వామి కిచ్చెననియు వ్రాయబడినది.[8] శ్రీకాంత చోడుని శాసన మొకటి కడపజిల్లాలో దొరికినది.[9] యితఁడు మందర గ్రామమునచటి ప్రతీతేశ్వరదేవున కొసఁగి శాసనము లిఖించెను.[10] క్రిమికాంత చోడుఁడను పేరొకటి వేరుగ గన్పడుచున్నది. గాని యతఁడు 12 వ

1 No 466 of 1906.
2 Ep carnatic. vol VIII Intr. p. 7
3 J A. H. R. S. vol VII.
4 Ep Ind XI.
5 J. A. H. R S vol VII p. 221.
6 No. 400 of 1904.
7 J. A. H. R. S. vol VII & no 495 of 1906.
8 Kaifhit of Bapatla in Local Records.
9 A. R. of 1908-09 part II &
10 C. p. no 5 of A. R. ending with March 36.

శతాబ్దమువాడుగ నున్నాడు.[1] శక 945 సం॥ నాటికి కమ్మనాటిలో స్పష్టముగ పెనమల్లి దేవుని పాలనము గన్పడుచున్నది.[2] ఈతని శాసనము బాపట్లలోనే యున్నది. పైనుడివిన వారి పేర్లతో కొన్ని బిరుదునామములే యుండుటవల్ల వారిని గుర్తింప లేకున్నాము. శ్రీకాంత చోళుని శాసనమొకటి యిటీవల లభించినది గదా. ఇది మందర గ్రామమును త్రిపేతేశ్వర దేవుని పూజాపునస్కారములకై బాలశక్తి గురువున కొసంగుచు వ్రాయించినది.[3] దీనిలోను, పుణ్యకుమారుని శాసనములోను పైనుడివిన వీరి పూర్వులపేర్లు చాళుక్యులకును, పైనుడివినట్లు వ్రాయబడినవి. గాని యందలి బిరుదు నామములవల్ల వారి పేర్లును, చరిత్రను తెలుసుకొనుట సాధ్య పడుతున్నది.

దాదాపు క్రీ.శ. 850 ప్రాంతమున బల్లయచోడుడను నతడు గూడ పాలించినట్లు నూతనముగా దొరకిన యాతని శాసనమును బట్టి తెలియుచున్నది.[4] అతడు మందరపాక, ఇనుంచోలు గ్రామములందలి సిద్ధాయమును త్రిపేతేశ్వరుని కొసంగెను. శా.శ. 878 ప్రాంతమున మిక్కిలి ప్రఖ్యాతి నొందిన తెలుగు బజ్జన పాలనము కనబడుచున్నది. ఈయన పరాక్రమమును గురించియే వీరి వంశీకులందరును తమ తమశాసనములందు జెప్పుకొనిరి. తిక్కన సోమయాజిగూడ తన నిర్వచనోత్తర రామాయణమున నీతనిని గురించి హెచ్చుగా వర్ణించియున్నాడు శా. శ. 878 లో కడప జిల్లా కోడూరులో గొన్నితోట భూములను గట్టయ బోయనికి దానమిచ్చి శాసనము వ్రాయించిన బిజ్జన యితడనియే నాయభిప్రాయము.[5] ఈశాసనమందీతని బిరుదావళు లేమియు లేకున్నను, అది యీతని పరిపాలనా కాలమునకు సరిపడుచున్నది. ఈ రేనాటి రాజ్యమా కాలములో నైదుంబి, నోలంబి, కాంచీపురచోడ, పశ్చిమచాళుక్య, రాష్ట్రకూట రాజులందరికి రణరంగముగ గన్పడుచున్నది. ఈ తెలుగు బజ్జనను గురించియు నాతని మనుమనిగురించియు ఓపిలిసిద్ధిచోడుని శాసనమున నిట్లు చెప్పబడినది.[6] మల్లిదేవుని గురించి

చ. బిరుదనజన్నయా తెలుగు
బిజ్జన మన్మడు మల్లిదేవుడ
చ్చెరువగుచున్న సొత్తసియ
చ్చెన్నయవీడుగ వ్రాలిపాకనా
డిరువదియొక్క వేయుజని
నేలు మడ బల్లవు డగుఁగొల్చితత్కరివరకుంభమౌక్తికల
తాతతి బుచ్చెనిజాసి పుత్రికని.

అని వ్రాయుచు, బిజ్జనను గురించి,

క. దండిడగదొబ్బ గండ్డను
గండరగండండు వీరఖనిబిజ్జనయు
ద్దండుడు దాబదుమువ్వుర
గండండను దారనిలపె గటకములోనన్.

అని వ్రాసియున్నాడు. తిక్కనసోమయాజి వర్ణన మిట్లున్నది:—

1 The Cholas vol I p, 354.
2 S. I. I. vol VI no 139 (A. R. no 178 of 1897)
3 C. p. no 5/A. R. for 35-36.
4 C. p. no 6/A. R for 35-36.
5 No 241 of 38
6 S. I. I. vol VI no 618.

"చ. పరుష పరాక్రమముం జగుప
బ్బ పృథివీటను ద్విగుణైనప
న్నిరుపుర నాతనింగలయు
నెన్నియనర్గళమత్సరంబుమై
మురిపు పన్నిభాంశు పదు
ముప్పారిగండడగంగ బెట్టెదా
బిరుదు వెలుంగ బిడ్డడం
భీకరభూరిభుజాబలంబునన్."

10 వ శతాబ్దములోని రాష్ట్రకూటరాజగు నాల్గవ గోవిందరాజునకు ప్రత్యర్థిగా నుండి యాతని జంపిన చాళుక్యరాజగు రెండవ అరికేసరి వేములవాడ శాసనము ప్రకారము మాతనితోక బిరుదము రక్షించినట్లు తెలియుచున్నది.[1] గోవిందరాజు రాజ్యముపైకి దండెత్తగా నీయరికేసరితో డువచ్చి యాతని జయము లొసగెగాక చివరకాతని సంహరించినట్లు కనబడుచున్నది. అందుచే నీ వెలుగు జానపశ్చిమచాళుక్యులకు లోబడియుండెనేమో యని తోచుచున్నను, వెంగీసామంతుడుగా నుండెననుటకు గూడ ఆధారములేకపోలేదు. ఈతడు శత్రురాజులను పరశురాముని వలె 27 సార్లు తిరిగి నిర్జించెననియు, పల్లవరాజొకడితనికి క్రూరదర్పమున బల్లరముల్తో గండగోపాల బిరుదమిచ్చెననియు నితడు ఉజ్జపురియందు విజయస్తంభము నాటించెననియు జెప్పబడియున్నది. ఉజ్జపురి ఉదయగిరియగునేమో! ఇతనికి బిరుదములిచ్చిన పల్లవుడెవ్వరో తెలియుటలేదు. ఈతని మనమడు మల్లదేవుడు పాకనాడు పాలించుచు పల్లవులదండు గెల్చెనని పైన చెప్పబడినది. ఈ చరిత్రయంతయు సమన్వయముజేయు యావశ్యకతగలదు. గాని తగిన నిదర్శనము లింకను గానబడవు. శ.క. 864 సం॥ ప్రాంతమున అనంతపూరు జిల్లాలో నోలంబపల్లవుల పాలన గలదు. దిలీపరసయచట పాలించెను.[2]

ఆపల్లవులతో నీము త్తపి చోడరాజులకు విరోధము లుండియుండును.[3]

శా. శ. 893 సంIIలో పొత్తపిరాజ్యము వైదుంబరాజగు భువనత్రినేత్రునకు వశమై నట్లిట్టివల ఎఫి గాంకానిపొత్తుమొంటనాగు కను గొనిరి.[4] బల్లయచోడుని తామ్రశాసనము ప్రక్కనే యాతని శాసనము గూడ గాన్పబడియున్నది. గాని యీ వైదుంబ ప్రాక్రమము చిరకాలము నిలిచినట్లు కనబడదు. శా. శ. 901 ప్రాంతమున నీ తెలుగుచోడులలో జటాచోడుడను నాతడు తర్వాత ఓటచోడభీముడను నీతడును పాలనకు వచ్చినట్లు కనబడును. ఇతడు రేనాటి రాజ్యము 7000 గాక, పాకనాడు 21 వేలు, కమ్మనాడు, వెలనాడు ప్రాంతములన్నియు నేలినట్లు కన్పడుచున్నది. ఈతడు తూర్పుచాళుక్య చక్రవర్తులలోని బాదపునికి సోదరినిచ్చి వివాహ మొనర్చుటచే దగ్గరి బంధువయ్యెను. బాదపుని ప్రత్యర్థియగు దానార్ణవుని, ఆతని సహాయముగా వచ్చిన నృపకాముని రణరంగమున జంపి, మహాశూరాగ్రేసరుడై వేంగీదేశమంతటిని క్రి. శ. 999 వరకు అవిచ్ఛిన్నముగా పాలించి కాంచీపురమున నొక దిగ్విజయ స్తంభ శాస

1 J. A. H. R. S. vol VI.
2 S. I. I vol VI no 561
3 S. I. I. vol VI no 561 for Nolamba Pallavas ruling in S. S. 864.
4 A R for 1935-36 p. 55 & 57.

నమును లిఖించినట్లు తెలియుచున్నది.[1] ఇట్టి ప్రతిభావంతుఁడగు జటచోడభీముని గురించి కొణిదెనరాజధానిగా నేలించిన కమ్మనాటి తెలుగుచోళులు తమ మూల పురుషు లో జెప్పకపోవుటచేబట్టి, వారు బజ్జన వంశీకుల నియు, నీతనివంశము యితనితో నే అంతమయ్యె ననియు జెప్పవచ్చుగాని జటచోడుని మనుమ రాలని చెప్పుకున్న శ్రీయాదేవి యొకటిగా యొకటి గానవచ్చుచున్నది.[2] ఈమె త్రిభువన మల్లదేవ చోడుని తల్లి తొండిదేవికిని, యీమెకును చాళుక్య విజయాదిత్యదేవుఁడు మేనమామగా గన్పడుచున్నాఁడు. ఈమె కామచోడునిభార్య. ఈసంబంధములవల్ల జట చోడుని పుత్రికాసంబంధమున మాత్రము కొణిదెనచోడులు దగ్గఱవారుగనే గన్పడు చున్నారు.

ఈ జటచోడభీముఁడు బహుపరాక్రమ వంతుడై చోళత్రినేత్ర బిరుదము వహించి, తన వేనాటి రాజ్యమును విస్తరించి, తొండ మండలమును జయించి, యచటి వైదుంబ రాజగు రెండవ సంద్రయ్యను జయించి లోబరచుకొని, కాంచీపురమున రాజసింహే శ్వరాలయమున శా. శ. 904 లో దిగ్విజయ శాసనము లిఖించెను. అందీతనికి "అవసరా భరణ, సమరైక వీర, రణరంగ రాక్షస అసహాయ విక్రమ, సగీర్వాయ బృహస్పతి, సౌజన్యధవళ, ఆకార భగీరథ, రాజమకర ధ్వజ, విక్రాంత చక్రాయుధ, క్షత్రియకుల నిస్తారక, గొండలాసాహస, కరికాలచోళ, అరిరాజ భయంకర, త్యాగమహార్ణవ, నర లోకరుద్ర," మున్నగు బిరుదావళి వ్రాయఁ బడెను. ఇందు చరిత్రవిషయము లేవియు లేవుగాని యితఁడు యువకుడుగా నున్నపుడే రాష్ట్రకూటరాజగు కృష్ణనృపాలుని సైన్యము తనరాజ్యముపైకి దండెత్తిరాగా, దానిని హతమార్చెను. కళింగదేశ భాగము కొంత గూడ యీతనికి లోబడియుండెను. ఇత డన్న సత్రములు వేయించెననియు, వనములు నిర్మించెననియు, ద్రాక్షారామ భీమేశ్వరున కనేక స్వర్ణరత్నఖచితాభరణాదులుఁ వీణా వాద్యవస్తువులు నొసంగెననియు నీతని శాస నమువల్ల దెలియుచున్నది. కళింగదేశ రాజు లగు కామార్ణవ, వినయాదిత్య రాజు లనుగూడ యితఁడు వీరస్వర్గమున కంపెను. కామార్ణవుని సోదరియగు అంకిదేవి దానా ర్ణవుని తల్లియగుటచేత, తూర్పుచాళుక్య రాజులు కళింగరాజులకు దగ్గరిబంధువులై యుండి, వారు దానార్ణవుని పక్షము వహించి, యుద్ధమునకు వచ్చినపుడీతనిచేఁ జంప బడిరి. ఈతఁడు చివరకు కాంచీపుర చోళరాజగు రాజరాజు, చాళుక్యశక్తివర్మలతో జరిపిన ఘోరయుద్ధములో మరణించినట్లు కనబడు చున్నది.[3]

శ.క 945 సం॥నాటికి కమ్మనాటిలో తెలుఁగు బిజ్జన మనుమఁడగు పినమల్లిదేవుని పాలనవచ్చెనని లోగడ వ్రాసితిని. శక 981 సం॥నాటికి పొత్తపిలో విక్రమాంకుశ శ్రీ చోడ మహారాజు పాలనమును, సిందవాడిలో బిద్దన చోడమహారాజు పాలనమును గానవచ్చు చున్నది.[4] వీరి శాసనము లాయాచోట్ల

1 J. A. H. R. S. vol X pp. 16-60.
2 S. I. I. vol VI no 634 (A. R. no 188 of 1897).
3 204 & 237 of 1931.
4 392 of 20 & L. R. vol 22.

లభించినవి. శ.క 981 సం॥ రం నాటి బిగ్గన చోడుని శాసన మొకటి బళ్లారిజిల్లా దొనెకల్లు లోగనబడుచున్నది.[1] ఇది యప్పుడు సిందవాడి యనబడుచుండెను.

క్రీస్తుశకము 985—1061 సం॥ల మధ్య పాలించిన కాంచీపుర చోడరాజులకు యీపొత్తపి చోళులకు విరోధములున్నట్లు కనబడుచున్నది. పొత్తపిసరిహద్దున మహారాజవాడి యను 7 వేలదేశము వీనిసామంతులే పాలించుచుండినట్లు కొందరు చరిత్రకారుల మతము. ఇది వల్లూరు రాజధానిగా పాలింపబడుచుండెను. శక 970 ప్రాంతమున చోళ రాజధిరాజు సామంతుఁడగు దండనాయక అప్పి మయ్యయు, శ.క. 971 అనగా రాజాధిరాజు 31 వ పాలన సం॥లో రాజరాజ బ్రహ్మాధిరాజును అచట పాలించుచుండిరి.[2] క్రీ. శ. 1012-44 మధ్య పాలించుచుండిన చోళ వీరరాజేంద్ర 1 పాలనలో నొక సామంతుఁడాతని 4 వ పాలన సంవత్సరమందు పొత్తపి రాజును చంపినట్లు కరువూరు శాసనము గలదు.[3] కొరుకూడిరాజు పాకనాడును జయించినట్లు రాజకేసరి లేక రాజరాజు (985-1016) పాలన 6 వ సం॥లో వ్రాసిన కంచి శాసనమునమున నున్నది.[4] జటచోడ భీముఁడు రాజరాజుతో రణరంగమున యోడెనని లోగడ తెలిపితిమి. ఈపొత్తపి చోలుడు తమకు లోబడకుండిన కారణముననే కాంచీపురచోడులు వైరము వహించి వీరితైనప్పుడెల్ల పగతీర్చుకొనుచున్నట్లు కనబడును. గాని పొత్తపి రాజ్యము వీరి హస్తగతము కాలేదు. వైదుంబరాజులు మహారాజవాడిలో వీరిసామంతులుగానున్నట్లు కనబడుచున్నది.[5] పొత్తపిచోళ సత్తియరాయరను నతఁడొకఁడు గానవచ్చుచున్నాఁడు గాని యాతఁడెచట పాలించినదియు తెలియుట లేదు. ఈతని కుమార్తె మల్లియల్లె దేవి రాజరాజు I పాలనములో (క్రీ.శ. 992 సం॥) వృద్ధాచలమందొక దానమొసఁగి శాసనము వ్రాయించినది.[6]

శక 1000 సం॥ ప్రాంతమునకు కడపజిల్లాలో తెలుఁగుచోడులు రెండుచోట్ల రాజధానులు పెట్టుకొని పాలించుచున్నట్లు కన్పడుచున్నది. కామచోడుఁ డొకఁడు. సిద్ధిచోడుఁ డొకడు. కామచోడుని శాసనమొకటి పొత్తపిలోనిది లోకలురికార్డ్సు 22వ వాల్యూములో కనపడుచున్నది.[7] ఇది శక 1001 సం॥లో వ్రాయబడినది. సిద్ధిచోడుని శాసనము మనకు లభింపకున్నను, యీతని కుమారుడగు విమలాదిత్యుని శాసనము శక 1047 సం॥ నాటిది నందలూరులో లభించినది. దానిలో నాతడు విక్రమచోళ సామంతుడుగా నాతని 8వ సం॥న తన మహారాజునకు జయమునకై యొక యగ్రహారమునిచ్చి శాసనము లిఖించెను.[8] కులోత్తుంగ చక్రవర్తి I రాజ్యమునకు వచ్చిన పిమ్మ

1 392 of 1920.
2 279 of 1895 & 295 of 1922.
3 The cholas I. p. 325
4 79 of 1921.
5 14 of 1890 & S. I. I. vol III no 52.
6 49 of 1918.
7 L. R. vol 22.
8 579 of 1907

ట తన రాజ్యమంతయు స్థిరముగా నుండునట్లు కట్టుబాట్లు చేసియుండెను. ఆంతవరకు ఒకవిధమైన స్వతంత్రతగల్గిన సామంతులందరు స్పష్టముగా సామంతులుగా వ్యవహరించినట్లు కనబడుచున్నది. ముఖ్యముగా నీపొత్తపిలో తరువాత వచ్చిన రాజులందరును తూర్పుచాళుక్య చక్రవర్తుల సామంతులనుటకు చిహ్నముగా వారిరాజ్యపాలన సం॥లును, శకవత్సరములును సాధారణముగా దమ శాసనములందు వాడజొచ్చిరి. కులోత్తుంగుని 42వ పాలన సం॥లో కామదేవచోడుని దండనాయక గామన్న (తండ్రి గుండయ్య) త్రిపురాంతక దేవునికి 50 మొదుమునిచ్చి వ్రాయించిన శాసన మొకటి శక 1033 సం॥ నాటిది గలదు.[1] భీమయ ప్రెగడ యను మంత్రిది గూడ గలదు.[2] ఇట్లే దర్శాశి వారివి గలవు. కమ్మనాటిలో గూడ శక 1009 సం॥ ప్రాంతమున నీతెలుంగుచోడ రాజుల పాలన కనబడుచున్నదని ఆ సంవత్సరమున సన్ని చోడ, కన్నరచోడ, చోడదేవులను వారు బాపూండిలో నొక శాసనము వేయించిరనియు గొందరు చరిత్రకారులు వ్రాసిరి కాని యిందలి "నిధిదిగ్వ్యోమయుక్తమా" యను పదములు శక 1039 సం॥కు సరిపోవుచున్నను వారు త్రిభువనమల్లదేవుని కుమారులగుట చేతను త్రిభువనమల్లదేవుని శాసనము లనేకమాతని 1061-76 సం॥ మధ్యనున్నట్లు కనబడుచున్నందునను ఆశాసనము 1079 నాటిదని నేను తలంచుచున్నాను.[3] దివి యను పదమునకు 7వ లోకమని అర్థముతో వ్రాసిరేమో! పొత్తపిలో బాలించుచుండిన కామచోడుని కుమారుడైన కన్నరదేవుడు బల్లయచోడుల పాలనము కమ్మనాటిలో శక 1038 ప్రాంతమునుండియు గానవచ్చుచున్నది.[4] వీరిద్దరును తమ తల్లి పల్లమదేవికి తమ తండ్రి కామదేవచోడునకు ధర్మార్థమై దాక్షారామ భీమేశ్వరునికిని కొణిదెన భీమేశ్వరునికిని అఖండ దీపదానములు గావించిరి. వీరి ద్రాక్షారామ శాసనమందు చాళుక్య విక్రమ సం॥ 46 వ్రాయబడుటవల్ల, నప్పుడు పశ్చిమచాళుక్య చక్రవర్తి ఆరవ విక్రమాదిత్యుడు వచ్చి వేంగీదేశమును హరించిన కాలమైయున్నట్లు కనబడుచున్నది. ఆకాలము సందేమకల క్రీ. శ. 1127 నాటికి వేంగీదేశము విక్రమచోడమహారాజునకువశమయ్యెను. వీరు ద్రాక్షారామప్రాంతమునకు యుద్ధకార్యముల కొరకయి వచ్చియుండవచ్చును. అంతవారు లోబడిపోయినందుననే యట్లు శాసనము వ్రాయించియుందురు. తర్వాత వీరిదేశమును విక్రమచోళుడు జయించిన పిదప నీతని క్రిందికే వచ్చిరి. విక్రమచోళుని పాలన 12వ సం॥రములో వీరు కాళహస్తి ప్రాంతమునకు దేశరక్షణార్థమై వెడలినట్లు కనబడుచున్నది. కన్నరదేవుని కుమార్తె మాదేవి యచటతనతండ్రికి పుణ్యమునకై దాన మొసంగెను. అందు తన తండ్రికిరాజేంద్రచోడ పొత్తపి చోడ బిరుదము వ్రాయించెను.[5] కన్నరదేవుడు శక 1034లో మఘుకంబల్లి గ్రామమును ప్రేంపల్లి బావనారాయణస్వామికిదాన మిచ్చియుండెను.[6] సరిగా నాకాలమునందే పొత్తపియందు విమ

1 263 of 1905
2 262 of 1905
3 **Trilochana Pallava-Karikala by Dr N. V. R.**
4 **S. I. I. vol VI no 1328.**
5 **102 of 1922.**
6 **S. I. I. vol VI no 155.**

లాదిత్యుఁడు పాలించుచుండెనని లోగడ తెలిపితిమి. ఇచటనే విక్రమచోళుని 3 వ పాలన సం॥ శక 1044 సం॥లో చేతరస పాలనము గూడ నుండెను.[1] ఈతడు గూడ పొత్త నాటిలో గొంతభాగము పాలించుచుండెను. ఈతఁడు శక 1044లో నందలూరులో నొక భూదానము గావించియున్నాఁడు.[2] ఇతనికి "రాజరాజ పట్టి" యను బిరుదమున్నట్లుగా యీతని కుమారుడు నెల్లూరుజిల్లా రెడ్డిపాలెంలో వ్రాయించిన శాసనమువల్ల తెలియుచున్నది.[3] విక్రమచోళుని యనంతరము వేంగిదేశమునకు రెండవ కులోత్తుంగ చక్రవర్తి క్రీ.శ. 1135లో చక్రవర్తి యయ్యెను. ఈకాలములో తెలుగు చోడ రాజులలో బల్లయచోడుడు త్రిభువన మల్లదేవచోడులనువారు కమ్మనాటిలోనుండి పాలించుచు చక్రవర్తికి బాసటలైయుండిరి. త్రిభువనమల్ల దేవచోడునకు "పిమువరాదిత్య మూలభృత్య" బిరుదములు గలవు.[4] బల్లయ చోడుని రాణులు మువ్వురు గనబడుచున్నారు. పొన్నమదేవి, శ్రీసతి, కామిదేవి యనువారు[5] వీరందరును దాదాపు సమకాలికులే. అందుచే నిర్వురు బల్లయచోడులున్నారేమో యీకాలమున నని యనుమానము గల్గుచున్నది. చోడబల్లి, బల్లయచోడు లిర్వురని కొందరు చరిత్రజ్ఞుల యభిప్రాయము. చోడబల్లి పాకనాడు 21 వేయిటికధీశుడని నన్నిచోడుని కుమారసంభవమున క్రిందిపద్యము తెలుపుచున్నది.

"చ. అరినరపాలమూర్తవశ తాం
త్రఘయుగుండయి పాకనాటియం
దిరువదియొక్క వేయిటి కధీ
శుఁడు నాజుచోడబల్లికిం
జిరతరకీర్తి క్రమహిమ
తిలకంబ నహోహయాన్వయాం
బవశశిరేఖయైన గుణభాసిని
శ్రీసతికిం జనించెడన్."

ఇట్లు వ్రాయబడినను, యీతని పాలనము పాకనాటిలో గుర్తింపఁబడలేదు. బల్లయచోడు లిర్వురు గాని యొకరుగాని, వారిభార్యలు కామిదేవి, పొన్నమదేవి యనువారు శ. క. 1079, 1057 లలో దీపదానములు గావించియున్నారు.[6] చోడబల్లయ శాసనమొకటి శ.క. 1084 నాటిది గలదు.[7] బల్లయచోడుని కోడలు శ్రీయాదేవి, కామచోడుని భార్య శ్రీయాదేవి శాసనములు గలవు గాని[7] బల్లయచోడునిరాణి శ్రీయాదేవి శాసనములు గానవచ్చుటలేదు. అయితే చోడబల్లికి శ్రీసతికి జనించిన నన్నిచోడరాజు వంశక్రమ మొక శాసనమున గానవచ్చుచున్నది. దానినిబట్టి చూడఁగా నీకాలమునకే సరిపోవుచున్నది. అందుచే నరొక విధమున ఋజువుపడువరకును చోడబల్లి లేక బల్లయచోడులను వారి ద్వారని విశ్వసింతము. పల్లమదేవికుమారుఁడగు చోడబల్లి మొదటివాఁడు. ఇతఁడు కన్నరదేవుని సోదరుఁడనియు, కామదేవుని పుత్రుఁ

1 583 of 1907.
2 Ibid-
3 Nellore Inscriptions G. 86
4 S. I. I. vol vi No. 163
5 Ibid Nos 87 & 170
6 Ibid
7 Ibid No 166

డనియు దెలియును. ఇఁక బల్లయచోడుఁడు గొంకచోడుని మనుమఁడు, కామచోడుని పుత్రుఁడునై యుండెను.[1] ఈచర్చ యెట్లున్నను, రాచకీయముగానీ చోడబల్లియొక్కగాని, బల్లయచోడునియొక్కగాని ప్రావీణ్యమేమియు కన్పడుటలేదు. చోడబల్లికి శ్రీసతియందు జనించిన యొకటి నన్నెచోడుఁడు కుమారసంభవకావ్యమును తెనిగించి, తన గురువగు మల్లికార్జునికి యంకితమిచ్చి, తన తల్లిదండ్రులకు కీర్తిగల్గించెను. రెండవ కామచోడుని పుత్రుఁడగు త్రిభువన మల్లదేవ చోడుఁడీయన సమకాలికుఁడుగా నుండి మిక్కిలి ప్రసిద్ధి వహించెను. ఆతని కాలములోని శాసనములు మనకు హెచ్చుగా గన్పడుచున్నవి. ఇంతేగాక, నాతఁడు మైసూరులోని హేమవతీ ప్రాంతములకు సైతము దేశరక్షణకై వెడలి, హేమవతిలో కులోత్తుంగుని రెండవ పాలనసంవత్సరమున తిరుమంగేశ్వరునకొక దానమిచ్చి శాసనము వ్రాయించి యుండెను.[2] ఇంకనాతని శాసన మొకటి కమ్మనాటిలోనేగాక నెల్లూరు జిల్లావలపల్లలోగూడ గలదు.[3] ఈయనకు గూడ యిర్వురు రాణులు గన్పడుచున్నారు.[4] మాచలదేవి, కామిదేవియనువారు. మాచమాంబవలన నాతనికి కన్నరదేవచోడుఁడు నన్నెచోడుఁడు, ii, చోడదేవుఁడనువారు జనించిరి.[5] ఈయనవద్ద అధ్యక్షు విద్వత్ప్రెగడ కొడుకు మల్లయ, కవనియ అన్నయ మున్నగు మంత్రులుండిరి.[6] ఈయన రెండవ కామదేవచోడునకు శ్రీయమాదేవివలనగల్గినవాఁడు.[7] ఈతఁడు శ. క. 1064 లో కొట్యదొనగ్రామమును శ్రీశంకరాలయమునకును, శ.క. 1069 లో బల్లేశ్వరునకు గుండియపూడి గ్రామమును, కులోత్తుంగ విజయరాజ్య 15 వ సం॥న కొట్యదొన భీమేశ్వరునికి వెలనాటకులోత్తుంగ గొంకరాజుతో గలిసి వృష్పషన్ను లుసు ధార వోసి యుండెను.[8] ఈతని భార్యలలో కామిదేవి కొట్యదొ,లో అఖండ దీపదాన మొసఁగ రించెను.[9] ఈయనకు డంక్కణాదిత్యుఁడను బిరుదము గూడ నీయబడెను.[10] ఈయన తండ్రియగు కామచోడునికి జగదొబ్బగండఁడను పేరుదున్నట్లీతఁడు తన శాసనమున వ్రాసెను.[11] ఈకామచోడుఁడువిక్రమచోళచక్రవర్తి కడను రెండవ కులోత్తుంగ చక్రవర్తి వద్దను కమ్మనాటి పాలకుఁడై యుండెను—త్రిభువనమల్లదేవ చోడరాజు అనంతరము కమ్మనాటి నాతని పుత్రులను రెండవ నన్నెచోడుఁడు, కన్నరదేవుఁడను వారు అన్నయ కొడుకుగుండయ నల్లసిగడలను మంత్రుల నుంచుకొని పాలించుచు

1 Ibid No 166 & 174
2 No 117 of 1899
3 S. I. I. vol vi No 630 & N. I. B. 142
4 Ibid No 647 & 651.
5 Ibid No 651.
6 Ibid No 132 & 128
7 Ibid No 610
8 Ibid No 635
9 Ibid No 647
10 Ibid No 651.
11 179 of 1899 & S. I. I. vol vi No 624

వచ్చినట్లు వారి శాసనములు తెలుపుచున్నవి.[1] ఇందలి నన్నెచోడుడు అగ్రసుతుడై యుండి శక 1073 & 1081 సం॥లలో తన తల్లిదండ్రులకు ధర్మార్థముగా గొన్ని భూములు నచట కేశవస్వామి కొసంగెను.[2] ఇక పొత్తపి, పాక నాడుల పాలించినవారి విషయ మరయుదము.

విమలాదిత్యుని పాలన తర్వాత పొత్తపి రాజ్యమును బేతరాజు వంశీకుల పాలనలోనికే వచ్చినట్లు కనబడుచున్నది[3] బేతరాజునకు భీమరాజు, యర్రసిద్ధి, నల్లసిద్ధి యను మువ్వురు కుమాళ్ళు. వీరి కాలములో పొత్తపినాడే గాక మహారాజవాడి పాలనము గూడ వారిక్రిందకు వచ్చెను. దానిని గూడ వీరు కులోత్తుంగ చక్రవర్తి వంశీకుల పక్షముననే సామంతులుగా పాలించుచుండిరి. భీమరాజు పాలన మాత్రము మనకు కనుబడుటలేదు. యర్రసిద్ధి తన రాజధానిని నెల్లూరునకు మార్చినట్లు కనబడుచున్నది. ఈతనికి రాజరాజప్రతి యను బిరుదము గలదు. ఈతడు రాజరాజ ii కాలములోను మూడవ కులోత్తుంగుని కాలములోను సామంతుడుగా నెల్లూరున పాలించెను. ఈతని ప్రధానియగు తిక్కనాయకుడు కంచిలో నొకశాసనము వ్రాయించెను.[4] ఈయనకు శ్రీదేవియను భార్య గలదు. నారపసాహిణిస్వామి నాయకుడు అలతూరివద్దను, గొల్లపైడి బ్రహ్మనాయుడు రావూరులోను యీతనివద్ద రాజ్యప్రతినిధులుగా నుండిరి.[5] ఈతని బావమరిది సిద్ధరసచోడుడు గూడ నొకడు గలడు. ఇతడు గూడూరు తాలూకాలో వ్యవహరించుచున్నట్లు గన్పడును. ఈతనికి భుజబల వీర, సాహసోత్తుంగ, కీర్తినారాయణ, అయ్యన సింగు బిరుదములు గూడ గలవు.

ఈతనికి నల్లసిద్ధి ii, బేతరాజు, తమ్ముసిద్ధి యను కుమారులుండిరి. ఈతడు కాంచీపురమును జయించి తొండమండలము పాలించినట్లు అచట శాసనములు తెలుపుచున్నవి.[6] యర్రసిద్ధి సోదరుడగు నల్లసిద్ధి నెల్లూరు రాజధానిగా మహారాజనాడిని పాలించెను. కాంచీపురప్రాంతమునకు కులోత్తుంగుడు iii వెడలినపుడచట నీతడు జయించెను. ఈయనభార్య కమలాదేవి. ఈయనకు రాజమల్లదేవ, భుజబల వీర బిరుదములు గలవు. ఇతడు యర్రసిద్ధి యనుమతిపై నాగవుదోలను పురము గట్టించెను. ఈతని భార్య యచట నొక చెరువును త్రవ్వించెను. ఈతడు కాంచీపుర రాజ్యము నుండి కప్పము గ్రహించుచున్నట్లు చెప్పుకొని యున్నాడు. చేబ్రోలులో వ్రాయించిన ఈయన శాసన మొకటి శా. శ. 1114సం॥ నాటిది కనబడుచున్నది.[7] ఈ కాలముననే శక 1114 లో రాజగండగోపాలుడు తిరపురశ్రీ రంగనాథుడ నొకడు నెల్లూరు స్వామికి దానమిచ్చెను.[8] యర్రసిద్ధి తర్వాత నెల్లూరు

---

1 175 of 1899 & శాసన పద్య మంజరి నెం. 43.

2 S. I. I. vol No 645 & 646.

3 No 583 of 1907.

4 No 363 of 1919. ఇది రాజరాజ iii పాలన ౭వ సం॥ నాటిది.

5 Nellore Inscriptions R/37 & S/58.

6 621 of 1909 & 363 of 1919.

7 No 483 of 1906

8 Ibid No 150.

ప్రాంతమును కులోత్తుంగ చక్రవర్తి iii కి సామంతుఁడుగా రెండవ నల్లసిద్ధి తరపున మనుమసిద్ధి i పాలించెను. శా. శ. 1109 మొదలు 1135 వరకు నీతని పాలన గనబడుచున్నది. ఈతని భార్య నూంకమ చాల భక్తురాలుగా నుండెను.[1] ఈశాసనములు చెంగల్పట్టు, కాళహస్తి, కడప జిల్లాలలోనున్నవి. ఈతనికి తమ్ముడగు తమ్ముసిద్ధి గూడ రాజ్యపాలనలో దోడుగా నుండి యువరాజుగానున్నట్లు కనబడును. నెల్లూరులోని విష్ణ్వాలయమునకు శా.శ. 1111సం॥లో నితఁడు కోవూరను గ్రామమొసంగెను. ఇట్లే గూడూరుతాలూకాలోని గుణపాడు నందలి తిరునంగాడు దేవరకు వేలూరను గ్రామమిచ్చెను.[2] ఈతని శాసనములు కడపజిల్లా నందలూరులో గూడ నుండెను. ఆనుచే నచటి వరకు నల్లసిద్ధి పాలనమున్నదనవచ్చును.[3]

ఈయన పాలన పిమ్మట శా.శ. 1127 సం॥ నుండి తమ్ముసిద్ధి పాలన గనబడుచున్నది. ఇతఁడు గూడ కులోత్తుంగుని సామంతుఁడే. క్రీ. శ. 1207లో ఇతఁడు తన తల్లియగు శ్రీదేవిపేరిట శ్రీ త్రిపురాగ్రహారమును, పల్లికొండ దేవునకు తామరచెరువను గ్రామమునిచ్చి యశస్వియయ్యెను.[4] కైవండూరు గ్రామము వర్తకులు కొని, దేవుని కొసంగగా పన్నులు మినహాయించెను.[5] వేంగీదేశ వ్యవహారములు యీకాలములో చాల మార్పులకులోనయ్యెను. ఒక ప్రక్క కాకతీయ రాజుల ప్రతిభ హెచ్చి గణపతిదేవ చక్రవర్తి వేంగీరాజ్య మంతటిని హరించుటకై విపుల ప్రయత్నములు గావించుచుండెను. క్రమముగా నాతఁడు కమ్మనాడు, వెలనాడు ప్రాంతములు ఆక్రమించి యచటి కమ్మనాటిచోడు ను, వెలనాటిచోడులనువశపరచుకొని తన సామంతులుగా జేసుకొనెను. ఇంతవరకును కులోత్తుంగచక్రవర్తి i వంశీకులకు నమ్మకమైన సామంతులుగానున్న నెల్లూరు, పొత్తపి చోళరాజులకీ కాలమున క్లిష్టపరిస్థితి వచ్చెను. మొట్టమొదట వీరు కాకతీయులతో పోరుచుఁ వారిలో గలిసిన వెలనాటి చోడులతో గూడ పోరాటములు కావించుచున్నట్లు కనబడుచున్నది.

నల్లసిద్ధి ii కుమారుఁడగు తిరుకాళతి దేవుడను తిక్కరాజు i రాజ్యమునకు వచ్చునప్పటికిక్లిష్టపరిస్థితులలో నుండెను. ఈతఁడు 18 సం॥ల ప్రాయమునందే వెలనాటి పృథ్వీశ్వరచోడుని తోఁదలపడి యుద్ధమాడి ఆతనిని సంహరించెనట. కర్ణాటసోమేశ్వరుఁను పాండ్యరాజులు నుగలిసి కాంచీపుర ప్రాంతమును ఆక్రమించుటకై దండెత్తివచ్చినప్పు డీతఁడు వారలను పారఁద్రోలి "చోళస్థాపనాచార్య" బిరుదమును గూడ వహించెను. ఇతఁడు మూడవ కులోత్తుంగునికిని, మూడవ రాజరాజునకును సామంతుఁడుగా నుండి రాజ్యరక్షణకై మిక్కిలిపాటుపడెను. ఈతిక్కరాజు సామర్థ్యమును గురించి తిక్కన సోమయాజి తన నిర్వచనోత్తరరామాయణమున నిట్లు వ్రాసియున్నాడు.

"సీ. లకుమయగురుముహరికి నెత్తివచ్చిన
గొనఁడె యాహవమున-ఘోటకముల
దర్పదుర్జయులగు దాయాదనృపతుల

1 No 601 of 1907
2 Nellore Inscriptions S/34.
3 S. I. I. vol v No 494 & N. I. N/72.
4 No 1200 of 1930.
5 No 578 of 1907.

ననిలోన బఱపడే-యుగ్రాగ్రహమున
శంభురాజాది ప్రశస్తారిమండలిఁ
కముజేచ్చి యేలడే-కందిపురము,
జేదిమండలముగా-సిగఁజేసి కాళవ,
పతినియ్య కొలుపఁడే, పలచమునకు
శ్రీ రాయగండ గోపాలున రాతిభయంక
రాయపెండార బిరుదాభి-రామునుభయ
రాయగండాంకు ఖండియ-రాయుదిక్క-,
ధరణివిభుఁ బోలరాజుల కరిదిగాదె ?"

ఈ మహారాజునకు కవిసార్వభౌమ బిరుదము గలదు. ఈయనవద్ద పెద్దయామాత్యుఁడను ఆస్థానకవి యుండెను. సిద్ధనామాత్యుఁడను సేనాధిపతి యుండెను. గంగయసాహిణి యను సేనాధిపతి యీతనివద్ద నుండి పిమ్మట కాకతి గణపతిదేవ చక్రవర్తి కడకేగెను. ఈతిక్క-రాజు కాంచీపురమున రాజరాజవాలన 21 వ సఁ॥లో నచటి దేవునకొక గ్రామమును దాన మొనరించెను.[1]

గణపతిదేవుఁడు క్రమముగా నీరాజ్యముపై దండెత్తి కులోత్తుంగ చక్రవర్తి iii ని పట్టుకొని నట్లు యీమధ్య శాసనమొకటి దొరకినది.[2] అందుచేత నీతని చివరకాలములో రాజ్యము కాకతీయ రాజ్యమునకు లోఁబడినట్లు కన్పడుచున్నది. కాంచీపురి వరకు గణపతిదేవుని రాజ్యము నెలకొల్పఁబడెను. ఈ తిరుకాళదేవునివద్ద అల్లుతిరుకాలదేవుడు, అతని తమ్ముడగు విజయాదిత్యుఁడు, ప్రోలిరెడ్డి, మున్నగు ప్రసిద్ధ సేనానులు గూడ నుండిరి.[3] వీరందరాయా కాలములలో జరిగిన యనేక యుద్ధములందు పాల్గొనుచు, చోళసామ్రాజ్యమునే నిలబెట్టుటకు ప్రయత్నించిరి, గాని యిదివరకే బలహీనమైపోయిన యీ రాజ్యమును నిల్పజాలకపోయిరి. కంచి, కాళహస్తి ప్రాంతములలో మూడవ కులోత్తుంగునికిని, మూడవ రాజరాజునకును సామంతులుగాని నెల్లూరు చోడరాజులతో సంబంధములుగల్గిన తిరుకాలత్తిదేవ, శశికుల చలుక్కి-వీరనృసింహయాదవరాజును, సింగపిళ్ళయార్ నరపు వీర రాక్షస యాదవరాజును పాలించుచున్నట్లు వారి శాసనము లనేకము తెలుపుచున్నవి.[4] వీరికాలపు శాసనములు కంచి, కాళహస్తి, తక్కోలము, రామగిరి, తిరుచ్చానూరు, తిరువోరియూరు, సెంజి మున్నగు చోట్ల గలవు. అచట వీరును వీరి బంధువులు ననేక పన్నులను దేవుళ్ళకు దానముగా నొసంగిరి. దీప దానములును, భూదానములును గావించిరి.

ఈ తిక్క-రాజు చివరకు కాంచీపురమును పాండ్యులు గావించిన దండయాత్రలో క్రీ. శ. 1249 ప్రాంతమున జనిపోయినట్లు చరిత్రజ్ఞు లభిప్రాయపడిరి. ఈవంశీకులలో చాల మందికి గండగోపాలబిరుదము గలదు. ఈతని యల్లుడును గూడ దీనిని ధరించెను. ఈ తిక్క-రాజు వైష్ణవభక్తుఁడుగా గన్పడుచున్నాఁడు.

కమ్మనాటిలోను, పాకనాటిలోను కొన్ని

1 No 621 of 1909.
2 J. A. H. C. vol 1. No 1.
3 Nellore Inscriptions. G/77, R/20 & N/16.
4 S. I. I. vol IV nos. 645 & 851.
S. I. I. vol V no. 1379
" vol VIII nos. 371, 480, 85.
No. 165 of 1930, 122 of 1922 & 94 of 1905 & 87 of 22 no. 607 of 1909.

గ్రామముల పాలనమును సాగించుచు, ముఖ్యముగా చాళుక్య చోడ చక్రవర్తుల సేనానాయకులుగా వ్యవహరించిన మరికొందరు చోడ రాజులు గూడ మనకు శాసనములందు గాన వచ్చుచున్నారు. ఇట్టివారిలో శా. శ. 1058 ప్రాంతమున పోతనచోడరాజును,[1] శా. శ. 1078 ప్రాంతమున నాతని కుమారుఁడగు జిక్కదేవచోడుఁడును,[2] కమ్మనాటి యందున్నట్లు కన్పడుచున్నది. కొచ్చెర్లకోట ప్రాంతమున శా. శ 1089 దాపున పంటదేవచోళరాజు,[3] కనిగిరి తాలూకా గూడూరు ప్రాంతమున శా. శ. 1159 దాపున చోడదేవ, చోడ, చిక్కచోడులు యొక్కయు,[4] శా. శ. 1164 లోబయ్యచోడునిపాలనమును,[5] శా. శ 1176 దాపున హరిదేవచోడుని యొక్కయు, అధికారములు గాననగుచున్నవి.[6] ఈ చివరివారు కాకతీయ సామంతులు గావచ్చును. ఇంకను పరారుపల్లి ప్రాంతమున శక 1101 దాపున మల్లవిష్ణువర్ధనుఁడను తెలుఁగుచోడుని యధికారము గన్పడుచున్నది.[7] శక 1117లో విప్పర్ల లోకీర్తిరాజు, మల్లిదేవచోడరాజు, పాలన గన్పడుచున్నది.[8]

కులోత్తుంగుని చివరి కాలములో కమ్మనాడు గణపతిదేవునకు లోబడినను, నెల్లూరు, కంచి ప్రదేశములలోని సామంతులు కొందరింకను అతని పాలనమును గుర్తించక కులోత్తుంగుని యొక్కయు నాతని తర్వాత పాలనకు వచ్చిన మూఁడవ రాజరాజు యొక్కయు, పాలనమే గుర్తించుచు శాసనములు లిఖింప దొడఁగిరి. ఇట్టివారి నణఁచుటకై గణపతిదేవుఁడు యీ తెలుఁగు చోడరాజులలో నిదివరకు పాలనలో లేని మరి రెండు కుటుంబముల వారిని పైకిదీసెను. కందుకూరి ప్రాంతమున నుండిన మల్లదేవుఁ డొకఁడు. ఈతని వంశక్రమ మిట్లున్నది.[9] చోడబల్లికి శ్రీపతియందు జనించిన కవినన్నిచోడునికి సూరరాజును, అతనికిఅనుజ ఘటంకార బిరుదాంకితుఁడగు రాజరాజు, అతనికి చోడమహాదేవివలన గల్గిన మల్లిదేవుఁడు అతనికి మహాదేవివలన జనించిన రెండవ నన్నెచోడుఁడు, అతనికి మల్లిదేవుడు బుట్టెను. ఈతఁడుగాక మరియొకఁడు ఓపిలిసిద్ధి చోడరాజు ii. ఈతనికి "ఉంకణాదిత్య, జగదొబ్బ,గండ కీర్తినారాయణాది బిరుదములు గలవు. ఇవి యన్నియు నాతని పూర్వీకులు ధరించినవే. ఈతని వంశక్రమ మిట్లున్నది.[10] రెండవ కరికాలుని వంశమున చోడబిజ్జనయు, నాతని మనుమఁడుగామల్లిదేవుఁడును, అతనికి సిద్ధిదేవ మల్లిదేవులును, అందుసిద్ధికి సోమేశ్వర, మల్లి

1 N. I. Kn/11.
2 S. I. I. vol No. 153.
3 Nellore Inscription D/38.
4 Ibid Kn/22.
5 No 607 of 1909.
6 Ibid D/28.
7 Andhra Bharati vol 3 No. 12.
8 S. I. I. vol vi No. 587.
9 Nellore Inscriptions. D/24.
10 S. I. I. vol vi No. 206.
11 Ibid No. 628.

దేవులును, సిద్ధితిమ్మరుడగు మల్లిదేవునికి ఓపిలి సిద్ధి,మల్లిదేవులను వారును అందలి మల్లిదేవునకు గౌరి శ్రీ మహాదేవియందు ఓపిలిసిద్ధి ii యుజనించిరి. ఈతఁడు శక 1148 నుండి పాలించుచుండెను. వీరి సాహాయ్యముతో కమ్మనాటిని గణపతిదేవ చక్రవర్తి పరిపాలింపదొడఁగెను. శక 1189 ప్రాంతమున త్రిపురాంతకములో నొక సిద్ధయదేవచోడు పాలనగాన వచ్చును.[1] ఇతఁడు దామలదేవి, పెర్మాండిదేవచోడరాజుల పుత్రుడు.[2]

ఇఁక నెల్లూరు తిక్కరాజు పాలనలోనే గణపతిదేవునికి లోబడుటవల్ల, నాతని తర్వాత రాజ్యమునకు వచ్చిన యతని కుమారుఁడగు మన్మసిద్ధి ii గూడ గణపతిదేవునికి సామంతుఁడుగానే పాలించెను. ఈ మన్మసిద్ధియే తిక్కనసోమయాజిచే నిర్వచనోత్తర రామాయణమును రచింపఁజేసి దానికి కృతి భర్తయయ్యెను ఇతఁడు నెల్లూరు రాజధానిగా పాకనాటిని పాలించెను. ఈతనిపై అక్కన, బయ్యనలను దాయాదులు దండెత్తి రాజ్యమును హరించుటకు ప్రయత్నింపగా తిక్కన సోమయాజిని పంపి గణపతిదేవ చక్రవర్తి సహాయము బొంది వారల నణచినట్లు సిద్ధేశ్వరచరిత్ర వలన దెలియుచున్నది. దీనిని గణపతిదేవుని శాసనమొకటి ధృవపరచుచున్నది.[3] శా.శ. 1164 సంIIలో నిండలి బయ్యచోడుడు త్రిపురాంతక ప్రాంతమును పాలించుచున్నట్లు కనబడుచున్నది. క్రీ. శ. 1249 ప్రాంతమున నీదేశమునకు కొప్పెరుఙ్గఁడను పల్లవరాజును, 1250లో పాండ్యదేశ రాజును దండెత్తి వచ్చి కొంత దేశమాక్రమింపఁగా వారలను చక్రవర్తి సహాయముతో నీతఁడు వారలను వెనుకకుమరల్చెను. ఇతఁడు శా.శ. 1179 సంIIలో కోడూరు గ్రామమును తన తండ్రి పుణ్యమునకై బ్రాహ్మణులకు ధారవోసెను. దీనిని వెలమవారాక్రమింపఁగా మరల దానిని బ్రాహ్మణుల కొసంగినట్లు చేసెను.[4] ఈయన శౌర్యమును గురించి తిక్కన సోమయాజి యిట్లు వర్ణించుచున్నాఁడు.

"మ. ద్రవిడోర్వీపతి గర్వముందు నిమి శౌ
ర్యం బొప్పఁ గర్ణాటక
ర్యవిఘాతంబుకొనర్చి వైరి మనుజేం
ద్రశ్రేణికిం గొంగనా
నవనిం బేర్కొనియున్నయట్టి విజయ
శ్రీధీశ్వరుంగాసిగా
నవిచెంజోళయ మన్మసిద్ధి యని బ్రా
యేటం బ్రగాఢోద్ధతిన్ II"

ఈయనకును కనిగిరిసీమలో అవలపాడున కధికారిగా నుండిన యాదవరాజగు కాటమరాజునకును పశుల మేపు బీళ్ళవిషయమై తగాదాగల్గినపు డీతనివద్ద సేనానిగా నుండిన ఖడ్గ తిక్కన యను బ్రాహ్మణసేనాని చాలపరాక్రమమును జూపి వీరస్వర్గ మందెను. ఈతఁడు గూడ నందు మరణించెనేమో తెలియదు. ఇతనివద్ద అల్లాడినాథుడను ముక్కంటికాడు పల్లవుఁడు శా. శ. 1180 ప్రాంతమున నొక

1,2 No. 175 of 1905.
3 J. A. H. C. vol I part I.
4 580 of 1907.

యధికారిగా నుండెను.[1] ఈ మన్మసిద్ధి తరువాత నతని కుమారుఁడగు ఇమ్మడి తిక్కరాజు నెల్లూరు పాలకుఁడయ్యెను. ఇది శా.శ. 1181 ప్రాంతమైయుండును. ఈసంవత్సరమే యీయన వద్ద నొక సామంతుఁడుగా నుండిన మధుసూదనదేవుఁడను ముక్కంటిపల్లవుఁ డీతని విజయమునకై యొక యగ్రహార మొసంగెను.[2] ఈ యిమ్మడితిక్కరాజు రుద్రమదేవి చక్రవర్తినికి సామంతుఁడుగా గన్పడుచున్నాడు. ఈయన కాలములో శా శ. 1201 సం॥మున వర్తకులు కొందరు కృష్ణాపట్టణమున మన్మసిద్ధేశ్వరాలయమునకు గొన్ని సుంకములు సమర్పించి శాసనము నెలకొల్పియున్నారు.[3] గాని శక 1189 సం॥లో దర్శితాలూకా యీదురల్లిపాడు ప్రాంతములందు సింగయ దేవగడిదేవుని పాలనము గన్పడుచున్నది.[4] ఈతని తర్వాత నెల్లూరునుండి కంచి వరకు గల ప్రాంతమంతయు మనుమగండ గోపాలచోడరాజు శా. శ. 1279 నుండి పాలింపజొచ్చినట్లు కనబడుచున్నది. ఈయన రుద్రమదేవి చక్రవర్తికిని, తర్వాత వచ్చిన వీరప్రతాపరుద్రదేవ చక్రవర్తికిని సామంతుఁడుగా నున్నట్లు కనబడుచున్నది. ఇతడు తన శాసనమునందు "ప్రతాపరుద్రభూప ప్రసాదార్జిత వైభవుఁడ" నని లిఖించియున్నాఁడు.

మనుమగండగోపాలుఁడు కొంతకాలము రుద్రమదేవిచక్రవర్తినికి లోబడక యెదిర్చి చివరకు వీరప్రతాపరుద్రచక్రవర్తిచే జయింపఁబడి యప్పటినుండియు నాతని సామంతుఁడయ్యెనట. ఈయన వైష్ణవ భక్తాగ్రేసరుఁడగుటవల్ల నెల్లూరినందలి శ్రీరంగనాయకస్వామి కనేక దానములిచ్చి శాసనములు వ్రాయించెను. త్రిభువనచక్రవర్తి విజయగండగోపాలుఁడను నీతఁడు కంచిలోను చెంగల్పట్టు ఉత్తరార్కాటు జిల్లాలలోను పాలించెను.

అచట శకవర్షము 1172 నుండియు పాలించెను. ఈతని పాలనమచట 26 సంవత్సరముల వరకు నున్నట్లు అచటి శాసనములు తెలుపుచున్నవి. శా. శ. 1218 సం॥న మనుమగండగోపాలుఁడు ప్రాటూరులో 80 పుట్లభూమిని శంకరాలయమున కొసంగి శాసనము వ్రాయించెను.[5]

పాకనాటిలో శా.శ. 1212 ప్రాంతమున చోడమల్లిదేవుఁడను నాతని పాలనము దర్శితాలూకాయందు గానవచ్చుచున్నది. ఇతఁడు వీరప్రతాప రుద్రదేవుని సామంతులలో నొకఁడు. ఈతఁడు భీమవరములో గోపాలనాథస్వామిని ప్రతాపరుద్రుని పుణ్యమునకై ప్రతిష్ఠించియున్నాఁడు.[6] శా.శ. 1219 ప్రాంతమున నాటికి కమ్మనాటియందుగూడ యీ వీరప్రతాపరుద్రుని సామంతుఁడైన మనుమగండగోపాలరాజు పాలన గన్పడుచున్నది. ఈతఁడు కొల్యదోసలోని చెన్నకేశవస్వామికి గొంత భూమిని దానమిచ్చెను. ఇతఁడు మనుమసిద్ధి చోడుని జ్యేష్ఠకుమారుఁడని, తన తండ్రి యైదుగురుకుమాళ్ళలో మధ్యవాఁడని

1 Nellore Inscription K/61.
2 Ibid K/62.
3 Ibid G/45.
4 Ibid D/14.
5 S. I. I. vol VI No. 650.
6 Nellore Inscription D/6.

యుండు లిఖించెను.[1] ఈతని కాలములో కాంచీపురముపైకి పాండ్యరాజులు దండెత్తిరి. అప్పుడచట కూడ నీతఁడు పాలించుచుండెను. పాండ్యులచే నితఁడు ఓడింపఁబడి, మరల ప్రతాపరుద్రచక్రవర్తి రేచెర్ల దాచానాయనింగారిని, ముప్పిడి నాయనింగారిని సైన్యముతో బంపఁగా, మరల నెదుర్కొని పారఁద్రోలెను. పిమ్మట నీతఁడే యచట పాలించుచు వచ్చెను. ఈతునకు "మహామండలేశ్వర, భుజబలవీర, నిత్యసత్యప్రదాత, సేవణ కటక వేణుకబళన, దావపావకోపమాన, గుర్జి కాంభోనిదున, ద్రవిళ బలవార్థి పరిశోషణ బడబాలన, రాయగండగోపాల, విహితాహితమాన భంగ, రాజవేశ్యభుజంగాది" బిరుదులు గలవు.[2] ఈతఁడు పాలించు కాంచీపురముపైకి యీ పారికేరళ రాజగు రవివర్మ దండెత్తివచ్చెను. ఆయుద్ధములో నితఁడు చనిపోయినట్లు కన్పడుచున్నది. అంతట నచట మానవీరుఁడను యోధుని పాలనకు నియమించి ముప్పిడి నాయఁడు వీరప్రతాప రుద్ర చక్రవర్తి కడకేగెను. కామయ భుప్పనింగారు శక 1244 ప్రాంతమున కందుకూరిని పాలించుచు వీర ప్రతాపచక్రవర్తి సామంతుఁడుగా నుండెను. ఇతఁడు కమ్మనాటి నంతటిని పాలించెను.

వేంగిదేశమున సామంతులుగా నిట్లు తెలుఁగు చోడులు వ్యవహరించు కాలమునందే యీ వంశీకులలోని కొందరు కొడూరు చోడరాజులు పశ్చిమచాళుక్య చక్రవర్తుల సామంతులుగా తెలంగాణములో పాలించుచుండిన నిదర్శనములు లభించుచున్నవి. ఇట్టివారిలో శంకర చోడుఁడు, త్రైలోక్యమల్లుని సామంతుడుగా గంగాపురప్రాంతము పాలించెను. మాడిసిరను గ్రామప్రాంతమున చాళుక్య విక్రమ 8 సం॥లో (క్రీ. శ. 1083) రాజాదిత్య రసచోడుఁడు త్రిభువనమల్లుని సామంతుఁడుగా నుండెను.[4] ఇట్లే నిడుగనీచోడుఁడు, మల్లరసచోడుడు, కందూరి రుద్రయన చోడుఁడు, ఉదయనచోడుఁడు, భీమచోడుఁడు మున్నగువారుండిరి.[5] వీరిలో మొదటి యిర్వురును త్రైలోక్యమల్ల త్రిభువన మల్లసామంతులుగా జెప్పఁబడినారు. రుద్రయనచోడుడు శా.శ. 1047 ప్రాంతమువను, ఉదయన, భీమ చోడులు శ.శ. 1084 ప్రాంతముననను, ఉండిరి. ఉదయచోడుని జయించి యాతని కుమార్తె పద్మావతిని కాకతిప్రతాపరుద్రదేవ చక్రవర్తి పెండ్లాడెను. ఈశాఖవారికి "కోడూర్పురవరేశ్వర, కలంకి పురవరేశ్వర, కాంచీపుర త్రిపుర మాహేశ్వరాది అనేక బిరుదులు గలవు. వీరికి కల్కోడి, కల్పొన్నలు చిహ్నములుగా నుండెను. త్రిభువనమల్లుని సామంతులలో మల్లవరచోడుఁడు మిక్కిలి ప్రసిద్ధిగానుండెను.[6] ఈ తెలుఁగుచోడులు సామంతులుగా ననేక చోట్లకు బోయి వసించుట నేర్పఱొసరి. చక్రకూటమండలమున ధారావర్షునివద్ద చంద్రాదిత్య చోడరాజొక సామంతుఁడుగానుండి వరసూరపట్టణమున నొక తటాకమును

1, 2 } S. I. I. vol IV No. 661.

3 Nellore Inscriptions K/40

4, 5 } తెలంగాణా శాసనములు పుటలు 111,122 & 127 హనుమకొండ శాసనము.

6 ఈతనికి "అనేక సమరసంఘట్టనోపలబ్ధవిజయలక్ష్మీసమాలింగిత విశాలవక్షస్థలం" బిరుదు గలదు.

ప్రతిష్ఠించి, శివాలయము నిర్మించి, వడ్డనాడు లోని యొక గ్రామము నొసంగి పేరొందెను.[1] నీతిశాస్త్రముక్తావళి, సుమతిశతకములు రచించినవాడనబడెడు భద్రభూపాలుఁడొకఁడు గలఁడు.

ఇతఁడు పశ్చిమచాళుక్య చక్రవర్తియగు భువనైకమల్లునికి సామంతుఁడుగానుండి విద్వద్గోష్ఠీవిహారుఁడుగా పేరుగాంచెను. కోడూరు శాఖకు జెందినవారిలో నెరువచోడు లొక శాఖవారు. ఈ కోడూరు శాఖీయులందరును దాసవర్మ సంతతివారు. క్రీ.శ. 1121 సం॥ ప్రాంతమున పశ్చిమచాళుక్య చక్రవర్తియగు త్రిభువనమల్లదేవునికి వంశమునందలి ఎరువతొండరాజు ఎరువప్రాంతము పాలించు సామంతుఁడుగా నుండి అతడు వేంగీదేశమును సంపాదించుటకై వచ్చినపుడు పాల్గొనినట్లు కన్పడుచున్నది. శా. శ. 1043 సం॥లో నీతని భార్యమైలమ ద్రాక్షారామ భీమేశ్వరుని కఖండ దీపదాన మొసగించినది.[2] కాకతి రుద్రమదేవి చక్రవర్తిని కాలములో ఎరువ తొండయరాజు ii, ఎరువ మల్లిదేవ చోడులను వారు ప్రత్యేకులుగా నుండగా, వారి నాము సేనాధిపతులగు అంబదేవుఁడు, గోనగన్నారెడ్డి యనువారు జయించినట్లు తెలియుచున్నది. క్రీ. శ. 1200 ప్రాంతమున నీ వంశములో భీమరాజను నతఁడు ప్రసిద్ధి వహించెను. ఈతనికి "చౌహత్త నారాయణ" బిరుదము గలదట. ఇది యెవరి వల్ల నీయబడెనో తెలియదు. పశ్చిమచాళుక్య చక్రవర్తియే యొసంగెనేమో? భీమనృపాలునకు దామనృపాలుఁడును అతనికి లక్ష్మీదేవి యను భార్యవలన సోమభూపతియు, నాతనికి సూరాంబ యందు గంగాధరుఁడను నామాంతరమును, అరిగండరగండ, రాయవేశ్యాభుజంగాది బిరుదులు గల అనదేవచోడుడును, అతనికి మురుగాంబిక యను భార్యవలన కామభూపతి యనబడు భక్తీశ్వరచోళుడును, అతనికి అన్నదేవచోడుఁడును బుట్టినట్లు అన్నదేవ చోడుని తామ్రశాసనము దెలుపుచున్నది.[3] ఇందలి ఎరువభీముని పరాక్రమమును గురించి యొకశాసనమున నిట్లు చెప్పఁబడినది. ఇతఁడొక్కనాడు వాసరనాడు, చక్రగొట్టము, మన్నెము, వడ్లక్కేలి, వేంగి, కళింగాది మండలములు జయించెనట.[4]

"ఉ. ఎఱువభీమ నీపగతు
రెక్కనికొండలు చంచలాత్ములై
దూఱనియట్టి ఘోరవన
దుర్గములున్ వనితావియోగులై
పాఱని త్రోవలుందినని
పండ్లను నాఁకట గూరలుప్పఁగా
నేఱని కట్లలుంగలవె
యీలవణాంబుధివేష్టితావనిన్."

ఈ రాజ్యమును కాకతీయ గణపతిదేవ చక్రవర్తి జయించి తనరాజ్యములో కలుపుకొని యుండెను. ఈ యెఱువవారు, కాకతీయ వీర ప్రతాపరుద్రుని రాజ్యము క్రీ.శ. 1323 ప్రాంతమున దురుష్కులచే భగ్నపరుపఁబడిన పిమ్మట నేర్పడిన రెడ్డిరాజ్య సామంతులుగా నున్నట్లు కనబడుచున్నది. భక్తీశ్వరచోళుడు క్రీ. శ. 1360 ప్రాంతములో నుండెను. ఇతఁడు వెలమ

1 ఆంధ్రుల చరిత్ర V 2 S. I. I. vol IV No 1216. 3 J. A. H. R. S vol I

4 తాళ్ళప్రొద్దుటూరు శాసనమున నీపద్యము గలదు. "ఉ": పన్నితురంగమంబునకు బక్కెర పెట్టినవార్త వారిచే విన్నభయంబువంగలఁగ వీసర నాడును జక్రగొట్టమున్ మన్నియవడ్లకేలియును (ల-ద్యవ) వేంగి కళింగలాదిగా నిన్నియునొక్కనాండ గెలుచు భీమనృపాలుధాటికిలన్." శాసన పద్యమంజరి, I

వీరుడగు అనపోతానాయుని నాశ్రయించి యాతని సాయములోను, వేదగిరి i సాయములోను అనపోతారెడ్డి మీఁదికిని, కొప్పుల వంశీకుల మీఁదికిని, పోయి గుల్బర్గ పాలకుడగు ఫిరోజిషా గూడా సాయపడగా ఇవరకు 1366 సం॥ ప్రాంతమున శామపురియందొక రాజ్యమును నెలకొల్పుకొనెను. ఈతఁడు మిక్కిలి శూరాగ్రేసరుఁ డనియు, బొగ్గర మున్నగు యవనరాజులను గులపుండివద్ద యువరాజుగా నున్నపుడే జయించెననియు, పాంచభార్లవద్ద గజపతిని, భరణిపాడువద్ద సింగభూపతిని, పెదకొండవద్ద దిబర్‌ఖానును, సూరవరంవద్ద వీరాన్నపోతారెడ్డిని ఓడించెననియు, తురుష్క సాయమున కర్నాటకరాజును గూడ ఓడించెననియు, అత్తిలివద్ద జరగిన యుద్ధములో శత్రువుల నెదిర్చి చివరకు కాటయవేముని సైన్యము శరణు జొచ్చగా పదివేల సైన్యమును రక్షించెననియు, ఉండిరాజుల సాయముతో కాకరపర్తివద్ద జరగినయుద్ధములో కన్నడ సైన్యమును హతమార్చెననియు, కాటయవేమారెడ్డి కుటుంబమును కాపాడెననియు, అనదేవచోడుని శాసనము తెలుపుచున్నది. ఈతని కుమారుఁడగు భీమచోడునకు అనవేమారెడ్డి కుమార్తెనిచ్చి వివాహము గావింపబడెను. ఈతఁడు శైవభక్తుఁడగుటచే నిత్యే మారుమార్లు ధ్యానించువాఁడు. ఇతఁడు పర్వతస్వామికి, త్రిపురాంతకస్వామికి చెరువాడు, అతుకూరు, అముదాలపల్లి యను గ్రామము లొసంగెను. ఈయనభార్య అన్నెమాంబ. భీమరాజె గాక యీతనికి అనదేవచోడుఁడను మఱియొక కుమారుఁ డుండెను. ఈతఁడే తర్వాత రాజయ్యెను. ఈతని కాలములో గూడ రాజ్యము శత్రువశమయ్యెను. ఇది సోదరుఁడగు భీమచోడునితంత్రమువల్లనై యుండునని చరిత్రకారులూహించిరి. ఈతఁడు ఉండిరాజగు శ్రీచక్రవర్తి కుమార్తె ఇరుగాంబికను వివాహమాడి, ఉండిరాజులసాయముతో మరల నితఁడతి ప్రయత్నముతో భక్తీశ్వరుని వలెనే ఫిరోజిషా సాయముతోను వేదగిరి సాయముతోను తిరిగి తన రాజ్యమును నెలకొల్పెను. తర్వాత గూడ యుద్ధములు తగ్గలేదు. కాటయవేముని సైన్యమును కర్నాటక సైన్యమును తారసిల్లినను, వెలమ సైన్యమును, ఫిరోజిషా సైన్యమును యెదుర్కొంటచే నీయన రాజ్యమును హరింపఁ జాలరైరి.

కాలవశమున క్రీ.శ. 1417 సం॥లో మరియొక యుద్ధము జరిగి, అందు విజయనగర దేవరాయలు, అల్లాడరెడ్డులు యెదుర్కొనఁగా ఆకాలమున ఫిరోజషాసైన్యములు లేనందున ఓటమి సంభవించెను. అప్పుడీ అనదేవచోడుఁడు అల్లాడరెడ్డి పక్షమున బోరాడుచుండిన అరియేటి లింగనయను వానితో నెదిర్చి వీరస్వర్గమలంకరించినట్లు శ్రీనాథకవి రచిత భీమేశ్వర పురాణమునుబట్టి యూహింపఁబడు చున్నది. ఈతని కుమారుఁడు వీరభద్ర రాజేమయ్యెనో తెలియదు. ఈతని శా. శ. 1310, 1335 శాసనములు వరుసగా త్రిపురాంతకమునను, పాలకొల్లునను గనబడు చున్నవి. ఈ యెమవంశములో సింగరాజునకును, లక్ష్మీదేవికిని బుట్టిన కేశవరాజొకఁడు గానవచ్చుచున్నాఁడు. ఇతనికి చిలుమూరు గ్రామములో వృత్తియున్నట్లు కనబడు చున్నది. అంకలి భూమిని కొంత అమరావతిలోని అమరేశ్వరునికి దానమిచ్చి శాసనము లిఖించెను.[1] ఈ తెలుగుచోడ

1 S. I. I. vol vi No. 244.

రాజులకు క్రమముగా రెడ్డిప్రభుత్వమున ఆదర తగ్గెను. వారికి పాలనాధికారములు లేకుండ బోయెను. అందుచే క్రీ. శ. 1430 ప్రాంతము నుండి వీరి ప్రసిద్ధత హెచ్చుగా గానవచ్చుట లేదు. కాని యీరాజ్యము తగ్గిన పిమ్మట ఒంగోలుతాలూకాలో శ. క. 1350 ప్రాంతమున గొందరు తెలుగుచోడరాజుల పాలన గానవచ్చుచున్నది. అలమండల తిరుమలరాజు పౌత్రుడును, అన పోతయ చోడరాజ పుత్రుడునగు గంగయచోడరాజు యొక్కయు, ఆ మండల నరసింగయ దేవరాజుకొడుకు వీర అన్నయ భూదేవచోడరాజుయొక్కయు శాసనములు (కనుపర్తి నాగులపాడులు) ఒంగోలుతాలూకాలో గన్పడుచున్నవి.[1] వీరచట పాలించుచువచ్చిరి. వీరికి తెలుగు చోడుల బిరుదులు లేకుండా "త్రిభువనాధి రుద్రుల వెన్ను సంబెట" బిరుదములుగలవు. వీరు విజయనగరసామ్రాజ్య సామంతులుగా పాలించిరేమో నని తలంతును.

"ఈ తెలుగుచోడరాజులు ఘనించుచుండిన ఒరయూరి పురవరాధీశ్వర" యనుబిరుదమును ధరించినట్టియు, నీచోడరాజుల సంతతివారే నని యూహించుటకు వీలుగానున్నట్టియు మరికొందరి పాలనమచట నిచట గనబడుచున్నది. ఇట్టి వారిలో శా. శ. 1207 ప్రాంతమునుండిన గొల్లపూడి కామానాయుడు చిరమనగ్రామమునందును, శా. శ. 1212 ప్రాంతమున బద్యమద్రరాజుకొడుకు బయరాజుపాలనము రాజవోలు నందును, శా.శ. 136 ప్రాంతములో కావలిలో మన్మసిద్ధి తిమ్మయడగు కడనల్లితంగదేవరాజు పాలనమును, వేంగిదేశసరిహద్దులలోనే గన్పడుచున్నవి.[2] ఇంకను ఇతర చోట్లనుండిన యీ వంశీకులను గురించి యీ వ్యాసమున విస్తరించుటలేదు.

విజయనగర సామ్రాజ్య విజృంభణకాలములో నీ తెలుగు చోడవంశములనుండి మట్లవారు, కొండ్రాజువారు, కట్టావారు మిక్కిలి ప్రసిద్ధిజెందిన పాలకులుగానున్నట్లు ఆకాలపు చరిత్రజదివిన వారికి తెలియగలదు. ఇంకను గొందరు గలరు. ఈ తెలుగుచోడులు వారు వారు నివసించిన ప్రదేశములనుబట్టి అచటి గ్రామనామములనింటి పేర్లుగాధరించి యుండిరి. వీరు మొట్టమొదట చాళుక్య, హైహయవంశములవారితోనే బంధుత్వములను గావించి యుండిరి. క్రమముగా వీరు దుర్జయాన్వయులతోను, రెడ్లతోను, దక్షిణదేశపు వెల్లయారులు లేక యాదవరాజులతోను బంధుత్వములు గావించుచు, నంతటను కలిసిపోయినట్లు కనబడుచున్నది. చాళుక్యులు, చోడులు సంబంధములు హెచ్చుగా నొనరించిన పిమ్మట నీశాఖీయులు చాళుక్యులనియు, చోడులనియు బిలువబడుచు తుదకు ఇతరులతో గలసి యదృశ్యులైపోయిరని చెప్పవచ్చును. ఈచాళుక్యచోడరాజులలో చాలమంది జల్లిపల్లి వీరక్షేత్రమున శార్వరి సం॥(క్రీ.శ.1361) వెలమవీరులతో బోరుసల్పి మరణించినట్లు గన్పడుచున్నది.[3] నాటినుండి బహిరంగముగానుండుటకు జంకి రెడ్లలోను కమ్మవారిలోను, యితరులలోను గలిసిపోయి చాళుక్య,

1 Nellore Inscriptions. B/85 & 56.

2 Ibid A/25, 55 K/1 & 13

3 తెలుగోటివారి వంశావళి (Madras University)

చోడనామముల వాడుక తగ్గించినట్లు కనబడుచున్నది. దూరప్రాంతముల వారు మాత్రము మామూలుగా జెప్పుకొనుచుండిరి. విజయనగరరాజ్యమున నుండిన వారిట్టి వారే. చాళుక్యుల నుండియు, చోడులనుండియు యేర్పడిన యనేక గృహనామములు గలవారి పేర్లు వెలుగోటివారి వంశచరిత్ర వివరించుచున్నది. అవి యిట్లున్నవి:– "సాబెలలేక సమ్మెట, మచ్చ, కొండ, చోడ, నందివాడ, తిరుమలరాజు, ఉద్దగిరి, జూటూరు, సాళువ, మాదిరాజు, పతేము, పాలెము, గోవర్ధన, అప్పచి, పెండువ, బోలెపల్లి, కొమ్మలదేవు" మున్నగునవి. ఇంతేగాక శాసనములందును నితర గ్రంథములు ఆరవీటి వంశచరిత్ర, శివయోగ సారములలోను ఈక్రిందిపేర్లుగలవు.

"తోలేటి, నిడదవోలు, అరవీటి, కోనేటి, నంద్యాల, అడపా, ఎ-మంచి, గొల్లవాడ, వెల్మపాటి, సిద్ధిరాజు, మంగలంపాటి, ముదిగొండ, భీమరాజు, గురురాజు, వాలక, సాళువ" మున్నగునవి. ఇవి హెచ్చుగా చాళుక్యులవిగాయున్నవి. లోకలు రికార్డులలో యీ చోడవంశములు కొన్ని యీ క్రింది రీతిని గనుబడుచున్నవి. "పొత్తూరి, కొండూరి, రాచిరాజు, మంచిరాజు, గొట్టికంటి, వంగలి, మాద్రాజు, కాలువబోడి గురురాజు" మున్నగునవి. ఇతరకారణముల వల్లను, నివాసములనుబట్టియు వీరికి ననగా చోడరాజుల సంతతికిని, చాళుక్యులకును యీ క్రిందిపేర్లుగూడ కాలక్రమమున వచ్చినట్లు కనబడుచున్నది.

"సూర్యదేవర, వల్లూరు, నెల్లూరు, కోడూరు, మోపూరు, మాలెంపాడు, కొణిదెన, కంచెర్ల, పొందూరు, నక్కొండ, కందూరు, ఇమ్మడి" మున్నగునవి.

కమ్మవారిలోగల చోడ, సమ్మెట, కోనేరు మచ్చ, ఆలమూరల, సరువ, కొండ, ఎలమంచి, వెలంపాటి, ఇమ్మడి, సూర్యదేవర, కొణిదెన, కోడూరు, కంచెర్ల, కట్టా, మున్నగు గృహనామములు ఈచోడ-చాళుక్యవంశముల శాఖలుగా వారిలో కలిసిపోయినవో స్పష్టపరచుచున్నవి. కమ్మవారి చరిత్రజ్ఞానము. రెడ్లలో నందరు కలసిరో చెప్పజాలము. వేంగీదేశమునందే యీ తెలుగు చోడులు మొదటనుండి వృద్ధిజెంది, యనేక చోట్ల పాలనా భారము వహించి, సేనానాయకులుగా మెలంగుచు, ఆయా కాలపు చక్రవర్తులకు విధేయులై మెలంగుచు, విశ్వాసపాత్రులై యున్నట్లు వీరలచరిత్రము రుజువు పరచుచున్నది. ఇంతేగాక వీరు శైవ, వైష్ణవ మత వ్యాప్తులకై హెచ్చుగా పాటుపడుటయేగాక, సంస్కృతాంధ్ర భాషలను వృద్ధిచేసినట్లు గన్పడుచున్నది. వీరిశాసనములు పెక్కింట సంస్కృతశ్లోకములు, తెలుగు పద్యములును గానబడుచున్నవి. తిక్కనసోమయాజి వంటి కవీశ్వరులను పోషించుటవల్లనే వీరికి తెలుగు భాషపైగల యభిమానము తెలియగలదు. వీరు ఆంధ్రదేశస్థులమనియు, ఆంధ్రులమనియు దలంచి ఆంధ్రభాష నుద్ధరించుటకై పూనుకొన్నట్లు కనబడును. ఆంధ్రులలోనే వీరు చివరవరకు లీనమైపోయిరి. మచ్చునకు వీరి శాసనములలోని కొన్ని పద్యము లుదాహరింతును. శక. 10‌7 నాటి త్రిభువనమల్ల చోడుని శాసనమందలి పద్యము. (శాసన పద్యమంజరి 1)

"చ. త్రిభువనగీతకీర్తి నరదేవ
శిఖామణి గామధారుణీ
ప్రభుతనయుండు మండలిక
భర్గుఁడు భార్గపదాబ్జ షట్పదుం
డభినవరాముఁడర్యమ కులాగ్రణి
గుండియప్రాఁడి భక్తితోఁ
ద్రిభువనమల్ల దేవుఁడు ప్రతీతిగ
శంభునకిచ్చెఁ బేర్మితోన్."

శ.క. 1146 నాటి ఓపిలిసిద్ధిశాసనములోని.
(S. I. I. Vol VI No. 628 & శాసన పద్యమంజరి I.)

"చ. అతనికిబుట్టి రొప్ప మధురాంతక
పొత్తపి చోడసిద్ధిభూ
పతియును మల్లిదేవుఁడును
బాహుపరాక్రమవిక్రమక్రమన్
నతనరనాథ బాలకదరాస్తిర
పాదసరోజవైభవా
వితత సముద్రకాంచిపరివేష్టిత
భూపరి రక్షణక్రమముల్."

"చ. భూపదిలీపుఁడై పరఁగు
పొత్తపిసిద్ధని తమ్మమల్లధా
త్రీపతికిన్ సమస్తజగతీపతికి
న్సుతు లుద్భవించిరా
శాపరిపూర్ణ కీర్తులు భుజా
బలవంతులునైన తొంటియ
య్యోపిలిసిద్ధియున్ గుల
సముద్ధరణుండగు మల్లిదేవుఁడున్."

నన్నెచోడుని మంత్రియగు అన్నమంత్రి శాసనమునందలిది. (శాసనపద్యమంజరి I)

"చ. గడుసరిలోభి యర్థమవి
కన్నపుఁగానికిబందికానికిన్
బుడమికి నన్యకాంతలకు
భూపతికింజను మంత్రియన్ననిన్
బడసినయర్థమిష్టులకు
బంధుజనాళికి దీనకోటికిన్
గుడులకు వారిసత్రములకుం
జను శుద్ధచరిత్రపాత్రమై."

మచ్చునకై కొన్ని సంస్కృత శ్లోకములు శక 1219 నాటి మన్మగండ గోపాలుని శాసనము లోనివి.

శ్లో॥ శ్రీమత్కౌస్తుభ లాంఛనోవి జయతేదేవః పురాణోహరి
స్తన్నాభీసరసీరుహోదరజ నిర్వ్యాజ్యంవిధాతాసృజత్
తస్మిన్నూర్యసుధాంశు వంశజనకా భూపాళదా
... ...
తత్కృపాణఖండిత రిపుక్ష్మాపాల దోర్మస్తకః ॥—

శ్లో॥ నల్లె సిద్ధిక్షమానాథాత్తేపామ్మద్వయ జన్మనః
వంశమండన మాణిక్యం ప్రసూతం సుతపంచకం॥ ౨

శ్లో॥ యేనదానగుణాద్యేన శౌర్యోత్త్యేక శాలినా
న్యక్కృతం సురభూజానాంపాండవానాంచపంచకం॥ 3

శ్లో॥ తత్రాగ్రజస్సుతో మన్మగండ గోపాళ భూపతిః।
ప్రతాపరుద్రభూపస్య ప్రసాదార్జిత వైభవః ॥ ౪
(S. I, I. vol iv No 661.)

ఆకాలపు వచనశైలి గూడ కొన్నిచోట్ల పద్యశైలిని మితిమీరుచున్నది. కొన్నిచోట్ల పద్యముల నడకనే వచనములు వ్రాయించిరి. గ్రంథవిస్తరభీతిచేత వాని నన్నిటి నుదాహరింప మానితిని. మరియొక శ్లోకము త్రిభువన మల్లదేవచోడుని ప్రెగడ అన్నయ ప్రెగడ భార శాసనములోనిది.

శ్లో॥ శాకాబ్దేశశి శైల దిక్పరిమితేసౌమ్యాయనే సుస్థిరం
దీపం స్వస్యకులస్య దీపక ఇతి ప్రఖ్యాపిసాతః కితే
ద్రాక్షారామ నివాసినే భగవతే భీమేశ్వరాయోజ్వలం
ప్రాదాన్నిత్యమఖణ్డత ప్రథమినజ్యోతిర్గణోందు ధ్రువం।

ఇది ద్రాక్షారామ భీమేశ్వరాలయము నందలిది, శా. శ. 1071 నాటిది.

(S. I. I. vol iv No 1057

ఈ తెలుంగుచోడుల పాలనలో రాజకీయా ధికారము వహించిన వారిలో "రాచనాయకు లులేక రాచకొడుకులు" (Royal officers) నూంక నాయకులు, మండడ్లు, దేసట్లు, అధ్య, క్షులు, ప్రెగడలులేక మంత్రులు, గ్రామశాస నులు, మండలేశ్వరులు, దండనాయకులు మున్నగువారుండి పరిపాలనా కార్యములు నిర్వహించుచుండిరి. ఒక్కొక్క గ్రామము ఒకే యూనిటుగా నున్నట్లు కనబడును. అవ సరమైనపుడెల్లను, గ్రామమందలి భూములను విడదీసి దేవాలయములకు, బ్రాహ్మణులకు దానములీయ బడుచుండెను. బ్రాహ్మణుల కిచ్చిన భూదానములు చాల తక్కువగానే యుండెను. ఇవి సామాన్యముగా చక్రవర్తు లును వారిముఖ్యోద్యోగులును మాత్రమే యిచ్చుచున్నట్లు కనబడును.



ఇక్ష్వాకు రాజులక్రింద వేంగిరాజ్యము

[illegible] 400 300 [illegible]

కొ॥ భావయ్య చౌదరి.

నయసేనాచార్యుడు వ్రాసిన ధర్మామృత మను కన్నడ భాషా గ్రంథమునందు [illegible] వేంగీదేశ చరిత్ర క్రీస్తుపూర్వము [illegible] శతాబ్దముల వరకు గ్రహింపవచ్చును.

వాసుపూజ్య తీర్థంకరుని [illegible] దేశమును చంపాపురము రాజధానిగా ఇక్ష్వాకు వంశీకుడగు యశోధర మహారాజు పాలించుచుండెను. ఈతడు [illegible] [illegible] వెంగలి [illegible], పాండ్య, చేర, దేశములవరకు జయించెను. వేంగీ దేశమును కూడ జయించి, యచట ప్రతీపాల పురమను రాజధాని నేర్పరచెను. అచటనే తాను నివసించి పాలించెను. ఈ పురమునకు [illegible]. ఈతడు [illegible] రాజ్యమును కుమారునకు [illegible] కేగదలంచగా, [illegible] మునకేగగోరి, రాజ్యమును [illegible].

చివరకు ఆతని [illegible] ప్రియబలుడు [illegible]. [illegible] అంతట [illegible] [illegible] మొనరింప [illegible].

ప్రియబలుడు [illegible] చనిపోయెను. అతని మంత్రియగు [illegible] డారాజున కుత్తరక్రియలు రహస్యముగా జరిపించి, మెల్లగా శ్రీధరాచార్యుడను రాజు అన్నవాసులోయి వేంగీదేశము [illegible] దర్శించి పొమ్మని ప్రజ లత్యంత కుతూహలముతో వేచియున్నారని చెప్పి, యొప్పించి తోడి తెచ్చెను. శ్రీధరాచార్యులు వేంగిదేశమునకు రాగానే తమ్ముడు చనిపోవుటయు, వేంగీ రాజ్యము దిక్కులేనిదగుటయు దెలుసుకొనెను. [illegible] నాతడు సంచారమును, రాజ్యభారమును వహింపక తప్పదయ్యెను. కొంత కాలమిట్లు జరిగిగా, నాతనికొక కుమారుడు కలైను. ఆతనికి గండవ యశోధరుడని పేరు [illegible]. ఆతడు పెద్దవాడగు వరకు నుండి, అతనికి పట్టముగట్టి శ్రీధరాచార్యుడు మరల [illegible] గొనెను. ఆతడు తప [illegible] శ్రీ[illegible] [illegible]

ఈ శ్రీధరుని [illegible] [illegible] స్థలమును [illegible] [illegible] లో నున్నది.

గండవ యశోధరుడు పాలించి కొంత కాలమున కావంశములో ధనదుడను రాజు జనించెను. భట్టిప్రోలు [illegible] పములోని [illegible] సములందు [illegible] డిన కుబేరక రాజీతడే కావచ్చును. ఈతని పేరిటనే గాపోలు వెల నాటిచోడ రాజుల రాజధానియగు ధనదుపురము (నేటి చందవోలు) నిర్మింప బడి

యుండును. ఈ ధనదుడు ఘనముగనిస్తూచే కాని ఇతడు సార్థమహస్సుడను సంఘశ్రీ కుమార్తె కమలశ్రీని జూచి మోహించి వివాహమాడెనట. సంఘశ్రీ తానుగూడ ధనదునిమాట కోరెదని యొప్పుకొని, చివరకు మాటదప్పి తిరస్కరించెనట. ఆతని కన్నులందుచే దేవతలచే పెరికివేయబడగా, నతడు క్రమముగా జనిపోయెనట. ధనద మహారాజునకు ఇంద్రగుప్తుడనే కుమారుడు జనించెను. ధనదుని తర్వాత ఇంద్రగుప్తుడే వేంగిరాజ్యమును పాలించెను.

వేంగిరాజ్యము పాలించిన యీ యిక్ష్వాకు వంశీకు లేకాలమువారో, వారు నిర్మించుకొనిన రాజధాని యేదియో విచారించ దగియున్నది. వీరి రాజధాని గుంటూరుజిల్లాలోని భట్టిప్రోలని కొందరనుచున్నారు. అచటనే కుబేరక రాజు శాసనము దొరకుటవల్ల నట్లనుచున్నారు. అచటి బౌద్ధ సంఘములో కుబేరకు డొకసభ్యుడుగా నుండెను. వేంగిరాజ్యమునకు ప్రాచీనకాలమునుండి రాజధాని ఏలూరువద్ద గల పెదవేగి ప్రాంతమేగాని యన్యము కాదు. అందుచే నింత చాల దూరములో రాజధానిని పెట్టుట నమ్ముటకు వీలులేనిదిగా నున్నది. ఇదిగాక శకకర్తయైన విక్రమార్కుని మంత్రియగు భట్టి పేరున నిర్మింపబడిన భట్టిప్రోలునకు పూర్వము ప్రతీపాలపురమను పేరున్నట్లు అచటి శాసనముల వల్ల తెలియుటలేదు-ఏలూరువద్దగల పెదపాడు అను గ్రామమువద్ద మొదట నీరాజధాని పెట్టబడెనేమోయని నాయూహ. వేంగీరాజధానినీ యిక్ష్వాకులు మొదట జయించినపుడు, ఆ ప్రాంతము దగ్గరనే మరల రాజధాని నుంచిరేమోయనితోచుచున్నది. కాని మొత్తముమీద వీరు ఆంధ్రదేశమంతటిని పాలించి యుండరు.

బౌద్ధ జైన మతములు రెండును ప్రబలముగా నున్నపుడే యీ వంశీకుల పాలన జరిగెనని చెప్పబడినందునను, ఆంధ్రరాజుల పాలనకు పూర్వమే యిది జరిగినట్లు కనబడుచున్నందునను, యీ వంశీకుల పాలనము నాడాపు క్రీస్తుపూర్వము 4 వ శతాబ్దినుండి 3 వ శతాబ్ది చివరివరకు జరిగియుండవచ్చునని తోచుచున్నది. కుబేరక రాజు అశోకచక్రవర్తి కాలమువాడై యుండును. ఈ విషయములింకను పరిశోధనీయములే గాని, కేవలము కథా మాత్రముగా త్రోసివేయ జాలము.

వేఁగి క్షేత్రము.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఏ రాజు పంచెనో యిచట శౌర్యపు పాయసమ్ములు నాగుల చవితినాళ్ళ
ఏ యెఱ్ఱ సంజలో నేఁచి పల్లవరాజరమణులు కాళ్ళఁ బారాణు లిడిరో,
చిత్రరథస్వామి శ్రీగణోత్సవములోఁ దెలుగు పిల్లలు కత్తి త్రిప్పిరెపుడొ
ఏ రెండు జాముల యినుని వేడిమి వచ్చి కలసి పోయెనొ త్రిలింగ ప్రభువుల,

నాఁగచ్ఛ్రియసంబులై యలరుతొంటి
వేంగిరాజుల పాద పవిత్రచిహ్న
గర్భిత మ్మైన యీ భూమిఖండమందు
స్రసువులు జాఱ్చి జీవచ్ఛవాంధ్రజనులు.

ఇంక వేఁగీశుల పాదచిహ్నములు లేవే! లేవుపో! భావనా
స్ఫుటమూర్తిత్వము నెంచఁ బొందవు నెదో పూర్వాహ్ణదుష్కాలపుం
ఘటికల్ గర్భమునం దిముడ్చుకొనియెం గాబోలు నీపల్లెచో
టట లోకామృతదివ్యదర్శనము కే యాభోగ మేలాటిదో.

నీయాత్ముల ప్రభావ మహనీయత వేఁగిపురాధిరాజమా!
ఆయతధర్మమూర్తులు మహాత్ములు వారలు బ్రహ్మలోకగో
పాయిత యాంధ్రపల్లవనృపాలురపాలంకృతి వ్యాఘ్రగర్జగా
నై యరిలోకభీకర మహాద్భుత శౌర్యసాకృతిం జనెన్.

ఈ నాపదార్పితక్షోణి నేరాజు ధర్మాసనంబుండి సచ్ఛ్రుత్యర్థమనెనో
ఈ నాదృగావృతంబైన భూములలోన నేశౌర్యధనులు శిక్షింపఁబడిరో
ఈ నాశరీరమం దినతళించిన గాలి యెంత పౌరాతన్య మెంచుకొనెనో
ఈ నాతనూపూర్ణ మైన యాకాశమ్ము నే క్రతుధ్వనులు శబ్దించినదియొ

అస్మదజ్ఞాతపూర్వదివ్యత్వ మొప్ప
నీవునీతావనీఖండ మిచట నిలచి
యస్వతంత్రత దొరలు నా యాంధ్రశక్తి
నన్నుఁ గంపింపఁ జేయుచున్నది భృశమ్ము.

వేంగీసంచిక

వేఁగిరాజ్యపు పల్లెవీధుల చెఱుకుగుళ్ళ దిడ్డులఁ గవ్వించు నేరుపులు తెలిసి
ఎగురుగోడీబిళ్ళసాగినులో దిసశిరసుల బంతులాడు శిశువులకు డాసి
చెక్కాడి యుప్పుతెచ్చిననాఁడె శాత్రవ వ్యూహముల్ పగిలించు . కొండపుగలచి
కోటకొమ్మలచ్చిలో కోటగోడల కుప్పబ్రాకి లంఘించు చంక్రమణ మెక్కగి

తెనుఁగుఁ [illegible] [illegible] యుందు
[illegible] [illegible] మున్న శౌర్య
రస మొడిచి యు [illegible] [illegible]
కోయని కూ [illegible] పోయును గట.

శిలవోలెఁ గదలంగ లేక హృదయ [illegible] సగా [illegible]
ఖిల చైతన్యుడవై [illegible] వెం [illegible] సాగా
ధల రోహించుచు నాంధ్రపల్లవ [illegible] శ్రీయశ [illegible] స్తంభముల్
బలె నిల్చుంటిని యీ పవిత్ర [illegible] గీగతిఁ.

ఏదివ్యపూరుషు లీశాద్వ్యాంగూర శేఖరమ్ముల శిఖించిరో! యువెల్ల
ఈ వాయువీదిలో నేయప్సరస్స [illegible] గీతిస [illegible] ంబు
ఏదివ్యశిల్పి గీరోకస్తకుహారాన వ్రాసిరో దివ్యశిల్ప [illegible] లిన్ని
ఈ పథాంతరమునందే పురాణమునీంద్రసంత [illegible] ప్రశంసలు పొనర్చి

ఎటఁ గవిస [illegible] వ నృపచరితలె
వ్రా [illegible] వాడ [illegible] యుపన్య
[illegible] చె [illegible]
నీయతీ [illegible] నా [illegible] ల [illegible]!

ఈపొంగా లెంతసేనెక్కి [illegible] ంచె వ్రయ్య సముద్రగుప్తు డదలె
ఈనేల పావిత్ర్యమెంత కుంభించెనో చిత్ర [illegible] స్వామి సేవలుకొని
ఇట పల్లవులరాచమొలనాగ దేవతమ్ములు చేరిరో లచ్చి నిలుకడ వడె
ఈకాశ్యపీఖండ మేశరజ్యోత్స్నలో పాలకించెనో కీర్తి తెలుపు లూరె

ఇట నెచట త్రవ్వినను [illegible] సట యది
యెంత శ్రీయో! మదెంత రాజ్యేందిరగు [illegible] ప
దానతనఖాగ్రపాతసర్వన్ని ధాన
మైన యీచోటనువభోగ్య మయ్యె నేడు.

వేంగి రాజ్యము (1000–1500 క్రీ. శ.)

[illegible] ఎం.ఎ. ఎం.లిట్, [illegible]

తూర్పు చాళుక్యులు వేంగి రాజధానిగ ఆంధ్రదేశమును పాలించిరి; గాన మన దేశమునకు వేంగినాడు, వేంగి విషయము, వేంగి రాజ్యము, దేశము, వేంగి 16000, వేంగి 14000-అను పేర్లు శాసనములందు, వాఙ్మయమునందును గానగును. రాజుల పరాక్రమమును బట్టి వేంగి సరిహద్దులు ఆయా కాలములందు మారినవి. ఆంధ్రదేశమునందలి బ్రాహ్మణులలో నొక శాఖవారు వేంగినాటి బ్రాహ్మణులు.

11 వ శతాబ్ది ప్రారంభమున దక్షిణదేశమున కళింగమును తూర్పుగాంగులును, పశ్చిమ రాజ్యమును కల్యాణి చాళుక్యులును, తమిళ దేశమును చోళులును, తెలుగు దేశమును వేంగి చాళుక్యులును పాలించుచుండిరి. తూర్పు చాళుక్యవంశము కాలక్రమమున బలహీనము గాజొచ్చెను. బంధువులగు చోళులు ఈ చాళుక్యులకు తోడు నీడగ నుండిరి. వీరికి గల ప్రబలమైన శత్రువులు పశ్చిమ చాళుక్యులు, తూర్పుగాంగులు. వారి యాశయమునకు సముద్రమువచ్చి నఘము, సస్యశ్యామలమగు వేంగి రాజ్యమును జయించి వశము చేసికొనుటయే. కాని అట్లు జరుగలేదు.

క్రీ.శ. 1070 సం॥లో తూర్పు చాళుక్య చోళరాజ్యముల రెంటికిని ఉభయవంశజుడైన రాజేంద్రుడు రాజయ్యెను. ఇతడు కులోత్తుంగ నామము ధరించి చోళరాజధాని నుండియే పాలింప మొదలిడి చాళుక్య-చోళ వంశమునకు మూలపురుషు డయ్యెను. ఈ వంశీకులు (దాదాపు) రెండువందల యేండ్లు రాజ్యపాలన చేసిరి. కులోత్తుంగ దేవుని కాలమునుండి వేంగి రాజ్యము చోళసామ్రాజ్యములో నొక రాష్ట్రముగ నుండెను. కులోత్తుంగుని పుత్రులు ఒకరి యనంతరము ఒకరు వేంగిలో రాజ ప్రతినిధులుగ నుండిరి. రాజరాజ ముమ్మడి చోడుడు క్రీ.శ. 1076 నుండి 1078 వరకును, వీర చోడుడు 1078-79 నుండి 1084 వరకును, రాజరాజ చోడగంగడు 1084 సం॥ నుండి 1089 వరకును, మరల వీర చోడుడు 1089 నుండి 1118 సం॥ వరకును వేంగిని చోళుల తరఫున పాలించిరి. వీరి సుహృదాధిపత్యము క్రింద వెలనాటి చోళులు క్రమముగ ప్రాముఖ్యతకు వచ్చి చందవోలు రాజధానిగ పాలింపజొచ్చిరి. వెలనాటి గొంకరాజు (1) 1076-77 నుండి 1106-7 వరకు వేంగి మండలమును పాలించెను.

ఈ కాలమున పశ్చిమ చాళుక్య రాజ్యమును ఆరవ విక్రమాదిత్యుడు (2) (1076-1128) పాలించుచుండెను. ఇతడు త్రిభువనమల్ల బిరుదము వహించి తన పాలనారంభ కాలము నుండి చాళుక్య విక్రమ శకమును ప్రారంభించెను. ఇతడు వేంగిలో తన ప్రాబల్యమును.

1. K. A. Nilakantha Sastri : The Cholas Vol II P. P. 31-32.
2. Bombay Gazetteer II-I P 447.

జూప మనోనిశ్చయుడై యుండెను. కళింగమును 1076 శేక 78 నుండి 1148 వరకు త్రికళింగాధిపతి బిరుదాంకితుడగు అనంత వర్మ చోడ గంగడు పాలించెను. ఇతడు తనరాజ్యమును వేంగి మండలములోనికి వ్యాపింపజేయ నాశపడుచుండెను. క్రీ.శ. 1093 లో చోళులు వేంగి మీదుగ కళింగముపై దండెత్తిగెల్చిరి. ఈ ప్రధమ కళింగ సంగరములో చోళుల పక్షమున ఆంధ్రదేశమందలి సామంతరాజులందరు పాల్గొని, కొన్ని విజయములను తమ తమ శాసనములలో చెప్పుకొనిరి. వెల్నాటి చోడరాజు వీరిలో నొకడు.

పండ్రెండవ శతాబ్దము ప్రారంభమున వేంగిలో వెల్నాటిచోడుడు (3)(1107-1137) రాజ్యపాలన సేయుచుండెను. పశ్చిమ చాళుక్యులు తెలుగునాటిలోనికి చొచ్చుకొని వచ్చుచుండిరి. వీరిదండనాథులు కొన్ని భాగములను జయించి పాలింపసాగిరి. తూర్పుగాంగులు ద్రాక్షారామమువరకు దండయాత్రలు సల్పి తిరిగి పోవుచుండిరి. క్రీ.శ. 1110 ప్రాంతమున రెండవ కళింగ యుద్ధమును సల్పించిన చోళులు విజయము గాంచిరి. అందు చోళుల పక్షమున పోరినవారిలో కోటభీమరాజు గలడు. ఈ యుద్ధ సందర్భమున మహామోదుడు, సరోనాధ బిరుదాంకితుడగు కొలనిభీమరాజ ఓడింపబడెను. ఈ విజయము చోళ, పాండ్య శాసనములందును ప్రశంసింప బడినది. ఈ కళింగ విజయము పశ్చిమ చాళుక్యులు వేంగి రాజకీయములలో కలుగజేసికొన కుండుట కొక కారణమే.

క్రీ. శ. 1118 లో చోళసింహాసన మధిష్ఠించుటకై వీర చోడుడు వేంగిని వీడెను. అందువల్ల చాళుక్యులకు, గాంగులకును వేంగిలోనికి వచ్చుటకు ధైర్యము వచ్చెను. వేంగిలో చోళుల శాసనములు తగ్గెను. సామంతరాజులును తమ శాసనములలో చోళచక్రవర్తుల రాజ్య సంవత్సరముల చేర్కొనుట తగ్గెను. పశ్చిమ చాళుక్యుల శాసనములు అధికమయ్యెను. సామంతుల శాసనములలో చాళుక్య విక్రమశకము తరచుగ గన్పడును. కావున సామంత రాజుల వినయ విధేయతలు చోళులనుండి మరల చాళుక్యులవైపు మొగ్గజొచ్చెను. ద్రాక్షారామ ప్రాంతముల శాసనములు చాళుక్య విక్రమ శకము 45 నుండి 48 వరకు ఎక్కువగ గలవు. 1118 నాటికి అనంతపాల దండనాయకుడు వేంగి 14000 ను పాలించుచున్నట్లు శాసనములు 4 గలవు. త్రిపురాంతక శాసనములనుండి చా.వి. సం॥ 51 లో గోవిందదండనాయకుడు కొండపల్లి 300 పాలించుచున్నట్లుగల గలవు. 5 చాలుక్య శాసనములు చా.వి. సం॥ 58 వరకును, ద్రాక్షారామములో భూలోకమల్ల సోమేశ్వరుని (1128-38) రాజ్యకాలపువిగలవు.

3. R. D. Banerji : History of Orissa, part I, P. 292.
4. 819 of 1922. 5. 258 of 1905.

1127 ప్రాంతమున వేంగినాటిలో చోళుల యధికారము నెలకొల్పబడెను. ఈ కాలమున చోళరాజు రాజ్య సంవత్సరము లధికమగుట యే యిందులకు తార్కాణము. విక్రమాదిత్యుడు గతించినందున చాళుక్యుల ప్రభ ఆంధ్ర దేశమున తగ్గను. వెలనాటి గొంకరాజు (II) (1137-68) తెలుగునాటిని ప్రత్యేకాయమానముగ పాలింపజొచ్చెను. 1132 ప్రాంతమున గోదావరి గొయ్స్డిన చాళుక్యులకు చోళులకు జరిగిన యుద్ధములో చాళుక్యులు ఓటమిగాంచిరి. 6 కులోత్తుంగుడు (II), గొంకరాజు యుద్ధభూమి యందుండిరి. ఇంతటితో చాళుక్యుల ప్రాముఖ్యత తెలుగునాటిలో క్షీణించెను. కొన్ని శాసనాధారములనుబట్టి గొంకరాజు (II) అనంతవర్మ మంత్రులను ఓడించినట్లు చెప్పవలసియున్నది. [illegible] దేశముపై దండయాత్రలు సల్పుచున్న కాకతి ప్రోలుని, గొంకరాజు ఓడించెను. యువరాజ చోడరాజు 'కాకతిప్రోల విభాళ' బిరుదు వహించెను. 7 విక్రమాదిత్య, అనంతవర్మల అస్తమయముతో ఆ రెండు వంశములనుండి వీడిన తెలుగు రాజ్యము పకు తగ్గను. వెలనాటి రాజులు ఇంతటినుండి చోళ సామ్రాజ్యము క్రింద చాలవరకు స్వతంత్రముగ వేంగిని పాలింపజొచ్చిరి.

వెలనాటి చోడరాజు (II) (1163-1180) కల్యాణి రాజ్యముపై దండెత్తి గెల్చెను. 8 ఓటమినొందిన రాజు చాళుక్యజగదేకమల్లుడో లేక కళచురిబిజ్జలుడో సరిగా తెలియదు. చోడరాజు చోళుల ప్రాపు ననుభవించెనను టకు రాజరాజు (II) రాజ్య సం॥ల పేర్కొను అతని శిలా, తామ్రశాసనములే దృష్టాంతము. అవసాన దశయందు చోడరాజు కళచురి రాజుల చేతులలో అపజయము పొందెను. కళచురి మంత్రి కావన, కళచురి రాజ్య సముద్ధరణబిరుదాంకితుడు ఈవిజయమునుగొనెను.9 క్రీ. శ. 1163 ప్రాంతమున కళింగముపై దండెత్తి గెల్చెను. 10 1170 ప్రాంతమున యువరాజ గొంకకు క్రొచ్చెరువు సమీపమున 30,000 కర్నాట గుర్రపుదళమును ఓడించెను. అప్పటి కర్నాటాధిపతి హొయసాల నృసింహుడు (I). కాన వెలనాటి విజయము హొయసలులపైననే.

గొంకరాజు (III) కొలదికాలమే (1181-86) పాలించెను. పృథ్వీశ్వరుడు (1186-1210) వెలనాటి నాయకులలో చివరిరాజు. మూడవ కులోత్తుంగుడు బలాఢ్యులైన చోళచక్రవర్తులలో చివరివాడు. 12 వ శ. చివరిభాగమున నెల్లూరు ప్రాంతముల తెలుగు చోళులు బాగుగ విజృంభింపసాగిరి. 1198 లో గణపతిదేవుడు ఓరుగల్లు సింహాసన మధిష్ఠించెను. ఇతడు కాకతీయ రాజులందరిలోను మేటి.

6. Inscriptions of Velanandu Kings.
7. Nos 224, 351 of 1893 : S. I. I. IV Nos 117, 1164, 1242.
8. 257 of 1893 : S. I. I. IV No 1113
9. Mysore Gazetteer II-II P. 896 10. C.P. 23 of 1926-27. Keyurabahucharitra I-128.

13 వ శ. ప్రారంభమున కాకతి గణపతి వెల్నాటిపై దండెత్తి పృథ్వీశ్వరునిచే ఓడింప బడెను. మరల 1212 ప్రాంతమున దండయాత్ర సల్పి వెల్నాటి దేశమును వశముచేసికొనెను. కృష్ణాముఖద్వారమందలి దీవులనుగెల్చి జయప నాయకుని అధిపతిగజేసి, అతని చెల్లెండ్రు నిర్భూరను పెండ్లిగూడెను. 11 ఈ కాలపు కాకతీయ శాసనములు తెనుగుదేశ మంతటను, దక్షిణదేశమునందును గలవు. కుడిమెట్ట రాజధానిగ నాటి రాజ్యమును పాలించుచున్న చాగి పోతను(II), గణపయలు, కాకతీయ సేనాధిపతి సోమయ సాహిణి తమ శాసనములలో జేర్కొనియున్నారు. కాకతిగణపతి కోట నతవాడి రాజులతో సంబంధములు కలిపి కొనెను. 1244 లో ఈ చక్రవర్తి మోటుపల్లి అభయ శాసనము 12 నాపాదాభివృద్ధికై వేయించెను. 1249 లో అతని శాసనములు కాంచీపురము, గుంటూరు, కర్నూలు మండలములందును, 1254 లో కృష్ణామండలము నందును గలవు. తుదకు 1260 లో అతని 62 వ రాజ్య సంవత్సరమున, గుంటూరు, కర్నూలుల వరకును పాలించుచుండెను.

అక్కన, బయ్యనలు మనుమసిద్ధి రాజును తరిమి, నెల్లూరు రాజ్యమును వశము చేసికొన్నపుడు, మనుమసిద్ధి తనను తన రాజ్యమున ప్రతిష్ఠింపగోరుచు తిక్కన సోమయాజిని గణపతియొద్దకు బంపెను. గణపతి వెంటనే బయలుదేరి శత్రువుల నోడించి మనుమసిద్ధికి నెల్లూరు రాజ్యమును ఇచ్చెను. ఈ దిగ్విజయము నాయుని పల్లి శాసనము 13 నందును, తత్సమకాలపు సోమదేవ రాజీయము, ప్రతాపచరిత్రములందును ప్రశంసింపబడినది. ఈ గెలుపు 1249 తర్వాతను 1254 కు ముందును జరిగి యుండి యుండును. ఈ సందర్భమున ఇతడు కోట రాజ్యమును జయించెను. గణపతిని జేర్కొను ఏకైక కోటశాసనము 1254 నాటిది వెల్లూరుపాలెములో గలదు. 14

గణపతి యనంతరము కాకతీయ సింహాసన మధిష్ఠించిన రుద్రమదేవి శాసనములందు రుద్రదేవ మహారాజనియే చెప్పబడియున్నది. ఆంధ్ర దేశ మంతయు నామె యేలుబడిలో బడి యుండెను. 1267 నాటి ఒక శాసనములో ఈ రుద్రమదేవి రాయగజకేసరి మహారాజు అని పేర్కొనబడి యున్నది. 15 యనమదల కోట రాజ్యమును పాలించిన గణపమదేవి (1251-64) రుద్రమ సమకాలికయే. ఈమె కాలమున కోలను రాజ్యము ఋంగులూరి వంశీకులచే జయింప బడెను. ఇందులూరి అన్నయదేవాదులు కాకతీయులకు సామంతులు, బంధువులు. రుద్రమ సామంతులలో తెల్గుయాదవులు, గోనరాజులు, కాయస్థులుగలరు. దక్షిణదేశమున చోళ సామ్రాజ్యమంతరించి పాండ్య

11. Epigraptia Indica V No 17: VI No. 15. S.I.I. VI No, 2 14
12. „ „ XII P. 118.
13. Journal of Andhra History and Culture I, P 27, No 2.
14. 564 of 1925, 15. M. U. Insc. Vol III P. 1135.

రాజ్యము విజృంభింప [illegible]చ్చెను. వేంగి చాళుక్యులును కాకతీయులతో సంబంధము గల్గియుండిరి. 16 రుద్రమ భర్త వీరభద్రుడు వేంగిచాళుక్యుడే. భర్తతో కూడ కాకతీయ రాజ్యభారమును వహించెను. వీరి కుమార్తెలు [illegible] ముమ్మడమ్మ, రుయ్యమ్మలు. ముమ్మడమ్మను వీరభద్రుని తమ్ముని [illegible] మహాదేవుడు II కు, రుయ్యమ్మను ఇందులూరి అన్నయ్యదేవునికి [illegible] చేసిరి.

1296 లో కాకతీయ రాజ్యరథమునెక్కిన ప్రతాపరుద్రుడు మహాదేవుడు, ముమ్మడమ్మల పుత్రుడే. ప్రతాపరుద్రుడు, [illegible] చాళుక్య-చోళ రాజ్యములను, చాళుక్య-కాకతీయ రాజ్యములను ఏకము చేసెను. కాని ఢిల్లీ సుల్తానుల వలన ప్రతాపరుద్రుడు, రెండు పర్యాయములు [illegible]. దానితో చాళుక్య, కాకతీయ రాజ్యములంతరించెను.

14వ శతాబ్ద ప్రారంభమున [illegible] దేశములోని, ముఖ్యరాజ్యములగు [illegible], [illegible], హొయసలలు. ఇవి క్రమముగ తురకల దండయాత్రలకు గురియగుచుండెను. 1310 ప్రాంతమున దేవగిరి తురకల వశమై [illegible] మారెను. 1323 లో ప్రతాపరుద్రుని పరాజయముతో ఓరుగల్లులో ఆంధ్రుల ప్రభ అస్తమించెను. తురకలు దేశమును వశముచేసికొనిరి. ఇక తెలంగాణములో వెలమ రాజ్యము, ఆంధ్రములో రెడ్డిరాజ్యము, కర్ణాటమున విజయనగర సామ్రాజ్యము వెలసియున్నవి.

1320 ప్రాంతమున అద్దంకి రాజధానిగ రెడ్డిరాజ్యము స్థాపితమాయెను. మొదటి ప్రఖ్యాత రాజు ప్రోలయ వేమారెడ్డి. ఇతడు దాదాపు ఆంధ్రదేశము నంతను పాలించెను. 1335 నాటికి కళింగముపై దండయాత్రసల్పి దక్షిణ కళింగమునందలి కొన్ని చిన్నచిన్న రాజ్యములను జయించెను. ఈ విజయముల దెల్పు జయంతరాజ 'సాహిత్యగోళ' ఇత్యాది బిరుదులు [illegible] తామ్ర శాసనములో (1335 క్రీ.శ) గలవు. కవిత్రయములోనివాడైన ఎర్రాప్రగడ వేముని సంస్థానమునుండి ఆ సమయమున హరివంశమును రచించెను. అనపోతారెడ్డి గణపతిదేవుని మోటుపల్లి రేవును పునరుద్ధరించి వ్యాపారాభివృద్ధి చేసెను. అనవేమారెడ్డి రాజ్యపాలనమున దేశము సుభిక్షముగనుండెను. [illegible], 18 [illegible] ములందును [illegible] [illegible]. వసంతోత్సవముల ప్రారంభించి వసంతరాయ బిరుదాంకితుడాయెను. [illegible] సల్పెను. కవుల [illegible]. ఇతని [illegible] సంవత్సరము పాలించిన [illegible] వసంత [illegible] సంక్రాంగనుడు. ఇతని కాలమున ఆంధ్రదేశము ఐశ్వర్యముతో తులతూగెను. 19 ఇతడు వసంతోత్సవములను రాజ్యము నంతట [illegible] కళల పోషించి, [illegible] ములను మిక్కుటముగ [illegible]. ఇతడు రచించిన వసంత రాజీయమును నాట్యశాస్త్ర గ్రంథము సుప్రసిద్ధము. కాని, కొన్ని భాగములు కుమారగిరి భావమరది కాటయవేముడు రచించిన కుమారగిరి

16. 509 of 1893: S.I.I. VI 121: Hydarabad Archaeological Series13 no 15.
17. Chimakurti C. P. Ins. 18. V. P. Sastri: Chatu Padyamanimanjari.
19. Sakuntalavyakhya.

రాజీయములోను, కాళిదాసు నాటకత్రయము పై వ్యాఖ్యలలో నుదాహృతములు. 1390 ప్రాంతమున కాటయ వేమారెడ్డి దక్షిణ కళింగముపై దండెత్తి గెలుపొందెను. 20 తదనంతరమువిస్తృత రెడ్డిరాజ్యమున తూర్పుభాగమును రాజమహేంద్రవరము రాజధానిగ కాటయ వేమునికి కుమారగిరి యిచ్చెను.

కుమారగిరి తర్వాత కొండవీటిలో పెదకోమటి వేమారెడ్డి విద్వాంసుడై విద్వత్పోషకుడుగ నుండ, రాజమహేంద్రములో కాటయ వేముని తర్వాత అల్లాడవేమ, వీరభద్రారెడ్డి విజయపరంపరల గాంచి, కొండవీటిలోవలెనే కవిసార్వభౌమ శ్రీనాథుని తమ యాస్థానమున నిల్పికొనిరి. శ్రీనాథుని కాశీఖండము వీరి కంకితమైయున్నది. సుమారు 1450 నాటికి రెడ్డి రాజ్యములు పూర్తిగ నంతరించినవి.

రెడ్డి సామ్రాజ్యములకు సమకాలికులై రాచకొండ దేవరకొండలు రాజధానులుగ పాలించిన వెలమరాజులు వీరాగ్రగణ్యులు రెడ్లకు శత్రువులు: విద్వత్పోషకులు. సర్వజ్ఞసింగమహీపాలుడు గ్రంధకర్తయైయుండి కవితాననాథ శ్రీనాథుని గౌరవించెను. ఈ రాజుల శాసనములు దాక్షారామమునందును గలవు. వీరి ప్రాముఖ్యతయుగూడ 1450నాటికి తగ్గెను. వీరి వంశీకులే తర్వాతి వెలుగోటి ప్రభువులు.

ఇదే కాలమున విజయనగర రాజ్యము విస్తరించుచుండెను. పూర్వ పశ్చిమ సముద్రాధీశ్వర బిరుదమును విద్యానగరాధీశులు వహించిరి. హరిహరుడు II శ్రీనాథుని గౌరవించి కనకాభిషేకము గావించెను. ఈ సత్కారమునే శ్రీనాథుడు ఒక పద్యములో 'దక్షిణాధీసు ముత్యాల శాల'యందు గొందితినని చెప్పియున్నాడు.

15 వ శతాబ్దము, గొప్ప రాజ్యముల అంత్యదశల జూచినది. రెడ్డిరాజ్యము, సంగమ రాజ్యము, వెలమరాజ్యము, దక్షిణ కళింగములో చిన్నరాజ్యములు, రాజమహేంద్ర ప్రాంతములో తెలుగు చోళరాజ్యము, నిడగవోలు ప్రాంతములో యుండిగారాజ్యము లుండెను. కళింగములో కళింగ గాంగవంశ మంతరించి 1435 ప్రాంతమున కపిలేశ్వర గజపతిచే సూర్యవంశము స్థాపింపబడెను. కపిలేశ్వరుడు తెలుగుదేశమునంతయు [illegible]. [illegible] [illegible]ములు గణ్యమైన [illegible] నడచెను. [illegible] ప్రతిభావంతు మహాపాత్రులుగ [illegible] ఆంధ్రదేశమును పాలింపజొచ్చిరి. 1455 లో కొండపల్లిని గణదేవుడు పాలించుచుండెను. 21 కపిలేశ్వరుని తర్వాత పురుషోత్తము, ప్రతాపరుద్ర గజపతులును దక్షిణము నకు [illegible]. శ్రీనాథుడు [illegible] ఈ గజపతుల పాలన మందే. గ్రామ పరిపాలనమునందు రెడ్డి, వడ్డి, గజపతులను పేర, ఆ గ్రామ రాజ్యపాలనములు చెప్పబడినవి.

16 వ శతాబ్ద ప్రారంభమున విద్యానగర సామ్రాజ్యమును కృష్ణరాయలును, ఓంఢ్ర రాజ్యమును ప్రతాపరుద్ర గజపతియు పాలించుచుండిరి. 1515 ప్రాంతమున కృష్ణరాయలు ఆంధ్రమున ఒడ్డిరాజుల పాలన మంతరింపజేసెను. 22 ఈ ఫలితమును దెచ్చిన ముఖ్య విజయములలో నొకటి కొండపల్లి విజయము. కొండవీటి విజయము నిజముగ గొప్పదే.

---

20. Sinhachalam Inscriptions. 21. Indian Antiquary vol XX P. 390
22. Indian Antiquary vol 57 P 231.

ప్రాఙ్నన్నయ యుగము

డా॥ దివాకర్ల వేంకటావధాని,
ఎం. ఏ. ఆనర్సు పి. హెచ్. డి. ఉస్మానియా విశ్వవిద్యాలయము.

ఆంధ్రశబ్ద మిప్పుడు జాతి దేశభాషా పరముగా వాడఁబడుచున్నది. దానికి జాతి పరముగా నైతరేయ బ్రాహ్మణము నాఁటి నుండియు వ్యవహారము కలదు. తరువాత నది దేశపరంపరముగాను, భాషాపరముగానుఁ గూడ వాడఁబడఁజొచ్చినది. దానికి నన్నయ వ్రాసిన నందంపూడి శాసనమునకు ముం దెక్కడను భాషాపరముగాఁ బ్రయోగము కానరాదు. అతఁడందు నారాయణభట్టునుగూర్చి "యస్సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషాసు, కవిరాజశేఖర ఇతి ప్రథిత స్సుకవిత్వవిధ వేద" అని వర్ణించియుండెను. ఆ కాలమున దానికి తెనుఁగను నామాంతరముకూడ నుండె ననుటకు రాజరాజు నన్నయను "మహాభారత బద్ధ నిరూపితార్థ మేర్పడ తెనుఁగున" రచియింపుమని కోరుటయే తార్కాణము.

తెనుఁగు భాష ద్రావిడ జన్యమా లేక సంస్కృత ప్రాకృత జన్యమా యను విషయమున నభిప్రాయ భేదము లున్నవి. తెనుఁగు, కన్నడము, తమిళము, మలయాళము మున్నగు దక్షిణదేశ భాషలు ద్రావిడభాషా కుటుంబమునకుఁ జెందినవనియు, నవి కొన్ని శతాబ్దములకుఁ బూర్వ మొకకాలమున నుండి క్రమముగా నొండొంటి నుండి విడివడి ప్రత్యేక పరిణామము నొందెననియు కాల్డ్వెల్ మున్నగు పాశ్చాత్యులు డా॥ చిలుకూరి నారాయణరావుగారు మున్నగు రెండవ పక్షమునకుఁ జెందిన భాషాతత్త్వవేత్తలు తెనుఁగు సంస్కృత ప్రాకృత జన్యమనియు బాగుగాఁ బరిశీలించినచో నంజలి పదము లన్నిటికి సంస్కృతముననో ప్రాకృతముననో మూలరూపములు గోచరించుననియు నొక వాదమును ప్రతిపాదించియున్నారు. మన భాషకు వ్యాకరణము వ్రాసిన పండితులును, కొందఱు కవులును దేశ్యములను గూడ నొక భాషాభేదముగా సూచించినను తెలుఁగునకు సంస్కృత ప్రాకృతములే ప్రకృతులని యభిప్రాయపడి యుండిరి. ఈ రెండు వాదములలో ద్రావిడ వాదమునకే బహుళమైన ఆదరప్రచారము లున్నవి. కాని తెలుఁగితర ద్రావిడ భాషలనుండి యెప్పుడు విడివడి ప్రత్యేక పరిణామ వికాసములంద మొదలిడెనో నిశ్చితముగాఁ జెప్పుట కాధారములు లేవు.

రేనాటి చోళరాజులను తూర్పు చాళుక్య రాజులను తెలుఁగులో వ్రాయించిన శాసనములు క్రీ. శ. ఆఱవ శతాబ్దముల నుండియుఁ గానవచ్చుచున్నవి. అంతకుఁ బూర్వము తెలుఁగుభాషలో వ్రాయఁబడిన శాసనములు లేవనుమాట నిజమేకాని తెలుఁగుభాష యంతకు ముందున లేదనుట లేకుండ నా శాసనముల కాల

మునసే హఠాత్తుగా రూపొందెననుట యుక్తి సహముగా నుండదు. ఆ శాసనములకాలమున కవ్యవహిత పూర్వముగానే శాక యాంధ్ర రాజులు తెలుగు దేశము నాక్రమించుటకు ముందు కూడ నచ్చటి దేశీయులైన జనులు వాడుకొనుచుండిన భాష యొకటుండి తీరవలయును. అప్పటి శాసనములు ప్రధానముగా ప్రాకృత భాషా లిఖితములై యుండినను అందచ్చటచ్చటc గనవచ్చు తెలుగు పదము లాభాష తెలుగై యుండవచ్చుననుట కవకాశ మొసంగుచున్నవి.

క్రీ. శ. ౫వ శతాబ్దిలో నుండిన బుద్ధఘోషుడు తాను వినయపిటకమునకు వ్రాసిన సమన్తపాసాదిక యను వ్యాఖ్యలో నంతకుc బూర్వమున్న వ్యాఖ్యానములను గొన్నిటిని బేర్కొని యుండెను. వానిలో మహాఅట్ఠకథ, మహాపచ్చరి అట్ఠకథ, కురున్ది అట్ఠకథ అనునవి ముఖ్యములైనవి. మిగిలిన వానిలో అంధక అట్ఠకథ, సంక్షేప అట్ఠకథ, మున్నగునవి కలవని సారత్థదీపిని, విమతివినోదిని, వజిరబుద్ధి అను టీకలవలనc దెలియుచున్నది ఈ అట్ఠకథల నశోకుని కుమారుడైన మహేంద్రుడు సింహళమునకుc గొనిపోయి సింహళద్వీప భాషలోనికిc దర్జుమాచేసి యుండెనని ప్రతీతి. అందుచే నవి క్రీ. పూ. మూడవ శతాబ్దికి బూర్వములై యుండవలయును. అంధకాట్ఠకథ అంధ్రదేశమున వ్రాయcబడినదో లేక యుపయోగింపబడినదో యై యుండునని దానిపేరే చెప్పక చెప్పుచున్నది. అందలి భాష యేదో చెప్పంజాలము. పాళీవాఙ్మయ చరిత్రలో డా॥ బి. సి. లాగారంధకాట్ఠకథ బహుశః దక్కను నందలి యొక భాషలో వ్రాయబడి యుండునని తెల్పియున్నారు. ఓల్డెన్‌బర్గుగారు తాము వినయపిటకమునకు వ్రాసిన పీఠికలో బౌద్ధగ్రంథముల నెల్లరును వారివారి స్వభాషల లోనే నేర్చుకొనవలెనని బుద్ధుడు శాసించినట్లు తెల్పు చుల్లవగ్గములోని యొక వాక్యమును సూచించియున్నారు. దీనినిబట్టి అంధ్రాట్ఠకథ అంధ్రభాషలోనే వ్రాయcబడి యుండెనేమో యని యనుమానించుట కవకాశమున్నది కాని డా॥ రాఘవన్‌గారు స్పెన్‌కొనో హార్నెల్ మున్నగువారు పాళీ పైశాచీ భాషలను గూర్చి చెప్పిన వాక్యములను బురస్కరించుకొని అంధ్రాట్ఠకథ ద్రావిడ ప్రాంతమున వాడబడుచుండిన యార్యభాషలో వ్రాయబడి యుండుననియు, దానినొక విధముగాc బైశాచీపాళీయని చెప్పవచ్చుననియు, నిశ్చయించియున్నారు. అంధ్రాట్ఠకథ యిప్పుడు లభ్యము కాకుండుటచేత నందలిభాష యిట్టిదని చెప్పుటకు వీలులేకుండ నున్నది. కాని పేరు సూచించునట్లుగా నా అట్ఠకథ కాంధ్రభాషతో నెట్టి సంబంధమైన నుండుచో నా భాష క్రీ. పూ. మూడవ శతాబ్దిలో గూడ నేదో యొక రూపమున జన వ్యవహారములో నుండినట్లూహింపవచ్చును.

భరతుఁడు నాట్యశాస్త్రమున నాయా పాత్రలకు నాటకములందు వాడవలసిన భాషలను గూర్చి తెల్పుచు "శబర్బర కిరాతాంధ్ర ద్రవిడాద్యాసు జాతిషు నాట్య ప్రయోగే కర్తవ్యం కావ్యం భాషాసమాశ్రయమ్ భాషా స్వేతాసు సర్వాసు శుద్ధాసు చ ద్విజోత్తమాః శౌరసేనం సమాశ్రిత్య భాషాకార్యాతు నాటకే" అని చెప్పియుండెను. భరతుని కాలమును గూర్చి భిన్నాభిప్రాయము లున్నవి అవి నిర్వివాదముగా నిర్ణయించుటకు వీలు లేదు కాని యితఁడు క్రీస్తు పూర్వమే నివసించి యుండెననుట మాత్రము సత్యదూరము కానేరదు. అందుచే క్రీస్తు పూర్వమే యాంధ్ర ద్రవిడ జాతులవలెనే తద్భాషలు కూడ వేర్పడి యుండెననియు, నాటకములందు వానికి బదులు శౌరసేని వాడఁబడు చుండెననియుఁ దెలియుచున్నది. ఇంతకంటె నప్పటి యాంధ్ర భాషను గూర్చి కాని యంతకుఁ బూర్వమది యుండిన పరిస్థితిని గూర్చి కాని యేమియుఁ జెప్పఁజాలము.

హాలుఁడను శాతవాహనరాజు క్రీ. శ. 19 నుండి 24 వరకును రాజ్యమును బాలించి యుండెనని చరిత్రజ్ఞులు నుడువుచున్నారు. ఇతను ప్రాకృత కవితాప్రియుండగుటచే నాకాలము నందలి ప్రాకృతకవులు పలువు రాతని యాస్థానమున కరుదెంచి తాము రచించిన శృంగార రసపూరితములైన గాథల నతనికి వినిపించు చుండెడివారు. అట్టివానిలో రసవత్తరములైన గాథలనన్ని వానికిఁ దాను రచియించినవి కూడఁ గొన్ని చేర్చి యాతఁడు మొత్త మేడువందల గాథలతో సప్తశతి యను పేరనొక గ్రంథమును సంకలము చేసెను. అందలి ప్రాకృత గాథలలో నచ్చటచ్చటఁ గొన్ని తెలుఁగు పదములు కానవచ్చుచున్నవి. వానిలో అత్తా (శ్వశ్రూః) పాడి, పోట్ట (ఉదర), పిలుఅ (పిల్ల=శాబక) బోణ్ణే, మోడి, కుడ (కుండ) కలిఇఅప్పోణా (సగ్ధ్వా), కరణి (సాదృశ్య) మొదలైనవి ముఖ్యమైనవి ఆ కాలమునఁ దెలుఁగు జనులలో విశేష వ్యవహారమున నుండకున్నచో నందలి కొన్ని శబ్దములీ ప్రాకృత గాథలలోని కెక్కుట కవకాశము లేదు. అందుచే క్రీ. శ. ఒకటవ శతాబ్దినాటికే తెలుఁగు జన వ్యవహారమున నుండెనని భావింపవచ్చును.

శాతవాహనరాజు కొలువున గుణాఢ్యశర్వవర్మలకుఁ గలిగిన వాదమున గుణాఢ్యుఁడు "మద్భిర్మాసైస్త్వయా దేవః శిక్షితశ్చేత్తతో మయా, సంస్కృతం ప్రాకృతంతద్వద్దేశభాషాచ సర్వదా భాషాత్రయ మిదంత్యక్తం యదగోమ ష్యసంభవే" త్తని శపథము కావించినట్లు కథాసరిత్సాగర కథనమువలనఁ దెలియుచున్నది. ఈ వృత్తాంత మిప్పుడు మహారాష్ట్రదేశమున నున్న పైఠన్ నగరమున జరిగియుండెను. ఇందుఁ జేర్కొనఁబడిన దేశభాష మహారాష్ట్రము కాని తెలుఁగు కాని యై యుండవలెను. మహారాష్ట్రమప్పటికింకను నుత్పన్నమై యుండనికతమున నా దేశభాష తెలుఁగే యని

యమాహింగవ పిలగుచున్నది. దీనిని బట్టిచూచిన క్రీ. శ. ఒకటవ శతాబ్దినాటికే తెలుఁగు అను వ్యవహారమున నుండెనని నిర్ణయింపవచ్చును. దీనికి శాసనస్థములైన యాధారములు కూడఁ గొన్ని చూపట్టుచున్నవి. అమరావతీ స్తూపమునందలి యొక రాతి పలకమీఁద 'నాగబు' అనుమాట ప్రత్యేకముగాఁ గానవచ్చుచున్నది. నాగశబ్దము సంస్కృతశబ్దమే యైనను 'దాని చివరఁ గల బు అను నక్షరమది తెనుఁగు మాటయే యని స్పష్టముగాఁ దెల్పుచున్నది. ఈ బు వర్ణమే క్రమముగా మ్బు, ంబు, మ్ము, ము అను రూపములను బొంది తెలుఁగున సమవాచ్యాచక ప్రథమైక వచనముగాఁ బరిణమించినది. నన్నయ తరువాత వక్ర బు, సిద్ధాయ బు మున్నగు బు వర్ణాంతరూపములు వాడుక నుండి తొలఁగినవి. కాని బు, మ్బు, ము అను వానితో ముగియు నామములు మాత్రము విరివిగాఁ గానవచ్చుచునే యున్నవి. ప్రాచీన గ్రంథములలో విభక్తి మువర్ణముతో మాత్రమే పుప్పు బుబు లకు యతి వేయఁబడుచుండెను. అప్పకవి దానిని మువిభక్తిక యతి యని పేర్కొనెను. కొందఱు కవులు దాని కొక్క విభక్తి ము కారముతోనే కాక సామాన్య ము కారముతోఁగూడ యతి వేయుటచే నప్పకవి దానిని బృథక్కరించి ము కారయతి యని పేర్కొనెను. అందుచే నాగ బు అందలి బు వర్ణము తెలుఁగు ము వర్ణముయొక్క పూర్వ రూపమనియు, నా పదము తెలుఁగు పదమే యనియు నిర్ణయింపవచ్చును.

“శాతవాహనుల తరువాత నాంధ్ర సామ్రాజ్యము చిన్న చిన్న భాగములుగా చీలి వేఱు వేఱు వంశములవారి యేలుబడిలోనికి వచ్చినది. వారిలో ఇక్ష్వాకులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, ఆనంద గోత్రికులు, విష్ణుకుండినులు, పల్లవులు అనువారు ముఖ్యులు. వీరి శాసనములు కొన్ని ప్రాకృతమునందును కొన్ని సంస్కృతమునందును గానఁబడుచున్నవి తెలుఁగున వ్రాయఁబడిన వేవియుఁ గానరావు కాని వానిలోఁ జేర్కొనఁబడిన కొన్ని గ్రామ నామములును, కొందఱు ప్రతిగ్రహీతల నామములును, వాడఁబడిన కొన్ని ధ్వనులును అక్షరములును, బదములును ప్రత్యయములును ప్రాక్చాళుక్య యుగమునందలి తెలుఁగుభాష పరిణామ స్వరూపమును గూర్చి కొన్ని విశేషములను దెల్లడించుచు నా భాష క్రీస్తు శకారంభము నుండియో యంతకుఁ బూర్వము నుండియో జన వ్యవహారమున నుండెననుటకు దృష్టాంతరములుగా నున్నవి.

గ్రామ నామములు : పెఱ్ఱు, ఊరు, పఱ (పఱ్ఱు) కొన్ద(కొండ) చెఱువు, కోను, కదురు, కేవు, పాక, పల్లి, వాడ, చేడు, వట్టి, ముడి (మూడి, పూడి) తోటె, మంచి అనువానిలో నేదో యొక పదముతో ముగియుచున్నవి. వీనిలో పల్లి, వాడ, మున్నగు వానికి సంస్కృత మూలములు కనుఁగొనవచ్చును గాని మిగిలిన వాని కట్లు కనుఁగొనఁ జాలము. అవి దేశ్య పదములని భావించవచ్చును. అవి యితర ద్రావిడ భాషలకుఁ గూడ సామాన్యము లగు

టయు, సంస్కృత ప్రాకృత గ్రామనామముల చివర నెక్కడను అవి కానరాకపోవుటయు వాని దేశత్వమును దృఢపరచుచున్నవి. ఈ పదము లిప్పటికిని తెలుఁగుదేశము నందలి కొన్ని గ్రామ నామముల తుదలఁ గానవచ్చుచునే యున్నవి.

పై గ్రామ నామముల వలెనే కొందఱు వ్యక్తుల నామములును, వాని చివరఁ జేర్పఁబడిన కొన్ని శబ్దములును, మఱికొన్ని యితర పదములును తెలుఁగు ప్రాక్చాళుక్య యుగమునందే వ్యాప్తిలో నుండె ననుటకుఁ దార్కాణము లగుచున్నవి. గోలశర్మ, దోడ్డిస్వామి మున్నగు నామముల పూర్వ భాగములు తెలుఁగు పదములే. ఇక్ష్వాకుల శాసనములందలి కొన్ని నామముల చివర అణక, అప్న (అన్న) అను శబ్దములు చూపట్టుచున్నవి. ఇందలి అణక శబ్దమునుగూర్చి స్టెన్ కొనోగారు "ఇది ద్రావిడమైన-బహుశః కన్నడ భాషకు సంబంధించిన-ప్రాతిపదికతోఁ గూడిన మాండలికమునకుఁ జెందినదని స్పష్టమగుచున్నది. ద్రావిడభాష-బహుశః కన్నడము - మాతృభాషగాఁ గల జనులచే మాటాడఁబడు నొకరకమైన ప్రాకృతమిందు మనకు గోచరించుచున్న"దని వ్రాసి యున్నారు ఈ శాసనములు తెలుఁగుదేశము మధ్యభాగమున నున్న నాగార్జున కొండలో వేయించఁబడినవి. అందుచే నిందలి శబ్దములకుఁ గన్నడముతోఁ గంటెఁ దెలుఁగుతో నెక్కువ సంబంధముండుట సహజము. మూఁడవ మాధవశర్మ వేయించిన ఈపూరు తామ్ర శాసనమున కాజ్ఞప్తి యాతని ప్రియపుత్రుఁడైన మంచణ్ణభట్టారకుండు. ఇందలి మంచణ్ణ పదమే తెలుఁగున మంచన్న. మంచన అను రూపములోఁ గానవచ్చుచున్నది.

కురువాడ, చిన్నపురి, చెఱ్చురావు, పేరువాటక, తెల్లవల్లి మున్నగు పదములందలి పూర్వార్ధములు తెలుఁగు నందలి విశేషణ రూపములే. అవి యిప్పటికి నా రూపములతో వాడఁబడుచునే యున్నవి. కొన్ని గ్రామముల మొదట, రాలి, రా, కొండ, మాగ, తాడి, ప్రోలు అను శబ్దములున్నవి. ఇవియుఁ దెలుఁగు పదములే. రెండవ పులికేశి కొప్పరపు తామ్ర శాసనమున ఇర్బులి యను గ్రామము పేర్కొనఁబడినది. ఇందలి ఇరు, పులి అను రెండు భాగములును తెలుఁగు పదములే. రెండు పులులచ్చట సంచరించుట చేతనో, సంహరింపఁబడుట చేతనో యా గ్రామమున కాపేరు వచ్చియుండవచ్చును. ఒంగోడ, మయూర్ కూటువ అను పదములందలి పూర్వభాగములు (ఒన్, ఒన్తు, ఒండు - మూఁడు - మూ) తెలుఁగు నందలి సంఖ్యావాచక రూపములని వేఱ చెప్పనక్కఱ లేదు.

పల్లవ విష్ణుగోపశర్మ చూరదాన శాసన శాసనములో మేటి తావః, ముదిటి తటాకః అను పదములున్నవి. మేటి = మేడి; తావ= మొట్ట, ముదిటి = ప్రాఁత, అను శబ్దములు

మూఁడను తెలుఁగు పదము లే. వీరపురుష దత్తునకుఁ జెందిన నాగార్జునకొండ శాసనము లలో మహాతలవరి, మహాతలవరు అను బిరుద నామములు కనఁబడుచున్నవి. తలవరి శబ్దము ద్రావిడభాష లన్నింట నించుక రూప భేద ములతోఁ గానవచ్చుచున్నది. కావున దీనిని నైకృత మనుటకంటె ద్రావిడ జన్యమనుట యుక్తము. ఇట్టిదే మహాతగవర శబ్దముకూడ జయవర్మ కొండముడి శాసనమున గోచరించు చున్నది. తగవ శబ్దమునకు అరి యను తద్ధిత ప్రత్యయమును జేర్పఁగాఁ దగవరి యను రూప మేర్పడును. దీనికి న్యాయాధిపతి యని యర్థము. పై తెలుఁగు శబ్దము లన్నియుఁ ప్రాక్చాళుక్య యుగమునఁ దెలుఁగు జన వ్యవ హారమున నుండెననుటకుఁ దార్కాణములుగా నున్నవి.

సంస్కృత ప్రాకృతములలో లేనివియు ద్రావిడ భాషలందు మాత్రమే కానవచ్చు నవియు నగుకొన్ని యక్షరములును ధ్వనులను ప్రాక్చాళుక్య యుగమునందలి శాసనములలో గోచరించుచున్నవి. వీనినిబట్టి ద్రావిడ భాష లప్పుడు ప్రచారమున నుండెననుట కవకాశ మేర్పడుచున్నది. అందొకటి శకటరేఫము వఱాచను, అఱులొత్తె, కొణ్డవేఱుపూర్, విర్పఱువధాత్ అను పదములందది కనఁబడు చున్నది. నాగరలిపిలో కాని వేంగీ చాళుక్య లిపిలోఁగాని యీ యక్షరము లేనందున నిది గఱ గ్రామ నామములను వ్రాయవలసి వచ్చి నప్పుడు దానికై ప్రత్యేకముగా కన్నడలిపి వాడఁబడుచుండెను. ఆ ధ్వని యప్పుడు బహుళ ప్రచారములో లేకుండినచో శాసన లేఖకులా యక్షరమును బ్రత్యేకముగాఁ దెలుపుటకై యంత శ్రమపడియుండరు. ఈ కాలపు శాస నములందు కానఁబడుమఱొక వింతయక్షరము టి. డా॥ కాల్డ్వెల్ దాని నాంగ్లమునందలి "r z h" అను నక్షరముల కూడికచే నేర్పడు ధ్వనిగా గుర్తించెను. తెందులూరు, చిగుబమ్ము, మేటికావ, అను పదములందిది కానవచ్చును. కొంచె మించుమించుగా నన్నయ కాలము నుండి యీ యక్షరము తెలుఁగున వాడుక నుండి తొలఁగినది. ఇది తరువాతనందు డ,ద, శ,ల,ర,ఱ అను వానిలో నొకదాని రూపము నొందినట్లు కనఁబడుచున్నది. ఇట్లే స్ఫో అను వింత ధ్వనితోఁ గూడిన యక్షరము కూడ నా కాలమునందలి కొన్ని శాసనము లలోఁ గానఁబడుచున్నది. ఇందలి వర్గా తవ కారము దంత్యనకారముకంటె భిన్నమైనది. ఇందలి ధ్వనులసమ్మేళనము కేవలము ద్రావిడ భాషలకు సంబంధించినదే. తాన్డికొన్డ, రేనాన్డమ్, కున్దూరు, అను గ్రామములందది కనఁ బడుచున్నది. ఇవే తాడికొండ, రేనాండ, కొండూరు అను రూపములను బొందినవి. దీనిని బట్టి పూర్వకాలమందలిశకటరేఫములోఁ గూడిన పదాంతన కాగము కాలక్రమమున న్డ్ గా మాఱినదని భావింపవచ్చును. సంస్కృత

పాకృతములలో లేని హైమితధ్వనులు ప్రాశ్చాళుక్య శాసనములలో గోచరించుటచే నా కాలమున దెలుఁగును తక్కిన్నదర ద్రావిడభాషలు మఱికొన్ని యుండుటచే మాటాడఁబడుచుండెనని చెప్పుట కవకాశము కలుగుచున్నది.

శాలంకాయన నందివర్మ పెదవేఁగి శాసనములో (475 క్రీ. శ. చె ఇఱ్చూరవు అను రెండు గ్రామముల పేర్లు కనఁబడుచున్నవి. ఇందలి చెఱువను పదము కన్నడమున కెఱె యను రూపముతో నుండును. అఱ్లు చెన్ అనుదానికి కెమ్ అనునది పూర్వరూపము. ఈ రెండు పదములందలి కకారములును తాలవ్యీకరణముచే చకారములుగా మాఱినది. ఇట్లు మార్పుజరుగుటకుఁ జాల సంవత్సరములు పట్టియుండును. పై పెదవేఁగి శాసనము క్రీ శ. 475 లోనిదగుటచే నంతకు రెండు మూఁడు శతాబ్దులకు ముందే తెలుఁగు మూల ద్రావిడము నుండి విడివడి ప్రత్యేక భాషగా వాడఁబడుచుండెనని చెప్ప వీలగుచున్నది.

ప్రాశ్చాళుక్య యుగము నందలి శాసనములు పెక్కింటిలో సమస్యాగములకు బదులను నాసికములు వ్రాయఁబడి యున్నవి. ఇట్లు వ్రాయుటకు ద్రావిడ లేఖన పద్ధతియొక్క ప్రభావమే కారణము. ఈ ప్రభావ మప్పుడు ద్రావిడభాషలు వ్యవహారమున నుండెననుటకు దృష్టాంత మగుచున్నది.

క్రీ. శ. ఆఱవ శతాబ్దియందలి విక్రమేంద్ర వర్మ చిక్కుళ్ళ శాసన మంతయు సంస్కృత భాషలో వ్రాయఁబడినను లేఖకుఁడు తెలుఁగు భాషతోఁ బరిచయము కలవాఁడగుటచేఁ గాఁబోలు సంవత్సరాః అనుటకు బదులు సంవత్సరంబుళ్ అని వ్రాసియుండెను. ఇందలి బిందుపూర్వక బు వర్ణము బు వర్ణము యొక్క రూపాంతరమే. బు తరువాత నున్న ళ్ అనునది బహువచన ప్రత్యయము. ఇదే క్రమముగా లు అను రూపమునుబొందినది. తెలుఁగు కన్నడములందు కళ్ అను ప్రత్యయము బహువచన సూచకముగా వాడఁబడు చున్నది. తెలుఁగున కళ్ ప్రత్యయమే అనుచిత విభాగముచే ళ్, ళు,లు అను రూపములను బొందినదనియూహింపవచ్చును. వీనిని బట్టి క్రీ. శ. ఆఱవ శతాబ్దినాఁటికే ళ్ అనునది ప్రాచీన బహువచన ప్రత్యయమైన కళ్ నుండి విడివడి తెలుఁగునఁ బ్రత్యేక బహువచన ప్రత్యయముగా వ్యవహరింపబడుచుండెననియు, సంవత్సరంబు మున్నగు తత్సమ పదముల చివరఁగూడ నది వాడఁబడుటకుఁ గొన్ని శతాబ్దముల కాలమైనఁ బట్టి యుండును. దీనినిబట్టి క్రీస్తు శకారంభ కాలముననే వేఱై జనులచే మాటాడఁబడుచుండెనని చెప్పవచ్చును.

ప్రాశ్చాళుక్య యుగమునందు శాసనములలో రెండు పదముల కలయికచే నేర్పడిన సమాసములు పెక్కు కానఁబడు చున్నవి. (తెల్లవల్లి, వేపూరు, తాటికొండ మొదలైనవి)

పల్లవవిష్ణుగోపవర్మ యూరదాన శాసనములో (ము యురుర్ కూటువ) ముయూర్ కోటువ అను మూడు మూఁడు పదములతోఁ గూడిన సమాసమును జూపట్టుచున్నది. ఈ సమాసమున కూర్పు అప్పటికి చాలకాలము నుండియు దెలుఁగు వ్యవహారమున నుండి క్రమవికాసము నొందుచుండెనని సూచించుచున్నది.

ఈ విధముగాఁ ప్రాక్చాళుక్య యుగమునందలి శాసనములలోఁ గానవచ్చు పెక్కు గ్రామ నామాదులు క్రీ. శ. ప్రథమ శతాబ్ది నాటికే తెలుఁగేతర ద్రావిడ భాషలనుండి విడివడి దేశమున వ్యవహరింపఁ బడుచుండెనని యూహించుటకు దోడ్పడుచున్నవి. కాని లభ్యములైన పదములన్నింట గ్రామనామములును, విడిపదములును అగుటచే అప్పుడు తెలుఁగున వాఙ్మయ మేమైన నుండెనో లేదో ఉన్నచో యెట్లుండునో చెప్పుట కవకాశము లేకున్నది

క్రీ. శ. 6 వ శతాబ్ది యుత్తరభాగమునో తెలుఁగు భాషాపరిణామమునందలి రెండవదశ యారంభించుచున్నది. అప్పటి నుండి తెలుఁగు దేశ భాగములను సంస్కృత భాషయందే వ్రాయించినను కొన్నింటిని దేశభాషయైన తెలుఁగునఁగూడ వ్రాయించుట కారంభించిరి. అట్టి వారిలో తూర్పుచాళుక్యులు, రేనాటి చోళులు, బాణవైదుంబరాజులు ముఖ్యులు. వారు వ్రాయించిన శాసనములే తెలుఁగు భాషయొక్క లిఖిత రూపమునకుఁ ప్రథమ నిదర్శనములు. మొన్న మొన్నటివఱకు క్రీ. శ. 641 వ సంవత్సరమునందలి జయసింహ వల్లభుని విప్పర్ల శాసనమే తెలుఁగునందలి మొదటి శాసనముగా, బరిగణింప బడుచుండెను. కాని చోళుల శాసనములు బయలుపడిన తరువాత నంతకు ముందుకూడఁ గొన్ని తెలుఁగు శాసనములున్నట్లు తెలియవచ్చినది. వానిలో క్రీ.శ. 6వ శతాబ్ది చరమపాదమునందలి ధనంజయుని కలమళ్ళ శాసనము మొదటిది.

పూర్వ చాళుక్య యుగమున కానవచ్చు ఆంధ్రవాఙ్మయ మంతయు ప్రధానముగా శాసనాత్మకమైనదే. శాసనములు సాధారణముగానే బ్రాహ్మణులకో మఠాచార్యులకో దేవాలయములకో యొసఁగు దానములను సూచించుటకు వ్రాయింపఁ బడుచుండును. వీనిలోఁ బెక్కు దేవాలయ కుడ్యములందో స్తంభములందో కనఁబడును. వీనిలో దాతృప్రతిగృహీతల వంశములయు గుణగణములయుఁ బ్రశస్తులును దత్తములైన గ్రామముల సీమాదులును వివరింపఁబడియుండును. బాణ వైదుంబరాజులు వేయించిన పెక్కు శాసనములలో వీరుల పరాక్రమాదులు వర్ణింపఁబడియున్నవి. వీనిలో నెవ్వరో యొక వీరుఁడు మఱొక వీరునితోఁ బోరి స్వర్గమున కేగెనని చెప్పఁబడును. ఇందు వీరరసముతో పాటు కరుణరసముకూడస్ఫురించుచున్నది. ఈ శాసనములు పరిమాణమునఁ జాల చిన్నవి.

ఈ కాలపు తెలుఁగు శాసనములను, గద్యమయ శాసనములుఁ, పద్యమయ శాసనములు,

గద్య పద్యమయ శాసనములు అని మూఁడు విభాగములు చేయవచ్చును. కాఁగ విజయాదిత్యుని కాలమునందలి కందుకూరు శాసనమున నొక సీసపద్యమున్నది. క్రీ.శ. 1000 ప్రాంతమునకుఁ జెందిన విరియాల కామసాని గూడూరు శాసనమున మూఁడుత్పల మాలలును రెండు చంపక మాలలును గలవు. ఇవి గాక ధర్మవరమునందలి గొంక శాసనమును, జయసింహ వల్లభుని విప్పర్తి శాసనమును (S I. I. 595) గూడఁ బద్యమయములే యని యూహింపఁబడుచున్నవి. కాని యిందలి పద్యములేవో నిర్ణయించుటకు వీలులేకున్నది. యుద్ధమల్లుని బెజవాడ శాసనమున నైదు పూర్తి మధ్యాక్కఱలున్నవి. ఆఱవ మధ్యాక్కఱలోని మొదటి పంక్తియందలి నాలుగు గణములపై నొక యక్షరమును మాత్రము చెక్కి యేహేతువుచేతనో శాసన లేఖకుఁడు విడిచిపెట్టియుండెను. నాల్గవ మధ్యాక్కఱ తరువాతఁగల గివిం జేంద్రో లిత్యాదిగాఁగల భాగము పద్య బంధముగాఁ గాక గద్యము వలెనే కన్పట్టుచున్నది. క్రీ.శ. 848 నాఁటి పండరంగుని అద్దంకి శాసనమున నొక తరువోజ పద్యమును దరువాత స్వల్పమైన గద్యభాగమును గనఁబడుచున్నవి. చాళుక్యభీమ మహారాజు ధర్మవరము శాసనములో మొదటఁగొంత గద్యమును పిమ్మట నొక సీసపద్యమును నున్నవి. జయసింహావల్లభుని విప్పర్ల శాసనము (641) కపోతేశ్వరాలయములోని చేజెర్ల శాసనము. లక్ష్మీపుర శాసనము (680) మూఁడవ విజయాదిత్యుని ధర్మవరపు శాసనము (850) చాళుక్యభీముని కొఱవి శాసనము (900) మున్నగు తూర్పు చాళుక్యరాజుల శాసనములును, రేనాటి చోళులయు బాణవైదుంబ రాజులయు శాసనములును వచనములో నున్నవి. క్రీ.శ. 740 నాఁటిదని కొందఱును, 840 నాఁటిదని కొందఱును దలంచుచున్నా అహదనకర శాసనమున మొదటఁగొంత సంస్కృతమును తరువాతఁ దెలుఁగును గానవచ్చుచున్నవి. ఇవిగాక సంస్కృత శాసనములలో గ్రామక్షేత్ర సీమాదులను తెలుఁగున వివరించు భాగములు పెక్కులున్నవి. ఇవియును అప్రకటితములైయున్న అనేక శాసనములును వచనమయములైనట్టివే.

క్రీ.శ. 7, 8 శతాబ్దులలోని తెలుఁగు శాసనములలోఁ బ్రాకృత భాషాసంసర్గ ప్రభావము లక్షితముగాఁ గోచరించుచున్నది. ఇది రేనాటి చోళుల శాసనములలోఁ గంటెఁ దూర్పు చాళుక్యరాజుల శాసనములలోనే హెచ్చు. వీనిలో సంస్కృత సమాసముల సంఖ్య తక్కువగను దేశ్యపదముల సంఖ్య హెచ్చుగను గోచరించును. కాని నడుమనడుమఁ బ్రాకృత శబ్దములు కొన్ని ప్రయోగింపఁబడియుండుటచేతను దేశ్యపదము లింకను నన్నయ భారతమున స్థిరపడి మనకు సుపరిచితములైన రూపములను బొందకపోవుటచేతను ఆ శాసనములు కొంత

మహోత్సవములుగాఁ గానిపించును. కారణాసి, దోగ, వ్రతము, సర్వబాధ పరియారువ, సర్వ లోకాశ్రయు, మహాసర్థవల్, మకరాజులు, ప్రసన్నస, అణితి, అణవాతులు, మున్నగు పదములందలి ప్రాకృత భాషాసంసర్గము గలను, రేవణ కాలు, నివబుకాను, రట్టకుట్ట, తొడుమ్ము, బిచ్చువాన్లు, ఫుగొంబున, ఇల్లుకాను, కటాను మున్నగు పదముల పరిచిత పదప్రయోగము నకును దార్కాణములు. అపాడనకం శాసనమునవిట్టి పదములసంఖ్య యధికముగా నున్నది. ల, న, అను ళ, ణ లుగా వ్రాయుటయు (కళ లేవి, ఒణిసేసిన, లేడు) మనమిప్పుడు వాడు,లు అను బహువచన ప్రత్యయమే లు, ళ్, కళ్, గళ్, కొళు, కొళ్ మున్నగు భిన్నరూపములలోఁ గపవచ్చుటయు మనకాభాష వింతగాఁ దోఁచుటకుఁ గారణములు.

పై శాసనములందలి భాషను గూర్చి విజయాదిత్యుని కాలమునుండి వ్రాయంబడిన శాసనములోని భాషను గొంత వ్యత్యాసము గోచరించును. కాలము గడచినకొలంది ప్రాకృత భాషాసంసర్గ ప్రభావములు తగ్గి సంస్కృత భాషాప్రభావ మధికమగుట కానవచ్చును ఈశాసనములలో సంస్కృత సమాసములును తత్సమపదములును విరివిగా నుపయోగింపఁబడి యున్నవి. వీనిలోఁగూడ దేశ్యపదములు లేకపోలేదు. కాని తత్సమపదముల సంఖ్య యధికమగుటచేతను, ఉపయుక్తములైన కొలంది దేశ్యపదములు క్రమముగా మనకుఁ బరిచితములైన రూపములను బొంద, జొచ్చుటచేతను పై వానికంటె వీనినర్థము చేసికొనుట సులభతరముగా గోచరించును. దాళుక్యభీముని కొఱవి శాసనమునందలి శైలి సరిగా నన్నయ భారతమునందలి శైలిని బోలియున్నది గనినిబట్టి యీ శాసనము కాలము నాటికే తెలుఁగున సలక్షణ సరళపద శైలి యేర్పడెనని తెలియవచ్చును. కొఱవి శాసనమందలి సంభాషణ శైలి చిన్నచిన్న వాక్యములలోఁగూడి మనోహరమై యలరారుచున్నది.

ఈ శాసనములలో నచ్చటచ్చట భూత తద్ధర్మ క్రియలు కానవచ్చుచున్నను, సమాపక క్రియలు లేని వాక్యముల సంఖ్యయే హెచ్చు. సాధారణముగా వాక్యములలోని యర్థము భూతకాల క్రియాజన్య విశేషణములతోడనే వ్యక్తము చేయఁబడుచుండును. కొన్ని చోట్లఁ దచ్ఛబ్దానుగత క్రియాజన్య విశేషణములే క్రియలుగా వాడఁబడుచుండును. ఇట్టికూర్పు నాంగ్లమున Appositional Construction అందురు. కొన్ని శాసనములలో రెండు వాక్యములను సంబంధబోధక సర్వనామములతో నొకేవాక్యముగాఁ గలిపి వ్రాయుపద్ధతి కాననగును. అన్ని శాసనములకును దానమును సూచించుటయో వీరుల పరాక్రమమును గ్గడించుటయో తప్ప వేఱు ప్రయోజనము లేనిచే వీనిలో వాఙ్మయమని చెప్పఁదగిన లక్షణము

లేవియుఁ గానరావు. ఇవి కేవలము విషయ ప్రధానములైనవి. కొలవి శాసనమువంటి వొండు రెండెందు కవనాధ భూతములైనవి కలవు.

పైని పేర్కొనఁబడిన శాసనములే కాక నన్నయకుఁ బూర్వము కొందఱు కవులు కావ్యములుఁగూడ రచించిరనియు, నందు కొందఱి పద్యములు కొన్ని ప్రబంధ రత్నావళి లోను సకలనీతి సమ్మతమునందును, నుదాహరింపఁబడి కనవచ్చుటయే దృష్టాంతమనియు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు తెలుఁగు కవుల చరిత్రలోఁ దెల్పియున్నారు. వారిలో జినేంద్ర పురాణకర్తయైన పద్మకవి, గజాంకుశుఁడు, భోజుఁడు, ఆదిపురాణ విరాటపర్వ కర్తయైన సర్వదేవుఁడు, కవిజనాశ్రయకర్త రేచన, లక్షణగ్రంథకారులైన జయదేవ వాదీంద్ర చూడామణులు, ముఖ్యులు. వీరు రచించిన తెలుఁగు గ్రంథములలో నొక్క కవిజనాశ్రయముతప్ప నితరేవియు లభించుట లేదు. అవి లభ్యమైన పిమ్మటఁగాని యీకవులనుగూర్చి యిదమిత్థమని యేమి నిర్ణయించుటకును వీలుకలుగదు. నన్నయ నందంపూడి శాసనమున నారాయణభట్టు సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్ర భాషలయందుఁ గవిరాజశేఖరుఁడని పేరుగాంచినట్లు తెల్పియుండెను. అది సత్యమేకావచ్చును. కాని యాతఁడు రచించిన యాంధ్రగ్రంథమేదియు లభించుట లేదు. కుణగ విజయాదిత్యుని కాలమునందలి సాతలూరు శాసనమున సంస్కృతభాషలో నొక చంపకమాల యున్నది. దీనికాజ్ఞప్తి పండరంగఁడు. కర్తయెవ్వరో తెలియదు. పాదప మహారాజు అయంబాక తామ్రశాసనమున వన్నయభట్టు సంస్కృతమున నొక కంద పద్యము రచించెను. చేతనభట్టు రచించిన రాజరాజు కోరుమిల్లి శాసనమున సంస్కృతమందే రెండుకరగడ యున్నది. భాష సంస్కృతమేయైనను పై మూఁడింటియందుఁ దెలుఁగు పద్యలక్షణములు కానవచ్చుచుండుటచేఁ దత్కర్తలు తెలుఁగునఁగూడఁ గవులైయుందురని యూహింపవచ్చును. కాని వారు రచించిన తెలుఁగు గ్రంథములేవియు లభ్యములగుట లేదు.

పైని పేర్కొనఁబడిన కవులందఱును మంచి వ్యుత్పన్నులు. వారు దేశిమార్గ పద్ధతులు రెండిటఁ గవిత చెప్పనేర్చినవారు. వారివలెఁ బండితులుగాక సామాన్య జనులకు మాత్రము ప్రీతికలిగించు పాండితీ నిరపేక్షములైన పాటలు, పదములు, ఏలలు, జోలలు మున్నగు గేయములు రచించినవారుకూడ నన్నయకు ముందుండిరనుటకుఁ గొన్ని యాధారములు కనఁబడుచున్నవి. పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్య చరిత్రలోఁ బండితుఁడు వెలనాటి చోడుని బౌద్ధగురువుతో వాదించుటకై యారాజు సభకేగు సందర్భమునఁ దదనుయాయులగు శిష్యులు.

పదములుతుమ్మెద పదముల్ ప్రభాత
పదములు శంకర పదముల్ నివాళి
పదములు వాలేశు పదములుగొబ్బి
పదములు వెన్నెల పదములు సంజ
వర్ణన మఱి గణవర్ణన పదములు
పాడుచునాడుచు.

పరిగిరని వ్రాసియున్నాడు శివరాత్రి జాగరణ సమయమున జరుగుచుండిన వేడుకలు వర్ణించుచు నాతడు

ప్రమథ పురాతన పటుచరిత్రములు
గ్రమమొంద బహునాటకములాడువారు
... ...
అదటగంధర్వ యక్ష విద్యాధ
రాదులై పాడెడు నాడెడువారు
వెండియు భవు బహువిధ చరిత్రముల
ఖండితగతి నాటకంబు లాడుచును

అని కొన్ని నాటకప్రదర్శనములను వర్ణించియున్నాడు. బహుశః ఇవి దేశిమార్గమునకుం జెందిన యక్షగానములవంటి వయియుండును. మఱియు నాతడు బసవపురాణమును ప్రాచీన శివభక్తుల చరిత్రములను పురాతన గీతములనుబట్టి రచించితినని చెప్పుకొనియున్నాడు. బహుళ ప్రచారమందుండిన యాగీత పద నాటకాదులాతని కాలమున నేర్పడినవి. కాక తత్పూర్వమునుండియుంగూడ జనవ్యవహారమునుండి వట్టివేయని యూహింపవచ్చును. పండితారాధ్య చరిత్రమున సోమనాథుడు చెప్పిన "అనియతగణైః ప్రాసోవాయతిర్వా" యను ఛందస్సూత్రములు కూడ ననియతగణములతోం గూడి యతియో ప్రాసయో కలిగియుండిన దేశి రచనలంతకుం బూర్వముండెనను విషయమును బలపఱుచుచున్నవి

తెలుగున మువిభక్తికయతి, ఋకార యతి యను రెండు యతులున్నవి. వీనినిబట్టి ఋకారమునకును పు ఫు బు భు లకును యతి చెల్లును. నన్నయ భారతమున కొన్ని మువిభక్తిక యతియే కానవచ్చును. ప్రథమా విభక్తిక ము వర్ణమున కిప్పుడు ంబు, మ్ము అనువానివలెనే ప్రాచీన కాలమున బు అను రూపాంతరముగూడ నుండెననుటకు, మరలు, వనబు, నాగబు మున్నగు రూపములు నిదర్శనములు. "మీదజెప్పబడిన ము విభక్తిక యతి వనమునకు వనబు అను రూపమున్న కాలమున నేర్పడినదగును. వనబు అను రూపము పోయినతరువాతి ఛందోగ్రంథకర్తలు దానికి ము విభక్తిక యతియని పేరిడిరి. నన్నయ నాటికి వనబు అను రూపము పోయినది. భారతమునం గానరాదు. ఈ సాధనము యతి ప్రాసలు పద్యవచనము నన్నయకుం బూర్వమే కలవని స్పష్టపఱుచుచున్నది."

ద్రావిడభాషలో యాప్పిరుంగలంకారికై అను 11వ శతాబ్దిలో రచింపబడిన ఛందోగ్రంథమొకటి కలదు. అందు సంస్కృత కర్ణాటాంధ్రచ్ఛందస్సుల ప్రస్తావనమున్నది. "వాంబి

యార్ శేయిద వదఘుచందవ్రుం" అని యుండు
న్నది. వాంచియ రచించిన తెలుగు ఛంద
మును జూచి తానా గ్రంథము రచించినట్లు గ్రంథకర్త చెప్పుకొనెను. ఇంకలి వాంచియ యను పదము రేచియయై యుండునని యు నాగేడు రచించినది కవిజనాశ్రయమనియు శ్రీ.శే. ప్రభాకరశాస్త్రిగారభిప్రాయపడి యున్నారు. క్రీ.శ. 11వ శతాబ్దికి బూర్వమే తెలుగున నొక ఛందోగ్రంథము రచితమై యుండుట అంతకు బూర్వమే దానికి లక్ష్యమనదగిన కొంత కావ్యజాలముండెనను విషయమును జెప్పక చెప్పుచున్నది.

నన్నెచోడుడు కుమారసంభవ కావ్యమున దేవతాగురు సంస్కృత కవిస్తోత్రము లొనరించిన పిమ్మట

మునుమార్గకవిత లోకం
బున వెలయంగ దేశికవితఁ బుట్టించి తెలుం
గున నిలిపి రాంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ
బలువుర్

అను పద్యము వ్రాసియుండెను. దీనినిబట్టి యిరుగుపొరుగు దేశములలో మార్గకవిత వెలయుచుండఁ జాళుక్యరాజులు దేశికవిత పుట్టించి తెలుగున నిలిపిరని తేటతెల్లమగుచున్నది. ఈ దేశికవితకు బై శాసనములలోని పద్యములు తక్క వేఱు నిదర్శనములు కానవచ్చుట లేదు. వానికిఁదోడు ఆ మార్గమునకే చెందిన మఱికొన్ని పద్యములను అప్పుడు గ్రథింపబడి యుండవచ్చును.

ఈ విధముగా నన్నయకు బూర్వమున్న కవిత్వ మిట్టిదట్టిదని వస్తురసాలంకార వివేచన చేసి విమర్శించుటకు దగిన యాధారములేవియు లభింపకపోయినను అప్పటి ఆంధ్రమున నెట్టిదో కొంత కవిత్వముండెననుటకు మాత్ర మాధారములు లేకపోలేదు. ఆ కవిత్వమును శాసనకవిత, పదగేయ రూపమైన దేశీయకవిత, మార్గపద్ధతికి జెందిన కావ్యకవితయని మూడు తెఱంగులుగా విభజింపవచ్చును. ఇందు శాసనకవిత యారంభమున దేశిమార్గమునకును దరువాత మార్గపద్ధతికి జెందినదిగా గానవచ్చుచున్నది. పదగేయకవితకు సోమనాథుడు పేర్కొన్న పదములును, గీతములును ఉదాహరణములు. దీనినిబట్టి తెలుగు కవిత మొదట జాళుక్యరాజుల ప్రేరణ ప్రోత్సాహములచే దేశిరూపమున నారంభమై తరువాత మార్గప్రక్రియ నవలంబించి నన్నయ భారతమున సమగ్రరూప సౌష్ఠవమునందెనని తలంపవచ్చును. ఈ రెండురకములైన కవితయు నారంభమునుండి నేటివఱకు దేశకాల పరిస్థితులననుసరించి యధికముగనో యల్పముగనో సాగుచునేయున్నది. అందు నన్నయకు బూర్వముండినది యుండియు నుపలబ్ధము కాకపోవుటచే ప్రకటము గాకయున్నను సరస్వతివోలె మనపాలిక స్వత్వాయత్తమై పోవ గట్టుచున్నది.

పద్యములు శిలాక్షరములై శాసనములలోఁ గానవచ్చుచుండఁగా పదములు పాటలు మున్నగువానిలోఁ గూడిన వాఙ్మయమయినఁగాని తప్పక నన్నయకుఁ బూర్వముండి యుండునని యూహించుట కవకాశముండఁగా నన్నయ యాదికవి యెట్లయ్యెనను ప్రశ్న యుదయింపక మానదు. అతఁడాది కవియనఁగాఁ దత్పూర్వ మసలు కవిత్వమే లేదని యర్థముకాదు. అది యున్నమాట వాస్తవమే. కాని యది పండిత ప్రీతిపాత్రమై వారి ప్రశంసల నందుకొన్నది కాదు. అట్టి స్థితిలో ప్రజారూపమైన భాషకు స్థిరయోగమొసంగి, సంస్కృత పదములకు దెలుఁగున వాడుకయుక్తమైన మార్గమేర్పఱచి, పండితపామర జనాహ్లాదకరముగా సంస్కృత లక్షణమును ననుసరించి యుదాత్తవస్తుకమైన మహాకావ్యమును మొట్టమొదట వ్రాసినవాఁడగుటచే నన్నయ యాదికవియను సార్థకాభిఖ్య యలవడినది. అతఁడు శబ్దశాసనుఁడు; విద్యాదయితుఁడు; ఆంధ్రకవిత్వ విశారదుఁడు సర్వాంధ్ర కవీంద్ర గురుపుంగవుఁడు "తస్మై నమః కవిబుధేంద్ర విభూషణాయ".

